సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 330

శుక్రవారం 20-2-2026

శ్రీలంకకు జింబాబ్వే షాక్

6 వికెట్లతో ఘన విజయం. గ్రూప్ 'బి'లో ఓటమి లేకుండా ముగింపు - 15లో

ఫ్లీట్.. ఫిదా

సాగర తీరంలో యుద్ధ విన్యాసాలతో సత్తాచాటిన నౌకాదళం - 16లో

SIMULTANEOUSLY PRINTED AT TIRUPATHI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | VISAKHAPATNAM | WARANGAL

• అంకెలతో మోసం..

ప్రతి అడుగులో పతనం

ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ ఇది చంద్రబాబు మూడో బడ్జెట్

కాగ్ గణాంకాలను ఉటంకిస్తూ.. బడ్జెట్‌లో లోపాలను ఎండగడుతూ.. చంద్రబాబు సర్కారును నిలదీసిన మాజీ సీఎం వైఎస్ జగన్

సూపర్ సిక్స్, సెవెన్ హామీలను అమలు చేసినట్లు గోబెల్స్ ప్రచారం

మూలధన వ్యయంపై పొంతన లేని లెక్కలు.. సవరించిన అంచనాలకూ దూరం

2025-26లో రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం నెలకు సగటున రూ.7,596 కోట్లు

కానీ ఫిబ్రవరి, మార్చిలో రూ.36,448 కోట్లు ఆదాయం వస్తుందని చూపించారు

రాష్ట్ర వృద్ధిరేటు పెరిగితే ఆ స్థాయిలో ప్రజల తలసరి ఆదాయం ఎందుకు పెరగడం లేదు?

రాష్ట్ర సొంతపన్నుల ఆదాయంలో 1.97% వృద్ధితో దేశంలో అట్టడుగున 22వ స్థానంలో ఏపీ

దేశం పన్నుల ఆదాయం 9.64 శాతం సాధిస్తేనే జీడీపీ 8-9% వృద్ధి నమోదు చేస్తోంది

మరి కేవలం 1.97% వృద్ధితో రాష్ట్ర జీఎస్‌డీపీ ఏకంగా 11.75%, 10.75% ఎలా వస్తుంది?

మోసపూరిత అంకెలతో.. బాబు తన డప్పు తానే కొట్టుకుంటున్నారు..

కాగ్ నుంచి బడ్జెట్ డాక్యుమెంట్స్ వరకు ప్రభుత్వ లెక్కలన్నీ.. 2023-24 నాటికి రాష్ట్ర అప్పులు రూ.7,21,917 కోట్లేనని చెబుతున్నాయి

అయినా సరే అప్పులపై చంద్రబాబు దుష్ప్రచారం.. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పులు మిగిల్చిపోయిందంటూ పచ్చి అబద్ధాలు

2లో

"ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన బిల్డప్ ఏమిటి..? తాను సీనియర్‌నని.. సంపద సృష్టిస్తానని.. అప్పులపై ఆధారపడబోనని కబుర్లు చెప్పాడు. ఇవాళ పరిస్థితి ఏమిటంటే.. గతంలో ఎప్పుడూ లేని విధంగా అప్పులు చేస్తూ ఆల్ టైమ్ రికార్డులు బద్దలు కొడుతున్నారు. కానీ.. ప్రజలకు స్కీమ్‌లు లేవు.. ఉన్న పథకాలన్నీ రద్దు.. సూపర్ సిక్స్‌లన్నీ మోసాలు..! చేసిన అప్పులంతా ఎక్కడికి పోతున్నాయంటే.. దోచుకో.. పంచుకో.. తినుకో..! ఇదే బాబు మార్కు పరిపాలన..!

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్

మూడో బడ్జెట్‌లోనూ కనిపించని నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ హామీలు

- నిరుద్యోగ భృతి కింద రూ.21,600 కోట్లు ఎగనామం..
- ప్రతి నిరుద్యోగికి రూ.1.08 లక్షలు బాకీ.. ఆడబిడ్డ నిధి కింద 18-60 ఏళ్ల అక్కచెల్లెమ్మలకు రూ.97,200 కోట్లు బాకీ
- ప్రతి అక్కాచెల్లెమ్మకూ రూ.54 వేలు మోసం.. 50 ఏళ్లు నిండిన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీకి రూ.1.44 లక్షలు బాకీ
- తల్లికి వందనం కాదు కాదు.. తల్లికి వంచన పథకంగా మార్చారు
- అన్నదాత సుఖీభవ అంటూ రైతుల నెత్తిన టోపీ
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజం

6లో

బాబుదే కల్తీ పాపం.. ఇవిగో ఆధారాలు

నెయ్యి ట్యాంకర్లు రిజెక్ట్ కావడం, వాటినే తిరిగి వినియోగించడం చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే..

అయినా వైఎస్సార్‌సీపీపై బురద జల్లడం ఏంటి?

చంద్రబాబు కల్తీ నెయ్యి నాటకాన్ని ఉతికి ఆరేసిన మాజీ సీఎం వైఎస్ జగన్

- రూ.200-300లకు కిలో నెయ్యి వస్తుందా అంటూ విష ప్రచారం చేసి ఎవ్వరినీ టెండర్లలో పాల్గొనకుండా బాబు భయపెట్టాడు
- ఆ తర్వాత హెరిటేజ్ అనుబంధ సంస్థలతో రెట్టింపు రేట్లతో టెండర్లు వేయిస్తున్నాడు
- ఇందాపూర్ డెయిరీ హెరిటేజ్‌కు మాన్యుఫాక్చరింగ్ యూనిట్ కాదా?..
- ఇదే విషయాన్ని హెరిటేజ్ తన అఫీషియల్ వెబ్‌సైట్‌లో పేర్కొంది
- దీనిపై దుమారం రేగడంతో వెబ్‌సైట్‌లో ఎడిట్ చేసి కో-మాన్యుఫాక్చరింగ్ యూనిట్ అంటూ మార్చేసింది

7లో

2014-19 మధ్య ఇందాపూర్ టీటీడీకి కిలో రూ.278కి నెయ్యి సరఫరా చేసింది

ఇప్పుడు ఏకంగా టెండర్లలో మళ్లీ కిలో నెయ్యి రూ.658కి కోట్ చేసింది

- ఏఆర్ డెయిరీ 2024 జూన్, జూలైలో 8 ట్యాంకర్ల నెయ్యిని సరఫరా చేసింది
- 2024, జూలై 6, 12న వచ్చిన 4 ట్యాంకర్లను టీటీడీ రిజెక్టు చేసి వెనక్కి పంపిస్తే.. వాటిని ఆగస్టు-సెప్టెంబర్‌లో మళ్లీ టీటీడీలోకి తీసుకొచ్చి వినియోగించారు
- ఇది సాక్షాత్తూ సీబీఐ-సిట్ చార్జిషీట్‌లో పేర్కొంది

బాబు భగవంతుడితో ఆటలాడాలని చూశాడు.. ఆ దేవుడే మొట్టికాయలు వేశాడు

ఈ సాక్ష్యాలన్నీ చూసి ప్రజలే చంద్రబాబు నిజస్వరూపాన్ని నిర్ధారించాలని జగన్ విజ్ఞప్తి

కేంద్రమంత్రి రామ్మోహన్ రాజీనామా చేయాలి

- అజిత్ పవార్ విమాన ప్రమాదం వెనుక కుట్ర కోణం
- వీఎస్ఆర్ యాజమాన్యంతో టీడీపీ నేతల చీకటి బంధం!
- రూ.35 కోట్ల విలువైన విమానానికి రూ.265 కోట్ల బీమా వెనుక మర్మమేంటి? : మహారాష్ట్ర ఎన్సీపీ ఎమ్మెల్యే రోహిత్ పవార్

3లో

బిల్‌గేట్స్ దూరం

- ఎప్‌స్టీన్ ఫైళ్ల దుమారమే కారణం!
- ఏఐ సదస్సు కీలక వక్తల జాబితా నుంచి బిల్‌గేట్స్ పేరు తొలగించిన కేంద్రం
- బిల్‌గేట్స్‌కు ఏపీలో చంద్రబాబు రెడ్‌కార్పెట్ పరవడంపై దేశవ్యాప్తంగా విమర్శలు

12లో

సభా వేదికపై ప్రధాని మోదీతో చేతులు కలిపిన టెక్ దిగ్గజాలు

ఏఐకి 'మానవ్' విజన్!

విలువలతో కూడిన వాడకమే కీలకం

నియంత్రణ మన చేతుల్లోనే ఉండాలి

ఏఐ వాడకంలో కీలక కూడలిలో నిలిచాం

సరైన దిశగా వెళ్లినప్పుడే ప్రపంచ ప్రగతి

ఏఐ విప్లవానికి సారథ్య స్థానంలో భారత్

ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోదీ

హాజరైన వివిధ దేశాధినేతలు, ప్రముఖులు..

12లో

■ ఏఐ రంగంలో సూపర్ పవర్‌గా నిలిచేందుకు అవసరమైన నైపుణ్యం, వనరులు, విధాన స్పష్టత తదితరాలన్నీ భారత్ సొంతం. ఏఐ వెల్లువలో మనిషి కేవలం ముడిసరుకుగా మిగిలిపోయే పరిస్థితి తలెత్తరాదు. దాని నియంత్రణ మాత్రం నిత్యం మన చేతుల్లోనే ఉండాలి. విలువలతో కూడిన వాడకమే కీలకం. సరైన దిశగా వెళ్లినప్పుడే ప్రపంచ ప్రగతి సాధ్యం.

- ప్రధాని మోదీ

నేటి గ్రుడ్లు & చికెన్ తిరుపతి జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹75	ఫారం దగ్గర లైవ్ బర్డ్	110 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	199 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	137 కిలో	స్కిన్ లెస్	226 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది



మన ఏపీ రాష్ట్రం మాత్రం అర్ధరాత్రి స్వతంత్రం కోల్పోయింది!

మండలిలో 'హెరిటేజ్' మంటలు

ఇందాపూర్-హెరిటేజ్ బంధంపై చర్చకు వైఎస్సార్‌సీపీ సభ్యుల పట్టు

- ఎదురు దాడికి దిగిన పాలకపక్షం
- ఆధారాలు తెస్తే వంద రోజులైనా చర్చిస్తామన్న అచ్చెన్నాయుడు
- 'ఆధారాలివిగో.. చర్చకు సిద్ధమా' అని విపక్ష నేత బొత్స సవాల్
- మూడో రోజూ స్తంభించిన పెద్దల సభ

8లో

హెరిటేజ్-ఇందాపూర్‌పై ప్రశ్నిస్తే ఉలుకెందుకు?

■ 'శ్రీవారి లడ్డూ నెయ్యిపై అబద్ధాలు చెప్పి కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాల్ని దెబ్బతీసినందుకు చంద్రబాబు ఎందుకు క్షమాపణ చెప్పరు? హెరిటేజ్ డెయిరీకీ, ఇందాపూర్ డెయిరీకి ఉన్న లింకులపై ప్రశ్నిస్తే ఉలుకెందుకు? ఏ తప్పు చేయకపోతే హెరిటేజ్ వెబ్‌సైట్ ఎందుకు మార్చారు? మండలిలో దీనిపై చర్చ జరగాల్సిందే' అని విపక్ష నేత బొత్స డిమాండ్ చేశారు.

8లో

బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ అరెస్టు

■ బాలికలను ప్రముఖులకు ఎరవేసి పబ్బం గడుపుకున్నట్లు ఆరోపణలున్న అమెరికా వ్యాపారవేత్త జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సన్నిహిత సంబంధాలున్న బ్రిటన్ రాజు చార్లెస్-3 సోదరుడు, మాజీ యువరాజు ప్రిన్స్ ఆండ్రూను యూకే పోలీసులు అరెస్టు చేశారు. అధికార దుర్వినియోగానికి, దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

12లో

అంకెలతో మోసం..

ప్రతి అడుగులో పతనం

కాగ్ గణాంకాలను ఉటంకిస్తూ.. బడ్జెట్‌లో లోపాలను ఎండగడుతూ చంద్రబాబు సర్కారును నిలదీసిన మాజీ సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: అవే పచ్చి అబద్ధాలు.. తప్పుడు లెక్కలు.. చంద్రబాబు భజన.. బడ్జెట్ అంతా మోసమే..! అని టీడీపీ కూటమి సర్కారుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పటివరకు ప్రవేశపెట్టిన మూడు బడ్జెట్‌ల ద్వారా రాష్ట్రానికి, ప్రజలకు చంద్రబాబు చేసిన మంచి ఎక్కడా కనిపించదని.. అంతా మోసమేనని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్, సెవెన్ హామీలను అమలు చేయలేక.. అట్టర్ ఫ్లాప్ అయినా, సూపర్ హిట్ అంటూ నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ''మోసానికి షర్టు, ఫ్యాంట్ వేస్తే అది చంద్రబాబు. అబద్ధాలకు రెక్కలు కడితే అవి చంద్రబాబు మాటలు'' అని విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ టీడీపీ కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్‌లో అంకెల గారడీ, ప్రజలను మోసగిస్తున్న తీరును నిలదీశారు. కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికలో పొందుపరిచిన గణాంకాలను ఉటంకిస్తూ బడ్జెట్ అంచనాలు, సవరించిన అంచనాల్లో తప్పుడు లెక్కలను ఎండగట్టారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే..

ఫ్యాబ్రికేటెడ్ అంకెలతో డప్పు..

ప్రజలను వరుసగా వెన్నుపోటు పొడిచి వంచిస్తూ చంద్రబాబు ప్రభుత్వం మూడో బడ్జెట్ ప్రవేశపెట్టింది. తాను ఇస్తానన్న సూపర్ సిక్స్, సెవెన్, మ్యానిఫెస్టో హామీలు గాలికి ఎగిరిపోయాయి. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ పెట్టిన బడ్జెట్ ఇది. రాష్ట్ర ప్రగతి, ఆర్థిక వ్యవస్థ గురించి చంద్రబాబు మాటలేమో కోటలు దాటుతాయి.. వాస్తవ లెక్కలు చూస్తే మాత్రం గడప కూడా దాటని పరిస్థితి కనిపిస్తుంది. చంద్రబాబు పాలనంతా పబ్లిసిటీ పీక్, ఫెర్మామెన్స్ వీక్. 2024–25లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు (జీఎస్‌డీపీ) 11.75 శాతంగా చంద్రబాబు చెప్పుకొస్తారు. దేశ జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) వృద్ధి రేటు 9.8 శాతం మాత్రమేనని.. దేశం కంటే రాష్ట్రం ఆర్థిక వృద్ధిలో దూసుకుపోతోందంటూ చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటారు. ఇక 2025–26 రాష్ట్ర జీఎస్‌డీపీ గ్రోత్‌రేటు 10.75 శాతంగా తన ఆఫీసులో కూర్చుని అంకెలు రాసుకుంటారు. ఇదే సమయంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8 శాతమేనని.. దేశం కంటే ఆర్థిక వృద్ధిలో రాష్ట్రం దూసుకెళ్తోందంటూ తన డబ్బా తానే మోగించడం మొదలుపెడతారు. ఫ్యాబ్రికేటెడ్ (మోసపూరిత) అంకెలతో తన డప్పు తానే కొట్టుకోవడం మనకంతా కనిపిస్తూనే ఉంది.

అసమర్థ ఆర్థిక నిర్వహణకు ఇది సాక్ష్యం కాదా?

రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధిరేటులో ఉంది అంటే.. రాష్ట్రంలోని అన్ని రంగాలు పురోగతి సాధిస్తున్నాయని అర్థం. వ్యవసాయం, తయారీ, సేవలు రంగాలు వేగంగా పరిగెడుతున్నాయని దాని అర్థం. మరి చంద్రబాబు చెప్పిన ఆ లెక్కలు నిజమే అయితే.. జీఎస్‌డీపీ ఆ విధంగా పెరిగి ఉంటే అది ప్రజల తలసరి ఆదాయంలో కూడా ప్రతిబింబించాలి కదా? అదే రీతిలో తలసరి ఆదాయం పెరిగి ఉండాలి కదా? తలసరి ఆదాయం నిజంగానే పెరిగి ఉంటే.. తద్వారా ప్రజల కొనుగోళ్ల శక్తి కూడా పెరిగి ఉండాలి కదా? తద్వారా ప్రభుత్వానికి వచ్చే పన్ను ఆదాయాలు కూడా పెరిగి ఉండాలి కదా? రాష్ట్రం పురోగతిలో ఉంది.. జీఎస్‌డీపీ వృద్ధి రేటు విపరీతంగా ఉంది అంటే.. ప్రజల చేతుల్లో డబ్బులు, ఆదాయాలు దండిగా ఉండాలి. ఆ డబ్బులతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఉండాలి. తద్వారా రాష్ట్రాల పన్ను ఆదాయం పెరగాలి కదా? ఇదంతా ఒక సైకిల్! మరి వాస్తవంగా ఇది జరిగిందా..? కనిపించిందా? అని ఒకసారి పరిశీలిస్తే.. చంద్రబాబు అధికారం చేపట్టిన తొలి సంవత్సరం 2024–25లో రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,19,927 కోట్లు వస్తుందని బడ్జెట్‌లో చెప్పారు. కానీ ఆ ఏడాది వాస్తవంగా వచ్చిన ఆదాయం రూ.94,937 కోట్లు మాత్రమే. ఆశ్చర్యం ఏమిటంటే..

"చంద్రబాబు చెప్పిన ఆ లెక్కలు నిజమే అయితే.. జీఎస్‌డీపీ ఆ విధంగా పెరిగి ఉంటే.. అది ప్రజల తలసరి ఆదాయంలో ప్రతిబింబించాలి కదా? అదే రీతిలో తలసరి ఆదాయం పెరిగి ఉండాలి కదా? తలసరి ఆదాయం నిజంగానే పెరిగి ఉంటే.. తద్వారా ప్రజల కొనుగోళ్ల శక్తి కూడా పెరిగి ఉండాలి కదా? తద్వారా ప్రభుత్వానికి వచ్చే పన్ను ఆదాయాలు కూడా పెరిగి ఉండాలి కదా?"

"వాస్తవానికి బాబు పాలనలో రాష్ట్రానికి ఆదాయాలు రాకపోగా.. తగ్గుతున్నాయి. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు పక్కదోవ పట్టి బాబు జేబులోకి, ఆయన ఎమ్మెల్యేలు, బినామీల జేబుల్లోకి పోతున్నాయి. రాష్ట్రంలో దోచుకో.. పంచుకో.. తినుకో నడుస్తోంది. ఇసుక నుంచి మట్టి, సిలికా, లేటరైట్, గ్రానైట్, లిక్కర్ మాఫియా.. ఇలా ఏది తీసుకున్నా దోపిడీనే. ప్రభుత్వ భూములు ఎడాపెడా నచ్చిన వారికి కట్టబెట్టి వనరులన్నీ దోచేస్తున్నారు. అందుకే రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు"

– మాజీ సీఎం వైఎస్ జగన్

దేశంలో చిట్ట చివరి నుంచి రెండో స్థానం..

నిజంగా ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మొదటి తొమ్మిది నెలలు రాష్ట్ర సొంత పన్నుల ఆదాయాలను మా ప్రభుత్వ హయాంలో 2023–24 తొమ్మిది నెలల ఆదాయాలతో పోలిస్తే సగటు వృద్ధిరేటు 1.97 శాతం మాత్రమే. ఈమధ్య కాగ్ 23 రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను విడుదల చేసింది. ఈ రెండేళ్లలో సొంత పన్నుల ఆదాయాల వృద్ధిని పరిశీలిస్తే సగటున 1.97 శాతంతో మన రాష్ట్రం దేశంలో 23 రాష్ట్రాల్లో చివరి నుంచి రెండో స్థానంలో నిలిచింది. బాబు అసమర్థత ఆర్థిక నిర్వహణకు ఇది సాక్ష్యం కాదా?

2023–24 వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చివరి సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయం రూ.93,084 కోట్లతో పోలిస్తే.. పెరుగుదల కేవలం 1.97 శాతం మాత్రమే. అంటే బడ్జెట్‌లో చంద్రబాబు లెక్కలేసిన రూ.1,19,927 కోట్లు గాలికి ఎగిరిపోయాయి. ఇక 2025–26లో కూడా వాస్తవంగా రూ.94,937 కోట్లు వచ్చినట్లు కనిపిస్తుంటే.. బడ్జెట్ గారడీతో రాష్ట్ర సొంత ఆదాయాలు రూ.1,27,703 కోట్లుగా చంద్రబాబు చూపించారు. కానీ.. పది నెలలకు సంబంధించి కాగ్ విడుదల చేసిన డేటా (గణాంకాలు) చూస్తే 2025–26లో రాష్ట్ర సొంత ఆదాయం రూ.75,964 కోట్లు మాత్రమే వచ్చింది. అదే అంతకుముందు పది నెలల కాలానికి (2024–25) వచ్చింది రూ.72,864 కోట్లు. అంటే.. పెరుగుదల కేవలం 4.25 శాతం మాత్రమే. పది నెలల కాలానికి రూ.75,964 కోట్ల ఆదాయం వస్తే.. బడ్జెట్‌లో రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం ఏకంగా రూ.1,27,703 కోట్లు వస్తుందని చూపించారు. మరో రెండు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నా వాస్తవాలు చెప్పకుండా.. ఇంకా మోసం చేస్తూ దాన్ని రూ.1,12,412 కోట్లుగా సవరించారు. అంటే.. మిగిలిన రెండు నెలల కాలంలో ఏకంగా రూ.36,448 కోట్ల మేర ఆదాయాలు వస్తాయని గారడీ లెక్కలు చూపించారు. 2025–26లో రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం నెలకు సగటున రూ.7,596 కోట్లే. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం చూస్తే ఈ ఏడాది మొత్తం మీద రూ.95,000 కోట్లు వస్తే గగనం. కానీ ఈ పెద్ద మనిషి మళ్లీ 2026–27లో రాష్ట్ర సొంత ఆదాయాలు ఏకంగా రూ.1,37,320 కోట్లు వస్తాయని చూపిస్తున్నారు. అంటే రాష్ట్ర సొంత ఆదాయంలో దాదాపు 45 శాతం పెరుగుదల!! అది సాధ్యమేనా? గత బడ్జెట్‌లో కూడా ఇలాగే చూపిస్తే వచ్చిన వృద్ధి రేటు కేవలం 3.4 శాతమే.

ఇలా జల్సాలు చేసిన వారు ఎవరైనా ఉన్నారా?

చంద్రబాబు దగ్గర నుంచి లోకేశ్, పవన్‌కళ్యాణ్ వరకు విమానం, హెలికాప్టర్లతో గాలిలో తిరుగుతున్నారు. సీఎం కుమారుడు ఒక పూట విజయవాడలో ఉంటే ఇంకోపూట హైదరాబాద్‌లో ఉంటారు. క్రికెట్ మ్యాచ్ కోసం కొలంబో వెళ్లి ఉదయమే విజయవాడ చేరుకుని సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. ఇలా అంతా ప్రైవేటు విమానాల్లోనే తిరుగుతున్నారు. దేశంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా జల్సాలు చేసిన వారు ఎవరైనా ఉన్నారా? ప్రైవేటు ఫ్లైటులో కొలంబో వెళ్లి మ్యాచ్ చూస్తాడు. టీవీలో చూస్తే కనిపించదా? క్రికెట్ అంటే అభిమానం ఉంటే టీవీలో చూడొచ్చు కదా! నేను కూడా టీవీలోనే మ్యాచ్ చూశా. ఇలా అయితే రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయి?

అప్పులపై అదే గోబెల్స్ ప్రచారం..

ఇక అప్పుల విషయానికి వస్తే మళ్లీ మళ్లీ అదే గోబెల్స్ ప్రచారాలు! మనం ఎన్నిసార్లు చెప్పినా, వాస్తవాలు చూపించినా, సాక్ష్యాధారాలు ఇచ్చినా అవే అబద్ధాలు! బాబు నైజం కుక్కతోక వంకర లాంటిదే! మొన్నటి బడ్జెట్ ప్రసంగంలో కూడా రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మేం మిగిల్చామంటారు. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలిసిపోతాయని బడ్జెట్‌లో రాష్ట్ర అప్పుల గురించి వాల్యూం నెంబర్ 6లో టేబుల్ పూర్తిగా ఎత్తేశారు. ఇది ఎప్పుడూ జరగలేదు. చంద్రబాబూ..! మీరు దాచి పెట్టొచ్చుకానీ.. మీ తొలి బడ్జెట్ 2024–25 డాక్యుమెంట్‌లోనే రాష్ట్రానికి చెందిన అప్పుల గురించి స్పష్టంగా రాశారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 'కాగ్' లెక్కలు 24–25లో రిలీజ్ చేస్తారు. పోనీ ఆ ఆడిటెడ్ లెక్కలు చూసినా అప్పుల గురించి తెలుస్తుంది. చంద్రబాబు మొదటి బడ్జెట్ చూసినా కనిపిస్తుంది. రాష్ట్రానికి ఎన్ని అప్పులు ఉన్నాయి? ఎవరి హయాంలో ఎంత అప్పు చేశారు? అనేది స్పష్టంగా టేబుల్స్ రూపంలో ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్ర ప్రభుత్వ అప్పు రూ.4,91,734 కోట్లు. గ్యారంటీ ఇచ్చిన అప్పు రూ.1,54,797 కోట్లు. ఈ రెండు కలిపితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి ఎంత అప్పు అన్నది తెలుస్తుంది. 2014–19లో చంద్రబాబు సర్కార్ దిగిపోయే నాటికి.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చే నాటికి రూ.3,90,247 కోట్ల అప్పులు ఉన్నాయి. కాగ్ లెక్కలు చూసినా ఇవే విషయాలు కనిపిస్తున్నాయి. 2014లో రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ఉన్న అన్ని రకాల అప్పులు రూ.1,40,717 కోట్లు కాస్తా చంద్రబాబు దిగిపోయే నాటికి రూ.3,90,247 కోట్లకు ఎగబాకాయి. అంటే 2014–19 మధ్య చంద్రబాబు రూ.2,49,350 కోట్ల అప్పులు చేశారు. చంద్రబాబు హయాంలో అప్పుల వార్షిక వృద్ధిరేటు (సీఏజీఆర్) 22.63 శాతంగా ఉంది. ఇక మా ప్రభుత్వంలో.. చంద్రబాబు దిగిపోతూ అప్పగించిన రూ.3,90,247 కోట్ల అప్పులతో మేం స్టార్ట్ అయితే మేం దిగిపోయే నాటికి ఉన్న మొత్తం అప్పు రూ.7,21,917 కోట్లు. అంటే మా హయాంలో చేసిన నికర అప్పు రూ.3,31,670 కోట్లు. అంటే.. మా ప్రభుత్వంలో అప్పుల సీఏజీఆర్ కేవలం 13.09 శాతమే. ఇది కాగ్ దగ్గర నుంచి, బడ్జెట్ డాక్యుమెంట్లు, అన్ని ప్రభుత్వ లెక్కల్లో కనిపిస్తాయి. కానీ చంద్రబాబు మాత్రం టేప్ రికార్డర్ ఆన్ చేసి గోబెల్స్ ప్రచారం చేస్తారు. అన్ని రకాల అప్పులు కలిపి మేం దిగిపోయేనాటికి రూ.7,21,917 కోట్లుగా కనిపిస్తుంటే... మళ్లీ బడ్జెట్ ప్రసంగంలో రూ.9.74 లక్షల కోట్లు అప్పులు మాకు మిగిల్చిపోయారంటూ అబద్ధాలు ఆడటం ఎందుకు? బాధ్యత గల స్థానంలో ఉండి అబద్ధాలు ఆడటం ఎంత వరకు సబబు?

సంపద సృష్టిస్తానంటూ అప్పుల్లో రికార్డు బద్దలు

రాష్ట్ర పురోగతి గురించి మాట్లాడినప్పుడు మూలధన వ్యయం చాలా ముఖ్యం. మూలధన వ్యయం కింద ఎంత ఖర్చు చేశారన్నది కీలకం. 2025–26లో మూలధన వ్యయం కింద రూ.40,635 కోట్లు వ్యయం చేస్తామని బడ్జెట్‌లో చూపించి సవరించిన అంచనాల్లో రూ.33,134.63 కోట్లకు తగ్గించారు. కానీ పది నెలల్లో ఖర్చు చేసింది రూ.21,675.31 కోట్లు మాత్రమే. అంతకుముందు సంవత్సరం 2024–25లో మూలధన వ్యయం రూ. 32,712.84 కోట్లుగా చూపించి సవరించిన బడ్జెట్‌లో రూ.24,072.46 కోట్లకు తగ్గించి.. చివరికి రూ.16,141.28 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే సవరించిన అంచనాల్లో కూడా ఆడుకుంటున్నారు. సొంత ఆదాయం, మూలధన వ్యయం.. ఇలా అన్ని విషయాల్లోనూ మోసం కనిపిస్తూనే ఉంది. ఇక 2026–27లో రూ.48,097 కోట్లు ఖర్చు పెడతామంటున్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన బిల్డప్ ఏమిటి..? తాను సీనియర్‌నని.. సంపద సృష్టిస్తానని.. అప్పులపై ఆధారపడబోనని కబుర్లు చెప్పాడు. ఇవాళ పరిస్థితి ఏమిటంటే.. గతంలో ఎప్పుడూ లేని విధంగా అప్పులు చేస్తూ ఆల్ టైమ్ రికార్డులు బద్దలు కొడుతున్నారు. కానీ.. ప్రజలకు స్కీమ్‌లు లేవు.. ఉన్న పథకాలన్నీ రద్దు.. సూపర్ సిక్స్‌లన్నీ మోసాలు.. చేసిన అప్పులంతా ఎక్కడికి పోతున్నాయంటే.. దోచుకో.. పంచుకో.. తినుకో..! ఇదే బాబు మార్కు పరిపాలన!!

రాష్ట్ర ఆదాయం తగ్గుతోంది..

బాబు, ఎమ్మెల్యేలు, బినామీల జేబుల్లోకి వెళ్తోంది..

సొంత ఆదాయాల విషయంలో కేంద్రం 9.64 శాతం పురోగతి సాధిస్తే.. మన రాష్ట్ర పురోగతి 1.97 శాతమే. మనం మిగతా రాష్ట్రాలకు దరిదాపుల్లో కూడా లేం. కానీ చంద్రబాబు మాత్రం వృద్ధిరేటులో దూసుకుపోతున్నాం.. దేశం కంటే పైస్థాయిలో ఉన్నాం.. 2024–25లో ఏపీ 11.75 శాతం అయితే, దేశం 9.8 శాతమే.. 2025–26లో రాష్ట్రం 10.75 శాతం అయితే, దేశం కేవలం 8 శాతమే అని అంటారు. కేంద్రం సొంత ఆదాయాల్లో 9.64 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తే జీడీపీలో నమోదైన వృద్ధి 9.8 శాతంగా ఉంది. మరి రాష్ట్ర సొంత ఆదాయంలో 1.9 శాతం మాత్రమే వృద్ధి ఉన్న ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా జీఎస్‌డీపీలో 11.75 శాతం, 10.75 శాతం వృద్ధిని నమోదు చేస్తుంది? ఎవరి చెవిలో పువ్వులు పెట్టడానికి ఈ అంకెలు? వాస్తవానికి బాబు పాలనలో రాష్ట్రానికి ఆదాయాలు రాకపోగా.. తగ్గుతున్నాయి. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు పక్కదోవ పట్టి బాబు జేబులోకి, ఆయన ఎమ్మెల్యేలు, బినామీల జేబుల్లోకి పోతున్నాయి. రాష్ట్రంలో దోచుకో.. పంచుకో.. తినుకో నడుస్తోంది. ఇసుక నుంచి మట్టి, సిలికా, లేటరైట్, గ్రానైట్, లిక్కర్ మాఫియా.. ఇలా ఏది తీసుకున్నా దోపిడీనే. ప్రభుత్వ భూములు ఎడాపెడా నచ్చిన వారికి కట్టబెట్టి వనరులన్నీ దోచేస్తున్నారు. అందుకే రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు.

అంచనాలు బారెడు..

Particulars	BE for FY 2025-26	First ten months of FY 2025-26	First ten months of FY 2024-25	Growth in FY 2025-26 over FY 2024-25 (10 month period)	RE for FY 2025-26 being shown now
State Goods & Services Tax	40,718	27,693	26,789	3.37%	39,336
Stamps & Registration	13,150	9,103	7,182	26.74%	11,025
Land Revenue	222	193	196	-1.23%	255
Sales Tax	20,874	14,777	14,300	3.34%	18,007
State Excise Duty	27,097	14,968	16,032	-6.64%	23,648
Other Taxes	6,522	4,554	4,362	4.40%	5,816
State's own tax revenues	**1,08,584**	**71,287**	**68,860**	**3.52%**	**98,088**
States Non-tax revenues	**19,119**	**4,676**	**4,004**	**16.80%**	**14,324**
States own revenues	1,27,703	75,964	72,864	4.25%	1,12,412
Funds from Central Government	**90,274**	**56,955**	**55,711**	**2.23%**	**84,496**
Tax devolutions	57,989	46,126	43,472	6.11%	56,683
Grants in aid from CG	32,284	10,828	12,239	-11.53%	27,813
Revenue Receipts	**2,17,976**	**1,32,918**	**1,28,575**	**3.38%**	**1,96,908**
Loans and Advances	26	42	18	136.24%	26
Debt	**79,927**	**90,768**	**83,103**	**9.22%**	**79,927**
Total receipts	**2,97,929**	**2,23,728**	**2,11,695**	**5.68%**	**2,76,860**

2025-26 బడ్జెట్‌లో రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,27,703 కోట్లు వస్తుందని పేర్కొనగా, 10 నెలల్లో వచ్చింది కేవలం రూ.75,964 కోట్లు మాత్రమే

అది సాధ్యమేనా..?

Particulars	BE for FY 2025-26	First ten months of FY 2025-26	RE for FY 2025-26	Estimated receipt in last two months of FY 2025-26	Average monthly receipt during first 10 months of FY 2025-26	Average monthly receipt over last two months expected	% growth estimated over last two months
State Goods & Services Tax	40,718	27,693	39,336	11,643	2,769	5,822	110.22%
Stamps & Registration	13,150	9,103	11,025	1,922	910	961	5.57%
Land Revenue	222	193	255	62	19	31	60.85%
Sales Tax	20,874	14,777	18,007	3,230	1,478	1,615	9.28%
State Excise Duty	27,097	14,968	23,648	8,681	1,497	4,340	189.97%
Other Taxes	6,522	4,554	5,816	1,263	455	631	38.64%
State's own tax revenues	**1,08,584**	**71,287**	**98,088**	**26,800**	**7,129**	**13,400**	**87.97%**
States Non-tax revenues	**19,119**	**4,676**	**14,324**	**9,648**	**468**	**4,824**	**931.60%**
States own revenues	1,27,703	75,964	1,12,412	36,448	7,596	[illegible]	[illegible]
Funds from Central Government	**90,274**	**56,955**	**84,496**	**27,541**	**5,695**	**13,771**	**141.78%**
Tax devolutions	57,989	46,126	56,683	10,557	4,613	5,278	14.43%
Grants in aid from CG	32,284	10,828	27,813	16,985	1,083	8,492	684.28%
Revenue Receipts	**2,17,976**	**1,32,918**	**1,96,908**	**63,990**	**13,292**	**31,995**	**140.71%**
Loans and Advances	26	42	48	7	4	3	-15.34%
Debt	**79,927**	**90,768**	**80,567**	**-10,200**	**9,077**	**-5,100**	**-156.19%**
Total Source of Funds	**2,97,929**	**2,23,728**	**2,77,524**	**53,796**	**22,373**	**26,898**	**20.23%**

కేవలం రెండు నెలల్లో 140 శాతం అధికంగా ఆదాయం వస్తుందని చెబుతున్న లెక్కలు...

ఇదీ మూలధన వ్యయం

Capital Expenditure for FY 2024-25	
Particulars	Amount (Cr.)
BE for Capital Expenditure for FY 2024-25	32,712.84
RE for Capital Expenditure for FY 2024-25	24,072.46
Actual Capital Expenditure for FY 2024-25	16,141.28

Capital Expenditure for FY 2025-26	
Particulars	Amount (Cr.)
BE for Capital Expenditure for FY 2025-26	40,635.72
RE for Capital Expendture for FY 2025-26	33,134.63
Capital expenditure during first 10 months	21,675.31

చంద్రబాబు హయాంలో మూలధన వ్యయం ప్రకటనలు, చివరికి వెచ్చించిన లెక్కలు ఇవీ...

20 నెలల్లో రికార్డు అప్పులు..

ఈ ప్రభుత్వం చేసిన అప్పులు చూస్తే ఇంకా ఆశ్చర్యం వేస్తోంది. మా ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,31,671 కోట్లు చేస్తే.. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల్లోనే రూ.3,17,448.61 కోట్ల అప్పులు చేశారు. వాస్తవాలన్నీ ఆధారాలతో సహా కనిపిస్తున్నా ఇంకా వాళ్లు బడ్జెట్ డాక్యుమెంట్స్‌తో ఆటలు (గేమ్) ఆడుతుండటం ఆశ్చర్యమేస్తోంది. ప్రభుత్వం చేసిన అప్పులను బడ్జెట్ డాక్యుమెంట్స్‌లో పారదర్శకంగా చూపించడంలేదు. 2025–26లో మొదటి పది నెలల కాలంలోనే ఈ ప్రభుత్వం చేసిన అప్పులు రూ.90,768 కోట్లు. చివరి రెండు నెలలూ అప్పులు చేస్తూనే ఉన్నారు. కానీ బడ్జెట్ ప్రతులు చూస్తే 2025–26 సవరించిన అంచనాల్లో అప్పు రూ.80,567 కోట్లు మాత్రమే చూపిస్తున్నారు. కాగ్ లెక్కల్లో పది నెలలకే రూ.90,768 కోట్లు అప్పులు కనిపిస్తుంటే.. 12 నెలలకు అప్పులు రూ.10 వేల కోట్లు తగ్గించి రూ.80,567 కోట్లుగా చూపించారు. అంటే అప్పులను పారదర్శకంగా చూపించకుండా ఎక్కడెక్కడో సర్దుబాటు (ఎడ్జెస్ట్) చేస్తున్నారు. పబ్లిక్ అకౌంట్స్ అంటే ప్రభుత్వ ఉద్యోగుల డబ్బులు ఎడాపెడా వాడేస్తున్నారు. ఉద్యోగులకు రూ.35,000 కోట్ల మేర బకాయిలున్నాయి. జీతాలు పెంచకపోగా వాళ్ల నిధులను వాడుకుంటూ ఆటలు (గేమ్స్) ఆడుతున్నారు.

అప్పులు ఇలా...





చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన 20 నెలల్లో చేసిన మొత్తం ప్రభుత్వ అప్పు, ప్రభుత్వ గ్యారెంటీతో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు చేసిన అప్పుల వివరాలు



వైఎస్ జగన్ హయాంలో అప్పుల వివరాలు

Debt and Other Liabilities of the State Government (Rs Crs)			
Particulars	As on State Bifurcation Date	As of 31st March, 2019	As of 31st March, 2024
Public Debt and Public Account (Direct Government Debt)	1,18,051	2,57,510	4,91,734
CAGR of Direct Government debt		[illegible]	[illegible]
Government guaranteed debt of public sector corporations (Contingent Liability)	14,028	55,508	1,54,797
CAGR of Government Guaranteed debt		[illegible]	[illegible]
Total State Government debt and State Government guaranteed debt	1,32,079	3,13,018	6,46,531
CAGR of Direct Debt & Other Contingent Liabilities		[illegible]	[illegible]
Non-guaranteed liability of State PSU (Power sector)	8,638	77,229	75,386
CAGR of Non-Guaranteed liabilities of State PSUs		[illegible]	[illegible]
Grand Total of liabilities including guaranteed and non-guaranteed liabilities	1,40,717	3,90,247	7,21,918
Liabilities increase during periods of different regimes		2,49,350	[illegible]
CAGR of Govt. debt and guaranteed and non-guaranteed liabilities of PSUs		[illegible]	[illegible]

Source – CAG, annual reports of PSUs, State Government Budget documents

Liabilities contracted or permitted by present Government	Amount (Cr.)
Fiscal deficit for FY 25	81,622.10
Fiscal deficit up to January in FY 26	90,767.94
SDL issuances in Feb 2026 to date	3,800.00
Off-budget borrowings through Civil Supplies Corp.	7,000.00
Off-budget borrowings through Markfed	19,900.00
Off-budget borrowings through APMDC	9,000.00
Off-budget borrowings through APPFC	9,610.00
Off-budget borrowings through APDISCOMs & APPDCL	12,110.57
Off-budget borrowings through APMIDL	1,000.00
Off-budget borrowings through LIM corp	10,000.00
Off-budget borrowings through APRIC	8,500.00
Off-budget borrowings through AP Beverages Corporation	11,850.00
Off-budget borrowings through AP TIDCO	4,451.00
Borrowings for capital city construction	47,837.00
Total	3,17,448.61

వైఎస్ జగన్ హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.3,31,671 కోట్లు అని తేల్చిన కాగ్, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కాపీలు

ఆచరణలో సాధ్యమేనా..?

Particulars	First ten months of FY 2025-26	Realistic estimation of receipts during FY 2025-26	Budget for FY 2026-27	Growth assumed
State Goods & Services Tax	27,693	34,893	45,078	[illegible]
Stamps & Registration	9,103	11,469	18,701	[illegible]
Land Revenue	193	243	279	[illegible]
Sales Tax	14,777	18,619	24,126	[illegible]
State Excise Duty	14,968	18,859	30,067	[illegible]
Other Taxes	4,554	5,738	7,659	[illegible]
State's own tax revenues	**71,287**	**89,822**	**1,25,910**	[illegible]
States Non-tax revenues	**4,676**	**5,892**	**11,474**	[illegible]
States own revenues	**75,964**	**95,714**	**1,37,384**	[illegible]
Funds from Central Government	**56,955**	**71,763**	**96,756**	**34.83%**
Tax devolutions	46,126	58,119	64,298	10.63%
Grants in aid from CG	10,828	13,644	32,458	137.90%
Revenue Receipts	**1,32,918**	**1,67,477**	**2,34,140**	**39.80%**

బడ్జెట్‌లో పేర్కొన్న ప్రకారం పన్ను ఆదాయం ఇంత పెరుగుతుందా?

తగ్గిన పన్నుల ఆదాయం

Particulars	First nine months of FY 2023-24	First nine months of FY 2025-26	Compounded Annual Growth Rate (over two year period)
State Goods & Services Tax	23,078.78	24,691.62	3.44%
Stamps & Registration	7,025.24	8,081.81	7.26%
Land Revenue	35.57	189.05	130.54%
Sales Tax	[illegible]	[illegible]	[illegible]
State Excise Duty	11,308.85	13,114.34	7.69%
Other Taxes	[illegible]	[illegible]	[illegible]
State's own tax revenues	60,893.46	63,316.62	[illegible]
States Non-tax revenues	3,971.46	4,142.24	2.13%
States own revenues	64,864.92	67,458.86	1.98%
Funds from Central Government	54,260.93	50,786.12	-3.25%
Tax devolutions	30,242.75	42,014.45	17.87%
Grants in aid from CG	24,018.18	8,771.67	-39.57%
Revenue Receipts	1,19,125.85	1,18,244.98	-0.37%
Debt	69,716.33	85,271.89	10.60%
Capital Expenditure	19,202.54	19,224.34	0.06 %

2023-24తో పోలిస్తే 2025-26లో తగ్గిన సేల్స్ టాక్స్, ఇతర పన్నుల ఆదాయం

పన్ను ఆదాయంలో 22వ స్థానంలో..



పన్నుల ఆదాయంలో దేశంలో 22వ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్

విద్యారంగ సమస్యలపై 3న మహాధర్నాలు

సాక్షి, అమరావతి: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం మార్చి 3న జిల్లా కేంద్రాల్లో మహాధర్నాలు నిర్వహిస్తామని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించినట్టు ప్రకటించారు. 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతి, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిల చెల్లింపు, పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు, 11వ పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

సర్వీసును 33 ఏళ్లకు పరిమితం చేయడం తగదు

బహుజన టీచర్స్ అసోసియేషన్

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఏపీ సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్స్–2026 ముసాయిదాలో ఉద్యోగి సర్వీసును 33 ఏళ్లకే పరిమితం చేయడాన్ని బహుజన టీచర్స్ అసోసియేషన్ ఖండించింది. ఉద్యోగి తన సర్వీసులో వ్యక్తిగత అవసరాలు, అనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపయోగించుకున్న జీతం నష్టం సెలవును పెన్షన్ లెక్కింపులో కౌంట్ చేసేవారని, అయితే నూతన నిబంధనల్లో ఇది లేదని, దీంతో ఉద్యోగులు అధికంగా నష్టపోతారని బీటీఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూపతి రామారావు, చిట్టెటి రమేష్ పేర్కొన్నారు. ఉద్యోగులను ఇబ్బంది పెట్టే నిబంధనలు తొలగించాలని డిమాండ్ చేశారు. నూతన డ్రాఫ్ట్ పెన్షన్ రూల్స్ 2026పై గుర్తింపు పొందిన సంఘాలతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసే రిజిస్టర్డ్ సంఘాల అభిప్రాయాలను కూడా తీసుకోవాలని కోరారు.

24న ఆర్టీసీ డిపోల వద్ద ధర్నాలు

ఎన్ఎంయూ నేతల వెల్లడి

సాక్షి, అమరావతి: ఆర్టీసీ డిపోలు, భూములను ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయూ) చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ-బస్సుల నిర్వహణ పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేసింది. ఆర్టీసీయే స్వయంగా ఈ-బస్సులను నిర్వహించాలని డిమాండ్ చేసింది. ప్రైవేటు సంస్థలకు ఆర్టీసీ డిపోలను అప్పగించాలన్న టీడీపీ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 24న అన్ని డిపోల వద్ద ధర్నాలు చేస్తామని ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పీవీ రమణా రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

నిధి పోర్టల్‌లో ఎయిడెడ్ సిబ్బంది వివరాలు నమోదు చేయాలి

టీచర్స్ గిల్డ్ డిమాండ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని 739 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 2,800 ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను నిధి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.చిట్టిబాబు, ఎలీ చిన్నప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవోల ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఎయిడెడ్ ఉపాధ్యాయులతో పాటు ఈ ఏడాది మార్చిలో ఉద్యోగ విరమణ చేసే వారి వివరాలు నిధి పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో పాటు మండల డ్రాయింగ్ ఆఫీసర్లుగా ఎంఈవోలను నియమించిందన్నారు. అయితే కొన్ని మండలాల్లో ఎంఈవోలు వివరాలు నమోదు చేయకుండా ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతున్నారని గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. ఎయిడెడ్, డిప్యుటేషన్‌పై ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతభత్యాలు సకాలంలో చెల్లించని ఎంఈవోలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఎయిడెడ్ పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో సర్దుబాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు రాజీనామా చేయాలి

- అజిత్ పవార్ విమాన ప్రమాదం వెనుక కుట్ర కోణం
- వీఎస్ఆర్ యాజమాన్యంతో టీడీపీ నేతల చీకటి బంధం!
- రూ.35 కోట్ల విలువైన విమానానికి రూ.265 కోట్ల బీమా వెనుక మర్మమేంటి?
- మహారాష్ట్ర ఎన్సీపీ ఎమ్మెల్యే రోహిత్ పవార్
- ఇప్పటికే సీబీఐ విచారణ కోరిన అజిత్ సతీమణి

రోహిత్ పవార్

సాక్షి, న్యూఢిల్లీ: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సహా ఐదుగురి ప్రాణాలను బలిగొన్న ఘోర విమాన ప్రమాద ఘటనకు కారణమైన చార్టర్డ్ విమానయాన సంస్థ వీఎస్ఆర్ వెంచర్స్‌ను కాపాడేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నందున సదరు మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఎన్సీపీ (శరద్‌పవార్) ఎమ్మెల్యే రోహిత్ పవార్ గురువారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ప్రమాదం వెనుక 'ఇన్సూరెన్స్' కోణం కూడా ఉన్నట్లు రోహిత్ పవార్ తీవ్ర ఆరోపణ చేశారు. విమానం కొనుగోలు ధర రూ.35 కోట్లు అయితే.. దాని ప్రస్తుత మార్కెట్ విలువ కేవలం రూ.10 నుంచి రూ.15 కోట్లు మాత్రమేనని.. అయితే, ఆశ్చర్యకరంగా ఆ విమానానికి ఏకంగా రూ.55 కోట్ల ఇన్సూరెన్స్, అలాగే రూ.210 కోట్ల మేర లయబిలిటీ ఇన్సూరెన్స్ ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. లియర్ జెట్ విమాన ప్రమాదంలో ఆ చార్టర్డ్ విమానాన్ని నిర్వహించిన వీఎస్ఆర్ వెంచర్స్ సంస్థను తెలుగుదేశం పార్టీ పెద్దలు వెనకేసుకొస్తున్నారని రోహిత్ పవార్ ఆరోపించారు. విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడికి, తెలుగుదేశం పార్టీ పెద్దలకు వీఎస్ఆర్ కంపెనీ యజమానులతో అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని ఆయన చెప్పారు. వీఎస్ఆర్ సంస్థ యజమాని వీకే సింగ్ కుమారుడు రోహిత్‌సింగ్ వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు టీడీపీ కీలక నేతలు, మంత్రులు, మహారాష్ట్ర మాజీమంత్రులు కూడా హాజరయ్యారని రోహిత్ పవార్ ఆధారాలతో సహా బయటపెట్టారు. వీరి మధ్య ఇంతటి సాన్నిహిత్యం ఉండడంవల్లే విమానయాన సంస్థను వారు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. రామ్మోహన్ నాయుడు మంత్రిగా కొనసాగితే విచారణ పక్కదోవ పట్టే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తంచేశారు.

ప్రయాణికుల ప్రాణాలతో వీఎస్ఆర్ చెలగాటం

ప్రమాదానికి గురైన విమానంలో పరిమితికి మించి అదనపు ఇంధన ట్యాంకులను నింపారని, అవే విమానంలో బాంబుల్లా పేలాయని రోహిత్ పవార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'కేవలం బారామతి వరకు వెళ్లే విమానానికి అంత ఇంధనం ఎందుకు? అవసరమైతే హైదరాబాద్‌లో ఇంధనం నింపుకునే అవకాశం ఉన్నప్పటికీ అలా ఎందుకు చేయలేదు?' అని ఆయన ప్రశ్నించారు. ఈ దుర్ఘటన కేవలం ప్రమాదం కాదని, దీని వెనుక భారీ కుట్ర దాగి ఉందన్న అనుమానాలకు ఈ చిన్నచిన్న పరిణామాలే బలాన్నిస్తున్నాయని తేల్చిచెప్పారు. వీఎస్ఆర్ సంస్థ తమ విమానాలను కనీస స్థాయిలో కూడా మెయింటెనెన్స్ చేయకుండా వీవీఐపీలు, ఇతర ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతోందని మండిపడ్డారు. ప్రమాదం జరిగిన తర్వాత తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు, ఎక్కడా ఎలాంటి లోపాలు లేనట్లుగా ఆ సంస్థ యజమాన్యం డాక్యుమెంట్లను తారుమారు చేస్తోందని ఆరోపించారు.

మియామికి పారిపోయిన యజమానులు

ఈ మొత్తం వ్యవహారంలో వీఎస్ఆర్ వెంచర్ యజమాని వీకే సింగ్, ఆయన కుమారుడు రోహిత్ సింగ్ ఆచూకీపై రోహిత్ పవార్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ప్రమాదం జరిగిన వెంటనే రోహిత్ సింగ్ దేశం విడిచి పరారయ్యాడని, ప్రస్తుతం అతను మియామిలో ఉన్నాడని ఆరోపించారు. ఈ ఘటన జరిగిన వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించాల్సి ఉన్నప్పటికీ, అధికారులు అలా చేయకపోవడం దారుణమన్నారు.

రాజకీయ కుట్ర ఉందా?

ఇదిలా ఉంటే.. బలమైన నాయకులను అజిత్ పవార్ ఎదిరించినందున, ఆయన భద్రతపై గతంలోనే ఆందోళనలు వ్యక్తమయ్యాయని రోహిత్ పవార్ తెలిపారు. ఎన్సీపీ (శరద్ పవార్) వర్గం ఎన్డీయేలో చేరడం.. లేదా అజిత్ పవార్ ఎన్డీయే నుంచి తప్పుకోవడం వంటి ఊహాగానాల నేపథ్యంలో కొన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రమాదం వెనుక ఏదైనా రాజకీయ కుట్ర కోణం ఉందా అనేది తేలాల్సి ఉందన్నారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ సహా పలువురు ఎన్సీపీ నేతలు ఈ ఘటనపై సీబీఐ విచారణ కోరడాన్ని రోహిత్ పవార్‌స్వాగతించారు. మరోవైపు, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఈ ప్రమాదంపై ఫిబ్రవరి 27 నాటికి ప్రాథమిక నివేదికను విడుదలచేసే అవకాశముంది. ఈ తరుణంలో విమానయాన సంస్థకు, టీడీపీ నేతలకు మధ్య ఉన్న బంధంపై వస్తున్న తీవ్ర ఆరోపణలు జాతీయ స్థాయిలో కలకలం రేపుతున్నాయి.

సమగ్ర విచారణ జరపాల్సిందే: సుప్రియా సూలే

ఇక ఈ వ్యవహారంపై బారామతి ఎంపీ, అజిత్ పవార్ సోదరి సుప్రియా సూలే సైతం స్పందించారు. ప్రమాదానికి సంబంధించి ప్రతిరోజూ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని, ఈ ఘటనపై పారదర్శకమైన, సమగ్ర విచారణ జరగాలని ఆమె డిమాండ్ చేశారు. రోహిత్ పవార్ చేస్తున్న పోరాటం శాస్త్రీయమైనదంటూ మద్దతు పలికారు. విమాన ప్రమాదం వెనుక అసలు నిజాలు బయటికి రావాలని రోహిత్ పవార్ కోరుకుంటున్నాడని చెప్పారు. అందుకే సమగ్ర విచారణను కోరుతున్నామని సుప్రియా స్పష్టంచేశారు.

క్లుప్తంగా...

వైఎస్సార్‌సీపీలో పలు నియామకాలు

సాక్షి, అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం(మైదాన ప్రాంతం) అధ్యక్షుడిగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గానికి చెందిన గుండా సురేంద్ర నియమితులయ్యారు. అలాగే పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా ఎం.చోలరాజ కుమార్(రాయదుర్గం), యు.సుదర్శనరెడ్డి (రాయదుర్గం), మిట్టపల్లి భాస్కర్‌రెడ్డి (తంబళ్లపల్లి)ని నియమించారు.

'స్థానిక' ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు కమిషన్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌ను గురువారం నియమించింది. రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్‌మిశ్రా నేతృత్వంలో నియమించిన డెడికేటెడ్ కమిషన్ 45 రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని బీసీ సంక్షేమ శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఎస్.సత్యనారాయణ తెలిపారు.

ఇంజనీరింగ్ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

సాక్షి, అమరావతి: ఇంజనీరింగ్ పరిశ్రమల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ సభ్యులతో గురువారం వెలగపూడి సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి సమావేశమయ్యారు. ఇంజనీరింగ్ రంగ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి ఉత్పత్తి ప్రామాణీకరణ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎంఎస్ఎంఈ రుణాలకు గ్యారెంటీ, టీఆర్ఈడీఎస్ అమలును వేగవంతం చేయాలని, విద్యుత్ టారిఫ్ సమస్యలు పరిష్కరించాలని చాంబర్ ప్రతినిధులు కోరారు.

వ్యవసాయశాఖలో పదోన్నతులు

సాక్షి, అమరావతి: వ్యవసాయశాఖలో పెండింగ్‌లో ఉన్న సహాయ వ్యవసాయ సంచాలకులకు పదోన్నతులు కల్పించారు. మొత్తం 64 మందికి డిప్యూటీ డైరెక్టర్లుగా, అలాగే డిప్యూటీ డైరెక్టర్లు 13 మందికి జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇన్నర్ రింగ్ రోడ్డుపై కేసు మూసివేతకు నోటీసులు

- 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్' కింద మూసేస్తామన్న సీఐడీ
- అభ్యంతరం తెలుపుతూ పిటిషన్ వేసిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల
- రాజకీయ ప్రయోజనాల కోసం మూసివేస్తున్నారని ఆరోపణ

విజయవాడ లీగల్: అమరావతి రాజధాని నిర్ణయం జరగకముందు హెరిటేజ్ సంస్థకు లబ్ధి చేకూర్చేలా ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ జరిగిందని ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసును 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్' కింద క్లోజ్ చేయడానికి.. ఆ కేసులో ఫిర్యాదుదారుడైన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి బుధవారం ఏపీ సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో ఏవైనా అభ్యంతరాలుంటే వారం రోజుల్లోగా విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానంలో తెలపాలని నోటీసుల్లో పేర్కొంది. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అమరావతిని రాజధానిగా నిర్ణయించడానికి ముందే భూములు కొనుగోలు చేసేలా హెరిటేజ్ ఫుడ్స్‌కు లబ్ధి చేకూర్చారని అప్పట్లో ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు సీఐడీ నమోదు చేసిన కేసులో ప్రధాన నిందితులుగా అప్పటి సీఎం చంద్రబాబు, అప్పటి మంత్రి నారాయణ, నారా లోకేశ్ ఉన్నారు.

కోర్టును ఆశ్రయించిన ఆళ్ల

కాగా.. ఈ కేసులో పూర్తి ఆధారాలు ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా రాజకీయ ప్రయోజనాలతో కేసు మూసివేస్తున్నారని ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఈ కేసుపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలంటూ ఏసీబీ కోర్టులో గురువారం పిటిషన్ దాఖలు చేశారు. తన ఫిర్యాదును ఎఫ్ఐఆర్‌గా నమోదు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తన వాదన వినకుండా ఏసీబీ న్యాయస్థానం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకూడదని పిటిషన్‌లో కోరారు. అంతకుముందు మూసివేసిన ప్రతి కేసులో ఐఏఎస్ అధికారులు ఫిర్యాదుదారులుగా ఉండడంతో తన పదవిని ఉపయోగించి సీఎం చంద్రబాబు ఫిర్యాదుదారులతో కేసులను ఉపసంహరింపజేసుకున్నారని ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కొన్ని వందల ఆధారాలతో కేసు నమోదు చేసిన ఏపీ సీఐడీ.. ఇప్పుడు ఎలాంటి ఆధారాలు లేవంటూ కేసును ముగించే ప్రయత్నం చేయడం చట్ట వ్యతిరేకమని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో రామకృష్ణారెడ్డి తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలు వినిపించనున్నారు.

వినియోగదారుల కమిషన్లలో ఖాళీల భర్తీకి ఏం చర్యలు తీసుకుంటున్నారు?

- పూర్తి వివరాలతో కౌంటర్లు వేయండి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు ఆదేశం



సాక్షి, అమరావతి: రాష్ట్ర వినియోగదారుల, వివాదాల పరిష్కార కమిషన్, జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్లలో ఖాళీగా ఉన్న అధ్యక్ష, సభ్యుల పదవులను భర్తీ చేసేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ప్రశ్నించింది. ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 25కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్లలో ఖాళీగా ఉన్న అధ్యక్ష, సభ్యుల పోస్టులను భర్తీ చేయడం లేదని న్యాయవాది బి.సన్నీరాజ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ జరిపిన హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

'ఎన్‌హెచ్‌ఆర్‌సీ' పేరు దుర్వినియోగం చేస్తున్న ఎన్జీవోలు

- వాటిపై సుమోటోగా కేసు నమోదు
- అన్ని రాష్ట్రాల డీజీపీలకు నోటీసులు

సాక్షి, న్యూఢిల్లీ: జాతీయ మానవ హక్కుల సంఘం(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) పేరును దేశవ్యాప్తంగా కొన్ని ఎన్జీవోలు దుర్వినియోగం చేస్తున్నట్లు ఎన్‌హెచ్‌ఆర్‌సీ గుర్తించింది. దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎన్జీవోలపై సుమోటోగా కేసు నమోదు చేసినట్లు తెలిపింది. రాష్ట్రాల్లో బాధిత వర్గాల వారిని టార్గెట్ చేస్తున్న ఆ ఎన్జీవోలు 'ఎన్‌హెచ్‌ఆర్‌సీ' పేరుతో లెటర్లు, లోగోలు ఉపయోగిస్తూ దుర్వినియోగానికి పాల్పడటంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వాటిపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇలా చేస్తున్న ఎన్జీవోలపై రెండు వారాల్లో చర్యలు తీసుకోవాలని ఏపీ, తెలంగాణతో పాటు అన్ని రాష్ట్రాల డీజీపీలకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది.

అంబటికి అడుగడుగునా అడ్డంకులు

రాజమండ్రి, గుంటూరుల్లో పోలీసుల ఓవరాక్షన్ • వైఎస్సార్‌సీపీ శ్రేణులతో వాగ్వాదం

గుంటూరు- పెదకాకాని రోడ్డులో అంబటి రాంబాబుకు వేలు చూపిస్తూ మాట్లాడుతున్న కాకాని సీఐ నారాయణస్వామి

రాజమండ్రిలో పోలీసులు అడ్డుకోవడంతో పాదయాత్రగా వెళ్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తదితరులు

సాక్షి,రాజమహేంద్రవరం/పట్నంబజారు (గుంటూరు ఈస్ట్) : కూటమి ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా మోపిన కేసులో బెయిల్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్‌నేత అంబటి రాంబాబు గురువారం స్వస్థలం గుంటూరుకు వెళ్తుండగా పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. హైడ్రామా సృష్టించారు. తొలుత రాజమండ్రిలోని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నివాసం నుంచి బయలుదేరిన అంబటి కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఆయన వాహనం వెనుక మూడుకు మించి వాహనాలు ఉండకూడదని, రోడ్డుకం రైలు బ్రిడ్జి మీదుగా వెళ్లరాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంబటి వాహనం బయల్దేరిన వెంటనే కాన్వాయ్‌గా వస్తున్న పలు వాహనాలను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో జక్కంపూడి రాజాతోపాటు పలువురు వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. కాసేపు పోలీసులు, వైఎస్సార్‌సీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో అంబటి తన వాహనం దిగి వచ్చి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీరు అనుమతిస్తే.. కారులో గుంటూరు వెళ్తా.. లేదంటే పాదయాత్రగా వెళతా' అని స్పష్టం చేశారు. 30 యాక్ట్ అమల్లో ఉందని పోలీసులు చెప్పడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంటిపై టీడీపీ మూకలు దాడి చేసినప్పుడు లేని 30 యాక్ట్ ఇప్పుడు ఎందుకని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. చివరకు ఆయన రోడ్డుకం రైలు బ్రిడ్జి మీదుగా వైఎస్సార్‌సీపీ శ్రేణుల భారీ ర్యాలీ మధ్య గుంటూరు బయలుదేరి వెళ్లారు. ఆ తర్వాత కూడా పదేపదే పోలీసులు వాహనాలను అడ్డుకుంటూనే ఉన్నారు. పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కూడా ఆగ్రహం వ్యక్త చేశారు.

గుంటూరు జిల్లా కాజ టోల్‌గేట్ వద్ద..

అంబటి ర్యాలీగా గుంటూరు జిల్లా కాజ టోల్‌గేట్ వద్దకు రాగానే స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎదురేగి స్వాగతం పలికారు. ఆ సమయంలో వైఎస్సార్‌సీపీ నేతల వాహనాలను పోలీసులు అడ్డుకున్నారు. ఆ తర్వాత గుంటూరు–పెదకాకానిరోడ్డులోని రిలయన్స్ పెట్రోల్ బంకు వద్దకు ర్యాలీ చేరుకున్నప్పుడు సీఐ నారాయణస్వామి అత్యుత్సాహం ప్రదర్శించారు. బారికేడ్లు అడ్డు పెట్టి వాహనాలు, కార్యకర్తలను అడ్డుకున్నారు. దీంతో అంబటి కారు దిగి వచ్చి శాంతియుతంగా వెళుతున్నా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తనకు పైనుంచి ఆదేశాలు ఉన్నాయని, వాహనాలు రానిచ్చే ప్రసక్తే లేదని వేలు చూపిస్తూ సీఐ పరుష పదజాలాన్ని ఉపయోగించారు. దీంతో కొద్దిసేపు పోలీసులు పార్టీ నేతలతో వాగ్వాదానికి దిగారు.ఎంతసేపటికి బారికేడ్లు తీయకపోవటంతో వైఎస్సార్‌సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, తాడికొండ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబుతోపాటు పార్టీ నేతలు, కార్యకర్తలు బారికేడ్లను పక్కకు తొలగించేందుకు యత్నించడంతో తోపులాట జరిగింది. ఒక దశలో ఉద్రిక్తత నెలకొంది. చివరకు బారికేడ్లు పక్కకు తొలగించడంతో తిరిగి ర్యాలీ ప్రారంభమైంది. గుంటూరు మణిపురం ఓవర్‌బ్రిడ్జి వద్ద కూడా గుంటూరు వెస్ట్ డీఎస్పీ అరవింద్, పాతగుంటూరు పోలీసుస్టేషన్ ఎస్‌హెచ్‌వో వెంకటప్రసాద్, ఎస్ఐ రెహమాన్ హైడ్రామా సృష్టించారు. బారికేడ్లు అడ్డుపెట్టి వాహనాలను నిలిపివేశారు. దీంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలోనూ కొత్తపేట సీఐ వీరయ్యచౌదరి, లాలాపేట సీఐ ఏవీ శివప్రసాద్ ఓవరాక్షన్ చేశారు. వైఎస్సార్‌సీపీ ర్యాలీలో పాల్గొన్న వాహనాలను అడ్డుకున్నారు. మీడియా ప్రతినిధులపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా వాహనాలపైనా ఆంక్షలు విధించారు.

ఆ అధికారం పోలీసులకు లేదు

బహిరంగ సభలకు అనుమతి నిరాకరణపై హైకోర్టు స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: రాజకీయ పార్టీలు నిర్వహించే బహిరంగ సభలకు అనుమతిని నిరాకరించే అధికారం పోలీసులకు లేదని హైకోర్టు చెప్పింది. ఆ సభలను నియంత్రించే అధికారం మాత్రమే పోలీసులకు ఉందని స్పష్టం చేసింది. భారత యువజన చైతన్య పార్టీ (బీవైసీపీ) ఈ నెల 22న బీసీ సింహ గర్జన పేరుతో నిర్వహించతలపెట్టిన బహిరంగ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడాన్ని తప్పుపట్టింది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలను, సీబీఎస్ఈ పరీక్షలను సాకుగా చూపుతూ అనుమతి నిరాకరించడాన్ని ప్రశ్నించింది. సభ నిర్వహించేది ఆదివారమని, ఆ రోజున అసెంబ్లీ సమావేశాలు గానీ, సీబీఎస్ఈ పరీక్షలు గానీ లేవని గుర్తు చేసింది. బహిరంగ సభకు అనుమతి విషయంలో గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు ఈ అంశంపై తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. పిటిషన్ దాఖలు చేసిన బీవైసీపీ పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ తరపున సీనియర్ న్యాయవాది వై.వి.రవిప్రసాద్ వాదనలు వినిపిస్తూ పోలీసులు అధికార పార్టీ నిర్వహించే సభల విషయంలో ఓ రకంగా, మిగిలిన పార్టీల విషయంలో మరోరకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రామచంద్ర యాదవ్‌పై పలు కేసులున్నాయని ప్రభుత్వ సహాయ న్యాయవాది అజయ్ పేర్కొనగా, ఆ కేసుల వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి అవన్నీ వేర్వేరు అంశాలకు సంబంధించినవని, సభ అనుమతి షరతులను ఉల్లంఘించిన కారణంగా నమోదు చేసిన కేసులు కావని వ్యాఖ్యానించారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
PYDAH ANIMAL HUSBANDARY POLYTECNIC
Patavala Yanam Road, Kakinada, kakinada District, Ph : 73822 51826
Applications are invited for teaching posts
Qualification : B.V.Sc/ M.V.Sc
Walk-in with the latest resume on or before March 6th, 2026 or Send resume to
principalahpoly@pydah.edu.in

RGM GROUP OF INSTITUTIONS
NANDYAL - 518501, ANDHRA PRADESH.
CONTACT: 9849409495, 9866308423
We invite dynamic and result-oriented professionals to work as Admission Coordinators across various districts of Andhra Pradesh
Responsibilities:
- Student counselling and admission guidance
- Organising admission campaigns and outreach programs
- Achieving district-level admission targets
- Liaison with parents
Eligibility:
- MBA or any PG
- Prior experience in admissions/education marketing preferred
- Good local reach and mobility
Interested candidates may send their updated resume to rgmopportunities@gmail.com
Principal

WANTED FACULTY
DIRECT RECRUITMENT for a reputed Institution in TAMILNADU for Foundation & NEET/JEE in
Physics Chemistry Maths Biology Academic Coordinator
Need a right minded work attitude person
Working Hours: 8.30 AM to 5.00 PM
Walk-in Interview on 22-02-2026, Sunday from 10.00 am to 5.00 pm
Venue: Hotel ilapuram, Gandhi Nagar, Vijayawada.
MASTERJEE IITJEE | Medical | Foundations
Salary: ₹ 6 Lakhs to ₹ 24 Lakhs p.a.
Send your resume @ avsmasterjee@gmail.com
Contact: 90257 58340, 939393 9457

WALK-IN INTERVIEW
Position : BRANCH CREDIT MANAGERS / SALES MANAGERS
Qualification : Any Degree (Age:25 to 35 Years)
Experience : 2+ Yrs experience in Credit or Sales
Salary : Best in Industry
INTERVIEW LOCATION : PLEASE REACH BELOW ADDRESS OR SEND UR BIODATA THROUGH EMAIL
Interview Date: 21.02.2026 (10.00 AM to 02.00 PM)
SHRIRAM FINANCE LIMITED
TIRUPATI ZONAL OFFICE : D.No.8-115/1, 3rd Floor, Canara Bank Upstair, MM Complex, R.C.Road, TIRUPATI - 517501, modem.chandini@shriramfinance.in, Ph: 78936 53182
NELLORE ZONAL OFFICE : D.NO.26-2-7, Padmavathi Plaza, 3rd Floor, Opp. A.M.Reddy Petrol Bunk, A.K.Nagar,Nellore - 524004, ankipati.m@shriramfinance.in, Ph: 9121152468
KURNOOL ZONAL OFFICE : D.NO.50/760-114A, 3rd Floor Gooty Road, Gayathri Estate Kurnool - 518002, Ph: 9000372089

AFFILIATED TO CISCE NEW DELHI; AP180
The Hyderabad Public School Kadapa
VACANCIES
- Pre-Primary Educator
- Head Mistress-Foundational Years(PP1 to Grade II)
- PRT-English, EVS & Math
- PET -Female
- Middle School Educator-Chemistry
- HOD -Sports
- Art Teacher
- Librarian
- Trained Nurse
- Purchase In charge
- Accounts Assistant
- Computer Teacher
- IT - Admin
Eligibility Criteria for Teaching
- Minimum 2 to 3 years teaching experience
- Certified teacher training preferred
- Excellent communication skills in English is a must
- Arts Teacher: Bachelor of Fine Arts (BFA) - Mandatory
Eligibility Criteria for Non-Teaching
- Minimum 2 to 3 years experience
- Must be a Graduate
Apply Now: recruitment.hpsk@gmail.com
Last date of application submission: 02nd Mar 2026
Address: Opp. RIMS Hospital, Putlampalli, Kadapa, Andhra Pradesh - 516002.
www.hpskadapa.org.

ప్రతి దయ గల చర్య ఒక దాన ధర్మం.
మీ తోబుట్టువును ఉల్లాసమైన ముఖముతో
ఎదురెళ్లి తోడ్కొని రావటం కూడా దాన ధర్మమే.
– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, 20 ఫిబ్రవరి 2026

బిల్ గేట్సూ... మన నైతికత!

దాదాపు 48 గంటల ఊగిసలాట తర్వాత ఎట్టకేలకు ఢిల్లీలో భారీ యెత్తున జరుగుతున్న కృత్రిమ మేధ (ఏఐ) శిఖరాగ్ర సదస్సులో గురువారం కీలక ప్రసంగం చేయాల్సిన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ వెనక్కి తగ్గారు. చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడ్డాడని ఆరోపణలొచ్చి, ఒక కేసులో శిక్ష కూడా పడి జైల్లో ఆత్మహత్య చేసుకున్న జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సాన్నిహిత్యం ఉందని వెల్లడైనప్పటి నుంచి గేట్స్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. అందుకే ఈ భంగపాటు. గురువారం నాటి ఏఐ సదస్సు కార్యక్రమం గురించి నిర్వాహకులు వెబ్‌సైట్‌లో మంగళవారం ఉంచిన జాబితాలో గేట్స్ పేరు లేదు. ఇక అక్కడినుంచి మొదలైంది ప్రహసనం! ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రస్తావన ఉంది గనుక ఆయన హాజరు కాబోరని ప్రభుత్వ వర్గాలు చెప్పడం, అదేం కాదు... వస్తున్నారంటూ గేట్స్ ఫౌండేషన్ వివరణ, ఆ వెంటనే వెబ్‌సైట్‌లో మళ్లీ ఆయన పేరు దర్శనమీయటం, కేంద్ర సమాచార మంత్రి అశ్వినీ వైష్ణవ్ సైతం తప్పించుకునే ధోరణిలో జవాబీయటం పెద్ద చర్చకు దారితీసింది. తెరవెనుక ఏం జరిగిందోగానీ... గేట్స్ హాజరు కాబోరని చివరి నిమిషంలో నిర్ధారణ అయింది. చిత్రమేమంటే... ఈలోగా సోమవారం ఆయన విశిష్ట అతిథిగా అమరావతిలో ప్రత్యక్షం కావటం, చంద్రబాబు పాలనను చూసి పొంగిపోయి ఉదారంగా ప్రశంసలు కురిపించటం పూర్తయిపోయింది. ఆయన్ను 'తీసుకు రాగలినందుకు' కూటమి పక్షాలన్నీ చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తుతున్న తరుణంలోనే పిడుగుపాటులా ఏఐ సదస్సు ఎపిసోడ్ వెల్లడై పరువు పాతాళానికి పడిపోయింది. అలాంటి వ్యక్తిని ఆహ్వానించినందుకు సామాజిక మాధ్యమాల్లో చీవాట్లు మొదలయ్యాయి. ఆయన నేపథ్యాన్ని గమనించకుండా తీసుకొచ్చి పొగిడించుకున్నంత మాత్రాన భ్రమల్లో పడేదెవరు? 'అమ్మ పుట్టిల్లు మేనమామ కెరుక...' అన్న నానుడి బాబు మరిస్తే ఎలా?

అయిదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నా, ఇప్పటికీ ఎప్‌స్టీన్ ప్రేతాత్మ అనేకుల్ని వెన్నాడుతోంది. 30 లక్షల పేజీలున్న 'ఎప్‌స్టీన్ ఫైల్స్'ను అమెరికా న్యాయశాఖ గత నెలలో బట్టబయలు చేసినప్పటినుంచీ పీఠాలు కదులుతున్నాయి. శిఖరాలు కూలుతున్నాయి. ఇందులో ఆడ, మగ కూడా ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, మాజీ అధినేత క్లింటన్, ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహూద్ బరాక్ తదితరుల పేర్లున్నాయి. బ్రిటన్ రాజు చార్లెస్ సోదరుడు ప్రిన్స్ ఆండ్రూ గురువారం అరెస్టయ్యారు. బ్యాంకింగ్ దిగ్గజం గోల్డ్‌మాన్ శాక్స్ న్యాయ సలహాదారు క్యాథరిన్ రుమెల్లర్ పదవికి రాజీనామా చేశారు. ఎంతో అయిష్టంగా ఆమె రాజీనామాను ఆమోదిస్తున్నానన్నందుకు ఆ సంస్థ చీఫ్ డేవిడ్ సోలొమాన్‌కు చీవాట్లు పడుతున్నాయి. ప్రముఖ నౌకా రవాణా నిర్వహణ సంస్థ డీపీ వరల్డ్ చీఫ్ సుల్తాన్ అహ్మద్ బిన్ సులేయమ్ తప్పుకున్నారు. అమెరికా ప్రముఖ న్యాయ సహాయ సంస్థ పాల్‌వీస్ చీఫ్ బ్రాడ్ కార్ప్ రాజీనామా చేశారు. ఇంకా బ్రిటన్ మాజీ రాయబారి, ఎంపీ లార్డ్ పీటర్ మాండెల్సన్, శత కోటీశ్వరురాలైన బ్యాంకర్ అరియానే డి రోత్స్, ఆర్థికవేత్త లారీ సమ్మర్స్, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్ వగైరాల పేర్లున్నాయి. ఆఖరికి మన కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి అమెరికాలో రాయబారిగా ఉండగా ఆయనతో సంభాషించినందుకు ఈ ఫైల్స్‌లోకెక్కారు. వీరంతా ఎప్‌స్టీన్ నేరాల్లో భాగస్వాములని కాదు. ఈ మెయిళ్లలో అతన్ని 'విలాస పురుషుడి'గా ప్రశంసించినవారు మొదలుకొని, అతగాడు అడిగిన పనులు చేసిపెట్టినవారి వరకూ ఎందరో ఉన్నారు.

ఎవరినుంచి అయినా సమాజం నైతిక విలువలు ఆశిస్తుంది. అవి లోపించాయని గ్రహిస్తే ఎంతటివారినైనా తృణీకరిస్తుంది. బిల్ గేట్స్‌కు ఏపీలో నీరాజనాలు పట్టడం చూసినా, ఏఐ సదస్సులో ఆయన పాల్గొనటంపై బాహాటంగా బయటపడిన ఊగిసలాట గమనించినా ఈ విషయంలో మనం పాశ్చాత్య దేశాలకన్నా వెనకబడి ఉన్నామా అన్న సంశయం ఏర్పడి విచారం కలిగిస్తుంది. మన పురాణాలు, ఇతిహాసాలు మాత్రమే కాదు... మన రాజ్యాంగం సైతం మహిళల పట్ల ఎంత బాధ్యతాయుతంగా మెలగాలో చెబుతుంది. కానీ బిల్ గేట్స్ ఎపిసోడ్ ఆ విషయంలో మనకంతగా పట్టింపులేదన్న అభిప్రాయం కలిగిస్తుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, **తిథి:** శు.తదియ ప.3.38 వరకు, తదుపరి చవితి, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర రా.9.20 వరకు, తదుపరి రేవతి, **వర్జ్యం:** ఉ.7.19 నుండి 8.53 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.51 నుండి 9.34 వరకు, తదుపరి ప.12.35 నుండి 1.20 వరకు, **అమృత ఘడియలు:** సా.4.31 నుండి 6.06 వరకు.

సూర్యోదయం : 6.29
సూర్యాస్తమయం : 5.59
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

సోషల్ టాక్

నైపుణ్యం

ఫ్లోర్‌ను కడగటం నుండి, హోటల్‌లోని ప్రతి లైట్ బల్బును తనిఖీ చేయటం వరకు నాకు చేత కాని ఏ పనినీ నా సిబ్బందిని చేయమని నేను అడగను. వాటికోసం ఉన్న వారు మాత్రమే చేయగల ఆ పనులను మిగతా వారితో చేయించటానికి నేను వ్యతిరేకం.

– ఇవానా ట్రంప్, బిజినెస్ ఉమన్

ఇష్టం లేకుండా..!

మన జీవితాల్లో చాలా విషయాలు మన పూర్తి అంగీకారం లేకుండానే జరిగిపోతాయి. కానీ అవే మన కళ్లు తెరిపించి, మనల్ని ముందడుగు వేయిస్తాయి. అంగీకారంతో చేసే పనులను మనం కళ్లు తెరిచి చేయం కనుక వాటి వల్ల జరిగే నష్టం మన దృష్టికి రాదు.

– పత్రలేఖా పాల్, నటి

ఫైనల్ విజిల్

హాకీలో ఒక స్ట్రయికర్ పని గోల్ చేయటం మాత్రమే కాదు; దాని కన్నా ముందు మొత్తం జట్టు ఊపిరి పీల్చుకోటానికి, ప్రత్యర్థిపై దాడి చేయటానికి వీలు కల్పించే స్థలాన్ని సృష్టించటం. మీరు మీ కోసం ఆడితే, ఫైనల్ విజిల్‌కు ముందే మీరు మ్యాచ్‌ను కోల్పోయినట్లే!

– జగ్బీర్ సింగ్, కోచ్

మార్చండి

మీ జీవితంలోని, లేదా మీ పనిలోని మొదటి చిత్తు ప్రతితో ఎప్పుడూ కూడా సరిపెట్టుకోకండి. అది మీకు ఎంత బాగా కనిపించినప్ప టికీ అందులో లోపాలు లేకుండా పోవు. మార్చండి. మళ్లీ మళ్లీ మార్చండి. ఆ తర్వాత కూడా తప్పొప్పుల కోసం బయటి వారికి ఇవ్వండి.

– రవీంద్ర అహూజా, ఇండో–అమెరికన్ కంప్యూటర్ సైంటిస్ట్

అనుచరులు

ప్రపంచం మెరుగవటానికి అనుచరులు అవసరం లేదు. "నేను దీనిని మెరుగుపరుస్తాను" అని ఉత్సాహంగా నిలబడేవారే కావాలి. ఇండియాలోని యువ ఇంజినీర్లు ప్రపంచానికి 'బ్యాక్ ఆఫీస్'గా ఉండటం మానేసి, 'ఇన్నొవేషన్ హబ్'గా మారాలి.

– అతుల్ చిట్నీస్, ఓపెన్–సోర్స్ ఉద్యమకారుడు

శిఖరయానం

అందరూ ఉన్నత స్థానానికి చేరుకోటానికి ప్రయత్నిస్తారు. కానీ ఉన్నత స్థానం ఎక్కడ ఉంది? పైపైకి ఎదుగుతూ పోవటమే నిరంతర ఉన్నత స్థానం. శిఖరాగ్రానికి చేరుకోవటం కాదు, శిఖరాగ్రానికి చేరుకునే ప్రయాణమే అసలైన విజయం.

– రిహానా, సింగర్

బహుళత్వ భావనకే గొడ్డలి పెట్టు

సందర్భం

జోయా హసన్

మన రాజ్యాంగ నిర్మాతలు జాతీయ గీతానికి ఏదో లాంఛనంగా ప్రాధాన్యం ఇవ్వలేదు. భిన్నత్వాన్ని కనుమరుగు కానివ్వకుండానే ఏకత్వాన్ని చాటడానికి మన గణతంత్ర రాజ్యం ఉద్దేశపూర్వకంగానే 'జనగణమన'ను జాతీయ గీతంగా ఎంచుకుంది. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ జనవరి 28న జారీ చేసిన ఉత్తర్వు ఆ గీతానికి సంబంధించి ఇంతకాలం ఉన్న ప్రాధాన్యతా క్రమాన్ని మార్చేసింది. అధికారిక కార్యక్రమాలలో జాతీయ గీతానికి ముందు జాతీయ గేయమైన వందేమాతరాన్ని తప్పనిసరిగా ఆలపించాలని ఆ ఆదేశం సారాంశం. పైగా ఆరు చరణాలను పూర్తిగా ఆలపించాలని కూడా ప్రభుత్వం తన ఉత్తర్వులో ఆదేశించింది. అధికారిక కార్యక్రమాలలో మొదటి రెండు చరణాలను ఆలపిస్తే చాలునని రాజ్యాంగ పరిషత్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఆ విధంగా పక్కనపెట్టినట్లయింది. ఈ వైఖరి జాతీయ గీతానికి అగ్ర ప్రాధాన్యం కట్టబెట్టిన రాజ్యాంగ అధికరణం 51(ఎ)ని అగౌరవపరచడమే!

◆ అధికారిక కార్యక్రమాలలో జాతీయ గీతానికి ముందు జాతీయ గేయమైన వందేమాతరాన్ని పూర్తిగా ఆరు చరణాలతో ఆలపించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. జాతీయ గేయాన్ని కొన్ని పంక్తులకే పరిమితం చేయడానికీ, ఆ రెండింటి వరుస క్రమాన్ని నిర్ణయించడానికీ రాజ్యాంగ పరిషత్‌ను పురిగొల్పిన ఆందోళనను ఇది మళ్ళీ ముందుకు తెస్తోంది.

రాజ్యాంగ హోదాల్లో తేడా

జాతీయ చిహ్నాల వరుస క్రమాన్ని నిర్వచించడానికీ, జాతీయ గీతం స్థానాన్ని తెలుపడానికీ రాజ్యాంగ పరిషత్ ఎంతో యోచించి నిర్ణయం తీసుకుంది. దాన్ని 1950లో ఉద్దేశపూర్వకంగానే సుస్థిరపరచారు. స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో జాతి జనులను ఉత్తేజపరచిన మూడు గీతాలను పరిశీలించి, రెండింటిని ఎంపిక చేసుకున్నారు: అవి: జనగణమన, వందేమాతరం, సారే జహా సే అచ్ఛా!

'వందేమాతరం' గేయం బంకించంద్ర ఛటోపాధ్యాయ 1882లో రాసిన 'ఆనందమఠ్' నవలలోనిది. దాన్ని రవీంద్రనాథ్ టాగోర్ స్వర పరిచారు. అది స్వాతంత్ర్య సమరాన్ని ప్రస్తుతించే శక్తిమంతమైన గేయం. అయితే, లౌకికవాదం, సమాన పౌరసత్వం పట్ల గణతంత్ర రాజ్యానికి ఉన్న రాజ్యాంగపరమైన నిబద్ధతను దృష్టిలో పెట్టుకున్న రాజ్యాంగ పరిషత్, దానిలో ఉన్న ప్రాథమిక ఆందోళనను గుర్తించింది. ప్రారంభంలోని చరణాలు మాతృభూమిని స్థూలంగా పౌర పదాలతో ప్రార్థిస్తే, తరువాతి చరణాలు భరతమాతను హిందూ దేవతగా అభివర్ణించాయి. అన్ని మతాలకు చెందిన పౌరులూ సమాన మేనని ప్రతిన బూనిన దేశంలో, దేశమాతను ఆ రకంగా రూపుకట్టించడం చాలా మందికి రాజీపడటం కష్టమైన అంశంగా తోచింది. దానికనుగుణంగా, రాజ్యాంగ పరిషత్ కూడా జాతీయ గీతానికీ, జాతీయ గేయానికీ మధ్యనున్న తేడాను గుర్తించింది. రెండింటికీ రాజ్యాంగపరంగా వేర్వేరు హోదాలు కల్పించింది. ఆ తేడాను సాక్షాత్తూ రవీంద్రనాథ్ టాగోర్ కూడా గుర్తించారు. దాంతో రాజ్యాంగ పరిషత్ నూతన గణతంత్ర రాజ్య సమ్మిళిత భావనా పూర్ణతనూ, బహుళత్వాన్నీ పూర్తిగా నింపుకొన్న గీతానికి ప్రత్యేక స్థానాన్ని పదిలపరుస్తూ, స్వాతంత్ర్యోద్యమంలో భావోద్రేక పాత్ర వహించిన వందేమాతరాన్ని తగు రీతిలో గౌరవించింది.

సమైక్యపరిచే 'గీతం'

భారతదేశ సార్వభౌమాధికారాన్ని, బహుళత్వాన్ని పంచుకుంటున్న రాజ్యాంగ భవిష్యత్తును అనునిత్యం గుర్తు చేసేదిగా ఉన్నందున రాజ్యాంగ పరిషత్ 1950 జనవరి 24న 'జనగణమన'ను జాతీయ గీతంగా అధికారికంగా స్వీకరించింది. దానికి 52 సెకన్ల ఆలాపనను నిర్దేశించింది. భారత భాగ్యవిధాత అంటూ 1911లో స్వరపరచిన ఈ గీతాన్ని మొదటిసారిగా భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కోల్‌కతాలో ఆలపించారు. ఒక్క చరణంలోనే భారత దేశాన్ని పంజాబ్, సింధు, గుజరాత్, మరాఠా, ద్రావిడ, ఉత్కళ, వంగ ప్రాంతాల సమ్మిళితంగా పేర్కొంది. ఏక జాతీయతను డిమాండ్ చేయకుండానే అందరినీ ఆ తాను ముక్కలుగా పేర్కొంది. భారతీయ పాలితుడు ఆ విధంగా ఏకరూపతలో మిళితం అయిపోకుండానే, రాజకీయ భవితవ్యాన్ని పంచుకునేవాడు, బహుళ అస్తిత్వాలతో నివసించగల సామర్థ్యం ఉన్నవాడు.

దేశ విభజన, మతపరమైన హింసాకాండ వేదనల నీడలో రాజ్యాంగ పరిషత్ చర్చలు జరుపవలసి వచ్చింది. భారత్ అధికారికంగా లౌకిక పంథాను అనుసరించాలా లేక మెజారిటేరియన్ అస్తిత్వాన్ని సంతరించుకోవాలా అనే మీమాంస ఏర్పడింది. ఈ నేపథ్యంలో, జాతీయ గీతం ఎంపిక మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ విషయంలో రాజ్యాంగ నిర్ణేతల నిర్ణయం తాత్వికమైనదని కూడా చెప్పాలి. వారు సాంస్కృతిక మెజారిటేరియనిజం కన్నా పౌర జాతీయతనే ఎంచుకున్నారు. జాతీయ చిహ్నాలు సమైక్యపరచనూగలవు, మినహాయించనూగలవని వారికి తెలుసు. జాతీయ గీతానికీ, జాతీయ గేయానికీ మధ్యనున్న ఈ తేడా అలంకారప్రాయమైనది కాదు. సారభూతమైనది. మెజారిటేరియన్ ప్రేరణలు లేదా సాంస్కృతిక ఏకరూపత కన్నా సమాన పౌరసత్వ భావననే రాజ్యాంగ చట్రం ప్రతిబింబించింది.

రాజ్యాంగ దృక్పథమే ఆదర్శం

అనేక దేశాల జాతీయ గీతాలకూ, భారతదేశ జాతీయ గీతానికీ మధ్య స్పష్టమైన తేడా ఉంది. చాలా జాతీయ గీతాలు సైనిక సమరాన్ని లేదా విప్లవ హింసను ముందుంచుతాయి. కానీ 'జనగణమన' అలాంటిది కాదు. వివిధ ప్రాంతాలు, భాషా సమూహాల మధ్య ఐక్యతను ప్రబోధించేదిగా అది రూపొందింది. వైవిధ్య సహనశీలత రూపుదాల్చిన సమాఖ్య ప్రజాస్వామ్యానికి జాతీయ గీత నిర్మాణ రీతి అత్యంత అనువైనది. జాతీయ గీతంలోని పంక్తులు భారత రాజ్యాంగ సారాంశానికి అద్దం పడతాయి.

ప్రస్తుత పాలనా యంత్రాంగం ఈ రాజ్యాంగ దృక్పథంతో తన నిర్ణయాన్ని సమీక్షించుకోవాలి. ప్రభుత్వ తాజా మార్గదర్శకాలు రాజ్యాంగపరమైన చిహ్నాలపై ప్రభావం చూపేవిగా ఉన్నాయి. వందేమాతరం గేయాన్ని మొదట ఆలపించాలనడం అలాంటిదే. జాతీయ గేయాన్ని కొన్ని పంక్తులకే పరిమితం చేయడానికీ, ఆ రెండింటి మధ్య వరుస క్రమాన్ని మొదట్లోనే నిర్ణయించడానికీ రాజ్యాంగ పరిషత్‌ను పురిగొల్పిన ఆందోళనను ఇది మళ్ళీ ముందుకు తెస్తోంది.

చర్చ, అసమ్మతి, ఆలోచనల తర్వాతనే 1950లో రాజీ సూత్రం ఏర్పడింది. ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా ఆ సమతూకాన్ని అస్థిరపరచడం ప్రభుత్వ ధోరణిని, ఎన్నికల రాజకీయాల సమీకరణల కసరత్తును మాత్రమే వెల్లడిస్తుంది. 'జనగణమన' ఆలాపన సమయంలో మనం నిల్చుంటున్నామంటే దాని శ్రావ్యతకు ముగ్ధులై మాత్రమే కాదు; ఇండియా పట్ల రాజ్యాంగానికి ఉన్న ఆలోచన, ఈ దేశంలో నివసిస్తున్న అందరికీ రిపబ్లిక్ సమానంగా చెందుతుందనే భావనను గౌరవిస్తూ, దానితో ఏకీభవిస్తూ నిలుచుంటున్నాం. ప్రతీకాత్మకంగానైనా లేదా సారభూతంగానైనా ఆ భావనకు కోత పెట్టడం జాతీయ గీత విస్తృత దార్శనికతను భంగపరచడమే అవుతుంది. ... జయ జయ జయ జయహే!

వ్యాసకర్త జేఎన్‌యూలో 'సెంటర్ ఫర్ పొలిటికల్ స్టడీస్' ప్రొఫెసర్ ఎమిరిటా ('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

కక్షిదారులను తప్పనిసరిగా పిలవాలి!

అభిప్రాయం

తడకమళ్ల మురళీధర్

న్యాయస్థానాల గురించి చర్చ ఎప్పుడు జరిగినా, అది కేసుల పరిష్కారానికి జరిగే జాప్యంతోనే మొదలవుతుంది. న్యాయ వ్యవస్థలోని మరో కోణమేమిటంటే, ఎక్కువ శాతం కక్షిదారులు తమ కేసు స్థితిగతులేమిటనేది తెలుసుకోలేక పోతున్నారు. 'ఈ–కోర్టులు' అనే ఒక వెబ్‌సైట్ ఉందనీ, సంబంధిత కోర్టు లింకు ద్వారా తమ కేసు స్థితి తెలుసుకోవచ్చునే విషయం చాలామందికి తెలియదు. కారణాలేవయినా, కొంతమంది న్యాయవాదులు కూడా వారి క్లయింట్లకు సరియైన సమాచారమివ్వటానికి శ్రద్ధ చూపించటం లేదనేది అక్షర సత్యం. ప్రతి కక్షిదారుడు కోర్టులో ఎప్పటికప్పుడు తను దాఖలు చేసిన దావా కాపీలు, డాక్యుమెంట్ల కాపీలు, ఫిర్యాదు కాపీలను తమ న్యాయవాది నుండి డిమాండ్ చేసి తీసుకొని భద్రపరచుకోవాలి. కోర్టు వారు కేసును పిలిచినప్పుడు గమనించి కక్షిదారుడు వెంటనే బహిరంగ కోర్టులో (ఓపెన్ కోర్టు) న్యాయమూర్తి ఎదుట తన హాజరును తెలియజేయాలి. ఎక్కడో కోర్టు ప్రాంగణంలో ఉండి న్యాయవాది పిలుపు కోసం మాత్రమే వేచి చూడాల్సిన అవసరం లేదు. న్యాయమూర్తి ఎదుట హాజరును కోర్టు తప్పుగా భావించదు లేదా ధిక్కారంగా పరిగణించదు.



సివిల్ కేసుల్లో అయితే ప్రతి వాయిదాకూ కోర్టులో హాజరు కావలసిన అవసరం లేదు. కానీ తన కేసు స్థితి తెలుసుకోవాలంటే లేదా కేసులో తన సంసిద్ధతను తెలియజేయాలంటే లేదా ఎదుటి పక్షం వారు అడిగే అకారణ వాయిదాలకు వ్యతిరేకమనే భావన కలిగించాలంటే సివిల్ కేసుల్లో అవసరానికి తగ్గట్లుగా హాజరైతే కొంత వరకు కేసుల పరిష్కారంలో జరిగే జాప్యాన్ని నివారించవచ్చు. ఈ విషయాలపై న్యాయ సదస్సుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ జిల్లా, మండల న్యాయ సేవా కమిటీలకు మార్గదర్శకాలు జారీ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అన్నిటికంటే ముఖ్యమైన విషయం న్యాయమూర్తి కక్షిదారుడికి సత్వర న్యాయం జరగడమే కాదు, కోర్టు జరిగేలా చూస్తుందనే భావన కలిగేలా చేయాలి. చాలామంది దిగువ కోర్టుల న్యాయమూర్తులు సివిల్ కేసుల్లో కేసుతో పాటు కక్షిదారులను పిలవకపోవటం పెద్ద తప్పిదం. బెంచ్ క్లర్క్ కేసును పిలువగానే సంబంధిత న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు నివేదించటం, కోర్టు వాటిని పరిగణనలోకి తీసుకొని కేసును వాయిదా వేయటమో లేక ఏదో ఉత్తర్వు జారీ చేయటమో చేస్తారు. కోర్టు ప్రాంగణంలోనే ఉన్నటువంటి కక్షిదారులకు బహిరంగ కోర్టులో ఏమి జరిగిందో, కేసు వాయిదాకు అసలు కారణమేమిటి అనే విషయాలే తెలియవు.

సివిల్ కేసు, క్రిమినల్ కేసు, అప్పీలు కేసు అనే తారతమ్యం లేకుండా, సంబంధిత న్యాయవాదులు హాజరైనప్పటికీ, కేసుతో పాటు ఆ కేసులోని కక్షిదారులను కూడా పిలవటం తప్పనిసరి చేస్తూ రాష్ట్ర హైకోర్టు దిగువ కోర్టులకు సర్క్యులర్ జారీ చేయాలి. కక్షిదారుడు హాజరు కావాలా వద్దా అనేది అతడి విచక్షణకే వదలివేస్తూ అవసరమైన మేరకు కోర్టులు ముందుకు సాగాలి.

కేసు వాయిదా తేదీ, ఆ తేదీ నాటికి తీసుకోవలసిన చర్యలను కక్షిదారులకు తెలియజేయవలసిన బాధ్యత కేవలం వారు నియమించుకున్న న్యాయవాదులదే అనే భ్రమలో న్యాయమూర్తి ఉండకుండా స్వయంగా వారికి తెలియజేసినప్పుడే కోర్టుపై గౌరవం, నమ్మకం పెరుగుతాయి. క్లయింటు రాలేదని న్యాయవాది చెప్పిన తర్వాత క్లయింటును పిలిస్తే హాజరైన సందర్భాలు నా అనుభవంలో కోకొల్లలు. తల వంచుకొని పని చేసుకుంటూ పోకుండా, న్యాయమూర్తి అవసరమైన మేరకు క్రియాశీల పాత్ర పోషించినప్పుడే నిజానిజాలు వెలికి వస్తాయి.

వ్యాసకర్త పూర్వ జిల్లా న్యాయమూర్తి

రెండు దశాబ్దాల ప్రయాణం

ఇన్ బాక్స్

'దళిత స్త్రీ శక్తి' ఉద్యమం రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. ఎక్కడ మొదలు పెట్టాలి, ఎలా మొదలు పెట్టాలి, ఏ పని ముందు చేయాలి, ఎవరెవరిని కలుపుకొని పని చేయాలి, ఇవన్నీ 2006లో ప్రశ్నలు. మొదటి అడుగు పడగానే దళిత ఆదివాసీ స్త్రీల మీద, బాలికల మీద కలిసి పనిచేసే భావ సారూప్యం గల అన్ని శక్తులతో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాము. ప్రతి గ్రామంలో 'మహిళా కలయిక నాయకులు' అనే పేరుతో తెలివిగల వారిని, చైతన్యవంతులను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేసి, నిరంతరం వ్యక్తిత్వ వికాసం వంటి అనేక రకాల శిక్షణలతో శక్తిమంతులుగా తీర్చిదిద్దగలిగాము.

రాష్ట్రం విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పనిచేయడం: ప్రధానంగా బాలికలకు నాణ్యమైన బాల్యం దక్కే విధంగా విద్యాసంస్థలతో కలిసి పనిచేయడం, అక్కడ పరిస్థితులను పర్యవేక్షించడం, విష సంస్కృతి నుండి వారిని దూరం చేసి బూతు సంస్కృతి వైపు వెళ్లకుండా చూడటం, సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా ఆత్మగౌరవంగా జీవించడం, అన్నిటికీ మించి హింసలేని సమాజాన్ని దళిత ఆదివాసీ స్త్రీలకు అందించడం కర్తవ్యంగా ఈ 20 ఏళ్లు అహర్నిశలు టీమ్ సభ్యులు, మహిళా కలయిక నాయకులు కలిసి పనిచేయడం వల్ల ఒక ఉన్నతమైన సంఘంగా దళిత స్త్రీ శక్తిని తీర్చిదిద్దగలిగాము.

మా ప్రయాణంలో హింసకు గురైన బాధితులకు అండగా నిలబడటం, కుటుంబాలు, రక్తసంబంధీకులు వదిలేసిన బిడ్డలను అక్కున చేర్చుకుని ఆదరించడం, సంవత్సరాల తరబడి మగ్గుతున్న కోర్టు కేసులను ఫాలో అప్ చేయడం మేము నిరంతరం చేస్తున్న పని. దళిత స్త్రీ శక్తి చేస్తున్న పనిలో నిబద్ధత, నిజాయతీ కలిగి ఉందని గుర్తించి అధికారులు అండగా నిలబడటం ఆనందదాయకం. దళిత స్త్రీ శక్తి రెండు దశాబ్దాలు పూర్తిచేసుకున్న సందర్భంగా విజయవాడలో ఫిబ్రవరి 20న, హైదరాబాదులో ఫిబ్రవరి 25న జరిగే కార్యక్రమాలకు అందరినీ ఆహ్వానిస్తున్నాం.

– ఝాన్సీ గడ్డం । జాతీయ కన్వీనర్, దళిత స్త్రీ శక్తి । 98494 51849

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

పార్ట్ టైమ్ పాఠాలు

మొత్తం ఉపాధ్యాయుల సంఖ్యలో కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ ఉద్యోగుల వాటా సగానికి సగం ఉన్న పాఠశాలలు దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 15.42 శాతం ఉన్నాయి. అదే గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటివి 14.76 శాతం. రాష్ట్రాల వారీగా చూస్తే అత్యధికంగా మిజోరంలో (60 శాతం) ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో దాదాపు అంతటా ఇదే పరిస్థితి.

పార్ట్ టైమ్, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులే సగం ఉన్న పాఠశాలలు అత్యధికంగా గల రాష్ట్రాలు...

మిజోరం	60.77%
అరుణాచల్ ప్రదేశ్	55.16%
జార్ఖండ్	54.36%
మేఘాలయ	50.18%
సిక్కిం	40.96%
హరియాణా	29.42%
త్రిపుర	27.37%
చండీగఢ్	25.12%
మణిపూర్	22.12%
పశ్చిమ బెంగాల్	16.97%

పశ్చాత్తాపానికి ప్రతీక

ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు జరుపుకొనే పండుగల్లో 'భస్మ బుధవారం' ఒకటి. ఈ ఏడాది ఇది ఫిబ్రవరి 18న వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో దీనిని ఆచరిస్తారు. యూదుల నెలల్లో భస్మ బుధవారం... శెవాత్, అదార్ నెలల్లో వస్తుంది. యూదుల సంప్రదాయం ప్రకారం వారి కేలండర్‌లో పన్నెండు నెలలు ఉంటాయి. కానీ లీపు సంవత్సరంలో 13 నెలలు ఉంటాయి. ఆ సంవత్సరంలో మరో నెల అదనంగా వచ్చి చేరుతుంది. అదార్–1, అదార్–2 అని అంటారు. ఈ పండుగ గత సంవత్సరం మార్చి 5న వస్తే, ఈ సంవత్సరం ఫిబ్రవరి 18న, వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 10న వస్తుంది.

యూదులకు పస్కా పండుగ, పెంతెకోస్తు పండుగ, పులియని రొట్టెల పండుగ, ప్రథమ ఫలముల పండుగ, బూరధ్వనుల పండుగ, పాప పరిహారార్థ పండుగ, గుడారాల పండుగ వంటివి చాలా ఉన్నాయి. పస్కా పండుగకు కొన్ని రోజుల ముందు భస్మ బుధవారం వస్తుంది. ఆ రోజున చర్చిలలో విశ్వాసుల నొసట బూడిదను సిలువ ఆకారంలో పూస్తారు. గత సంవత్సరం మట్టలాదివారం నాడు ఉపయోగించిన ఖర్జూర మట్టలన్నిటినీ సేకరించి, వాటిని ఎండబెట్టి కాల్చి బూడిద చేస్తారు. ఖర్జూర మట్టలు విజయానికి, స్తుతికి సాదృశ్యం. అంతేగాక ఈ బూడిద విరిగి నలిగిన మనస్సుకు ప్రతీక.

బూడిద పశ్చాత్తాపానికి సూచనగా ఉంటుంది. బైబిల్లో యోబు, దానియేలు, నీనెవె పట్టణ రాజు, మొర్దెకై వంటి వారంతా పశ్చాత్తాపంతో బూడిద రాసుకున్నట్లుగా లిఖితమై ఉంది. ఈ బూడిద మరణానికి సూచనగా ఉంటుంది. మానవుని నశ్వరత్వానికి, తాత్కాలిక జీవితానికి సాదృశ్యంగా ఉంటుంది. బూడిద మారు మనసుకు, ఉపవాసానికి, పవిత్రతకు చిహ్నం. ఈ ఆచారాన్ని క్రీ.శ. 4వ శతాబ్దం నుండి క్రైస్తవులు అవలంబిస్తున్నారు.

– పులుకూరి లాబాను ప్రభుదాసు

'విద్యుత్ సుంకంతో చిన్న పరిశ్రమలు కుదేలు'

ఉపసంహరించుకోవాలని సీపీఎం డిమాండ్

సాక్షి, అమరావతి: చిన్న, కుటీర పరిశ్రమలు, వాణిజ్య కనెక్షన్లు యూనిట్‌కు ఆరుపైసలు ఉన్న విద్యుత్ సుంకాన్ని రూపాయికి పెంచడం సమంజసం కాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తప్పుబట్టారు. ఈ బిల్లుతో విద్యుత్ సుంకం పెంచే బిల్లును ఆమోదించడం చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీకి విరుద్ధమని గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ సుంకాల వల్ల ఇప్పటికే ఫెర్రో ఎల్లాయిస్, టెక్స్‌టైల్ మిల్స్, చిన్న వ్యాపారులు దారుణంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిలో ఈ భారం మోపడం అన్యాయమన్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ సుంకాన్ని 15 రెట్లు పెంచడం దారుణమన్నారు.

'నా అన్వేషణ' ఇన్‌స్టా ఖాతా బ్లాక్

సాక్షి, హైదరాబాద్: ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అన్వేష్‌కు చెందిన ఇన్‌స్ట్రాగాం ఖాతా 'నా అన్వేషణ' బ్లాక్ అయింది. హైదరాబాద్ పోలీసుల ఆదేశాల మేరకు మెటా ఈ చర్య తీసుకుంది. విశాఖపట్నానికి చెందిన అన్వేష్‌కు వివిధ సోషల్‌మీడియాల్లో ఖాతాలున్నాయి. తన ఖాతా 'నా అన్వేషణ'కు ఏకంగా 16 లక్షల మంది ఫాలోవర్స్‌ను సంపాదించాడు. గత ఏడాది ఓ వర్గాన్ని కించపరుస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. దీనిపై రూపొందించిన వీడియోను ఇన్‌స్ట్రాగాంలోనూ పోస్టు చేశాడు. దీనిపై కరాటే కల్యాణి ఇచ్చిన ఫిర్యాదుతో పంజగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ వీడియో పోస్టు చేసిన తర్వాత అనేక మంది నెటిజనులు అన్వేషను అన్‌ఫాలో అయ్యారు. దీంతో ఇతడి ఫాలోవర్స్ సంఖ్య 13 లక్షలకు పడిపోయింది. 'నా అన్వేషణ'ను బ్లాక్ చేయాలని పంజగుట్ట పోలీసులు మెటాను ఆదేశించారు. దీంతో ఆ సంస్థ గురువారం ఈ ఇన్‌స్ట్రాగాం ఖాతాను బ్లాక్ చేసింది.

ఫార్మసీ విద్యార్థినులపై పచ్చమూకల లైంగిక వేధింపులు

గంజాయి మత్తులో అర్ధరాత్రిళ్లు తలుపులు తడుతున్న కామాంధులు

- ప్రశ్నించిన అధ్యాపకులకు బెదిరింపులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కాలేజీ ప్రిన్సిపాల్
- టీడీపీ ఎమ్మెల్యే బేబీనాయన జోక్యంతో నిందితులను కేవలం బైండోవర్ చేసి వదిలేసిన పోలీసులు!
- ఫిర్యాదే అందలేదన్న సీఐ!.. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలో ఘటన

కళాశాల అధ్యాపకుడు ఉమను బెదిరిస్తున్న టీడీపీ నాయకుడి కుమారుడు (రెడ్ షర్టు)

బొబ్బిలి రూరల్: అధికార మదంతో టీడీపీ మూకలు బరితెగిస్తున్నాయి. కాలేజీకి వెళ్తున్న విద్యార్థినులను రోడ్లపై అడ్డగించి లైంగిక వేధింపులకు పాల్పడడమే కాకుండా.. గంజాయి మత్తులో అర్ధరాత్రిళ్లు విద్యార్థినుల ఇళ్ల తలుపులు తడుతూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులేమో.. అధికార నాయకుడి జోక్యంతో వారిని బయటకు వదిలేశారు. ఈ ఘటన విజయనగరం జిల్లాలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు.. బొబ్బిలి మండలం కోమటిపల్లిలోని ఓ ఇంట్లో కొందరు ఫార్మసీ విద్యార్థినులు అద్దెకు ఉంటూ కాలేజీకి వెళ్లివస్తున్నారు. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాపారావు కుమారుడు ఆవాల మణికంఠ,అతని అన్న గురువులు కుమారుడు మోహన్‌కుమార్, కర్రిగణేష్, పెంట వినాయక్ ఆ విద్యార్థినులపై కొంతకాలంగా వేధింపులకు పాల్పడుతున్నారు. రాత్రి వేళ గంజాయి మత్తులో విద్యార్థినులు నివసిస్తున్న ఇళ్ల వద్దకు వెళ్లి.. తలుపులుతడుతూ భయాందోళనకు గురిచేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే చదువుకు ఆటంకం కలుగుతుందేమోనని విద్యార్థినులు భయపడుతుండడంతో వేధింపులు మరింత అధికమయ్యాయి. బుధవారం కాలేజీకి వెళ్లే దారిలో బైక్‌లపై వచ్చిన కామాంధులు.. విద్యార్థినులను అడ్డుకుని అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధించారు. బాధిత విద్యార్థినులు వెంటనే ఈ విషయాన్ని సహచర విద్యార్థులు, అధ్యాపకులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. వారు అక్కడకు చేరుకోవడంతో.. ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తమ గ్రామం నుంచి ఎలా బయటకు వెళ్తారో చూస్తామంటూ నిందితులు బెదిరించారు. అదే సమయంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాపారావు అక్కడకు చేరుకుని.. 'ఏం చేసుకుంటారో చేసుకోండి.. నేను చేయాల్సింది నేను చేస్తా.. అంతు తేలుస్తా' అంటూ బెదిరించాడు. దీంతో కాలేజీ ప్రిన్సిపాల్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు.. బొబ్బిలి టీడీపీ ఎమ్మెల్యే బేబీనాయనకు తెలియజేశారు. కేసులు నుంచి తమను తప్పించాలని కోరారు. ఆయన ఆదేశాలతో సీఐ నారాయణరావు.. నిందితులను బైండోవర్‌తో సరిపెట్టి బయటకు వదిలేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. తమకు ఫిర్యాదే అందలేదని సీఐ చెబుతున్నారు. దీంతో విద్యార్థినులు కన్నీటిపర్యంతమవుతున్నారు. ఇలాగైతే తాము చదువుకునేదెలా? అని వాపోతున్నారు.

విద్యార్థినులపై వేధింపుల మీద ఫిర్యాదు చేశా..

మా కాలేజ్ విద్యార్థినులతో బుధవారం ఉదయం కొందరు ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించారు. అడ్డుకోబోయిన అధ్యాపకులు, విద్యార్థులను బెదిరించారు. తమ గ్రామంలో ఎలా ఉంటారో చూస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాను.

– కె.రాజేష్, ప్రిన్సిపాల్, ఫార్మా కాలేజీ

శ్రీశైలంలో అన్యమతస్తుడికి ప్రొటోకాల్ విధులు

- డిజిటల్ ఐడీ కార్డు మంజూరు చేసిన దేవస్థానం అధికారులు
- బ్రహ్మోత్సవాల్లో దర్జాగా భక్తులను దర్శనాలకు తీసుకెళ్లిన సదరు వ్యక్తి

శ్రీశైలం టెంపుల్: మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీశైల దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. అన్యమతస్తుడికి ప్రొటోకాల్ విధులు అప్పగిస్తూ డిజిటల్ గుర్తింపు కార్డు మంజూరు చేయడం, సదరు వ్యక్తి ఆ గుర్తింపు కార్డుతో భక్తులను దర్శనాలకు తీసుకెళ్లిన ఘటన సంచలనంగా మారింది. మరోవైపు సదరు గుర్తింపు కార్డు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బ్రహ్మోత్సవాల వేళ భక్తులకు సౌకర్యాలు కల్పించకపోవడంతో శివస్వాములు పెద్ద ఎత్తున అందోళన చేపట్టిన విషయం మరువక ముందే ఈ ఘటనతో శ్రీశైలం దేవస్థానం మరోసారి వార్తల్లోకెక్కింది. శ్రీశైలంలో ఈ నెల 8 నుంచి 18 వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగాయి. భక్తులకు సేవలందించేందుకు దేవస్థానం సిబ్బందితోపాటు తాత్కాలికంగా కొంత మందిని నియమించుకున్నారు. తాత్కాలిక సిబ్బందిగా దేవస్థానం నిబంధనలకు లోబడి ఆయా విభాగాల సహాయ కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో హిందువులను మాత్రమే తీసుకోవాలి. ఈ క్రమంలో శ్రీశైలానికి చెందిన ఓ అన్యమత వ్యక్తికి డిపార్ట్‌మెంట్–ఎండోమెంట్, డిజిగ్నేషన్–ప్రొటోకాల్, షిఫ్ట్–ఓవరాల్, డ్యూటీ పాయింట్–ఇన్‌సైడ్ టెంపుల్ పేరుతో డిజిటల్ గుర్తింపు కార్డును మంజూరు చేశారు. బ్రహ్మోత్సవాల వేళ సదరు వ్యక్తి భక్తులను దర్శనానికి తీసుకెళ్లేటప్పుడు పర్యవేక్షకులు అడ్డుకోగా తాను రిపోర్టర్‌ను అని చెప్పి ఆలయంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే సదరు వ్యక్తి స్థానికంగా రిపోర్టర్ కాదని తేలింది. ప్రొటోకాల్ కోసం కూడా తాత్కాలికంగా సిబ్బందిని తీసుకోలేదని సమాచారం. అయితే అన్యమత వ్యక్తికి...అది కూడా ప్రొటోకాల్ పేరుతో దేవస్థానం గుర్తింపు కార్డు ఎలా మంజూరు చేశారనేది ప్రశ్నార్థకంగా మారింది.

మంజూరు చేసిన డిజిటల్ గుర్తింపు కార్డు

మూడేళ్ల బాలికపై లైంగిక దాడి

పెదగంట్యాడ: మూడేళ్ల బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన విశాఖలోని గంగవరం పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గంగవరంలోని ఓ కుటుంబానికి పరిచయం ఉన్న 17 ఏళ్ల బాలుడు.. బుధవారం బాలిక ఇంటికి వచ్చాడు. బిస్కెట్లు కొనిస్తానంటూ బాలికను తన వెంట తీసుకెళ్లి, లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం తిరిగి ఇంటి వద్ద వదిలి అక్కడి నుంచి పరారయ్యాడు. బాలిక ఏడుస్తూ, మానసిక ఆందోళనలో ఉన్నట్లు గమనించిన కుటుంబ సభ్యులు ఆరా తీయగా, బాలిక జరిగిన ఘటనను చెప్పింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నిందితుడిని గురువారం అదుపులోకి తీసుకుని జువైనల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి, బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు.

ఓవరాక్షన్ చేస్తే పగిలిపోద్ది

తెప్పోత్సవంలో జనసేన నాయకుడి అనుచిత వ్యాఖ్యలు

భీమవరం (ప్రకాశంచౌక్): పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రొటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమలరావు పవిత్ర దేవుని కార్యక్రమంలో అనుచిత వ్యాఖ్యలు చేశారు. భీమవరం పంచారామ క్షేత్రంలో మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన తెప్పోత్సవం సందర్భంగా దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా స్టేజీ పై నుంచి తిరుమలరావు మైకు పట్టుకుని 'నా కొడకల్లారా.. ప్రభుత్వం మాది. సీఎం చంద్రబాబు. మా బాస్ పవన్‌కళ్యాణ్.. ఓవరాక్షన్ చేస్తే మామూలుగా ఉండదు పగిలిపోద్ది' అంటూ గత ప్రభుత్వ హయాంలో క్రియాశీలకంగా వ్యవహరించిన నాయకులను ఉద్దేశించి రెచ్చగొట్టేలా మాట్లాడారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వీడియో సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతోంది.

ఓటీపీ.. జర జాగ్రత్త!

సైబర్ ఫ్రాడ్ కేసుల్లో ఈ తరహా మోసాలే ఎక్కువ

ఆన్‌లైన్ మోసాలకు కేంద్ర బిందువుగా తెలంగాణ

సాక్షి, స్పెషల్ డెస్క్: దేశవ్యాప్తంగా గత ఆర్థిక సంవత్సరంలో రూ.2,862 లక్షల కోట్ల డిజిటల్ లావాదేవీలు జరిగాయి. 2023–24తో పోలిస్తే ఈ మొత్తం 18% ఎక్కువ. యూపీఐ పేమెంట్స్ 2025 ఏప్రిల్–డిసెంబర్ మధ్య రూ.230 లక్షల కోట్లు నమోదయ్యాయి. ఈ స్థాయిలో జరుగుతున్న డిజిటల్ చెల్లింపులను మరింత సురక్షితం చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. దీని ప్రకారం వన్ టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ) వ్యవస్థను మించి డైనమిక్ టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్, బయో మెట్రిక్స్ (ఫింగర్‌ప్రింట్స్, ఫేషియల్ రికగ్నిషన్) వినియోగాన్ని ప్రోత్సహించనున్నారు. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. సైబర్ ఫ్రాడ్ కేసుల్లో ఓటీపీ మోసాలు అగ్రస్థానంలో ఉండడం గమనార్హం.

సైబర్ నేరాల్లో దాదాపు సగం వాటా సైబర్ ఫ్రాడ్ (వంచన) కేసులు కైవసం చేసుకున్నాయి. 2023లో ఈ కేసులు ఏకంగా 46.5% నమోదయ్యాయి. సైబర్ చీటింగ్ (మోసం) కేసులు 2021లో 24.99% ఉండగా, 2023 నాటికి 40.49%కి చేరాయి. సంవత్సరాల వారీగా వివిధ సైబర్ నేరాల తీరు (శాతాల్లో) ఇలా ఉంది..



కరోనా మహమ్మారి తదనంతరం సైబర్ నేరాలకు తెలంగాణ కేంద్ర బిందువుగా మారింది. 1,00,000 మంది జనాభాకు సైబర్ నేరాల సంఖ్య (సైబర్ క్రైమ్ రేటు) 2018లో 3.3 మాత్రమే. 2023 నాటికి ఈ సంఖ్య దాదాపు 15 రెట్లు పెరిగి 47.8కి చేరుకుంది. ఆసక్తికర విషయమేమిటంటే...దేశంలో సైబర్ నేరాలు అధికంగా నమోదైన మొదటి ఐదు ప్రాంతాలు దక్షిణాదికి చెందినవే కావడం. టాప్–5 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సైబర్ క్రైమ్ రేటు 1,00,000 జనాభాకు ఇలా..



సైబర్ ఫ్రాడ్ కేసుల్లో ఓటీపీ సంబంధ నేరాలు నాలుగింట ఒక వంతుకు పైగా కైవసం చేసుకున్నాయి. ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫ్రాడ్ కేసులు తగ్గాయి. సంవత్సరాల వారీగా ఫ్రాడ్ కేసుల తీరు ఇలా ఉంది..



(ఆధారం: నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్)

- ఈ నెల 20, 21, 22 తేదీల్లో మూడు రోజులపాటు హైదరాబాద్‌లో అగ్రి షో పేరుతో అతి పెద్ద వ్యవసాయ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రైతుబడి సంస్థ నిర్వాహకులు రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) పక్కన ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఇ-టెండరు ప్రకటన నం. 04-2026, తేది: 19.02.2026

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఇంజినీర్/కోఆర్డినేషన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుచున్నారు. **ముగింపు తేది మరియు సమయం : 18.03.2026న 15.00 గం.వరకు**

క్ర.సం. 1: టెండరు నం. Engg-GTL-Central-2025. **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DEN/ సెంట్రల్ అధికార పరిధిలో మొబైల్ ఫ్లాష్ బట్ ప్లాంట్ ద్వారా స్టేషన్ యార్డ్ లూప్‌లైన్స్‌లో CTR(S) & TRR(S) కొరకు ఫ్లాష్ బట్ వెల్డింగ్. **ప్రకటిత విలువ:** రూ. 80,14,363.56పై. **బయానా:** రూ. 1,60,300.00పై

క్ర.సం. 2 : టెండరు నం. Engg-GTL-Central-2026. **పని వివరణ:** గుత్తి-ఫ్రయిట్ డిపో యొక్క ATC వద్ద మోడల్స్ కొరకు ఓపెన్ షెడ్ మరియు యార్డ్ ఎగ్జామినేషన్ ఫెసిలిటీస్‌కు అభివృద్ధి. **ప్రకటిత విలువ:** రూ. 2,50,74,102.54పై. **బయానా :** రూ. 2,75,400.00పై.

క్ర.సం. 3 : టెండరు నం. Engg-GTL-Central-2027. **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DEN/ Central/GTL అధికార పరిధిలో సంజామల మరియు బనగానిపల్లె స్టేషన్లలో 03m వెడల్పు FOB ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటిత విలువ:** రూ. 6,43,64,266.06పై. **బయానా :** రూ. 4,71,800.00పై.

క్ర.సం. 4 : టెండరు నం. Engg-GTL-Central-2028. **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DEN/ Central/GTL అధికార పరిధిలోని రంగాపురం, జక్కలచెరువు మరియు మల్కాపురం స్టేషన్లలో 03m వెడల్పు FOB ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటిత విలువ:** రూ. 9,20,37,143.34పై. **బయానా :** రూ. 6,10,200.00పై.

క్ర.సం. 5 : టెండరు నం. Engg-GTL-Central-2029. **పని వివరణ:** SW-I: మల్కాపురం హైలెవల్‌కు ప్లాట్ ఫారాలు ఎత్తు పెంచుట. SW-II: తుగ్గలి: హైలెవల్‌కు ప్లాట్ ఫారాలు ఎత్తు పెంచుట. **ప్రకటిత విలువ:** రూ. 4,39,49,828.11పై. **బయానా :** రూ. 3,69,800.00పై.

క్ర.సం. 6 : టెండరు నం. Engg-GTL-North-2030. **పని వివరణ:** గుంతకల్ డివిజన్–కృష్ణా: KSN (రోడ్ నం. 1&4) వద్ద బల్లాస్ట్‌లెస్ ట్రాక్ వేయుటకు ప్రతిపాదన. **ప్రకటిత విలువ:** రూ. 9,68,25,938.44పై. **బయానా:** రూ. 6,34,100.00పై.

క్ర.సం. 7 : టెండరు నం. Engg-GTL-North-2031. **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DEN/ North/GTL అధికార పరిధిలో SW-I: తిమ్మనచర్ల స్టేషన్ వద్ద హైలెవల్‌కు ప్లాట్‌ఫారాలు ఎత్తు పెంచుట. SW-II: నక్కనదొడ్డి స్టేషన్ వద్ద హైలెవల్‌కు ప్లాట్‌ఫారాలు ఎత్తు పెంచుట. **ప్రకటిత విలువ :** రూ. 5,78,81,295.02పై. **బయానా :** రూ. 4,39,400.00పై.

క్ర.సం. 8 : టెండరు నం. Engg-GTL-North-2032. **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DEN/North/GTL అధికార పరిధిలో SW-I: వెంకటంపల్లి స్టేషన్ వద్ద హైలెవల్‌కు ప్లాట్ ఫారాలు ఎత్తుపెంచుట. SW-II: ఇమామ్‌పురం హాల్ట్ స్టేషన్ వద్ద హైలెవల్‌కు ప్లాట్ ఫారాలు ఎత్తు పెంచుట. SW-III: గులపాల్యం స్టేషన్ వద్ద హైలెవల్‌కు ప్లాట్ ఫారాలు ఎత్తుపెంచుట. SW-IV: ఖాదర్‌పేట్ స్టేషన్ వద్ద హైలెవల్‌కు ప్లాట్ ఫారాలు ఎత్తుపెంచుట. **ప్రకటిత విలువ:** రూ. 5,98,60,148.52పై. **బయానా :** రూ. 4,49,300.00పై.

క్ర.సం. 9 : టెండరు నం. Engg-GTL-West-2033. **పని వివరణ:** SW-I: ధర్మవరం: కొత్త 12m FOB కొరకు 6నం. ఎస్కలేటర్లు (అప్ & డౌన్) ఏర్పాటు. SW-II: ధర్మవరం: (ప్రస్తుతం గల FOB కొరకు 1 మరియు కొత్త 12m FOB కు 3 నం. లిఫ్టుల ఏర్పాటు. **ప్రకటిత విలువ:** రూ. 3,83,74,213.04పై. **బయానా:** రూ. 3,41,900.00పై.

ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/గుంతకల్

A2526

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్
https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

మాయమాటలు చెప్పి బాలికపై లైంగిక దాడి

చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ): బాలికకు మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడిన యువకుడిపై విజయవాడ కొత్తపేట పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. విజయవాడ లంబాడీపేట ప్రాంతానికి చెందిన బాలిక తండ్రి కొంతకాలం క్రితం మృతి చెందాడు. తల్లి ఓ హోటల్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. స్థానికంగా కారు నడుపుతూ జీవనం సాగించే హేమంత్ నాగసాయి (23) ఆ బాలికకు పరిచయమై ప్రేమిస్తున్నానంటూ మాయమాటలు చెప్పి ఆమెను లొంగదీసుకున్నాడు. బాలిక తల్లి ఇంట్లోలేని సమయంలో బాలికపై పలుమార్లు లైంగిక దాడి చేశాడు. కొద్దిరోజులుగా బాలికకు ఒంట్లో బాగోకపోవడంతో తల్లి ప్రశ్నించగా.. బాలిక జరిగిన విషయం చెప్పింది. అనంతరం బాలిక కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. హేమంత్ నాగసాయిపై పోక్సో కేసు నమోదు చేశారు.

మార్చి 3న శ్రీశైలం ఆలయ ద్వారాలు మూసివేత

శ్రీశైలం టెంపుల్: చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న ఉదయం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేయనున్నట్లు శ్రీశైలం దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఆరోజు అన్ని ఆర్జిత, పరోక్ష సేవలు, స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం టికెట్లు పూర్తిగా నిలిపివేశామన్నారు. దేవస్థానం దత్తత దేవాలయాల ద్వారాలను కూడా మూసివేస్తామని వివరించారు. మార్చి 3న ఉదయం 4.30 నుంచి 5.30గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామివారి అలంకార దర్శనం కల్పిస్తామన్నారు. ఆ తర్వాత ఆలయ శుద్ధి, మంగళ వాయిద్యాలు, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి రాత్రి 9గంటలకు స్వామి, అమ్మవార్ల మహా మంగళ హారతులు జరిపిస్తామన్నారు.

వినుకొండలో కంపించిన భూమి

వినుకొండ: పల్నాడు జిల్లా వినుకొండలో గురువారం తెల్లవారుజామున భూమి కంపించింది. వినుకొండ, దర్శి చుట్టుపక్కల ప్రాంత్రాల్లో స్వల్పంగా భూమి కంపించడంతోపాటు ఇళ్లలోని వస్తువులు కదలడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని, భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.5గా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

మద్యం తాగి వ్యక్తి మృతి

పేరం పెద్ద నాగిరెడ్డి

పొదిలి రూరల్: మద్యం తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మార్కాపురం జిల్లా పొదిలి మండలం కుంచేపల్లి పంచాయతీలోని ఉన్నగురువాయుపాలెంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉన్నగురువాయుపాలెంలోని ఓ దుకాణం వద్ద కుంచేపల్లి గ్రామానికి చెందిన పేరం పెద్ద నాగిరెడ్డి (65) బుధవారం అర్ధరాత్రి వరకు అధికంగా మద్యం తాగి పడుకున్నాడు. అనంతరం దుకాణదారు దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లిపోయాడు. గురువారం ఉదయం తిరిగి దుకాణదారు వచ్చేసరికి పెద్దనాగిరెడ్డి మృతి చెంది ఉండడంతో అతని కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. వారు వచ్చి మృతదేహాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్లారు. దీనిపై పెదనాగిరెడ్డి కుమారుడు ఆదిరెడ్డి మాట్లాడుతూ.. దుకాణదారు బుధవారం రాత్రి తమకు ఫోన్ చేసి మా నాన్న ఎక్కువ మద్యం తాగి పడిపోయాడని చెప్పారన్నారు. అయితే ఆయనకు రోజూ తాగే అలవాటు ఉన్నందున ఎప్పటిలాగే ఇంటికి వస్తాడనుకున్నామని, కానీ, ఇలా జరుగుతుందని ఊహించలేదని తెలిపాడు. మృతునికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

బెంగళూరు ఎయిర్‌పోర్టులో రూ.23 కోట్ల కొకైన్ సీజ్

శివాజీనగర: బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి వద్ద రూ.23.88 కోట్ల విలువైన 4.7 కేజీల కొకైన్ డ్రగ్ లభించింది. ఈ నెల 17న బ్రెజిల్ నుంచి ఖతార్ మీదుగా వచ్చిన ప్రయాణికుడి లగేజీని నార్కోటిక్ బ్యూరో, కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేశారు. మహిళలు వాడే 4 వ్యానిటీ బ్యాగ్‌ల లోపల రహస్యంగా దాచిన కొకైన్ పట్టుబడటంతో దాన్ని సీజ్ చేసి అతడిని అరెస్టు చేశారు.

మదనపల్లె ఘటనపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- ఎంపీ మిథున్‌రెడ్డి విమర్శ
- పైసా సాయం చేయకుండా ఫోన్‌లో పరామర్శలపై ఆవేదన
- డ్రగ్స్ విక్రయాల్లో ఎవరున్నా చర్యలు తీసుకోవాలని డిమాండ్

మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి, చిత్రంలో ఆకేపాటి అమరనాధరెడ్డి, తదితరులు

మదనపల్లె: రాష్ట్ర ప్రజలను కలచివేసిన మదనపల్లె ఏడేళ్ల చిన్నారి హత్యాచారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్య ధోరణిపై వైఎస్సార్‌సీపీ లోక్‌సభా పక్షనేత, రాజంపేట ఎంపీ పీవీ.మిథున్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతటి దారుణ ఘటన చోటుచేసుకుంటే బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి హోం మంత్రి లేదా ఇతర మంత్రులు ఎవ్వరూ రాకపోవడాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్య ధోరణి తగదన్నారు. మదనపల్లెలో గతంలో ఓ సంఘటనలో ఏమీ జరగకుండానే హెలికాప్టర్లతో వచ్చి ఏదో జరిగిందని ఒక అభూతకల్పన సృష్టించిన ప్రభుత్వం, ప్రస్తుతం ఇంత ఘోరం జరిగినా ఏమీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ''చిన్నారి ఘటనకు గంజాయి మత్తే కారణమని టీడీపీ నేతలు, పోలీసులు చెబుతున్నారు. మరి వాటి విక్రయాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?. మత్తు పదార్థాల విక్రయాల వెనక అధికార పక్షం ఉన్నా, బంధువులు ఉన్నా కఠినంగా వ్యవహరించాలి. రాష్ట్రవ్యాప్తంగా మత్తు పదార్థాల విక్రయాలు పెద్ద సమస్యగా మారింది. దీనివల్ల ఎన్నో ఘటనలు జరుగుతున్నాయి. అధికార పార్టీ నేతలకు ప్రమేయం ఉన్నందునే చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. డ్రగ్స్ విషయంలో రాజకీయాలు పక్కనపెట్టి చిత్తశుద్ధితో అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి'' అని డిమాండ్ చేశారు.

ఆందోళనకారులపై కేసులు దారుణం

''ఘోరమైన ఘటన జరిగినప్పుడు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రజలకు, ప్రతిపక్షాలకు ఉంటుంది. ఈ ఘటనపై ఆందోళన చేసిన వారిపై కేసులు పెట్టడం దారుణం. ప్రతిపక్షాలపై పెట్టిన అక్రమ కేసులపై న్యాయపరంగా పోరాటం చేస్తాం. బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన టీడీపీ నేతలు, తగిన ఆర్థిక సాయం చేయకపోవడం దారుణం. తక్షణమే ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం అందించాలి'' అని మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ తరపున మదనపల్లె నేతలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తారని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. మదనపల్లె సమన్వయకర్త నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే, ఎస్ఈసీ మెంబర్ దేశాయి తిప్పారెడ్డి తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

తిరుమల లడ్డూపై తక్షణమే డిబేట్లు ఆపేయండి

- టీవీ5, మహా న్యూస్, ఏబీఎన్, ఈటీవీ చానళ్లకు నోటీసులు జారీ చేసిన కోర్టు
- మతవిశ్వాసాలు దెబ్బతింటున్నాయని కోర్టులో పరువు నష్టం దావా వేయడంతో స్పందించిన కోర్టు

విజయవాడలీగల్: తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులు కలిశాయంటూ మీడియా చేస్తున్న ప్రచారం వల్ల తన మత విశ్వాసం దెబ్బతిన్నందున నష్టపరిహారం చెల్లించాలంటూ విజయవాడకు చెందిన చింతా వెంకటేశ్వర్లు గురువారం విజయవాడలోని రెండో అదనపు సీనియర్ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసులో పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించనున్నారు. తిరుమల లడ్డూ విషయంలో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం చార్జిషీట్‌లో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని నిర్ధారించినప్పటికీ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ అసత్య కథనాలు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. తిరుమల లడ్డూ విషయంలో నెల్లూరులో జరుగుతున్న కేసులో తీర్పు వచ్చేంతవరకు జంతువుల కొవ్వుపై ఎటువంటి కథనాలు ప్రచురించకుండా ప్రతివాదులపై ఇంజెంక్షన్ ఆర్డర్ ఇవ్వవలసిందిగా పేర్కొన్నారు. తన మత విశ్వాసాలు దెబ్బతీసినందున ప్రతివాదులు రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ పిటీషన్‌పై విచారణ జరిపి కోర్టు ద్వారా తక్షణమే నోటీసులు జారీ చేయాలని కోరారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం టీవీ5, మహా న్యూస్, ఏబీఎన్, ఈ–టీవీ చానళ్లకు నోటీసులు జారీచేసింది.

ప్రజా సమస్యలపై పోరుబాట

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

సాక్షి, అమరావతి: ప్రజా సమస్యల పరిష్కారానికి పోరుబాట నిర్వహించనున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య వెల్లడించారు. విజయవాడ దాసరి భవన్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ కాకినాడలో ఇటీవల నిర్వహించిన పార్టీ రాష్ట్ర సమితి సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం రోజైన శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా ఈ నెల 28న డ్రగ్స్ కంట్రోల్ అధికారుల కార్యాలయాలు,కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తామన్నారు. మూడు బడ్జెట్‌లలోనూ చంద్రబాబు ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాన్ని ప్రస్తావించకపోవడం దారుణమన్నారు.

SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LIMITED
Corporate office: H.No.19-13-65/A, Srinivasapuram, Tiruchanoor Road, Tirupati-517503

Tender Notice (e-procurement)

Bids through e-procurement are invited from the eligible bidders for Manufacture and Supply of 8.0M/200 Kgs, 9.1/280 Kgs and 11M/365 Kgs PSCC Poles at Departmental Pole Centres at Kallur, Pandipadu, G.D. Nellore, Naidupet & Siddavatam of various Circles of APSPDCL on turnkey basis. Further details: www.apeprocurement.gov.in

CHIEF GENERAL MANAGER/P&MM & CIVIL

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED
(A Government of Andhra Pradesh Undertaking & an ISO 27001-2022 Certified Company)

e-Procurement TENDER NOTICE

APTRANSCO invites online bids for 04Nos works in Kadapa Zone vide **APT-e-25 to e-28 (CE/Zone/Kadapa) / 2025-26 (Total of 04Nos)** towards "Engaging services of Outsourcing Agency/Contractor for executing the functions /services pertaining to Office Outsourcing works at various offices on works contract basis under jurisdiction of all O&M/OMC circles in Kadapa Zone for the period of 3 years from the date of awarding of work. Date of availability in e-procurement platform on 16.02.2026 to 03.03.2026. For further details visit **https://www.apeprocurement.gov.in.** Tenders invited by: Chief Engineer/Zone/ /Kadapa, Contact No. **9440877700,9490154205.**

Sd/- CHIEF ENGINEER/ ZONE, APTRANSCO: :KADAPA

RO No: GMCC/APTRANSCO/48/26

TATA POWER RENEWABLE ENERGY
Communication address: 78, Electronic City Phase-1, Hosur road, Bangalore - 560100,
Registered office: Tata Power Corporate office, 34, Sant Tukaram Road, Carnac Bunder, Mumbai-400009
CIN: U40108MH2007PLC168314, Tel 91 22 6717 1000

NOTICE INVITING VENDORS FOR EMPANELMENT

Tata Power Renewable Energy Ltd. (TPREL) invites for submission of registrations from interested and eligible Vendors for the following Works required for its Renewable Projects across India.

S.No.	Solar Project Services	S.No.	Wind Project Services
1	MMS Pile Foundation Works	1	WTG Foundation Works
2	Main Control Room Buildings	2	Main Control Room Buildings
3	Equipment Foundation Works (ICR/IDT/BESS)	3	Balance of Plant including ROW
4	Approach, Internal and Peripheral Road Works	4	33kV Transmission line services contracts
5	Plant Drainage Works	5	Transmission Line
6	Boundary Fencing Works	6	Switchyard Works
7	Switchyard Works	7	EPC/Turnkey works for complete wind projects including all approvals but excluding WTG and Land
8	Transmission Line		
9	Earthing Works		
10	AC Side Electrical Works		
11	DC Side Electrical Works & Earthing works		
12	EPC/Turnkey Works for complete Solar package including all approvals but excluding all major supply		

Interested bidders for above service works are requested to submit required credentials as per Pre-Qualification (PQ) Criteria set for individual services before **15:00 Hrs. Sunday, 15th March 2026.**

For detailed Notice Inviting Vendors for Empanelment, please visit Tender section on website **https://www.tatapower.com** For detailed Service-wise PQs and requisite documents to be submitted, please visit Tender section on website, **RFQ Reference no. 4100060940.**

Also, all future corrigendum's if any, to the said Notice will be published on Tender section of above website (**Tata Power > Business Associates > Tender Documents**) only.

సూపర్ సిక్స్‌లో అతి ముఖ్యమైన హామీ.. 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇస్తానన్నారు. దీనికి ఆడబిడ్డ నిధి అని పేరు పెట్టారు. నిరుద్యోగ భృతి పేరుతో యువతను వంచించారు. 50 ఏళ్లకే పింఛన్ అంటూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను మోసం చేశారు. ఇలా సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లలో మూడు ప్రధాన హామీలకు ఈ మూడు బడ్జెట్‌లలో అతీగతి లేదు. సున్నా బడ్జెట్. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమా చూపిస్తూ చంద్రబాబు సూపర్ సిక్స్ సూపర్ హిట్.. అంటూ ఏ రకంగా సంబరాలు చేసుకోమని చెబుతాడు? మీరే చెప్పండి. ఇది ధర్మమేనా.. న్యాయమేనా? అలాగే స్త్రీ శక్తి అంటూ ఉచిత బస్సు పథకానికి పేరు పెట్టారు. అమ్మవారు పేరు పెట్టి మోసం చేయగలిగే వ్యక్తి ఈ ప్రపంచంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వలేదు. కొత్త వాటికి కనీసం దరఖాస్తులు తీసుకోవడం లేదు. ప్రభుత్వం వద్ద ఇప్పటికే 2.50 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అదే మా హయాంలో ఆర్నెల్లకోసారి ఏటా జూన్, డిసెంబర్‌లలో అర్హులను గుర్తించి కొత్త పింఛన్లు ఇచ్చేవాళ్లం. కానీ ఈరోజు పరిస్థితి రివర్స్ అయ్యింది. 2014లో చంద్ర బాబు ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంలో 39 లక్షల పింఛన్లు ఉంటే మా ప్రభుత్వం దిగిపోయే నాటికి అంటే 2024 మార్చి నాటికి 66 లక్షల పింఛన్లకు పెంచగలిగాం. కానీ చంద్రబాబు వచ్చిన రెండేళ్లకే 66 లక్షల నుంచి 60 లక్షలకు ఆ సంఖ్య తగ్గిపోయింది.

చంద్రబాబు ఉద్దేశ పూర్వకంగా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడు. అన్నీ మానవ తప్పిదాలే (మ్యాన్‌మేడ్ బ్లండర్స్). ఆయన సృష్టించిన ఈ సంక్షోభం వల్ల ఒక పద్ధతి ప్రకారం ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యమై పోయింది. ఈ క్రాప్ లేకుండా పోయింది. పద్ధతి ప్రకారం దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. ఉచిత పంటల బీమాను తీసేశారు. ఏ ఒక్క రైతుకూ గిట్టుబాటు ధర లేదు.

మా హయాంలో కోవిడ్ సంక్షోభ సమయంలో కూడా రైతులను చేయిపట్టి నడిపించాం. ఈ క్రాప్ ద్వారా రైతులపై పైసా భారం పడకుండా ఉచిత పంటల బీమాను అమలు చేశాం. ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోగా పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసేవాళ్లం. పైగా పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ అర్హుల జాబితాలను ఆర్బీకేలలో ప్రదర్శించే వాళ్లం.

– వైఎస్ జగన్

సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్

మూడో బడ్జెట్‌లోనూ కనిపించని నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ హామీలు

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపాటు

తల్లికి వందనం కాదు కాదు.. తల్లికి వంచన పథకంగా మార్చారు

ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ఇలా ఏ పథకం చూసినా అంతా మోసమే

అన్నదాత సుఖీభవ అంటూ అన్నదాతల నెత్తిన టోపీ

ధరల స్థిరీకరణ నిధి పేరిట రైతులను నిలువునా మోసం

ఏ ఒక్క పంటకూ మద్దతు ధర కల్పించిన పాపాన పోలేదు

ఉచిత పంటల బీమాను అటకెక్కించి రైతులను దెబ్బ తీశారు

ఫలితంగా ధాన్యం రైతులు క్వింటా రూ.300-400 తక్కువకు అమ్ముకున్నారు

ఆర్బీకేలు నిర్వీర్యం.. ఈ క్రాప్ నిర్వీర్యం

చంద్రబాబు సృష్టించిన సంక్షోభంతో అన్ని విధాలా నష్టపోయిన రైతులు

సాక్షి, అమరావతి : 'అప్పుల్లో ఆల్ టైమ్ రికార్డులు బద్దలు కొడుతున్న చంద్రబాబు ప్రజలకు ఏమైనా లబ్ధి చేకూరుస్తున్నారా అంటే ఏమీ లేదు. ఉన్న పథకాలన్నీ రద్దు చేశారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంతా మోసమే. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో కేటాయింపులే ఇందుకు నిదర్శనం. మరో వైపు చేస్తున్న అప్పులన్నీ దోచుకో.. పంచుకో.. తినుకో.. అన్నట్టుగా కాజేస్తున్నారే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు చేయడం లేదు' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. మేనిఫెస్టో ద్వారా ఇచ్చిన హామీలు నీటి మీద రాతలు, మోసాలు కాకూడదన్నారు. మాట ఇస్తే ఆ మాట మీద నిలబడాలని చేసి చూపించామని చెప్పారు. కోవిడ్ లాంటి మహా సంక్షోభం ఉన్నప్పటికీ మనసా, వాచా, కర్మణా ఇచ్చిన హామీలు అమలు చేసి మేనిఫెస్టోకు ఒక పవిత్రతను తీసుకొచ్చామని తెలిపారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మేనిఫెస్టో అమలులో తొలిసారి సంస్కరణలు తీసుకొచ్చాం. ఏకంగా 99 శాతం హామీలను నెరవేర్చి ప్రజల దగ్గరకు గర్వంగా చిక్కటి చిరునవ్వుతో వెళ్లగలిగేలా చేశాం. కానీ చంద్రబాబు మేనిఫెస్టోకు ఇచ్చే విలువ ఏమిటో తెలుసా? గడిచిన రెండు బడ్జెట్లు, ఈ ఏడాది ప్రవేశ పెట్టిన మూడో బడ్జెట్‌లో కేటాయింపుల ద్వారా మేనిఫెస్టో అంటే తనకు ఎప్పటికీ ఒక చిత్తు కాగితమే అని రుజువు చేశాడు' అని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

బాండ్లు పంచి పెట్టి మరీ వంచించారు

- నిజంగా ఎన్నికలకు ముందు ఈ పెద్దమనిషి ఇంటింటికి వెళ్లి తానిచ్చిన హామీల అమలు కోసం ఏకంగా బాండ్లు పంచిపెట్టాడు. ప్రతి ఇంటికి ఏ పథకం కింద ఎంత వస్తుందో లెక్కలు గట్టి మరీ చూపించి ఓట్లు వేయించుకున్నాడు. ఇప్పుడు ప్రతీ కుటుంబాన్ని మోసగిస్తున్నాడు. సూపర్ 6.. సూపర్ 7 హామీలతో పాటు మేనిఫెస్టోలో వాళ్లిచ్చిన హామీలను వాళ్ల కరపత్రికలో ఏ విధంగా ప్రకటనలు ఇచ్చుకున్నారో మీరే చూడండి. ఈ మాఫియా ముఠా అంతా కలిసి ప్రజల్ని ఏ విధంగా మోసం చేశారో చెప్పడానికి ఈ ప్రకటనలే నిదర్శనం.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, యువగళం పేరిట ప్రతి నెలా ప్రతి నిరుద్యోగికి రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల ఆర్థిక సాయం. ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు, పాఠశాలకు వెళ్లే పిల్లలున్న తల్లులకు.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ప్రతీ పిల్లాడికి రూ.15 వేలు, ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణం.. ఇలా తానిచ్చిన హామీలకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి బాండ్లు ఇచ్చారు. (వీడియో ప్రదర్శించి చూపారు).

నిత్య మోసగాడు.. నిత్య వంచకుడు

- సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను కరపత్రాల రూపంలో పంచి పెట్టడమే కాదు.. తమ భజన పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రచారం చేసుకున్నారు. ఈ పథకాలకు ఈ మూడు బడ్జెట్‌లలో ఏ మేరకు నిధులు కేటాయించారు.. ఏ మేరకు ఖర్చు చేశారో చెప్పమని చంద్రబాబును అడుగుతున్నా. యువగళం పేరిట ప్రతి నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ.3 వేల చొప్పున ఇస్తానన్న నిరుద్యోగ భృతి కోసం ఈ మూడు బడ్జెట్‌లలో కించిత్ ప్రస్తావన ఎక్కడైనా ఉందా?
- నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున ఏడాదికి రూ.36 వేలు ఇవ్వాలి. ఇందుకు ఈ మూడేళ్లలో బడ్జెట్‌లో రూ.21,600 కోట్లు కేటాయించాలి. కానీ తొలి రెండు బడ్జెట్‌లలో కేటాయించింది సున్నా.. ఈ మూడో బడ్జెట్‌లో ఇచ్చింది సున్నా. ఏడాదికి రూ.36 వేలు చొప్పున ఈ మూడేళ్లలో రూ.1.08 లక్షల చొప్పున ప్రతీ నిరుద్యోగికి బాకీ పడ్డాడు. నిరుద్యోగ భృతి అంటూ హామీ ఇవ్వడం, చెత్త బుట్టలో వేయడం ఇదేమీ తొలిసారి కాదు.. 1999, 2014 ఎన్నికల మేనిఫెస్టోలలో కూడా కన్పిస్తుంది. ఇలా ప్రతిసారి ప్రతి ఎన్నికల్లో ఈ హామీతో ఓట్లు వేయించుకోవడం, నిస్సిగ్గుగా ఎగ్గొట్టడం చంద్రబాబుకు అలవాటుగా మారింది. అందుకే యువత పట్ల చంద్రబాబు నిత్య మోసగాడు, నిత్య వంచకుడు.

బాండ్లపై ఇదీ వాళ్ల ప్రతిజ్ఞ

ఇంటింటికీ పంపిణీ చేసిన బాండ్లపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫొటోలు, సంతకాలు, పైగా ప్రతిజ్ఞ.. ఏమని చేశారో తెలుసా? (మాజీ మంత్రి కురసాల కన్నబాబు చదివి విన్పించారు)

బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ..

'చంద్రబాబు అనే నేను.. రాష్ట్ర ప్రజలు నా పై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటానని త్రికరణ శుద్ధితో ప్రమాణం చేస్తున్నాను. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్‌కు గ్యారంటీగా ఉండే వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్రాభివృద్ధికి, ఉన్నతికి పునరంకితమవుతా'. 'పవన్ కల్యాణ్ అనే నేను.. రాష్ట్ర ప్రజలు మా సమష్టి నాయకత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటామని త్రికరణ శుద్ధితో ప్రమాణం చేస్తున్నాను. 2024లో టీడీపీ–జనసేన పార్టీలు సంయుక్తంగా అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్‌కు గ్యారంటీగా ఉండే వాగ్దానాలను అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, సహృదయంతో, సమన్వయంతో, సహకారంతో సమిష్టిగా కృషి చేస్తాను.'

చంద్రబాబు రాసిచ్చిన బాండు ఇదే..



కర్నూలు జిల్లా కోడుమూరులో బెలుం నాగభూషణరెడ్డికి ఏటా రూ.లక్షా నాలుగువేల చొప్పున ఐదేళ్లలో రూ.5,20,000 లబ్ధి చేకూరుస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలతో జారీ చేసిన బాండు

ప్రతి అక్కా చెల్లెమ్మకు రూ.54 వేలు బాకీ

- సూపర్ సిక్స్‌లో మరో అతి ముఖ్యమైన హామీ.. 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇస్తానన్నారు. రాష్ట్రంలో 18 ఏళ్ల పైబడి, 60 ఏళ్ల లోపు ఉన్న మహిళలు ఎన్నికల కమిషన్ డేటా ప్రకారం కోటి 80 లక్షల మంది ఉన్నారు.
- వీరికి నెలకు రూ.1500 అంటే సంవత్సరానికి రూ.18 వేల చొప్పున ప్రతి ఏటా రూ.32,400 కోట్లు చొప్పున బడ్జెట్‌లో కేటాయించాలి. ఈ పథకం కింద మొదటి రెండు బడ్జెట్‌లలో ఈ అక్కచెల్లెమ్మలకు ఇచ్చింది సున్నా. మూడో బడ్జెట్‌లోనూ ఇచ్చేది సున్నా. మూడేళ్లకు కలిపి అక్కచెల్లెమ్మలకు బాకీపడ్డ సొమ్ము అక్షరాలా రూ.97,200 కోట్లు. ఈ స్కీమ్ కింద ఈ మూడేళ్లలో అక్కచెల్లెమ్మలకు రూ.54 వేల చొప్పున బాకీ పడ్డారు.

No. of women voters – 2,10,58,615
No. of women over 60 years % – 15%
No. of women between ages of 18 and 59 is 1,78,99,440
No. of women receiving benefit under Aadabidda Nidhi – Zero

రాష్ట్రంలో దాదాపు కోటి 80 లక్షల మంది 18-59 ఏళ్ల మధ్యఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి కింద రూపాయి కూడా బాబు సర్కారు కేటాయించలేదు

50 ఏళ్లకే పింఛన్ అంటూ వంచన

సూపర్ సిక్స్‌లో ఇచ్చిన మరో హామీ 50 ఏళ్లకే పింఛన్. ప్రతి నెలా రూ.4 వేలంటూ హామీ ఇచ్చారు. అంటే సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ.48 వేలు ఇవ్వాలి. రాష్ట్రంలో 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు దాదాపు 20 లక్షల మందికి పైగానే ఉన్నారు. వాళ్లకు నెలకు రూ.4 వేల చొప్పున ఏడాదికి రూ.9,600 కోట్లవుతుంది. ఈ లెక్కన మూడేళ్లలో రూ.28,800 కోట్లు కేటాయించాలి. కానీ మూడు బడ్జెట్‌లలో కేటాయించింది సున్నా. ప్రతి ఒక్కరికి నెలకు రూ.4 వేలు చొప్పున ఏడాదికి రూ.48 వేలు. అంటే మూడేళ్లకు రూ.1.44 లక్షలు బాకీ పడ్డారు.

ప్రతి నెలా 25 వేల పింఛన్లు కట్

- మిగిలిన పథకాల అమలు తీరు కూడా అరకొరే. ప్రతి నెలా పింఛన్ల పంపిణీనే చూడండి. చంద్రబాబు పబ్లిక్ మీటింగ్‌లు పెడుతూ ప్రతి నెలా పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రతి మీటింగ్‌కు 25 వేల పింఛన్లు కట్ చేస్తున్నాడు. 2024 ఎన్నికల నాటికి అంటే మార్చి నాటికి రాష్ట్రంలో పింఛన్ల సంఖ్య 66,34,372 కాగా, 2026 ఫిబ్రవరిలో 60,96,108 మందికి ఫించన్లు ఇచ్చారు. అంటే ఏకంగా 5,38,634 మందికి పింఛన్లు కట్ చేశాడు.
- ఇంకా ఆశ్చర్యమేమిటంటే ఫిబ్రవరిలో ఇచ్చిన పింఛన్లకు ఇచ్చిన సొమ్ము రూ.2,632 కోట్లు. ఈ లెక్కన ఈ ఏడాది బడ్జెట్‌లో 12 నెలలకు రూ.31,554 కోట్లు కేటాయించాలి కదా.. కానీ కేవలం రూ.27,719 కోట్లు మాత్రమే పెట్టారు. ఈ లెక్కన ఈ మొత్తం 53,50,115 పింఛన్లకు మాత్రమే సరిపోతుంది. అంటే ఈ ఏడాది మరో 7,45,993 పింఛన్లు కట్ చేయడానికి సిద్ధపడినట్లు చంద్రబాబు చెప్పకనే చెబుతున్నాడు.

Social Welfare Pensions Difference

SCHEME	AMOUNT	MALE	FEMALE	Others	PHYSICAL
O.A.P	3,000	18,72,429	15,62,421	335	34,35,185
Widow	3,000	-	16,04,439	-	16,04,439
Disabled	3,000	4,83,055	3,30,201	69	8,13,316
CKD Small contracted kidney	5,000	84	63		147
		27,18,385	39,14,271	1,816	66,34,372

2024 MARCH PENSIONS
66,34,372

S.No	District	Physical Progress: No. of Pensions Released	Physical Progress: No. of Pensions Disbursed
1	2	3	4
1	ALLURI SITHARAMA RAJU	74295	73585
2	POLAVARAM	47318	46649
28	ART (PLHIV) Pensions	41730	41672
	Total	6274044	6096108

2026 FEBRUARY PENSIONS
60,96,108

సోషల్ వెల్ఫేర్ గణాంకాల మేరకు 2024 మార్చి నాటికి పింఛన్ అందుకున్న వారు 66,34,372 మంది కాగా, 2026 ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 60,96,108కి తగ్గిపోయిన వైనం

తల్లికి వందనం కాదు.. తల్లికి వంచన

- తల్లికి వందనం పథకాన్ని కాస్తా తల్లికి వంచన పథకంగా మార్చేశారు. బడికి వెళ్లే ప్రతి పిల్ల వాడికి ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఎంత మంది పిల్లలుంటే అంత మందికి ఇస్తామన్నారు. రాష్ట్రంలో యూడీఐఎస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం 2023–24 నాటికి బడికి పోయే పిల్లలు 87,41,885 మంది ఉన్నారు. ఒక్కొక్కరికి ఏటా రూ.15 వేల చొప్పున రూ.13,112 కోట్లు ఖర్చు అవుతుంది.
- 2024–25లో ఈ పథకానికి ఒక్క రూపాయి ఇవ్వలేదు. 2025–26లో రెండో ఏడాది బడ్జెట్‌లో రూ.8,349 కోట్లు మాత్రమే కేటాయించారు. పైగా యూడైస్ డేటా ప్రకారం 20 లక్షల మంది పిల్లలకు ఎగరగొట్టేశాడు. చివరకు 67.27 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు. అది కూడా కొందరికి రూ.8 వేలు.. రూ.9 వేలు.. రూ.10 వేలు, మరి కొంత మందికి రూ.13 వేలు ఇచ్చారు. తాజాగా బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో రూ.9,668 కోట్లు ఖర్చు చేస్తామని చూపించారు. కానీ కేటాయించింది మాత్రం రూ.8,456 కోట్లు మాత్రమే. అంటే ఈ ఏడాది కూడా భారీగా పిల్లలకు కోత పడుతుందని చెప్పకనే చెప్పారు.

UDISE + data (decrease in number of students)

(1)	(2)	(3)
India	248045828	12749
Andaman & Nicobar Islands	72119	4
Andhra Pradesh	8741885	405

Table 8.3: Number of Enrolments (Overall) by Management, 2024

India/State/UT	All

రాష్ట్రంలో 87,41,885 మంది పిల్లలు ఉన్నారని చెబుతున్న యూడీఐఎస్ నివేదిక. ఇందులో చంద్రబాబు సర్కారు తల్లికి వందనం పథకంలో దాదాపు 20 లక్షల మంది పిల్లలకు కోత వేసింది.

ఉచిత గ్యాస్.. ఉచిత బస్సు అంతా మోసం

- కడప నుంచి వైజాగ్‌కు పోవచ్చు.. శ్రీకాకుళం వాళ్లు తిరుపతికి వచ్చి దర్శనం చేసుకోవచ్చు.. మధ్యలో కనకదుర్గమ్మను కూడా దర్శనం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఫ్రీ అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీలో 16 రకాల సర్వీసులుంటే.. కేవలం ఐదు సర్వీసులకు మాత్రమే పరిమితం చేశారు. ఈ పథకం అమలు చేయాలంటే ఏడాదికి రూ.3,200 కోట్లు ఖర్చు చేయాలి. మొదటి ఏడాది ఈ స్కీమ్ ఎగరగొట్టేశాడు.
- రెండో ఏడాది ఆర్నెల్ల తర్వాత ఆగస్టులో అరకొరగా మొదలు పెట్టారు. చేసిన ఖర్చు రూ.1,040 కోట్లు. ఈ స్కీమ్ కోసం ఈ బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం రూ.1,420 కోట్లు. అంటే మూడేళ్లలో రూ.9,600 కోట్లకు గాను రూ.2,460 కోట్లు కేటాయించారు. అంటే రూ.7,140 కోట్లు బాకీ పడ్డారు.
- సూపర్ సిక్స్‌లో ఉచిత గ్యాస్ చిన్న హామీ. ఇక్కడా మోసాలే. రాష్ట్రంలో యాక్టివ్‌గా ఉన్న గ్యాస్ కనెక్షన్ల సంఖ్య 1.59 కోట్లు. వీటికి ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. సిలెండర్ ధర రూ.855 చొప్పున మూడు సిలెండర్లకు ఏడాదికి రూ.3,990 కోట్లు కేటాయించాలి. మొదటి ఏడాది కేవలం రూ.786 కోట్లు, రెండో ఏడాది రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం బడ్జెట్‌లో రూ.2,199.99 కోట్లు కేటాయించారు. 2026–27లో బడ్జెట్‌లో ఈ పథకానికి పెట్టింది రూ.2,601 కోట్లు. అంటే మొత్తంగా రూ.6,143 కోట్లు బాకీ పడ్డారు.

అన్నదాత సుఖీభవ పేరిట అన్నదాతలకు టోకరా

- ప్రతి రైతు కుటుంబానికి పీఎం కిసాన్ (కేంద్రం ఇచ్చేది) కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇస్తానని చంద్రబాబు స్పష్టంగా చెప్పాడు. (వీడియో ప్రదర్శించారు).
- ఈ లెక్కన 2023లో మా హయాంలో లబ్ధి పొందిన 53.58 లక్షల మందికి లెక్కిస్తే ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఏడాదికి రూ.10,717 కోట్లు ఇవ్వాలి. తొలి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లు కలిపి గతేడాది రూ.40 వేల చొప్పున ఇవ్వాలి. కానీ అప్పుడొక రూ.5 వేలు, అప్పుడొక రూ.5 వేలు చొప్పున రూ.10వేలు ఇచ్చాడు. అంటే రూ.30 వేలు ఎగరగొట్టాడు.
- వైఎస్సార్‌సీపీ హయాంలో 53.58 లక్షల మందికి రైతులకు ఇస్తే, చంద్రబాబు హయాంలో 46.85 లక్షల మందికి రూ.4,685 కోట్లు మాత్రమే ఇచ్చాడు. అంటే ఏడు లక్షల మందికి ఎగనామం పెట్టాడు. పైగా ఈ పథకం కింద రూ.6,309 కోట్లు ఇచ్చేశామని అసెంబ్లీలో మంత్రి అచ్చెన్నాయుడు పచ్చి అబద్ధాలు చెప్పాడు. ఏడాదికి రూ.10,717 కోట్లు చొప్పున రెండేళ్లకు రూ.21,434 కోట్లు ఇవ్వాలి. కానీ ఇచ్చింది కేవలం రూ.4,685 కోట్లు.
- అంటే ఈ ఒక్క స్కీమ్ ద్వారానే రైతులకు ఈ రెండేళ్లకే రూ.16,749 కోట్లు బాకీ పడ్డారు. ప్రతి రైతుకు రూ.30 వేలు బాకాయి పడ్డాడు. కౌలు రైతులకైతే మొండి చేయి చూపించారు. మూడు బడ్జెట్‌లలో కూడా జీరో. మా హయాంలో రైతు భరోసా కింద రూ.13,500 చొప్పున కౌలు రైతులకు ఇచ్చి ఆదుకున్నాం. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు పట్టాలివ్వడమే కాకుండా రైతు భరోసా కూడా ఇచ్చాం. ఇప్పుడు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు మూడు బడ్జెట్‌లలోనూ సున్నా.

ఉచిత పంటల బీమాకు మంగళం

- చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 17 సార్లు తుపానులు, అల్పపీడనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. చంద్రబాబు పుణ్యమా అని ఉచిత పంటల బీమా పథకం అటకెక్కింది.
- పంటల బీమా కోసం 2024–25లో బడ్జెట్‌లో పెట్టింది రూ.60 లక్షలు.. ఖర్చు చేసింది సున్నా. 2025–26లో రూ.1,023 కోట్లు.. రైతులకు ఇచ్చిన పరిహారం సున్నా. ఈఏడాది బడ్జెట్‌లో పెట్టింది కేవలం రూ.250 కోట్లు.
- 2023–24 ఖరీఫ్‌కు సంబంధించి 2024 జూన్‌లో ప్రభుత్వం కట్టాల్సిన రూ.834 కోట్లు ప్రీమియం బకాయిలు కట్టక పోవడంతో రైతులు రూ.1,324 కోట్ల మేర బీమా పరిహారాన్ని నష్టపోయారు. 2023–24 రబీలో ప్రీమియం సొమ్ములు కట్టిందా అంటే అదీలేదు. 2023–24, 2024–25 వ్యవసాయ సీజన్లకు సంబంధించి సుమారు రూ.3,500 కోట్ల మేర రైతులు నష్ట పోయారు. కిందా మీద పడి ప్రీమియం చెల్లించిన రైతులు సైతం రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన తమ వాటా ప్రీమియం కట్టకపోవడం వల్ల నష్టపోవాల్సి వచ్చింది.
- వైఎస్సార్‌సీపీ హయాంలో రైతుల తరపున కూడా ఏటా వారు చెల్లించాల్సిన ప్రీమియం ప్రభుత్వమే కట్టి ఐదేళ్లలో 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802.05 కోట్ల బీమా లబ్ధి చేకూర్చాం. ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో కూడా రైతులు ఇలానే ఇబ్బంది పడుతున్నారు. 2025–26లో మొంథా, దిత్వా తుపాన్‌లతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. 2025–26 బడ్జెట్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ కోసం కేటాయించింది సున్నా. రైతులకు ఇచ్చింది సున్నా. గతేడాది మొంథా తుపాను వల్ల 15 లక్షల ఎకరాల్లో నష్టం జరిగితే దాన్ని 4 లక్షల ఎకరాలకు కుదించారు. మొత్తంగా రూ.900 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఉన్నాయి.

ధరల స్థిరీకరణ నిధి పేరిట దగా

- చంద్రబాబు హయాంలో ఏ ఒక్క పంటకు ఏ ఒక్క రైతుకు గిట్టుబాటు ధర దక్కిన పాపాన పోలేదు. కనీసం మద్దతు ధర కూడా దక్కడం లేదు. ధాన్యం క్వింటాకు మద్దతు ధర రూ.2,369 కాగా, ప్రతి రైతు.. క్వింటా రూ.300 నుంచి రూ.400 తక్కువకు అమ్ముకున్నారు. గత ప్రభుత్వంలో ప్రతి రైతుకు మద్దతు ధర దక్కేలా చేయడమే కాదు.. గన్నీ బ్యాగ్, రవాణ, లేబర్ ద్వారా ప్రతి ఎకరాకు, ప్రతి క్వింటాకు అదనంగా రూ.252 చొప్పున మేలు జరిగేలా చేశాం. చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.961 కోట్ల ధాన్యం బకాయిలను మేము అధికారంలోకి వచ్చాక చెల్లించాం.
- ఈ ప్రభుత్వం దారుణంగా రైతుల జీవితాలతో ఆడుకుంటోంది. ఇప్పుడు శనగకు కనీస మద్దతు ధర రూ.5,875 కాగా, రూ.5 వేలకు అమ్ముకుంటున్నారు. మా హయాంలో రూ.8 వేల ధర లభించేలా చేసి రైతులకు మేలు చేశాం.
- ధరల స్థిరీకరణ నిధి కోసం 2024–25లో రూ.300 కోట్లు కేటాయించి, ఖర్చు చేసింది మాత్రం రూ.50.28 కోట్లే. 2025–26లో రూ.300 కోట్లు.. కానీ రివైజ్డ్ ఎస్టిమేట్లలో రూ.340 కోట్లు ఖర్చు చేసినట్టుగా చూపిస్తున్నారు. నిజంగా ఖర్చు చేశారో లేదా ఆ దేవుడికే తెలియాలి. 2026–27 బడ్జెట్‌లో పెట్టింది రూ.500 కోట్లు.. కానీ మా హయాంలో రూ.3 వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి పెట్టి ఐదేళ్లలో రూ.7,756 కోట్లు ఖర్చు పెట్టాం. మార్కెట్‌లో పోటీ తీసుకొచ్చి రైతులకు మద్దతు ధర దక్కేలా మేలు చేశాం. ఆర్బీకేలు, ఏం యాప్ ద్వారా ధరలను పర్యవేక్షించే వాళ్లం.

చంద్రబాబు సష్టించిన సంక్షోభమే

- చంద్రబాబు ఉద్దేశ పూర్వకంగా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడు. అన్నీ మానవ తప్పిదాలే (మ్యాన్‌మేడ్ బ్లండర్స్). అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఇవ్వాల్సిన రూ.40 వేలకు గానూ రూ.30 వేలు ఎగ్గొట్టారు. 2025లో చంద్రబాబు లెక్కల ప్రకారమే 393 మంది రైతులు, 2,472 రైతు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారని కార్యదర్శుల సమావేశంలో ప్రభుత్వమే ప్రకటించింది. నమోదు కానీ మరణాలు ఇంకెన్ని ఉన్నాయో చెప్పలేం.
- దురదృష్టవశాత్తు ఆత్మహత్యలకు పాల్పడిన రైతులకు గతంలో రూ.2 లక్షలున్న పరిహారాన్ని మా హయాంలో రూ.7 లక్షలకు పెంచి ఆ రైతు కుటుంబాలకు అండగా నిలిచాం. ఎక్కడైనా రైతు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి నెలకొంటే.. మరుసటి రోజే కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ నేరుగా ఆ రైతు కుటుంబం వద్దకు వెళ్లేవారు. విచారణ జరిపి 48 గంటల్లోనే ఆ కుటుంబం చేతిలో రూ.7 లక్షలు చెక్ పెట్టేవాళ్లు. ఇలా మా హయాంలో 1,323 రైతు కుటుంబాలను ఆదుకున్నాం. అంతేకాదు చంద్రబాబు హయాంలో 474 రైతు కుటుంబాలకు కూడా రూ.5 లక్షల చొప్పున పరిహారం మేము ఇచ్చాం.

బాబుదే కల్తీ పాపం..
ఇవిగో ఆధారాలు

నెయ్యి ట్యాంకర్లు రిజెక్ట్ కావడం, వాటినే తిరిగి వినియోగించడం చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే..
అయినా వైఎస్సార్‌సీపీపై బురదజల్లడం ఏంటి?
సాక్ష్యాధారాలతో సహా సీఎం చంద్రబాబు కల్తీ నెయ్యి నాటకాన్ని ఉతికి ఆరేసిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: టెండర్ల ఖరారు.. నెయ్యి సరఫరా.. ట్యాంకర్లు రిజెక్ట్ కావడం.. తిరస్కరించిన ట్యాంకర్లు మళ్లీ టీటీడీలోకి రావడం... ఆ ట్యాంకర్లలో నెయ్యిని వినియోగించడం.. అన్నీ జరిగింది చంద్రబాబు సర్కార్ హయాంలో.. వాటితో వైఎస్సార్‌సీపీకి ఏం సంబంధం అంటూ సీఎం చంద్రబాబును, కూటమి సర్కార్‌ను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. శాసనమండలిలో ఇందాపూర్ హెరిటేజ్ డెయిరీపై చర్చ జరిగితే.. వైఎస్సార్‌సీపీ సాక్ష్యాధారాలతో చంద్రబాబు బాగోతాన్ని బట్టబయలు చేస్తుందన్న భయంతోనే చర్చ జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు వైఎస్ జగన్ స్పందిస్తూ.. ఇందాపూర్, బోలేబాబా డెయిరీలతో హెరిటేజ్ బంధానికి సంబంధించిన సాక్ష్యాలను, కల్తీనెయ్యి చంద్రబాబు హయాంలోనే ఉపయోగించారనేందుకు సంబంధించిన సాక్ష్యాధారాలను విలేకరులకు చూపిస్తూ వివరించారు. దేవదేవుడితో చంద్రబాబు ఆడుతున్న క్షుద్ర రాజకీయాలను వైఎస్ జగన్ ఉతికి ఆరేశారు. ''ప్రతి ఒక్కరూ ఈ ఆధారాలు చూడాలి. చంద్రబాబు ఎలాంటి వ్యక్తి,. ఈ మనిషిని సీబీఐ అంతకన్నా పై స్థానంలో ఉన్న సంస్థ వచ్చి విచారించి. జైలుకు పంపినా ఈయన చేసిన తప్పులకూ మోసాలకూ అబద్ధాలకూ ప్రక్షాళన జరుగుతుందో లేదో ప్రజలే అర్థం చేసుకోవాలి'' అని జగన్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సాక్ష్యాధారాలను చూపుతూ వైఎస్ జగన్ ఏమన్నారంటే..

ఇందాపూర్ వెనుక.. బాబు కుట్ర బట్టబయలు.. ఇవిగో సాక్ష్యాలు..

- 2026, ఫిబ్రవరి 10న హెరిటేజ్ కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో తమ మాన్యుఫ్యాక్చరింగ్(తయారీ) యూనిట్‌గా ఇందాపూర్ డెయిరీని పేర్కొంది.
- దీనిపై తీవ్ర స్థాయిలో దుమారం రేగడంతో.. ఫిబ్రవరి 15న హెరిటేజ్ వెబ్‌సైట్‌లో ఇందాపూర్ డెయిరీని కో–మాన్యుఫ్యాక్చరర్(సహ తయారీదారు)గా మార్చేశారు. ఇక్కడ ఆరోపణలు వచ్చిన ఐదు రోజుల్లోనే అధికారిక వెబ్‌సైట్‌లో హెరిటేజ్ డేటా మార్చేసింది.
- 2026, ఫిబ్రవరి 14న హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌కు చెందిన వైస్ ప్రెసిడెంట్, నేషనల్ సేల్స్ హెడ్ మకరంద్ శాస్త్రి ఉద్యోగం నుంచి తప్పుకున్నారు కాదు.. తొలగించారు.
- 2015, ఆగస్టు 24న చంద్రబాబు అధికారంలో ఉండగా టీటీడీ నెయ్యి వ్యవహారాల్లోకి హెరిటేజ్ యూనిట్‌కు చెందిన మహారాష్ట్రకు చెందిన ఇందాపూర్ డెయిరీని తీసుకొచ్చారు. అప్పట్లో ఈ సంస్థ కిలో నెయ్యి సరఫరాకు రూ.278 కోట్ చేస్తూ టెండర్లు దక్కించుకుంది.
- 2016, మార్చి 18న ఇందాపూర్ డెయిరీ సరఫరా చేసిన నెయ్యి నాణ్యతపై టీటీడీ ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షల్లో నాణ్యత లేదని తేలింది. దాంతో ఇందాపూర్ డెయిరీపై టీటీడీ అనర్హత వేటు వేసింది. అంటే, నెయ్యి కల్తీ జరిగిందనేగా అర్థం.
- ఇందాపూర్ డెయిరీపై అనర్హత వేటు పడిన కొద్ది రోజులకే అంటే 2016, ఏప్రిల్ 26న మళ్లీ ఆ డెయిరీకి అర్హత కల్పించి.. టెండర్లలో కిలో నెయ్యి రూ.340కి సరఫరా చేస్తామని పేర్కొంటూ బిడ్డింగ్‌లో పాల్గొంది.
- 2018, నవంబర్ 27న హెరిటేజ్ మానిఫ్యాక్చరింగ్ యూనిట్ ఇందాపూర్‌కు టెండర్ దక్కింది. కిలో నెయ్యి రూ.321కి సరఫరా చేసేలా ఇందాపూర్ డెయిరీకి టీటీడీ అర్డర్ ఇచ్చింది.
- 2025, డిసెంబర్ 16న ఇదే ఇందాపూర్ డెయిరీ మిల్క్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌కు 2024లో చంద్రబాబు అధికారంలోకి రాగానే గతంలో కిలో నెయ్యికి రూ.321 కోట్ చేస్తే.. ఇప్పుడు ఏకంగా రూ.658కి టెండర్ వేసింది. ఇదే హెరిటేజ్ మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్ ఇందాపూర్ చక్రంతిప్పి భారీగా రేటు కోట్ చేసింది.
- చంద్రబాబు పథకం ప్రకారం ఒక భయాందోళన వాతావరణాన్ని సృష్టించి.. రూ.300కి నెయ్యి దొరుకుతుందా? అంటూ టెండర్లలో పాల్గొనకుండా అందరినీ భయపెట్టి.. చివరకు రూ.658కి ఆయన సంబంధించిన కంపెనీకి ఆర్డర్ ఇచ్చేసుకున్నారు.
- ఏ ప్రభుత్వంలోనైనా టీటీడీలో టెండర్లు ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తారు. అందులో ఎల్–1 వచ్చినవారికి ఆర్డర్ ఇచ్చి నెయ్యిని తీసుకుంటారు. టీటీడీకి నెయ్యి సరఫరా చేసేవాళ్లు దేశంలోని మిగిలిన గుళ్లకు సరఫరా చేస్తారు. గుడికి వచ్చే ప్రతి ట్యాంకర్ కేంద్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందిన ల్యాబ్ నుంచి అక్రెడిటెడ్ రిపోర్టుతో గుడికి రావాలి. కేంద్ర ప్రభుత్వ గుర్తింపుతో ఉండే ల్యాబ్ రిపోర్టును తెచ్చుకోవాలి. అది టీటీడీ విధానం. మా ప్రభుత్వంలోనే కాదు దశాబ్దాలుగా ఇదే జరుగుతోంది. ఆ రిపోర్టు తీసుకొచ్చి తర్వాత కూడా టీటీడీ ల్యాబ్‌లో మళ్లీ టెస్టు చేస్తారు. ఇక్కడ కూడా టెస్టు పాసైతేనే లోనికి పంపిస్తారు.

బోలేబాబాను తెచ్చింది చంద్రబాబే..

- బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్.. గతంలో హర్ష డెయిరీ ప్రైవేటు లిమిటెడ్‌గా ఉండేది. 2018, జూన్ 26న చంద్రబాబు ప్రభుత్వంలో ఉత్తరాఖండ్‌కు చెందిన బోలేబాబా డెయిరీకి సాంకేతిక అనుమతి(టెక్నికల్‌గా క్వాలిఫై) ఇస్తూ టీటీడీ బోర్డు తీర్మానం చేసింది. స్వయంగా బోలేబాబా ప్లాంట్‌ను పరిశీలించి టీటీడీ వాళ్లు టెక్నికల్లీ క్వాలిఫైగా నిర్ధారించారు.
- 2019, మార్చి 6న బోలేబాబా డెయిరీకి చంద్రబాబు సర్కార్ హయాంలోనే 82వేల కేజీల ఆవు నెయ్యి సరఫరాకు ఆర్డర్ ఇచ్చారు. ఇదే బోలేబాబా తాము హెరిటేజ్ తో అసోసియేట్ అయినట్టు ఈ–కామర్స్ వెబ్‌సైట్‌లో ఇండియా మార్ట్‌లో స్వయంగా తెలిపింది. ఇప్పుడు టీడీపీ బ్యాచ్ బోలేబాబా రాజస్థాన్‌ది.. ఉత్తరాఖండ్‌ది కాదు అంటారు. హెరిటేజ్ హైదరాబాద్.. అయినా విజయవాడ అయినా రెండూ ఒకటేకదా? ఆ ఉత్తరాఖండ్ బోలేబాబా ప్లాంట్‌కు వీళ్లే సిబ్బందిని పంపించి, క్వాలిఫై చేయించి ఆర్డర్లు ఇచ్చారు.

కల్తీ నెయ్యి పాపం చంద్రబాబుదే..

- మార్చి 16, 2024లో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.
- మే 13, 2024న పోలింగ్ జరిగింది.
- పోలింగ్ జరిగిన రెండు రోజుల తర్వాత మే 15న 2024లో టెండర్లను ఓపెన్ చేశారు.
- జూన్ 4, 2024 ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వం మారింది.
- చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్ 12న ఏఆర్ డెయిరీ నెయ్యి సరఫరా ప్రారంభించింది.
- 2024, జూన్ 12, 20, 25, జూలై 4న 4 ట్యాంకర్ల నెయ్యిని ఏఆర్ డెయిరీ సరఫరా చేసింది. ఆ నెయ్యి ట్యాంకర్లు టెస్టులు పాసయ్యాయి.
- 2024, జూలై 6, 12న మరో 4 ఏఆర్ డెయిరీ నెయ్యి ట్యాంకర్లు సరఫరా చేయగా.. నాణ్యతపై టీటీడీ ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షలలో ఫెయిల్(నాణ్యత లేదని) అయ్యాయి.
- జూలై 23, 2024లో ఎన్‌డీడీబీ రిపోర్టు వచ్చింది. 2024, జూలై 25న నాణ్యత లేని ఆ నాలుగు ట్యాంకర్లను వెనక్కి పంపించారు.
- 2024, జూలై 27లో శ్రీకాళహస్తిలోని ఓ క్రషర్ యూనిట్ సమీపంలో ట్యాంకర్లను రహస్యంగా పార్కు చేశారు. తిరస్కరించిన నాలుగు ట్యాంకర్లు మళ్లీ ఆగస్టు–సెప్టెంబర్‌లో ఉదయం 4 గంటల సమయంలో రహస్యంగా టీటీడీలోకి తిరిగి వచ్చాయి. సెప్టెంబర్ 18న టీటీడీ అభ్యంతరం చెప్పకుండా ఆ నెయ్యిని తీసుకుంది. వాటిని వాడారు. ఆ తర్వాత సెప్టెంబర్ 18న ఆ నెయ్యిలో చంద్రబాబు జంతువుల కొవ్వు, చేప నూనె, బీఫ్ ఉందని ఆరోపణలు చేశారు.

అసలు టెండర్లు ఎప్పుడు పిలిచారు? నెయ్యి ఎప్పుడు సరఫరా అయ్యింది? శ్యాంపిళ్లు ఎప్పుడు రిజెక్టు అయ్యాయి? రిజెక్టయిన ట్యాంకర్లు ఎప్పుడు వెనక్కి వెళ్లాయి. అవి తిరిగి వెనక్కి ఎప్పుడు వచ్చాయి? వచ్చిన ఆ నెయ్యి టీటీడీలో ఎప్పుడు, ఎలా వాడారు. అన్నీ చంద్రబాబు హయాంలో జరుగుతున్నప్పుడు వైఎస్సార్ సీపీకి ఏం సంబంధం? గంపగుత్త కింద ఏ రకంగా దీన్ని మా ప్రభుత్వానికి లింకు పెడతారు. అసలు అన్ని కనెక్షన్లు చంద్రబాబు హయాంలోనే కనిపిస్తున్నాయి. వీళ్ల వచ్చిన దగ్గర నుంచి వారి హయాంలో సప్లై చేయడం, టెస్టు శాంపిళ్లు ఫెయిల్ అయినా నెయ్యి టీటీడీలోకి వస్తుంటే చంద్రబాబు ఎందుకు 2019తో ఆపుతున్నారు. 2014 వరకు విచారణ ఎందుకు చేయట్లేదు? టీటీడీలో ఓ రోబస్ట్ ప్రొసీజర్ ఉంది. ప్రతి ట్యాంకర్ అక్రెడిటెడ్ ల్యాబ్ రిపోర్టు తీసుకుని రావాలి. అప్పుడే ట్యాంకర్‌ను టీటీడీలోకి రానిస్తారు. టీటీడీ అక్కడితో సంతృప్తి చెందకుండా మళ్లీ సొంత ల్యాబ్‌లో టెస్టు చేసి అప్పుడు పాస్ అయితేనే నెయ్యి ట్యాంకర్లను పైకి పంపిస్తారు. చంద్రబాబు హయాంలో 15 సార్లు, వైఎస్సార్‌సీపీ హయాంలో 18 సార్లు ఇలా రిజెక్టు చేసి పంపించాం. అలాంటప్పుడు ఏ రకంగా గంపగుత్త కింద వైఎస్సార్ సీపీపై బురద జల్లుతారు. తప్పు జరిగింది చంద్రబాబు హయాంలో. రిజెక్టు చేసిన ట్యాంకులు మళ్లీ వెనక్కి తీసుకు వాడింది చంద్రబాబు. ఇది సీబీఐ చార్జీషీట్‌లో చెప్పింది. సీబీఐ సిట్ ఫైనల్ చార్జీషీట్ పేజీ 44, 64, 91 లో స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే సీబీఐ సిట్ చార్జిషీట్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ 2013 నుంచి ఉంది. 2014–19 మధ్య వరుసగా చంద్రబాబు హయాంలో టెండర్లు దక్కించుకుంది. మరోవైపు ఈ విడత చంద్రబాబు సీఎం అయిన తర్వాత టెండర్లలో మళ్లీ పాల్గొంది. బోలేబాబా, ఇందాపూర్ హెరిటేజ్ కనెక్షన్లు మాదిరిగానే ఇది కూడా. చంద్రబాబు ఇప్పుడు వచ్చిన తర్వాత నెయ్యి సరఫరా రేట్లు మారిపోయాయి. అప్పుడు 270–320 కి సప్లై చేస్తే ఇప్పుడు ఏకంగా రూ.658కి కోట్ చేస్తున్నారు. ఇన్ని ఆధారాలు కనిపిస్తున్నాయి. చంద్రబాబు, హెరిటేజ్ సంస్థ తప్పు చేసినట్టు ప్రస్ఫుటంగా తెలుస్తోంది. నాలుగు వేళ్లు వారి వైపు ఉంటే ఒకవేలు ఇతరుల వైపు చూపిస్తున్నారు. చంద్రబాబు అబద్ధాలాడి దేవుడితో చెలగాటడారు. ఆ దేవుడే మొట్టికాయలు వేస్తున్నారు.

దేవదేవుడికి ఏడుకొండలు చెందుతాయని జీవోలు ఇచ్చిందే నాన్న. జీవో నంబర్ 746, 747 వైఎస్సార్ ఇచ్చారు. 350 కిలో మీటర్ల పరిధిని పెంచారు. తిరుమలకొండపైన, మిగిలిన 19 దేవాలయాల్లోనూ అన్యమత ప్రార్థనలు జరగకుండా జీవోలు ఇచ్చింది కూడా వైఎస్సార్‌గారే. అప్పుడు ఇదే చంద్రబాబు బీజేపీతో లేడు కాబట్టి ముస్లింలు, క్రిస్టియన్ల ఓట్ల కోసం ఆ జీవోలను రద్దు చేస్తానని ప్రకటించారు. చంద్రబాబు ఏ పార్టీతో ఉంటే ఆ పాట పాడతారు. ఆ పార్టీ వద్దు అనుకుంటే వేరే విధంగా ప్లేటు మారుస్తారు. అప్పుడు చంద్రబాబు మాట్లాడిన మాటలతో ఇప్పుడు చంద్రబాబు మాటలను పోల్చి చూస్తే ఆయన క్యారెక్టర్, నైజం అర్థం అవుతాయి.

తిరుమల ఏడుకొండలు తిరుమలకే చెందుతాయని వైఎస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన జీవో నంబర్లు రద్దు చేస్తానని చంద్రబాబు చెబుతున్న వీడియో కోసం క్యూఆర్ స్కాన్ చేయండి

తిరుమల ఏడుకొండలు తిరుమలకే చెందుతాయని వైఎస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన జీవో నంబర్లు రద్దు చేస్తానని చంద్రబాబు చెబుతున్న వీడియోను ప్రదర్శించిన వైఎస్ జగన్

ఇందాపూర్ డెయిరీ రూపంలో బయటపడ్డ చంద్రబాబు కుట్ర

గుట్టు బయటపడకముందు...

Manufacturing Units/Factory Address

INDAPUR DAIRY AND MILK PRODUCTS LTD

10-2-2026న హెరిటేజ్ వెబ్‌సైట్‌లో హెరిటేజ్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్‌గా ఉన్న ఇందాపూర్ డెయిరీ

గుట్టు బయటపడ్డాక...

Manufacturing Units/Factory Address

S.No	First character of the Lot.No:	Address	FSSAI License Number	Plant Name

Co-Manufacturing locations and the list of products

S.No	First character of the Lot.No:	Address	Products	FSSAI License Number	Plant Name
1	HN	HERITAGE NOVANDIE FOODS LTD	Yogurts	[illegible]	Palghar
2	I	INDAPUR DAIRY AND MILK PRODUCTS LTD	SMP, Cheese, UHT Milk & Paneer	[illegible]	Indapur

15-2-2026న హెరిటేజ్ వెబ్‌సైట్‌లోనే కో-మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్‌గా మారిన ఇందాపూర్ డెయిరీ

రాజీనామా

In compliance with Regulation 30 read with Schedule III, Part A, Para A (7) of the SEBI Listing Regulations, we hereby inform you that Mr. Makarand Shastri, Vice President & Head National Sales and a Senior Management Personnel (SMP) of the Company, as per Regulation 16(1)(d) of SEBI Listing Regulations, has tendered his resignation from the services of the Company on February 14, 2026, for career growth. The Company has accepted his resignation and accordingly, he will be relieved from his duties on or before 31st March, 2026.

ఇందాపూర్ రూపంలో చంద్రబాబు గుట్టు బయటపడటంతో 14-2-2026న రాజీనామా చేసిన హెరిటేజ్ ఫుడ్స్ వైస్ ప్రెసిడెంట్, నేషనల్ సేల్స్ హెడ్ మకరంద్ శాస్త్రి

ఇందాపూర్ బంధం ఇప్పటిది కాదు..

Item No :136
Page No :77

MARKETING DEPARTMENT (PROCUREMENT WING)
M1/ 026 /MRKT/2015

Sub: TTD - Marketing department - Tirupati – Procurement of 2,25,000 kgs of Cow Ghee with Agmark Special Grade through tins for a period of six months – e-tenders invited – Technical Bid & Financial Bid Opened – Recommendations of Purchase Committee placed before the TTD Board for approval and ratification – Regarding.

Ref: e-Tender dated: 15-05-2015 (Tech. Bid) & 24-06-2015 (Fin. Bid).

1	Indapur Dairy and Milk Products Limited, Indapur, Maharashtra	L1	278-00

చంద్రబాబు అధికారంలో ఉండగా 2015లో టీటీడీకి కిలో రూ.278 చొప్పున నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్ డెయిరీ

అప్పుడే ల్యాబ్ టెస్ట్‌లో విఫలం

Item No:295
Page No:262

MARKETING DEPARTMENT (PROCUREMENT WING)
M1/ 378 /MRKT/2015

Sub: TTD - Marketing department - Tirupati – Procurement of 2,25,000 kgs of Cow Ghee with Agmark Special Grade through tins for a period of six months – e-tenders invited – Technical Bid & Financial Bid Opened - Recommendations of Purchase Committee - Placed before the TTD Board for approval – Regarding.

Ref: e-Tender dated: 02-01-2016 (Tech. Bid) & 25-01-2016 (Fin. Bid).

Rates quoted by the Tenderers:

9	Indapur Dairy and Milk Producers Limited, Indapur, Maharashtra	Disqualified in Lab

2016 మార్చి 18న ఇందాపూర్ డెయిరీ పంపిన నెయ్యి ల్యాబ్ టెస్టుల్లో విఫలమై, ఆ డెయిరీ అనర్హత పొందింది. అంటే అప్పడే కల్తీ జరిగిందనేగా అర్థం!

నెలలోనే మళ్లీ అర్హత

Item No : 23
Page No : 110

MARKETING DEPARTMENT (PROCUREMENT WING)
M1/ 157 /MRKT/2016

Sub: TTD - Marketing Department – Procurement wing, Tirupati – Procurement of 20,00,000 kgs of Cow Ghee with Agmark Special Grade through tankers for a period of six months – e-tenders invited – Technical Bid & Financial Bid Opened – Recommendations of Purchase Committee – Placed before the TTD Board for taking a decision - Regarding.

2.	M/s Indapur Dairy and Milk Products Limited, Indapur, Maharashtra	L2	340-00

అనర్హతకు గురైనా నెల వ్యవధిలోనే టీటీడీ 2016 ఏప్రిల్ 26న పిలిచిన టెండర్లలో పాల్గొనేందుకు ఇందాపూర్ డెయిరీకి చంద్రబాబు ప్రభుత్వం అర్హత కల్పించగా, పాల్గొని బిడ్ దాఖలు చేసింది

2018లో మరోసారి టెండర్

Item No :488
Page No :187

MARKETING DEPARTMENT (PROCUREMENT WING)
M1/ 34022(31)/292/2018-Proc-Sec-TTD

Sub: TTD Marketing Department – Procurement wing, Tirupati – Procurement of 9,50,000 kgs of Cow Ghee with Agmark Special Grade through tankers from the National wide tenderers for a period of three months – e tenders invited – Technical bid and Financial bid opened subject Matter placed before the Purchase Committee for recommendations – Recommendations of the Purchase Committee – Matter placed before the TTD Board for approval Regarding.

Ref: 1. e Tender dated: 23 08 2018 (Tech. Bid) & 10 10 2018 (fin.bid).

1	M/s Indapur Dairy and Milk products Ltd., Indapur, M.H	L-1	321-00

2018 నవంబర్ 27న కిలో నెయ్యి రూ.321కి సరఫరా చేసేలా టెండర్ పొందిన హెరిటేజ్ మ్యాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఇందాపూర్

2025లో మళ్లీ వచ్చిన ఇందాపూర్

Item No: 590

File No : TTD-34022(31)/218/2025- PROCUREMENT SEC
Dept. : Marketing Department :: Procurement Wing
Sub : Procurement of 10,00,000 Kgs of Cow Ghee through tankers from the National wide Dairies – Financial Bid opened – Supply orders issued on the recommendations of the Purchase Committee - Matter placed before the TTD Board for approval & ratification - Regarding.

1.	M/s Indapur Dairy and Milk Product Limited, Indapur	658.00	L-1

చంద్రబాబు 2024లో అధికారంలోకి రాగానే హెరిటేజ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఇందాపూర్ మళ్లీ రంగంలోకి దిగి, టీటీడీకి కిలో నెయ్యి రూ.658కి సరఫరా చేసేలా 2025 డిసెంబర్ 16న టెండర్ పొందింది. 2018లో కిలో నెయ్యి రూ.321కి సరఫరా చేసిన ఇందాపూర్ ఇప్పుడు రూ.658కి అమ్ముతోంది

హెరిటేజ్‌తో భోలేబాబాకు వ్యాపార బంధం

Bhole Baba Milk Food Industries Limited

We started our journey in the year 1987 with a small entity and over the years the group has contributed significantly in achieving this height through a series of innovations and formed this organization with in the name of "Bhole Baba Milk Food Industries (Dholpur) Pvt. Ltd." in the year 2001 at Dholpur (Rajasthan). This is being considered as a rich belt of raw milk production. The plant and equipments set up here are of Alfa Level to meet the upward demand of High Quality Dairy Foodstuffs in domestic and international markets. Heaving the high end processing volume of raw milk per day, this plant is meeting the extensive demand of Milk Powder in the country. We have 27 company owned depots and nearly thousand's of Distributors / retailers. We are also associated with valued institutions like ... Heritage foods ... We are an ISO-22000:2005 accredited company and having realization and approval from Export Inspection Council of India, the Ministry of Commerce, and the Government of India for shipping our products under the brand name of "Dholpur Fresh" as an indigenous product.

తమకు హెరిటేజ్‌తో వ్యాపార సంబంధం ఉందని స్పష్టంచేసిన భోలేబాబా డెయిరీ

భోలేబాబాకు ఆర్డర్ ఇచ్చిందీ బాబేనని తేల్చిన సిట్

Certified Copy of Check List of Technical Evaluation copies dt:06.03.2019 Document details of M/s Harsh Fresh dairy Products Pvt Ltd., vide file No. TTD-34022(31)/41/2019-	It proves that M/s Harsh Fresh dairy Products Pvt Ltd qualified in the Technical bid.

భోలేబాబా డెయిరీకి 2019లో అనుమతిచ్చింది, నెయ్యి సరఫరా కాంట్రాక్టు ఇచ్చింది చంద్రబాబు హయాంలోనే అని తేల్చిన సిట్ చార్జ్‌షీట్

ఏఆర్ డెయిరీ టైం లైన్ ఇదీ..

16) Brief facts of the case:

It was alleged in the complaint lodged by Sri P. Murali Krishna, the then GM (Procurement) that TTD has received various complaints regarding quality of laddu prasadam. Hence, the suppliers were warned to improve the quality of Ghee. It is further alleged that all the firms improved their quality of Ghee, except M/s A R Dairy Food Private Limited (A-1) Dindigul. TTD floated a tender on 12.03.2024 for supply of 10 lakh kgs of Cow ghee within 1500 kms of radius from Tirumala. The tender was finalized on 08.05.2024 and supply order was issued on 15.05.2024 in favour of M/s A R Dairy Food Private Limited (A-1) Dindigul @ Rs.319.80 per kg cow ghee. It is further alleged that prima facie the price of Rs.319.80 per Kg appeared to be unviable and unreasonable for supplying pure Ghee. M/s A R Dairy Food Private Limited (A-1), Dindigul supplied 4 tankers on 12.06.2024, 20.06.2024, 25.06.2024 and 04.07.2024 respectively, and the same were accepted with earlier procedure of testing which doesn't include adulteration testing in TTD lab. The samples were drawn from 2 tankers on 06.07.2024 and 2 tankers on 12.07.2024 and forwarded to NDDB CALF Lab. TTD received the NDDB CALF Test Reports on 16.07.24 and 23.07.24 respectively which shows ghee adulteration with vegetable and animal fats. Thus, M/s A R Dairy Food Private Limited (A-1), Dindigul by supplying

AR Dairy Timeline

Date	Description
March 16, 2024	Election code came into effect in the state
May 13, 2024	Polling took place in the state
May 15, 2024	Tenders opened, Supply order issued to AR Dairy (2 days after polling)
June 4, 2024	Election results announced and government changed
June 12, 2024	AR Dairy started supplying ghee
June 12, 20, 25, July 4th, 2024	Four tankers sent (these passed the tests)
July 6th, 12th, 2024	Four tankers sent by AR Dairy, Failed the test
July 23, 2024	NDDB report received
July 25, 2024	4 tankers (that failed lab tests) were sent back
July 27, 2024	Rejected 4 tankers parked near a stone crusher in Srikalahasti
August & September 2024	Secretly, re-supply of the rejected 4 tankers back to TTD at 4 AM. (per CBI-SIT Chargesheet Pg no 35)
September 18, 2024	Chandrababu made allegations about animal fat, beef tallow, pork fat, fish oil

ఏఆర్ డెయిరీకి టెండర్లు ఇచ్చింది, నెయ్యి సరఫరా చేసింది, నెయ్యిని తిరస్కరించింది, తిరిగి దానిని అనుమతించింది.. ఇలా అన్నీ చంద్రబాబు హయాంలోనే జరిగాయని తేల్చిన సిట్ చార్జ్‌షీట్

వెనక్కి పంపినా.. మళ్లీ ముందుకే...

Further, the adulterated ghee in rejected 4 tankers of M/s A R Dairy Food Private Limited (A-1) were resupplied to TTD in the supply orders of M/s Sri Vyshnavi Dairy Specialties Private Limited (A-6) and TTD accepted the same. The said deliberate

Vinaykanth Chavda (A-5) and Shabbil Kalimulla Khan @ Sameer (A-8), instead of directing the rejected four tankers to M/s A R Dairy Food Private Limited (A-1), they directed four drivers of M/s Sri Vyshnavi Dairy Specialties Private Limited (A-6)) to conceal four rejected tankers, accordingly the drivers secretly took possession of four rejected ghee tankers and diverted them to a concealed location near Sri Raghavendra Crusher, approximately 2 km away from the M/s Sri Vyshnavi Dairy Specialties Private Limited (A-6) on 27.07.2024 at 04.00 AM. Shabbil Kalimulla Khan

9) towards processing and payment of 11 bills in respect of 10 ghee tankers of M/s Sri Vyshnavi Dairy Specialties Private Limited (A-6), which includes the rejected ghee of M/s A R Dairy Food Private Limited (A-1) resupplied to TTD during August 2024 and September 2024.

2025, జూలై 25న టీటీడీ తిప్పి పంపిన నాలుగు నెయ్యి ట్యాంకర్లను తిరిగి ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పంపగా, లడ్డూ తయారీలో వినియోగించారని సీబీఐ సిట్ తన మొదటి చార్జ్‌షీట్ స్పష్టంచేసి భాగం

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

త్రిశంకుస్వర్గంలో ఉన్నత విద్య

ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు

అతీగతీ లేని వసతి దీవెన.. విద్యా రంగాన్ని గాలికొదిలేసిన బాబు సర్కారు

నిప్పులు చెరిగిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

ఆరోగ్యశ్రీ నడపాలంటే నెలకు రూ.330 కోట్లు చొప్పున ఏడాదికి రూ.4 వేల కోట్లు వ్యయం చేయాలి. 2024-25, 2025-26 రెండేళ్లకు రూ.8 వేల కోట్లు వెచ్చించాల్సిన చోట చంద్రబాబు 2024-25లో రూ.2,259 కోట్లు, 2025-26లో రివైజ్డ్ అంచనాలు ప్రకారం రూ.3 వేల కోట్లు ఇచ్చినట్టు చెబుతున్నారు. కానీ, నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ మాత్రం రూ.2,600 కోట్లే ఇచ్చినట్టు చెబుతోంది. ఇంకా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.3,141 కోట్ల బకాయిలు పెట్టింది. 2026-27లో రూ.4 వేల కోట్లతో కలిపితే మొత్తం రూ.7,200 కోట్లు ఆరోగ్యశ్రీకి అవసరం. వీళ్ల బడ్జెట్ చూస్తే పేదలను బతికించేలా కనిపించట్లేదు.

“2026-27 విద్యా సంవత్సరంలో నాలుగు త్రైమాసికాలకు (త్రైమాసికానికి రూ.700 కోట్లు) రూ.2,800 కోట్లతో పాటు వచ్చే ఏప్రిల్‌లో వసతి దీవెనకు రూ.1,100 కోట్లు కలిపి రూ.3,900 కోట్లు వ్యయం చేయాలి. దీనికి రూ.6,428 కోట్ల బకాయిలు కలిపితే రూ.10,328 కోట్లు నిధులు కావాల్సి ఉంది. అయితే బడ్జెట్‌లో పెట్టింది మాత్రం రూ.2,766 కోట్లు మాత్రమే. ఇలాగైతే పిల్లల చదువులు ఎలా సాగుతాయి? అసలు చదివే పరిస్థితి ఉంటుందా?

వైఎస్సార్‌సీపీ హయాంలో ఇళ్ల పట్టాల పంపిణీలో భాగంగా భూముల కొనుగోలు కోసం రూ.11,871 కోట్లు, ఇళ్ల నిర్మాణాలకు రూ.20,338 కోట్లు ఖర్చు చేశాం. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.3 వేల కోట్లతో కలిపి మొత్తం రూ.35,209 కోట్లు ఖర్చు పెట్టి అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు, ఇళ్లు కట్టించి ఇచ్చి లక్షాధికారులను చేశాం. ఇదే విషయంపై సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వం డిసెంబర్‌లో లోక్‌సభ సమావేశాల్లో లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చింది.”

- వైఎస్ జగన్

- రూ.6,428 కోట్ల బకాయిలతో కలిపి ఈ ఏడాదిలో రూ.10,328 కోట్లు అవసరం
- 2026-27 బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ.2,766 కోట్లే
- బ్యాంకులు రుణాలివ్వక తగ్గిపోతున్న స్వయం సహాయక సంఘాల పరపతి
- మా హయాంలో రూ.35,209 కోట్లతో అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం
- ఈ ఇళ్లను తమ ఖాతాలో వేసుకుంటూ బాబు సర్కారు క్రెడిట్ చోరీ యత్నం
- ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి దారుణం.. అధ్వానంగా గోరుముద్ద.. నాడు-నేడుకు ఉరి
- సీబీఎస్‌సీ, ఐబీ, టోఫెల్, ఇంగ్లిష్ మీడియం, ట్యాబులు, సబ్జెక్టు టీచర్ విధానానికి మంగళం
- ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.3,141 కోట్ల బకాయిలు
- ఉద్యోగులకు ఐఆర్ లేదు.. పీఆర్సీ లేదు.. నాలుగు డీఏలు పెండింగ్

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో పిల్లల చదువులపై చిత్తశుద్ధి లేకుండా చంద్రబాబు ప్రభుత్వం దారుణంగా ప్రవర్తిస్తోందని అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలపై స్పష్టత లేకుండా చేసి చదువులను త్రిశంకు స్వర్గంలో పెట్టారని నిప్పులు చెరిగారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ‘విద్యా దీవెన కింద ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఒక త్రైమాసికం ముగిసిన వెంటనే మరో త్రైమాసికంలో తల్లుల ఖాతాల్లో వేసేవాళ్లం. 2024 జనవరి-మార్చి త్రైమాసికానికి సంబంధించి ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మేలో నిధులు విడుదల చేసేవాళ్లం. అయితే 2024 మార్చి 16న ఎన్నికల కోడ్ వచ్చింది. మే 13 పోలింగ్ జరిగింది. అంతే, అక్కడితో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు ప్రక్రియ నిలిచిపోయింది. ఈ ఏడాది మార్చి నాటికి 9 త్రైమాసికాలకు విద్యా దీవెనకు రూ.6,300 కోట్లు చెల్లించాలి. ప్రతి ఏప్రిల్‌లో వసతి దీవెన కింద రూ.1,100 కోట్లు ఇచ్చేవాళ్లం. ఎన్నికల పుణ్యంతో అది కూడా ఆగిపోయింది. 2024-2025 ఏప్రిల్ వరకు కలిపి రూ.2,200 కోట్లు వసతి దీవెన చెల్లించాలి. విద్యా దీవెన, వసతి దీవెన కలిపితే రూ.8,500 కోట్లు ఇవ్వాల్సి ఉంటే.. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,771 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఇప్పుడు అసెంబ్లీ జరుగుతోందని మరో రూ.1,200 కోట్లకు బీఆర్వోలు ఇచ్చారు. బీఆర్వో ఇచ్చిన వెంటనే పేమెంట్ ఇచ్చినట్టు కాదు. కాలేజీల ఖాతాల్లో కేవలం రూ.300 కోట్లు మాత్రమే పడ్డాయి. అంటే రెండేళ్లలో బాబు ఇచ్చింది రూ.2,071 కోట్లే. ఇంకా రూ.6,428 కోట్లు బాకీ పడ్డారు’ అని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

రూ.35,209 కోట్లతో ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణాలు

→ అక్కచెల్లెమ్మల పేరిట 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 21 లక్షల ఇళ్లు మంజూరు చేయించి 10 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. ఇదే పెద్ద మనిషి చంద్రబాబు తన మేనిఫెస్టోలో పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి మూడు బడ్జెట్‌లలోనూ గజం స్థలం కొనడానికి పైసా కేటాయించ లేదు. ఒక్కరికి కూడా సెంటు భూమి పట్టా ఇవ్వలేదు.

→ పైగా మా హయాంలో 10 లక్షల ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉంటే, వాటిని కూడా తన ఖాతాలో వేసుకుని క్రెడిట్ చోరీకి ప్రయత్నిస్తున్నాడు. 2024-25లో రూ.4,012 కోట్లు బడ్జెట్ పెట్టి రూ.1,548 కోట్లు ఖర్చు చేశారు. 2025-26లో రూ.6,300 కోట్లు (రివైజ్డ్ అంచనాలు) పెడితే రూ.1,928 కోట్లు ఖర్చు చేసినట్టు చూపిస్తున్నారు గానీ, వాస్తంగా ఖర్చు చేసింది రూ.200 కోట్లు మాత్రమే.

→ వైఎస్సార్‌సీపీ హయాంలో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.3 వేల కోట్లతో కలిపి మొత్తం రూ.35,209 కోట్లు ఖర్చు పెట్టి అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు, ఇళ్లు కట్టించి ఇచ్చి లక్షాధికారులను చేశాం.

నాడు-నేడుకు ఉరి

→ ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రుల్లో నాడు-నేడు కార్యక్రమం ద్వారా మేము దేశంలోనే రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తే దానికి చంద్రబాబు ఉరి వేశారు. తొలి విడతలో 15,713 స్కూళ్లలో పనులు చేస్తే, రెండో విడతలో 22,312 స్కూళ్లలో దాదాపు పూర్తి చేసే దశకు తీసుకొచ్చాం. నాడు-నేడుకు రూ.8,524 కోట్లు మా ప్రభుత్వ హయాంలో ఖర్చు చేశామని చంద్రబాబు ప్రభుత్వమే అసెంబ్లీ సాక్షిగా చెప్పింది.

→ మరో రూ.4-5 వేల కోట్లు ఖర్చు పెడితే నాడు-నేడు పనులు అయిపోతాయి. కానీ, చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని మూలన పడేశారు. ఆయన సుపుత్రుడి శాఖలో నాడు-నేడు కోసం 2024-25లో రూ.285 కోట్లు ఖర్చు చేస్తే, 2025-26లో రూ.1,500 కోట్లు కేటాయించి రూ.259 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ బడ్జెట్‌లో రూ.1,500 కోట్లు కేటాయించారు గానీ, ఎంత ఖర్చు చేస్తారో చూడాలి.

→ ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్‌సీ, ఐబీ, టోఫెల్ నిలిపివేసినట్టు ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇప్పటికే ఇంగ్లిష్ మీడియం, ట్యాబులు, నాడు-నేడు ఎగిరిపోయాయి. సబ్జెక్టు టీచర్ విధానానికి మంగళం పాడేశారు. గోరుముద్ద పిల్లలు తినకుండా చేస్తున్నారు. కలుషిత నీరు తాగి, నాణ్యత లేని ఆహారం తిని 900 మంది పిల్లలు ఆస్పత్రుల్లో చేరారని జాతీయ పత్రికల్లోనూ వార్తలొస్తున్నాయి. ఇంత దారుణంగా విద్యా రంగాన్ని నడుపుతున్నారు.

మహిళలకు రుణ పరపతిలో క్షీణత

→ డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకి మూడు బడ్జెట్‌లలో అతీగతి లేదు. చంద్రబాబు తన మేనిఫెస్టోలో స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని ప్రకటించి ఇవ్వకపోగా.. ఇంతకు ముందు ఇచ్చేది కూడా ఆపేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాల కింద రూ.4,969 కోట్లు ఇచ్చాం. వైఎస్సార్ చేయూత ద్వారా 26,98,931 మందికి రూ.19,189 కోట్లు, ఆసరా కింద 78,94,169 మందికి రూ.25,570 కోట్లు, కాపు నేస్తం కింద 3,58,613 మందికి రూ.2,029 కోట్లు, ఈబీసీ నేస్తం కింద 4,95,269 మందికి రూ.1,876 కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశాం.

→ స్త్రీలను శక్తిమంతులను చేసేలా వారి సాధికారత కోసం వైఎస్సార్‌సీపీ హయాంలో చర్యలు చేపట్టాం. మేము అక్కచెల్లెమ్మల బాగు కోసం పరితపించి వారిని నిలబెట్టే కార్యక్రమం చేస్తే, చంద్రబాబు ప్రభుత్వంలో విచిత్రంగా పొదుపు సంఘాల పరపతి తగ్గిపోయింది. నాబార్డ్ డేటా చూస్తే.. 2023-24లో మహిళలకు రూ.49,626 కోట్లు పొదుపు రుణాలు ఉంటే, చంద్రబాబు హయాంలో 2025-26 పది నెలల్లో (డిసెంబర్ వరకు) రూ.30,698 కోట్లకు పడిపోయింది. దానికి ముందు ఏడాది 2024-25లో రూ.41 వేలుగా ఉంది. మహిళలకు బ్యాంకులు రుణాలు ఇవ్వక పోవడంతో పరపతి తగ్గిపోతోంది.

అతీగతీ లేని వడ్డీలేని రుణాలు..

మహిళా సంక్షేమం

- స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.3 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంపు
- ప్రత్యేక పథకం ద్వారా పి4 మోడల్‌లో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చర్యలు
- అంగన్‌వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లిస్తాం. ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపు దిశగా చర్యలు
- ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పన
- విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకం ద్వారా రుణాలు
- పండుగ కానుకలు, పెళ్లి కానుకలు పునరుద్ధరిస్తాం

స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామంటూ చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ

ఉద్యోగులకు పైసా జీతం పెరగలేదు

→ చంద్రబాబు ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఐఆర్ ఇస్తామన్నారు. మెరుగైన పీఆర్సీ ప్రకటిస్తామని చెప్పారు. మూడు బడ్జెట్‌లు పెట్టినా ఉద్యోగులకు ఒక్క పైసా జీతం పెరగలేదు. గతంలో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ ఇచ్చాం. ఆ తర్వాత పీఆర్సీ కమిషన్ వేసి చైర్మన్‌ను నియమిస్తే వీళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చైర్మన్‌ను తీసేశారు.

→ ఆయన త్వరగా రిపోర్టు ఇస్తే వెంటనే జీతాలు పెంచాలనే భయంతో, ఒకవైపు ఐఆర్ ఇవ్వకుండా మరో వైపున పీఆర్సీ చైర్మన్ తొలగించి, కొత్త పీఆర్సీని నియమించకుండా ఉద్యోగులను త్రిశంకు స్వర్గంలో పెట్టారు. ఇప్పటికీ నాలుగు డీఏలు పెండింగ్, ఐఆర్ లేదు, పీఆర్సీ లేదు, ఒకటో తేదీ జీతాల ముచ్చట ఒక నెలతోనే అయిపోయింది.

→ జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవుల కింద దాదాపు రూ.35 వేల కోట్లు ఉద్యోగులకు బకాయిలు పడ్డారు. 2024-25లో ఉద్యోగుల జీతాలు రూ.62,806 కోట్లు అయితే, 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రూ.61,111 కోట్లు. అంటే జీతాలు పెరగాల్సింది పోయి తగ్గాయి. కొద్దో గొప్పో ఉద్యోగులు రిటైర్ అయ్యి ఉంటారు. హెచ్ఆర్ఏ 2024-25లో రూ.4,614 కోట్లు ఉంటే ఇప్పుడు రూ.4,600 కోట్లకు తగ్గింది. మెడికల్ రీయింబర్స్‌మెంట్ రూ.124 కోట్ల నుంచి రూ.121 కోట్లకు పడిపోయింది. అలవెన్సులు, ఈఎల్, ఎస్టీసీ, ఓవర్‌టైమ్ అలవెన్స్‌లు రూ.2,415 కోట్లు అయితే ఇప్పుడు రూ.1,316 కోట్లకు క్షీణించింది. ఉద్యోగుల బేసిక్ పే రూ.35,671 కోట్లు ఉంటే ఇప్పుడు రూ.35,345 కోట్లుగా మాత్రమే ఉంది.

ఉద్యోగస్తులు, పెన్షనర్స్

- గత అయిదేళ్ల పాలనలో ప్రధాన వ్యవస్థలన్నీ విధ్వంసమయ్యాయి. ముఖ్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు, అవమానాలకు గురయ్యారు. వారి గౌరవాన్ని పునఃప్రతిష్ఠింప చేసి పూర్తి అనుకూల వాతావరణంలో వారు పనిచేసేలా తగు చర్యలు చేపడతాం.
- సీపీయస్/జీపీయస్ విధానాన్ని పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తాం
- ఉద్యోగులకు మెరుగైన పీఆర్‌సి అమలు చేస్తాం. అలవెన్స్ పేమెంట్స్ పైన కూడా పునఃపరిశీలన చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తాం
- రాష్ట్రంలోని ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు ప్రతి నెలా 1వ తారీఖున జీతాలు, పెన్షన్‌లు చెల్లిస్తాం. వీరికి రావాల్సిన బకాయిలు కూడా చెల్లించే ఏర్పాటు చేయబడుతుంది. పెన్షనర్స్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు.

ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్, అలవెన్స్ చెల్లింపు తదితరాలపై మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన హామీలు..

హెరిటేజ్-ఇందాపూర్‌పై ప్రశ్నిస్తే ఉలుకెందుకు?

- మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ

సాక్షి, అమరావతి: హెరిటేజ్ డెయిరీకీ, ఇందాపూర్ డెయిరీకి ఉన్న లింకులపై ప్రశ్నిస్తే ఉలుకెందుకని శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తన వ్యాఖ్యలపై నోటీసులిచ్చి క్షమాపణ అడుగుతున్నారని, మరి తిరుమల శ్రీవారి లడ్డూ నెయ్యిపై అబద్ధాలు చెప్పి కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాల్ని దెబ్బతీసినందుకు చంద్రబాబు కూడా ఎందుకు క్షమాపణ చెప్పరని బొత్స సూటిగా ప్రశ్నించారు. ఇది వ్యక్తిగత విషయం కాదని.. ప్రజా సమస్య అని, అందుకే ఏం జరిగిందో ప్రజలకు చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద.. మండలిలోని తన ఛాంబర్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బొత్స ఏమన్నారంటే..

దేవదేవుడికి, భక్తులకు బాబు క్షమాపణ చెప్పాలి..

మండలిలో అజెండా ప్రకారం కార్యకలాపాలు ముందుకు సాగాలి. బడ్జెట్‌పై చర్చ జరగాలి. అదే సమయంలో లడ్డూ నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్ డెయిరీ మీద కూడా చర్చ జరగాలి. హెరిటేజ్ సంస్థ క్షమాపణలు చెప్పాలని మాకు నోటీసులు పంపింది. కానీ, అవి నాకు ఇంకా అందలేదు. నిజానికి.. 22 ఏళ్ల క్రితం రామోజీరావు ఇలాగే నాకు లీగల్ నోటీసు ఇచ్చారు. ఆ తరువాత వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు చంద్రబాబు అండ్ కో మళ్లీ నాకు లీగల్ నోటీసు అని అంటున్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన తిరుమల శ్రీవారి లడ్డూల్లో పంది కొవ్వు.. జంతు కొవ్వు ఉంది అని చంద్రబాబు ఆరోపణలు చేశారు. అలాగే, సిట్ రిపోర్ట్ వచ్చిందంటూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెట్టారు? అయితే, లడ్డూ నెయ్యిలో యానిమల్ ఫ్యాట్, పంది కొవ్వులేదని సీబీఐ సిట్ రిపోర్టులో తేల్చిచెప్పింది. ఇప్పుడు అలాగే ప్రెస్‌మీట్ పెట్టి క్షమాపణలు అడగాలి. జంతువుల కొవ్వు ఉంది అని సీబీఐ రిపోర్టు ఇస్తే సభలో పెట్టమనండి. చంద్రబాబు కోట్లాది మంది భక్తులకు, దేవదేవుడికి క్షమాపణ చెప్పాలి. ఈ రోజుకీ నేను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నా. అందుకే మండలిలో దీనిపై చర్చ జరగాలని కోరుకుంటున్నాం. సాక్ష్యాలుంటే చర్చకు రావాలి లేదా చర్చకు వస్తే సాక్ష్యాలు చూపిస్తాం. దేశంలోనే ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన సంస్థ హెరిటేజ్ అని అంటున్నారు. కానీ, కేరళ ప్రభుత్వం ఆ సంస్థ ఉత్పత్తులను బ్యాన్ చేసింది. మరో రాష్ట్రంలో రూ.లక్ష జరిమానా వేశారు. అలాంటి సంస్థకు మేం క్షమాపణ చెప్పాలా.. సిగ్గు చేటు.

హెరిటేజ్ వెబ్‌సైట్‌లోనే ఇందాపూర్ ప్రస్తావన..

అసలు ఇందాపూర్ సంస్థ హెరిటేజ్‌కి కో-మాన్యుఫ్యాక్చర్ సంస్థ అని టీడీపీ నేత కుటుంబరావే చెప్పారు. ఆయన తప్పు చెబుతారని నేను అనుకోవడంలేదు. అలాగే, హెరిటేజ్ నెయ్యి ప్యాకెట్ మీద ఇందాపూర్ డెయిరీ పేరు కనిపిస్తుందని చెప్పాను. దీనికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? అసలు హెరిటేజ్ వెబ్‌సైట్‌లోనే ఇందాపూర్ గురించి చెప్పారు. ఏ తప్పు చేయకపోతే హెరిటేజ్ వెబ్‌సైట్ ఎందుకు మార్చారు? అసలు శాసన మండలిలో ఈ అంశంపై చర్చ జరగాలని ప్రభుత్వానికి ఉందా? లేదా? మూడ్రోజుల నుంచి అడుగుతున్నాం.. అయినా చంద్రబాబు ప్రభుత్వం చర్చకు రాకుండా ఎందుకు పారిపోతోంది. చర్చ పెడితే ఆధారాలు బయటకొస్తాయి. మండలిలో వైఎస్సార్‌సీపీ సభ్యులు మాట్లాడితే లైవ్ ఇవ్వడంలేదు. దీనిపై చైర్మన్‌కు ఫిర్యాదు చేస్తాం. కేవలం టీడీపీ వాళ్లు మాట్లాడితేనే లైవ్ ఇస్తున్నారు. సభ్యులందరిదీ లైవ్ ఇవ్వాల్సిందే.

టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు ఉండటం దురదృష్టకరం..

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తాను టీడీపీ మనిషినని స్వయంగా చెబుతున్నారు. అలాంటి వ్యక్తి టీటీడీ చైర్మన్‌గా ఉండడం దురదృష్టకరం. ఆయన ఆ పదవికి రాజీనామా చేసి మాట్లాడితే సమాధానం ఇస్తాం. ఆ పదవిలో ఉన్నప్పుడు ఆలోచించి మాట్లాడాలి.

మండలిలో ‘హెరిటేజ్’ మంటలు

- ఇందాపూర్-హెరిటేజ్ బంధంపై చర్చకు వైఎస్సార్‌సీపీ సభ్యుల పట్టు
- ఎదురు దాడికి దిగిన పాలకపక్షం
- ఆధారాలు తెస్తే వంద రోజులైనా చర్చిస్తామన్న అచ్చెన్నాయుడు
- ‘ఆధారాలివిగో.. చర్చకు సిద్ధమా’ అని విపక్ష నేత బొత్స సవాల్
- మూడో రోజూ స్తంభించిన పెద్దల సభ

సాక్షి, అమరావతి: శాసనమండలిలో హెరిటేజ్ డెయిరీ వ్యవహారం గురువారం కూడా మాటల మంటలు రేపింది. ఇందాపూర్ డెయిరీతో హెరిటేజ్ బంధాన్ని నిగ్గు తేల్చాలని మూడో రోజున కూడా వైఎస్సార్‌సీపీ పట్టుబట్టడంతో మండలి సమావేశం స్తంభించింది. విపక్ష సభ్యులపై అధికార పక్షం ఎదురు దాడికి దిగడంతో మూడుసార్లు వాయిదా పడింది. మండలి సమావేశాలను కేవలం 16 నిమిషాలు మాత్రమే నిర్వహించిన చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు సభను శుక్రవారానికి వాయిదా వేశారు. గురువారం ఉదయం 10.04 గంటలకు సభ ప్రారంభం కాగా.. బడ్జెట్‌పై నాలుగు రోజులు చర్చించాల్సి ఉందని, సభ్యులు సహకరించాలని కోరిన చైర్మన్ తొలుత ప్రభుత్వ బిల్లులను ప్రస్తావించారు. అనంతరం హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ టీటీడీకి నెయ్యి సరఫరా చేయడం, తిరుమల లడ్డూ వ్యవహారంపై చర్చకు వైఎస్సార్‌సీపీ సభ్యులు రామసుబ్బారెడ్డి, వరుదు కళ్యాణి, మొండితోక అరుణకుమార్ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. హెరిటేజ్-ఇందాపూర్ డెయిరీ బంధం, తిరుమల లడ్డూకు ఇందాపూర్ నెయ్యి సరఫరాపై చర్చించాలని మూడు రోజులుగా కోరుతున్నామని, ఈ రోజైనా చర్చకు అనుమతించాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు పట్టుబట్టారు. ఒకసారి తిరస్కరించాక అదే అంశంపై చర్చ కోరడం సరికాదని చైర్మన్ ప్రకటించారు. చర్చకు అనుమతించాల్సిందేనని పోడియం వద్దకు దూసుకెళ్లిన సభ్యులు ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ‘హెరిటేజ్ నెయ్యి కల్తీ.. కల్తీ, భోలే బాబా.. చంద్రబాబా, చంద్రబాబా.. ఆలీబాబా, ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా’ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

అచ్చెన్నాయుడు ఎదురుదాడి

ఇందాపూర్ డెయిరీ పేరిట హెరిటేజ్ ద్వారా ఎలా దోచుకున్నారో రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిందేనని.. ఈ అంశంపై చర్చకు పాలకపక్షం ఎందుకు భయపడుతోందని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నిలదీశారు. దీంతో మంత్రి కె.అచ్చెన్నాయుడు తీవ్ర స్వరంతో ఎదురుదాడికి దిగారు. ‘మీరు అడిగిన వాటికి నిన్న, మొన్న ప్రభుత్వం తరపున స్పష్టమైన ఆన్సర్ చేశాం. మూడు రోజులుగా కావాలని హెరిటేజ్ సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు ఈ అంశాన్నే తెస్తున్నారు. బొత్స సత్తిబాబును నేను ఒక్కటే అడుగుతున్నా. ఇందాపూర్ డెయిరీకి, హెరిటేజ్‌కు ఉన్న సంబంధంపై ఒక్క ఆధారం చూపించినా ఒక గంట కాదు, రోజు కాదు, పది రోజులు కాదు, వంద రోజులైనా చర్చించేందుకు సిద్ధం. బొత్స బయట ప్రెస్‌మీట్‌లో ఆధారాలు అంటూ చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అని చెప్పారు. దానిపై హెరిటేజ్ సంస్థ లీగల్ నోటీసు ఇచ్చింది. సమాధానం చెప్పాలని అడగటానికి సిగ్గు ఉండాలి’ అంటూ ఎదురు దాడికి దిగారు. మంత్రి అచ్చెన్నాయుడు మాటలకు ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ బదులివ్వాలని చైర్మన్ మోషేన్‌రాజు కోరగా.. ఆయనకు ఎందుకు అవకాశం ఇస్తున్నారంటూ మండలిలో చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, టీడీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ పోడియం వైపు దూసుకువచ్చారు. బొత్స మాట్లాడకుండా టీడీపీ ఎమ్మెల్సీలు అడ్డు తగలడంతో గందరగోళం నెలకొంది. దీంతో చైర్మన్ 10.15 గంటలకు సభకు కొద్దిసేపు విరామం ప్రకటించారు. తిరిగి 10.57 గంటలకు సభ ప్రారంభమయ్యాక చర్చ కోసం వైఎస్సార్‌సీపీ సభ్యులు పట్టువీడకుండా పోడియం వద్ద నినాదాలు చేయడంతో 11 గంటలకు చైర్మన్ మరోసారి సభను వాయిదా వేశారు. సుదీర్ఘ విరామం తర్వాత 12.42 గంటలకు సభను ప్రారంభించిన చైర్మన్ ఒక ప్రశ్న మాత్రమే పూర్తికావడంతో మిగిలిన అన్ని ప్రశ్నోత్తరాలను డీమ్డ్‌గా ప్రకటించారు. ఇందాపూర్ ద్వారా హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చ జరపాల్సిందేనని మళ్లీ వైఎస్సార్‌సీపీ సభ్యులు పోడియం వద్ద నిరసన కొనసాగించారు.

‘ఆధారాలివిగో.. చర్చకు రండి’

ఈ సందర్భంగా విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇందాపూర్ డెయిరీ ద్వారా హెరిటేజ్ నెయ్యి సరఫరా చేయడంపై చర్చకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. తాము మాట్లాడుతుంటే అధికారపక్ష సభ్యులు అంతమంది ఎందుకు అడ్డుపడుతున్నారని నిలదీశారు. ఇందాపూర్ డెయిరీ పేరుతో హెరిటేజ్ సంస్థ రాష్ట్రాన్ని దోచుకుంటోందని, హెరిటేజ్ కోసం చంద్రబాబు కుటుంబం ఈ రాష్ట్రాన్ని ఎలా దోచుకుంటోందో చెప్పేందుకే చర్చకు అనుమతించాలని అడుగుతున్నామన్నారు. లడ్డూను వివాదం చేసి ఆ దేవదేవుడిని చంద్రబాబు వీధుల్లో పెట్టారని, టీటీడీ సొమ్ము ఇందాపూర్ ద్వారా దోపిడీ చేశారన్నారు. ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలో ఎప్పుడైనా చూశామా అని ప్రశ్నించారు. ‘మీ వెబ్‌సైట్‌లో ఏదైతే ఉందో ఆ వివరాలను.. ఇదిగో పంపిస్తాను చూడండి’ అంటూ బొత్స ఆధారాలు చూపించారు. ‘ఇవిగో ఆధారాలు. ఇప్పుడు చర్చకు రండి’ అని సవాల్ విసిరారు. దీంతో టీడీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చి ప్రతి విమర్శలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. సభలో ఈలలు వేయొద్దని వారించిన చైర్మన్ 12.44 గంటలకు సభను శుక్రవారం నాటికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. మొత్తానికి మూడుసార్లు వాయిదా పడిన సభ కేవలం 16 నిమిషాల మాత్రమే జరగడం గమనార్హం.

నల్లమలలో కార్చిచ్చు

60 హెక్టార్లలో కాలిన అడవి

రెండురోజులు శ్రమించి అదుపులోకి తెచ్చిన సిబ్బంది

అచ్చంపేట: నల్లమలలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో కార్చిచ్చు రాజుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట రేంజ్ వటువర్లపల్లి, ఈగలపెంట బీట్ పరిధిలోని తాటిగుండాల సెక్షన్‌లో తవిసిపెంట, వజ్రాల మడుగు ప్రాంతంలో సుమారు 60 హెక్టార్ల విస్తీర్ణంలో అడవికి నిప్పంటుకొని మంటలు వ్యాపించాయి. బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో నిప్పంటుకోగా గురువారం అటవీ శాఖ సిబ్బంది మంటలను అదుపులోకి తేవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. శాటిలైట్ ద్వారా సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఫైర్ వాచర్లు, బేస్ క్యాంపు వాచర్లు, టైగర్ ట్రాకర్లు, బీట్ అధికారులు, శిక్షణాధికారులు బ్లోయర్ల సహాయంతో మంటలు ఆర్పే ప్రయత్నాలు చేశారు. చీకటి పడటంతో బుధవారం రాత్రి మంటలు అదుపులోకి తేలేకపోయారు. హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి పక్క నుంచి సుమారు 3 కిలోమీటర్ల మేర మంటలు విస్తరించాయి. మంటలు చెలరేగిన ప్రాంతంలో ఎత్తయిన కొండలు, లోయలు ఉన్నాయి. దీంతో నడవలేని పరిస్థితి వల్ల మంటలు ఆర్పడం కొంత కష్టంగా మారింది. గురువారం ఎఫ్ఆర్‌వో గురుప్రసాద్ ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌కు చెందిన 20 మంది సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశారు. ఈ ప్రాంతాల్లో గడ్డి, రాళ్లు ఎక్కువగా ఉండడంతో మంటలు చెలరేగాయి. పశువులు, గొర్రెల కాపరులు నిప్పు పెట్టడం వల్ల మంటలు వ్యాపించి ఉండవచ్చనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. సుమారు 30 హెక్టార్ల విస్తీర్ణంలో అగ్ని ప్రమాదం జరిగిందని, ఇందులో గడ్డి మాత్రమే కాలిందని, చెట్లకు ఎలాంటి నష్టం జరగలేదని అటవీ శాఖ స్పష్టం చేసింది.

సాక్షి తిరుపతి
శుక్రవారం । 20 । ఫిబ్రవరి । 2026

శివనామ స్మరణం..పులకించిన కైలాసం

కైలాసగిరి పర్వత శ్రేణులు శివనామస్మరణతో పులకించిపోయాయి. గిరి ప్రదక్షిణకు వస్తున్న నవదంపతులకు నీరాజనాలు పలికేందుకు అశేష రీతిలో భక్తులు తరలివచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారి గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. శివపార్వతుల కల్యాణానికి విచ్చేసిన సకల దేవ గణాలు, మునులు, రుషులకు స్వామి, అమ్మవార్లు ఘనంగా వీడ్కోలు పలికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ ఉత్సవమూర్తులను చప్పరాలపై కొలువుదీర్చి గిరిప్రదక్షిణ నిర్వహించారు. అంజూరు మండపం వద్ద స్వామి అమ్మవార్లు కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. అక్కడ నుంచి స్వామి అమ్మవార్లు ఎదురుసేవ మండపానికి, తరువాత ఆలయానికి చేరుకున్నారు. – శ్రీకాళహస్తి

కైలాస గిరిప్రదక్షిణలో స్వామి అమ్మవార్లు

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ శుక్రవారం (సా)	సహర్ శనివారం (ఉ)
తిరుపతి	6-22	5-14

న్యూస్‌రీల్

అదాలత్‌కు 13 సమస్యలు

తిరుపతి రూరల్: తిరుపతిలో గురువారం నిర్వహించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో 13 మంది వినియోగదారులు తమ సమస్యలను విద్యుత్ వినియోగ దారుల పరిష్కార వేదిక చైర్మన్ శ్రీనివాస ఆంజినేయమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. వాటిపై తక్షణం నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులకు వివరించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

ఏపీఆర్‌జేసీకి దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్: ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2026–27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్వం విద్యా సంస్థల అధినేత విశ్వనాథ్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు ఏపీఆర్‌జేసీకి దరఖాస్తులు చేసుకోవచ్చని వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో 24 ఏప్రిల్ 2026న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారని, దరఖాస్తుల సమర్పణకు మార్చి 31 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉత్తమ రెసిడెన్షియల్ విద్యావకాశాలు లభిస్తాయని, ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9399976999, 8688888802, 8688888803 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

గుండె గుబిల్లు

ఎస్టీ, ఎస్సీలకు ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది.. ఈ మేరకు వారు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదు..ఈ క్రమంలో వారు ఏళ్లుగా విద్యుత్ చార్జీలను చెల్లించడం లేదు.. అయితే ఏడేళ్ల కిందట రూ.వేలల్లో బకాయిలున్నారని..వాటిని చెల్లిస్తేనే కానీ విద్యుత్ సరఫరా చేయమని సర్వీసులు కట్ చేస్తున్నారు. ఉన్నఫళంగా తాము పెద్దమొత్తంలో బకాయిల బిల్లులు ఎలా చెల్లించాలని వారు మదనపడుతున్నారు.

దళితులపై పాత బకాయిల కత్తి

- బిల్లులు చెల్లిస్తారా? కరెంటు కట్ చేయమంటారా?
- పలువురి ఇళ్లకు కరెంటు కట్
- ఆందోళన చెందుతున్న బాధితులు

వరదయ్యపాళెం: చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ బకాయిలకు సంబంధించి దళితులపై వేధింపులు మొదలయ్యాయి. ఆ దిశగా వరదయ్యపాళెం మండలంలోని పలు అరుంధతివాడలు, దళితవాడల్లో విద్యుత్ సిబ్బంది రెండు రోజులుగా పాత బకాయిలు చెల్లించాలని హుకుం జారీ చేస్తున్నారు. బకాయి ఉన్న బిల్లులు చెల్లించకపోతే ఏకంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తూ సర్వీస్ వైర్లను కట్ చేస్తున్నారు. ఆ మేరకు చిన్న పాండూరు అరుంధతివాడలో 15 మంది ఇళ్లకు పాత బకాయిలు చెల్లించలేదని సరఫరా కట్ చేసినట్లు బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఎప్పుడో ఏడేళ్ల కిందటి బకాయిలు ఇప్పుడు ఉన్న ఫళంగా చెల్లించమంటే రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబాలైన తాము ఎలా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ అధికారులు తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ మేరకు ఒక్కో ఇంటికి రూ. 30 వేలు నుంచి రూ.60 వేలు వరకు పాత బకాయిలకు సంబంధించి బిల్లులు ఇవ్వడం గమనార్హం. కనీసం ముందస్తు సమాచారం లేకుండా ఒక్కసారిగా పాత బకాయిలు చెల్లించమని పేద ప్రజలను ఇలా వేధించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని, గత ప్రభుత్వంలో ఒకరోజు కూడా ఇలాంటి వేధింపులు జరగలేదని వారు చెబుతున్నారు.

అన్నిచోట్ల బకాయిల వసూళ్లకు సిద్ధం

మండల వ్యాప్తంగా దళితవాడల్లో, అరుంధతివాడల్లో పాత విద్యుత్ బకాయిల వసూళ్లకు విద్యుత్ సిబ్బంది సిద్ధమవుతున్నారు. ఆ దిశగా వరదయ్యపాళెం మండలంలో కొద్ది రోజులుగా ఈ వసూళ్ల పర్వం జరుగుతోంది.

పాత బకాయిలు చెల్లించాలంటున్నారు

నా విద్యుత్ సర్వీసుకు రూ.29 వేలు పాత బకాయిలు ఉన్నాయని గత మంగళవారం ఏఈతో కలసి లైన్‌మన్ బిల్లు అందజేశారు. తక్షణమే బిల్లు చెల్లించాలని ఆదేశించారు. ఇంత మొత్తం ఇప్పుడు చెల్లించలేమని చెప్పడంతో మా ఇంటికి విద్యుత్ సరఫరా వచ్చే సర్వీసును పోల్ నుంచి తొలగించారు. బుధవారం రూ.3 వేలు చెల్లించడంతో మళ్లీ విద్యుత్ సరఫరాను ఒకరోజు వ్యవధిలో పునరుద్ధరించారు. ఈ నెలాఖరుకు పూర్తిగా చెల్లించాలని చెబుతున్నారు. అసలే రోజువారీ పనులకు వెళ్లితే ఇల్లు గడవడం కష్టం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని చెప్పి ఇలా పాత బకాయిల పేరిట వేధించడం సరికాదు.
– వెంకటమ్మ, చిన్నపాండూరు అరుంధతివాడ

వెంకటకృష్ణయ్య ఇంటికి రూ. 21వేలు

చిన్న పాండూరు అరుంధతివాడలోని వెంకటకృష్ణయ్య ఇంటికి ఒక్కసారిగా పాత బకాయిల పేరిట ఉన్న రూ. 21 వేలు బిల్లును అందజేశారు. దీంతో విద్యుత్ సరఫరాను సైతం ఆపి వేశారు. ఉన్న ఫళంగా ప్రభుత్వం ఇలా వ్యవహరించడంతో తమలాంటి నిరుపేదలకు ఎంతో భారమైందని వారు ఆవేదన చెందుతున్నారు. అలాగే అదే అరుంధతివాడకు చెందిన మరో వినియోగదారురాలు బి.మన్నెమ్మ పేరిట రూ. 50241 విద్యుత్ బకాయిలు ఉన్నట్లు వారి కుటుంబ సభ్యుడైన పరశురాం ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

వెంకటకృష్ణయ్య పేరిట వచ్చిన రూ. 21 వేలు బిల్లు

బి. మన్నెమ్మ పేరిట వచ్చిన రూ. 50,241 బిల్లు

అటవీ అధికారులపై హైకోర్టులో హెబియస్ కార్పస్

సాక్షి టాస్క్‌ఫోర్స్: అటవీ శాఖాధికారులు అటవీ చట్టానికి వ్యతిరేకంగా ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, రిమాండ్ రిపోర్టులో తప్పుల తడకగా చూపి, కోర్టులను మోసం చేశారని, ఆ కేసులో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్‌ను ఫైల్ చేశారు. తిరుపతి జిల్లా ఎర్రావారిపాళెం మండలం ఉస్తికాయలపెంట పంచాయతీకి చెందిన మోహన్‌రెడ్డి, జిల్లేళ్ల మంద పంచాయతీ కమ్మపల్లికి చెందిన నవీన్, చింతలవారిపల్లికి చెందిన రమణతోపాటు సదుం మండలానికి చెందిన మునిశేఖర్, రమణను అరెస్టు చేసి, ఈనెల 10వ తేదీన తిరుపతి ఎర్రచందనం ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. అయితే రిమాండ్ రిపోర్టులో 9వ తేదీన వారిని అరెస్టు చేసినట్టుగా అటవీ అధికారులు తప్పుడు సమాచారం పొందుపరిచారని, నిజానికి వారిని ఫిబ్రవరి 5వ తేదీన అరెస్టు చేసి, వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వకుండా రహస్యంగా దాచిపెట్టారని బాధితుల తరపు న్యాయవాది హైకోర్టులో కేసు ఫైల్ చేశారు. అటవీ అధికారులు నిబంధనలు పాటించకుండా రిమాండ్ చేసిన తీరును హైకోర్టుకు ఆధారాలతో సహా ఇవ్వడంతో తదుపరి విచారణకు కౌంటర్లు దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశిస్తూ పలువురికి నోటీసులను జారీ చేసిందని బాధితుల తరపున న్యాయవాది నామినేని పవన్‌కుమార్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో ఇద్దరికి పదవులు

తిరుపతి అర్బన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనుబంధ విభాగాల కమిటీల్లో ఇద్దరు జిల్లా వాసులు నియమితులయ్యారు. ఆమేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీ బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా జనార్థన్ యాదవ్(చంద్రగిరి), పబ్లిక్ వింక్ రాష్ట్ర సెక్రటరీగా పి. బాల(శ్రీకాళహస్తి) నియమితులయ్యారు.

ట్రెండ్స్ స్థలం పరిశీలన

- కార్మికుల జీతాల చెల్లింపునకు స్క్రాప్ వేలం నిర్వహణ
- భవిష్యత్తు అవసరాలకు ట్రెండ్స్ స్థలం

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రామ్మోహన్, టూరిజం రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్

తిరుపతి మంగళం: మంగళంలోని ట్రెండ్స్ స్థలాన్ని గురువారం అధికారులు పరిశీలించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ది రూరల్ ఎంటర్‌ప్రైన్యూల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ట్రెండ్స్ మంగళం ప్రాజెక్ట్) స్థలాన్ని, ఈ సొసైటీకి ఉన్న ఆర్థిక చిక్కుముడులను తొలగించి భవిష్యత్తు అవసరాలకు వినియోగించుకోవడానికి కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తిరుపతి ఆర్డీఓ లిక్విడేటర్ హోదాలో గురువారం టూరిజం శాఖ రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, సెట్విన్ సీఈఓ యశ్వంత్, మండల సర్వే, రెవెన్యూ అధికారులతో కలసి ట్రెండ్స్ స్థలాన్ని పరిశీలించారు. మంగళం పరిధి సర్వే నంబర్ ఒకటిలోని దాదాపు 5.50 ఎకరాల విస్తీర్ణంలో ట్రెండ్స్ ఉంది. గతంలో వినియోగించిన 11 యూనిట్లు ప్రింటింగ్, స్టేషనరీ, వెల్డింగ్, తదితర యూనిట్లలో మిషనరీ నేడు తుప్పుపట్టి ఉంది. ఈ యూనిట్ల పరిస్థితిని అధికారులు పరిశీలించి స్క్రాప్ వేలానికి అంచనాలు సిద్ధం చేయాలని లిక్విడేటర్ హోదాలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రామ్మో హన్ మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలకు ప్రభు త్వ స్థలాలను గుర్తించి పరిరక్షిస్తున్నామని, ప్రభుత్వ యంత్రాంగానికి సేవలు అందించిన ట్రెండ్స్ 2014 నుంచి నిరుపయోగంగా ఉందన్నారు. ఇందులో పనిచేసే కార్మికులకు జీతాలు చెల్లింపు ఇతరత్ర అవసరాలకు స్క్రాప్ అంచనాలు తయారీ తరువాత వేలం ప్రక్రియను నిర్వహిస్తామన్నారు. స్క్రాప్ వేలం ద్వారా వచ్చిన డబ్బును కార్మికుల జీతభత్యాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని ద్వారా ఈ ట్రెండ్స్ స్థలానికి ఉన్న ఆర్థిక చిక్కుముడులను తొలగించనున్నామన్నారు. అటు తరువాత కలెక్టర్ ఆదేశాలతో ట్రెండ్స్ స్థలాన్ని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామన్నారు. 1985 దశకం నుంచి ట్రెండ్స్ ఏర్పాటుతో ఇక్కడే కార్మికులుగా పనిచేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, 2014 తరువాత తమకు జీతాలు ఇవ్వలేదని, జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ చాలా ఇబ్బందికరంగా మారిపోయిందని, ఇదివరకే అధికారులకు వినతిపత్రాలు కూడా సమర్పించామని ఆర్డీఓ దృష్టికి ట్రెండ్స్ కార్మికులు తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళతామని హామీ ఇచ్చారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది ట్రెండ్స్ స్థలాన్ని పరిశీలించారు.

ఎంపీ లేఖకు కేంద్ర మంత్రి స్పందన

తిరుపతి మంగళం : తిరుపతి కాటన్ మిల్ కార్మికుల వేతనాలు, గ్రాట్యుటీ సమస్యలపై తిరుపతి ఎంపీ కేంద్ర జౌళి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. ఈ లేఖకు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ స్పందించినట్లు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి తెలిపారు. కోవిడ్–19 లాక్‌డౌన్ కారణంగా మార్చి 2020లో నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్‌కి చెందిన అన్ని మిల్లుల ఉత్పత్తి కార్యకలాపాలు నిలిచిపోయినట్లు తెలిపారు. జనవరి 2021లో కొన్ని యూనిట్లలో కార్యకలాపాలు పునఃప్రారంభమైనప్పటికీ, వర్కింగ్ క్యాపిటల్ లోపం, ఆర్థిక ఇబ్బందులతో అవి కొనసాగలేకపోయినట్లు లేఖలో మంత్రికి వివరించినట్లు తెలిపారు. ఆర్థిక పరిమితులున్నప్పటికీ, అవసరమైన సేవల్లో పనిచేసిన ఐడీఏ ఉద్యోగులు, కార్మికులకు మార్చి 2025 వరకు పూర్తి వేతనాలు చెల్లించామని కేంద్రమంత్రి ఎంపీకి తెలిపారు. విధులకు హాజరుకాని మిగిలిన కార్మికులకు జూన్ 2023 వరకు బకాయిలపై వంద శాతం వేతనాలు, మార్చి 2025 వరకు యాభై శాతం వేతనాలు చెల్లించామని పేర్కొన్నారు. గ్రాట్యుటీ చెల్లింపులు జూలై 2025 వరకు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఉన్న పరిపాలనా పరిమితులను అర్థం చేసుకోవాలని మంత్రి కోరినట్లు తెలిపారు.

వైఎస్ జగన్‌ను కలిసిన చెవిరెడ్డి

తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, మాజీ ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. – విజయవాడ

సీమకు ఆర్థిక కేంద్రంగా తిరుపతి

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి అర్బన్: రాయలసీమకు తిరుపతి ఓ ఆర్థిక కేంద్రంగా మారనుందని కలెక్టర్ వెంకటేశ్వర్ వెల్లడించారు. జిల్లా పారిశ్రామిక ప్రవర్తనపై సీఐఐ నేతృత్వంలో గురువారం తాజ్ హోటల్‌లో పారిశ్రామిక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐఐ తిరుపతి జోన్ చైర్మన్‌గా కజారియా సెరామిక్స్ లిమిడెట్ సీఓఓగా ఉన్న ఎస్పీ రాజేంద్రన్‌ను అలాగే, వైస్ చైర్మన్‌గా ఎక్సాప్లూయెన్స్ ఇంక్ సీఓఓ టీఎస్ శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి హజరైన కలెక్టర్ మాట్లాడుతూ త్రిభుజ ప్రాంతానికి తిరుపతి కేంద్ర బింధువు కానుందని వెల్లడించారు. తిరుపతికి చెన్నై, బెంగళూరు, నెల్లూరు నగరాలకు వయా తిరుపతిగా మారనున్న నేపథ్యంలో జిల్లా మరింత అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఈ క్రమంలో తిరుపతి మరో 20 ఏళ్లకు పారిశ్రామిక ఇంజిన్‌గా మారనుందని వెల్లడించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: టి.కె.స్ట్రీట్, తిరుపతి-2

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సీఎల్‌టీ బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022నాటి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది.) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద [illegible] ... నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు ... రిజిష్టర్డు కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు ... తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: టి.కె.స్ట్రీట్, తిరుపతి-2

[illegible]

ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) వి.మోహన్ వంశీ తండ్రి శరవణ, డి.నెం.13-4, అంబేద్కర్ కాలనీ, తిమ్మినాయుడు పాళెం, తిరుపతి, చిత్తూరుజిల్లా - 517502
2) వి.జయంతి భర్త రమేష్, డి.నెం.13-6-715, ... తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501, ఆంధ్రప్రదేశ్
3) ఎస్.సత్య భర్త సుబ్రమణ్యం శెట్టి, దాసరపల్లి, చిత్తూరు జిల్లా - 517126

ఎన్‌పిఏ తేది: 31.08.2015 డిమాండ్ నోటీసు తేది: 18.10.2025
ఋణ మొత్తం రూ.10,00,000 (లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: TRPT2TF1501210013
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 43,29,889/- ([illegible] రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

[illegible]

స్థలం: తిరుపతి
తేది: 22.01.2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

NAIDUPETA MUNICIPALITY
Brahmin Street-524126
Mail: naidupeta.np@gmail.com
Phone: 9849744187

R.O.C No: 689/2026/G1 తేది: 18-02-2026

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms. No. 10, MA & UD డిపార్ట్‌మెంట్ తేదీ: 08-01-2020 ననుసరించి పురపాలక సంఘముల యందు గల అనధికార లే అవుట్లను గుర్తించి అందలి లే అవుట్ ప్లాట్లను లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీము ద్వారా రెగ్యులరైజేషన్ చేయుటకు లే అవుట్ పాటర్న్ ను తయారు చేయవలసినదిగా శ్రీయుత డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి వారు ఆదేశములు జారీచేసియున్నారు. అందుపై పై ఉత్తర్వులను అనుసరించి నాయుడుపేట పురపాలక సంఘము పరిధిలో గల ఈ క్రింద తెలిపిన అనధికార లే అవుట్లను గుర్తించి వాటి లే అవుట్ పాటర్న్ ను తయారుచేయడమైనది.

1. జువ్వలపాలెం లే అవుట్ పాటర్న్, ఓరదవాడ రెవెన్యూ గ్రామ సర్వే నెం 21/2A విస్తీర్ణం 3.25 ఎకరాలు
IPLP No: IPLP2020/TUDA/NDP/000011
2. లే అవుట్ పాటర్న్, L.A సాగరం రెవెన్యూ గ్రామ సర్వే నెం.లు 101-3B & 101-3C విస్తీర్ణం 0.58 ఎకరాలు
IPLP No: IPLP2020/TUDA/NDP/000012

అందుపై ఆమోదించిన సదరులు అధికార లే అవుట్ పాటర్న్ లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం మరియు సంబంధిత వార్డు సచివాలయం నోటీసు బోర్డు నందు అందుబాటులో ఉంచబడును. అందుపై పై తెలిపిన విధముగా తయారుచేసి ఆమోదించియున్న లే అవుట్ పాటర్న్ ల నందు ఏవైనా అభ్యంతరములు, సలహాలు, సూచనలు ఉన్న యెడల 15 దినములలోగా వ్రాత పూర్వకముగా తెలుపవలసినదిగా తెలియజేయడమైనది.

కమీషనరు
నాయుడుపేట పురపాలక సంఘము

WANTED STAFF

తిరుపతి & నెల్లూరు నందలి ప్రముఖ కార్పొరేట్ ఫెర్టిలిటీ సెంటర్ నందు పనిచేయుటకు ఈ క్రింది అనుభవం మరియు అర్హత గల సిబ్బంది అర్జెంటుగా కావలెను.

✦ రిసెప్షనిస్టులు ✦ కౌన్సిలర్లు ✦ అకౌంటెంట్లు ✦ స్టాఫ్ నర్సులు ✦ ఫ్లోర్ మేనేజర్లు ✦ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు ✦ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్‌లు ✦ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ ✦ డేటా ఎంట్రీ ఆపరేటర్లు

వివరములకు సంప్రదించవలసిన నెంబరు
9849330660 (ఉ.10గం॥ల నుండి సా.6గం॥ల మధ్య)

మా ఎక్స్‌పర్ట్స్‌ను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థోపెడిక్ క్లినిక్ తిరుపతి వద్ద

Apollo SPECIALITY HOSPITALS VANAGARAM

సంకేతాలు/లక్షణాలు:

- మోకాలు & భుజం నొప్పి
- సంక్లిష్టమైన గాయాలు
- ఆస్టియోఆర్థరైటిస్
- ఆర్థ్రోప్లాస్టీ
- మోకాలు మరియు భుజం ఆర్థ్రోస్కోపీ సర్జరీలు
- పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్
- కీళ్ళు పట్టేయడం
- పూర్తి మోకాలు, తుంటి, భుజం & మోచేతి రీప్లేస్‌మెంట్
- పార్శ్వ గూని
- స్పాండిలోలిస్థెసిస్ నడుము & మెడ నొప్పి
- వెన్నెముక సంబంధిత సమస్యలు మొ॥వి

డా॥ రంజిత్ రెడ్డి
MS ఆర్థో, ఫెలో ఇన్ ఆర్థోస్కోపీ, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ & ఆర్థోస్కోపిక్ సర్జన్

ఆదివారం, 22 ఫిబ్రవరి 2026 ఉ.10.30 గం.- మ.12.30 గం.

OPD క్లినిక్
10-13-514, తిలక్ రోడ్, రెడ్డి అండ్ రెడ్డీస్ కాలనీ, తిరుపతి, ఆం.ప్ర. - 517501

అపాయింట్‌మెంట్ కోసం కాల్ చేయండి: 99083 16127 / 99854 22583

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
1,236	365
82,498	25,454

విదేశీ సూచీలు

నాస్‌డాక్	22,707	▽	47
డోజోన్స్	49,408	▽	255
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,614	▽	72
డాక్స్	25,054	▽	225
షాంఘై (శుక్రవారం ముగింపు)	4,082	▽	52
నికాయ్	57,467	△	324

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.17	92.18
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	120.04	124.49
€	యూరో	ఎస్‌బీఐ	104.78	108.80
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	47.00	60.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	61.72	65.66
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.38	73.17
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.37	24.88
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.89	25.15
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.30	14.12

ఇంటర్నెట్ నుంచి ఇంటెలిజెన్స్ యుగానికి

- లక్షల కోట్లతో భారత్ బిగ్ ఎంట్రీ • గ్లోబల్ గేమ్ ఛేంజర్‌గా అవతరణ
- జియో నుంచి ఇంటెలిజెన్స్ వైపు భారీ పెట్టుబడులతో సిద్ధమవుతున్న అంబానీ
- విద్యుత్, క్లౌడ్ కంప్యూట్ వ్యూహంతో ముందుకొస్తున్న అదానీ
- ఏఐ నైపుణ్యాలు అందరికీ అందేలా సర్టిఫికేషన్ కోర్సు రెడీ చేసిన గూగుల్

న్యూఢిల్లీ: భారత టెక్నాలజీ భవిష్యత్తును పూర్తిగా మార్చేలా కృత్రిమ మేధస్సు (ఏఐ) పై దేశీ కార్పొరేట్ దిగ్గజాలు భారీ దృష్టి సారించాయి. భారత్ 'ఇంటెలిజెన్స్ ఎరా'లోకి అడుగుపెట్టాల్సిందేనని స్పష్టం చేస్తూ, దేశీయ ఏఐ మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా సార్వభౌమత్వం, హైపర్ ప్రోగ్రెస్ దిశగా ముందుకెళ్లాలని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, గ్లోబల్ టెక్ నేతలు పిలుపునిచ్చారు. డేటా విప్లవం తర్వాత ఇప్పుడు ఏఐ విప్లవం దిశగా భారత్ దూసుకెళ్తోందని, స్వదేశీ మౌలిక వసతులు, చౌక డేటా వినియోగంతో 'ఇంటెలిజెన్స్ సెంచరీ'లో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రిలయన్స్ అధినేత అంబానీ, అదానీ గ్రూప్ ఈడీ జీత్ అదానీ, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఏఐ సదస్సులో తెలిపారు.

మొబైల్, ఇంటర్నెట్ తరహాలోనే కృత్రిమ మేధను (ఏఐ) చౌకగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు వచ్చే ఏడేళ్లలో రూ. 10 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఎండీ ముకేశ్ అంబానీ వెల్లడించారు. ప్రతి పౌరుడు, వ్యాపారం, ప్రభుత్వ సర్వీసులను ఏఐతో అనుసంధానం చేస్తామని ఆయన చెప్పారు. జామ్‌నగర్‌లో గిగావాట్ స్థాయి ఏఐ-రెడీ డేటా సెంటర్ల ఏర్పాటు, 10 గిగావాట్ల వరకు హరిత విద్యుదుత్పత్తి, అతి తక్కువ లేటెన్సీతో దేశవ్యాప్తంగా ఏఐని అందించేలా ఎడ్జ్-కంప్యూట్ వ్యవస్థను నెలకొల్పేందుకు జియో ఇంటెలిజెన్స్ ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్లు వివరించారు. డీప్‌టెక్, తయారీ, అసంఘటిత రంగం కోసం ఏఐని అందుబాటులోకి తేవడం, ప్రపంచ స్థాయి బహుభాషా ఏఐని రూపొందించడం, అత్యధిక నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాలను కల్పించడంలాంటి అయిదు మార్గదర్శక సూత్రాల ఆధారంగా జియో ఇంటెలిజెన్స్ పని చేస్తుందని చెప్పారు. ''భారత్‌ను జియో ఇంటర్నెట్ యుగానికి అనుసంధానం చేసింది. ఇప్పుడు ఇంటెలిజెన్స్ యుగానికి అనుసంధానం చేస్తుంది. జియో, రిలయన్స్ కలిసి వచ్చే ఏడేళ్లలో రూ. 10 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తాయి. ఇవేవో స్పెక్యులేటివ్ లేదా వేల్యుయేషన్లపరమైన పెట్టుబడులు కావు. రాబోయే అనేక దశాబ్దాల పాటు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుస్తాయి. దేశం ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకుని నిలబడగలిగే సత్తాను సాధించేందుకు దోహదపడతాయి. డేటా తరహాలోనే ఏఐ ఖర్చుని కూడా మేము గణనీయంగా తగ్గిస్తాం. అద్దె మేధస్సుతో భారత్ ముందుకెళ్లలేదు'' అని అంబానీ స్పష్టం చేశారు.

ఏఐ వ్యూహానికి 3 కీలకాంశాలు: జీత్ అదానీ

భారతదేశపు సార్వభౌమత్వాన్ని ఏఐ సరికొత్త నిర్వచనం ఇస్తుందని అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జీత్ అదానీ చెప్పారు. దేశ కృత్రిమ మేధ వ్యూహానికి విద్యుత్, కంప్యూట్-క్లౌడ్, సర్వీసులనే మూడు అంశాలు ప్రధానంగా ఉంటాయన్నారు. ''ఏఐని కోడింగ్ చేస్తారు. కానీ అది పని చేయాలంటే విద్యుత్ భద్రత సాధించడం అవసరం. ఈ విషయంలో పర్యావరణహితమైన విద్యుత్ కీలకంగా ఉంటుంది. క్రిటికల్ ఏఐ వర్క్‌లోడ్‌లను భారత్ స్వదేశంలోనే హోస్ట్ చేయాలి. స్టార్టప్‌లు, విద్యా, రక్షణ, ఆరోగ్య సంరక్షణ, తయారీ రంగాలకు అత్యుత్తమ కంప్యూట్ సామర్థ్యాలు అందుబాటులో ఉండాలి. ఏఐ అనేది ముందుగా దేశ ప్రజలకు సేవలందించేందుకు ఉపయోగపడాలి'' అని ఆయన పేర్కొన్నారు. హరిత విద్యుత్ ఆధారిత ఏఐ ప్లాట్‌ఫాం ఏర్పాటునకు అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు కట్టుబడి ఉందన్నారు. ''ప్రస్తుతం ఇంటెలిజెన్స్ శతాబ్దంలో భారత్ కూడా పాలు పంచుకుంటుందా లేదా అనేది ప్రశ్న కాదు. ఏఐ సెంచరీలో మౌలిక సదుపాయాలు, మేధస్సు, ప్రమాణాలు, విలువలపై ఎంత వరకు తన ముద్ర వేస్తుందనేదే ప్రశ్న. కానీ నిస్సందేహంగా భారత్ దీన్ని సాధించగలదు'' అని చెప్పారు.

హైపర్ పురోగతి శకం: గూగుల్ సుందర్

హైపర్ పురోగతి శకానికి కృత్రిమ మేధ నాంది పలికిందని అమెరికన్ టెక్ దిగ్గజం గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ చెప్పారు. వర్ధమాన దేశాలు నిదానంగా ఉండే సంప్రదాయ వృద్ధి బాటలో కాకుండా ఎకాయెకిన వేగంగా పైకి ఎదిగేందుకు ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం మొదలైన విభాగాల్లో ఏఐ వినియోగం పెరుగుతోందన్నారు. ''ఏఐ వల్ల ఉద్యోగ విధుల్లో నిస్సందేహంగా గణనీయ మార్పులు వస్తాయి. కొన్ని ఆటోమేట్ అవుతాయి. మరికొన్ని ఉద్యోగాల స్వరూపం మారుతుంది. పూర్తిగా సరికొత్త కెరియర్లు వస్తాయి. ఈ నేపథ్యంలోనే ఏఐ ఆధారిత మార్పులను అందిపుచ్చుకునేలా వర్కర్ల కోసం గూగుల్ ఏఐ ప్రొఫెషనల్ సర్టిఫికెట్‌ని ప్రవేశపెట్టాం. 10 కోట్ల మందికి డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణనిచ్చాం'' అని సుందర్ చెప్పారు.

ఓపెన్ ఏఐ ఇన్‌ఫ్రాకు టీసీ'ఎస్'

న్యూఢిల్లీ: ఐటీ సేవల టాటా గ్రూప్ దిగ్గజం టీసీఎస్ తాజాగా ఓపెన్ ఏఐతో చేతులు కలిపింది. తద్వారా దేశీయంగా 100 మెగావాట్ల ఏఐ మౌలిక సదుపాయాల(ఇన్‌ఫ్రా) కల్పనకు తెరతీయనుంది. ఇన్‌ఫ్రా సామర్థ్యాన్ని ఒక గిగావాట్‌వరకూ పెంచుకునేందుకు వీలుంది. కొన్నేళ్లపాటు అమల్లోఉండే వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు రెండు సంస్థలు సంయుక్తంగా ప్రకటించాయి. తద్వారా ఎంటర్‌ప్రైజ్ ఏఐ వినియోగాన్ని పెంచేందుకు కృషి చేయనున్నట్లు తెలియజేశాయి. ఒప్పందంలో భాగంగా టీసీఎస్‌కు చెందిన హైపర్‌వాల్ట్ యూనిట్.. ఏఐ రెడీ, గ్రీన్ ఎనర్జీ ఆధారిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయనుంది. ఇది తదుపరి తరం ఏఐ వర్క్‌లోడ్స్‌కు మద్దతుగా నిలవనున్నట్లు టీసీఎస్ పేర్కొంది. రెండు సంస్థల మధ్య సహకారం నేపథ్యంలో ప్రొడక్టివిటీ, ఇన్నోవేషన్‌కు దన్నుగా టాటా గ్రూప్ ఉద్యోగులకు ఎంటర్‌ప్రైజ్ చాట్‌జీపీటీ అందుబాటులోకి వస్తుంది. దేశీయంగా నిర్వహిస్తున్న ఏఐ ఇంపాక్ట్ సదస్సులో భాగంగా టీసీఎస్ తాజా భాగస్వామ్యాన్ని ప్రకటించింది.

సిల్వర్ హైజంప్

రూ.18,000 అప్

న్యూఢిల్లీ: భౌగోళిక ఉద్రిక్తతలతో వెండి భగ్గుమంది. ఢిల్లీ మార్కెట్లో కిలోకి గురువారం ఒక్కరోజే రూ.18,000 ఎగసి (7.32%) రూ.2.6 లక్షలకు చేరుకుంది. పసిడి సైతం 10 గ్రాములకు రూ.1,950 పెరిగి (1.24%) రూ.1,58,650 స్థాయికి చేరింది. ఇరాన్‌పై అమెరికా దాడి చేయొచ్చన్న అంచనాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండివైపు మళ్లడంతో ధరలు పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్స్ 78 డాలర్లకు, పసిడి ఔన్స్ 4,991 డాలర్లకు చేరాయి. ''ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యకు దిగొచ్చన్న అంచనాలతో సురక్షిత పెట్టుబడికి డిమాండ్ తిరిగి ఏర్పడింది. బంగారం ఔన్స్‌కు 5,000 డాలర్లకు చేరింది''అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

ఎంబ్రేయర్, మహీంద్రా గ్రూప్ జట్టు

భారత్‌లో సీ-390 మిలీనియం విమానాలకు ఎంఆర్‌వో కేంద్రం ప్రణాళికలు

ముంబై: భారత వైమానిక దళానికి సరఫరా చేసే సీ-390 మిలీనియం విమానాల మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (ఎంఆర్‌వో) కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా బ్రెజిలియన్ సంస్థ ఎంబ్రేయర్‌తో దేశీ దిగ్గజం మహీంద్రా గ్రూప్ చేతులు కలిపింది. లోకలైజేషన్ వ్యూహంలో భాగంగా నెలకొల్పే ఈ కేంద్రంలో టెస్టింగ్, తనిఖీ, విడిభాగాల రిపేర్, శిక్షణ తదితర సర్వీసులన్నీ అందిస్తుందని ఎంబ్రేయర్, మహీంద్రా తెలిపాయి. ఎంబ్రేయర్‌కి చెందిన సీ-390 మిలీనియం మల్టీ-మిషన్ మిలిటరీ రవాణా విమానాలను భారత్‌లో తయారు చేసేందుకు ఇరు సంస్థలు గతేడాది అక్టోబర్‌లో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇతర మధ్యస్థాయి మిలిటరీ రవాణా విమానాలతో పోలిస్తే సీ-390 అత్యధిక వేగం, రేంజి, 26 టన్నుల వరకు పేలోడ్ సామర్థ్యం కలిగి ఉంటుంది. సరుకు, బలగాల రవాణా, సెర్చ్ ఆపరేషన్లు మొదలైన అవసరాలకు ఇది ఉపయోగపడుతుంది.

రూ. 2.01 లక్షల కోట్లకు ప్రకటన ఆదాయాలు

డబ్ల్యూపీపీ మీడియా దక్షిణాసియా సీఈవో ప్రశాంత్ కుమార్ వెల్లడి

ముంబై: దేశీయంగా అడ్వర్టైజింగ్ మార్కెట్ 2026లో రూ. 2,01,891 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు డబ్ల్యూపీపీ మీడియా వెల్లడించింది. 2025తో పోలిస్తే రూ. 17,844 కోట్లు అధికంగా, 9.7 శాతం మేర వృద్ధి చెందవచ్చని దిస్ ఇయర్ నెక్స్ట్ ఇయర్ నివేదికలో పేర్కొంది. ఇందులో డిజిటల్ వాటా 68.1 శాతంగా ఉండనుందని డబ్ల్యూపీపీ మీడియా దక్షిణాసియా సీఈవో ప్రశాంత్ కుమార్ తెలిపారు. కృత్రిమ మేధ, వాణిజ్యం, గోప్యత కలిసి, వినియోగదారులతో ప్రకటనకర్తల బంధాన్ని సరికొత్తగా నిర్వచిస్తున్నాయని వివరించారు. నివేదిక ప్రకారం డీఏవీపీ ధరల పెంపుతో ప్రింట్ మాధ్యమంలో ప్రకటనల ఆదాయాలు 4.4%, టీవీ 3.1%, ఆడియో 1.5% వృద్ధి చెందనున్నాయి. టాప్ 10 గ్లోబల్ అడ్వర్టైజింగ్ మార్కెట్లలో భారత్ ఒకటన్నారు.

బేర్ మార్కెట్

సెన్సెక్స్ 1,236 పాయింట్లు క్రాష్

- నిఫ్టీకి 365 పాయింట్ల నష్టం
- ఒక్కరోజులో రూ. 7 లక్షల కోట్లు ఆవిరి

ముంబై: అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడం, రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చల్లో పురోగతి లేకపోవడంతో దేశీయ స్టాక్ మార్కెట్లో బేర్ పంజా విసిరింది. ఇన్వెస్టర్లు ఎగువ స్థాయిలో లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ఫలితంగా గురువారం సెన్సెక్స్ 1,236 పాయింట్లు పతనమై 82,498 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 365 పాయింట్లు పతనమై 25,454 వద్ద నిలిచింది. ఒక్కరోజే రూ.7 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.465.22 లక్షల కోట్లకు దిగివచ్చింది. ఛత్రపతి మహరాజ్ జయంతి సందర్భంగా భారత ఫారెక్స్, డెట్ మార్కెట్లు పనిచేయలేదు. అంతర్జాతీయ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి.

పతనానికి కారణాలు

ఇరాన్‌తో అణు చర్చలు విఫలమైతే అమెరికా యుద్ధానికి సిద్ధమైంది. అమెరికా కీలక వడ్డీ రేట్ల విషయంపై ఫెడరల్ రిజర్వ్ సభ్యులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు జనవరి 27-28 జరిగిన ఫెడ్ సమావేశ మినిట్స్‌లో వెల్లడైంది. ఫెడ్ వడ్డీ రేట్ల కోతలను ఆలస్యం చేసినా లేదా రేట్లు పెంచినా, భారత ఈక్విటీ మార్కెట్లకు ప్రతికూలం. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నెలకొనడంతో క్రూడాయిల్ ధరలు భగ్గుమన్నాయి. భారత్‌కు దిగుమతి అయ్యే బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 71 డాలర్లపైకి చేరింది.

సాక్షి ఫ్యామిలీ

ఏవీఎం చెట్టియార్.. జెమిని వాసన్.. విజయా నాగిరెడ్డి ఒకప్పుడు సినిమాలంటే మగవారి నిర్మాణం. ఇప్పుడు దేశంలో స్త్రీలు సినీ నిర్మాణాన్ని లీడ్ చేస్తున్నారు. బిర్లా కుటుంబం నుంచి అనన్య బిర్లా 'బిర్లా స్టూడియోస్' మొదలెట్టడం తాజా ఉదాహరణ. భారీ మూలధనం కేటాయించి దేశీయ భాషల్లో సాంస్కృతిక మూలాలున్న సినిమాలు తీస్తానంటున్నారు అనన్య. దర్శకులూ... ఆమెకు కథ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారా?

అనన్య బిర్లాకు కథ చెప్తారా?

సంప్రదాయ మేకింగ్ నుంచి కార్పొరేట్ మేకింగ్‌కు సినీ రంగం వెళ్లేకొద్దీ స్త్రీల ప్రమేయం పెరుగుతూ ఉంది. బాలాజీ సంస్థలో ఏక్తా కపూర్, తమిళనాట రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య, తెలుగులో అశ్వినీదత్ కుమార్తెలు ప్రియాంక, స్వప్న, అన్నపూర్ణ నుంచి సుప్రియా యార్లగడ్డ, చిరంజీవి కుమార్తె సుస్మిత... ఇలా ఇన్ని పేర్లు ఒకప్పుడూ ఊహకే అసాధ్యం. ఇప్పుడు ఈ మహిళా శక్తికి మరో ప్రచండ శక్తి తోడయ్యింది. బిర్లా గ్రూప్ నుంచి అనన్య బిర్లా తాజాగా సినిమా రంగంలోకి వచ్చారు. 'బిర్లా స్టూడియోస్' స్థాపించి ప్రాదేశిక చిత్రాలను తీయాలని నిశ్చయించుకున్నారు. ఇది దర్శకులకు మంచి కబురే.

ఎలా మేలు?

సంప్రదాయ ప్రొడ్యూసర్లు ఏకకాలంలో అనేక సినిమాలు తీయరు. కాని కార్పొరేట్ సంస్థలకు ఆ సౌలభ్యం, సామర్థ్యాలు, వ్యవస్థ ఉంటాయి. సంప్రదాయ ప్రొడ్యూసర్లు ఫార్ములాకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వొచ్చు. అనన్య బిర్లా చెప్పేదాని ప్రకారం మూసకు భిన్నంగా ఉండే కథలకు అవకాశం దొరుకుతుంది. పక్షపాతాలు, సిఫార్సులతో పని లేకుండా టాలెంట్‌కు అవకాశం దొరికే వీలు ఎక్కువ.

కుబేరుల్లో కళాహృదయం

ఆదిత్య బిర్లా గ్రూప్ దేశంలో అతిపెద్ద వ్యాపార సంస్థల్లో ఒకటి. అటువంటి సంస్థకు వారసురాలు అనన్య బిర్లా. కుమార మంగళం బిర్లా, నీర్జా బిర్లా దంపతుల పెద్ద కుమార్తె. బిర్లా కుటుంబంలో ఆరవ తరం వారసురాలు. అయితే అది మాత్రమే ఆమె ప్రత్యేకత కాదు. అనన్యది కళాహృదయం. ఆమె ప్రముఖ గాయని. పదకొండేళ్ల వయసులోనే సంతూర్ వాయించడం నేర్చుకున్నారు. ఆ తర్వాత అనేక ఆల్బమ్స్ విడుదల చేసి అభిమానులను పొందారు. మరోవైపు అమెరికన్ స్కూల్ ఆఫ్ బాంబేలో చదువు పూర్తి చేసి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో డిగ్రీ పొందారు. 17 ఏళ్ల వయసులోనే సొంతంగా మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించారు. ప్రస్తుతం ఇది దేశంలో రెండవ అతిపెద్ద మైక్రోఫైనాన్స్ సంస్థ. 2016లో అనన్య లగ్జరీ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన 'ఇకాయ్ అసాయ్'ను స్థాపించారు. ఫోర్బ్స్ విడుదల చేసిన 'ఆసియాలో ప్రముఖ మహిళలలో ఒకరిగా' నిలిచారు. గతేడాది ఆమె 'బిర్లా కాస్మెటిక్స్' పేరుతో కన్స్యూమర్ బ్రాండ్లు ప్రారంభించారు.

దేశీయ కథలకే ప్రాధాన్యం

'బిర్లా స్టూడియో' పేరుతో కొత్త ఫిల్మ్ ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాక వాణిజ్యపరంగా లాభదాయకమైన సినిమాలు తీస్తూనే కథనంలో విలువల పరంగా ఏమాత్రం రాజీపడనని అనన్య తెలిపారు. 'మనమందరం కథలు వింటూనే పెరిగాం. కథలు వినేందుకు మన చుట్టూ ఉన్న శక్తిమంతమైన మాధ్యమాలలో సినిమా ఒకటి. దాన్ని సమర్థంగా వినియోగించుకుంటే ప్రేక్షకులకు అద్భుతాలు చూపించొచ్చు' అని ఆమె వివరిస్తున్నారు. 'వినోద విలువలతో సాంస్కృతిక ప్రాముఖ్యతను చూపే చిత్రాలు తీయడంపైనే మా నిర్మాణ సంస్థ నుంచి దృష్టి పెడుతుంది' అంటున్నారు. త్వరలో బిర్లా స్టూడియోస్ హిందీ, గుజరాతీ, మలయాళంతోపాటు ఇతర అన్ని ప్రాంతీయ భాషల్లో చిత్రాలు తీయాలని చూస్తోంది. ఇంగ్లిషు సినిమాలు సైతం తీసే యోచనతో ఉంది.

పెద్ద దర్శకులతో చర్చలు

బి స్టూడియోస్ అనౌన్స్‌మెంట్ వచ్చిన వెంటనే చాలా మంది పెద్ద దర్శకులతో అనన్య బిర్లా చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. అనీజ్ బాజ్మీ, సూజిత్ సర్కార్, నీరజ్ పాండే తదితరులు ఉన్నారని సమాచారం.

కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం తగ్గిస్తే బరువు తగ్గి స్లిమ్‌గా అవుతామన్నది చాలామందిలో ఉండే అభిప్రాయం. అయితే మనం తీసుకునే కార్బోహైడ్రేట్లకు తగినట్లుగా పీచు, ప్రోటీన్‌లను చేర్చాలి. ఐదు గ్రాముల కార్బోహైడ్రేట్లు : 1 గ్రాము పీచు (ఫైబర్) : 1 గ్రాము ప్రోటీన్ అంటూ 5:1:1 నిష్పత్తిలో తీసుకుంటే కడుపు చుట్టూ కొవ్వు పేరుకోవడం తగ్గడంతో పొట్ట అలాగే దేహం బరువు పెరగక వ్యక్తులు స్లిమ్‌గా ఉంటారన్నది న్యూట్రిషనిస్టుల మాట.

పొట్టకు అడ్డుకట్ట

5:1:1 రూల్ చేసే మేలు!

తెల్ల బ్రెడ్డు, పేస్ట్రీలు, మైదా, ఇన్‌స్టాంట్ నూడుల్స్ వంటి రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్‌లో కేవలం పిండిపదార్థాలు మాత్రమే ఉంటాయి. వాటిలో పీచుపదార్థాలుగానీ లేదా ప్రోటీన్‌గానీ ఉండకపోవడంతో అవి తిన్నవెంటనే రక్తంలోకి చక్కెర విడుదలవుతుంది. వినియోగం కాని చక్కెర కొవ్వుగా మారి బరువు పెరుగుతారన్నది చాలామందికి తెలిసిన విషయమే.

5:1:1 రూల్ అంటే...

ఐదు (5) గ్రాముల కార్బోహైడ్రేట్ ఉండే ఆహారాన్ని తీసుకుంటే... దానికి అనుగుణంగా - 1 గ్రాము పీచు పదార్థం అలాగే - 1 గ్రాము ప్రోటీన్ తీసుకోవాలి. దాంతో పిండిపదార్థంవల్ల పెరగాల్సిన కొవ్వు పెరగకుండా ఈ పీచు, అలాగే ప్రోటీన్లు అడ్డుపడతాయి. 5:1:1 నిష్పత్తికి అర్థమిదే. ఈ నిష్పత్తిలోని 1 గ్రాముల పీచు, 1 గ్రాము ప్రోటీన్‌తో ఏయే ప్రయోజనాలు చేకూరతాయో చూద్దాం.

1 గ్రాము పీచుతో...

పీచు (ఫైబర్) జీర్ణక్రియను మెల్లగా జరిగేలా చూస్తుంది. దాంతో చక్కెరలు వెంటనే రక్తంలో పెరగకుండా మెల్ల మెల్లగా ఇంకుతుంటాయి. ఫలితంగా రక్తంలోని చక్కెర మోతాదులు అకస్మాత్తుగా పెరగవు (స్పైక్ అవ్వవు). ఒకేసారి చక్కెరలు రక్తంలో విడుదల కావు కాబట్టి దాన్ని అదుపు చేయాల్సిన ఇన్సులిన్ కూడా అకస్మాత్తుగా విడుదల కావాల్సిన అవసరం లేదు. అందువల్ల అది నెమ్మదిగా తగిన మోతాదులోనే విడుదలవుతూ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇక పీచు వల్ల కడుపు నిండుగా ఉన్న భావనతో వెంటనే ఆకలిగా అనిపించదు. అంతేకాదు జీర్ణవ్యవస్థ ఆరోగ్యమూ బాగుంటుంది. జీర్ణవ్యవస్థలో ఉండాల్సిన మేలు చేసే మంచి బ్యాక్టీరియా (గట్ బ్యాక్టీరియా) పెరగడంతో వ్యాధి నిరోధక వ్యవస్థ కూడా చురుగ్గా పనిచేస్తుంది. దాంతో అంత తేలిగ్గా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండటం సాధ్యమవుతుంది. ఇక పీచు (ఫైబర్) అన్నది కొవ్వులను సమీకరించి వ్యర్థాల రూపంలో వెళ్లకుండా మలం నుంచి వేరు చేస్తుంది.

1 గ్రాము ప్రోటీన్‌తో

ప్రోటీన్ వల్ల కూడా చక్కెరలు తక్షణం పెరగకపోగా... కండరాల బలం కూడా సమంగా నిర్వహితమవుతుంది. ప్రోటీన్ తిన్న తర్వాత వెంటనే ఆకలిగా అనిపించదవు. దాంతో మితిమీరు తినడం (ఓవర్ ఈటింగ్) తగ్గుతుంది. ఫలితంగా బరువు పెరిగే ప్రమాదం బాగా తగ్గుతుంది. ఇక ప్రోటీన్ వల్ల కండరాల రిపేర్లు జరుగుతుండటం, దేహానికి అవసరమైన శక్తి అందుతుంది.



డాక్టర్ శ్రీలత
సీనియర్ క్లినికల్ డైటీషియన్ అండ్ న్యూట్రీషనిస్ట్

5:1:1 అనే ఈ నిబంధనను వీలైనంతగా పాటిస్తూ ఉంటే... బరువు పెరగకపోవడం, కడుపు చుట్టూ అనవసరమైన కొవ్వు పేరుకుని పొట్టరావడం వీలైనంతగా తగ్గుతుంది. దాంతో ఊబకాయంతో వచ్చే అనేక అనర్థాలు అంటే... డయాబెటిస్, హైబీపీ, ఫ్యాటీలివర్ గుండెజబ్బులు... వీటన్నింటినీ నివారించుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు.

మరి... ప్రోటీన్లూ, పీచు... ఈ రెండూ పుష్కలంగా ఉండే ఆహారాలేమిటంటే...

- దాదాపు చాలారకాల పప్పుదినుసులు /కాయధాన్యాలు (లెంటిల్స్)లో ప్రోటీన్‌తో పాటు పీచుపదార్థాలూ ఎక్కువగానే ఉంటాయి. ఉదాహరణకు కందులు, శనగలు, చిక్కుళ్లలో 40 నుంచి 50 శాతం కార్బోహైడ్రేట్లతో పాటు ప్రోటీన్, పీచు ఎక్కువగా ఉంటాయి.

- పొట్టుతీయని ధాన్యాలలో కార్బోహైడ్రేట్లతో పాటు కొంత ప్రోటీన్, పీచుపదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఉదాహరణకు ముడిబియ్యం, జొన్నలు, కొర్రలు, సజ్జలు, అరికలు, సామలు, ఊదలు, క్వినోవా.



- అన్నిరకాల తాజా పండ్లలో స్వాభావికమైన చక్కెరతో పాటు విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, తేమ (మాయిశ్చర్) లకు అదనంగా పీచుపదార్థాలూ (ఫైబర్) ఉంటాయి.

దూరం ఉంచాల్సినవి...

బ్రెడ్, పేస్ట్రీలు, బిస్కెట్లు, కేకులు, డోనట్స్, పిజ్జా, బర్గర్, నూడుల్స్, బేకరీ పదార్థాలు, చిప్స్ వంటి కరకరలాడే (క్రిస్పీ) వేపుళ్లకు వీలైనంత దూరం ఉండాలి. అలాగే ప్యాకేజ్డ్ జ్యూస్‌లు, జామ్, స్వీట్లకు కూడా దూరంగా ఉండటం మేలు.



వీలైనంతవరకు పండ్ల రసాలను కాకుండా పండ్లు తీసుకోవడం మేలు.

బులియన్ (బంగారం 10 గ్రా.: వెండి కిలో) ఫిబ్రవరి 19న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,55,920	1,59,700	1,56,490	1,59,700	1,54,500	1,58,180
బంగారం (22 క్యారెట్లు)	1,43,520	1,43,450	1,43,450	1,47,750	1,42,140	1,45,000
వెండి	2,55,000	2,60,000	2,70,000	2,60,000	2,54,000	2,70,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

క్లుప్తంగా

పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు

చంద్రగిరి: 23వ తేదీ నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు మొదలు కానున్న నేపథ్యంలో మొదటి సెట్ ప్రశ్నపత్రాలు గురువారం చంద్రగిరి పోలీసు స్టేషన్‌కు చేరాయి. బాలుర కళాశాల ప్రిన్సిపల్ గుమ్మడి శ్రీప్రకాష్ పర్యవేక్షణలో వీటిని బాక్సుల్లో భద్రపరిచి, సీలు వేశారు. శుక్రవారం రెండవ సెట్ రానున్నట్లు అధికారులు తెలిపారు.

గ్రంథాలయం తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి

పాకాల: మండలంలోని పాకాల, దామలచెరువు శాఖా గ్రంథాలయాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురవారెడ్డి గురువారం తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాలతో పాటు రికార్డులను పరిశీలించారు. పాకాల శాఖా గ్రంథాలయాన్ని గ్రేడ్–2 గ్రంథాలయంగా అప్‌గ్రేడేషన్ చేయాలని, గ్రంథాలయానికి ప్రహరీగోడను మంజూరు చేయాలని స్థానిక గ్రంథాలయాలధికారి తాళ్ల రవీంద్రబాబు కోరారు. ఇన్‌చార్జ్ గ్రంథాలయాధికారి మురళీ బాబు, ఉపాధ్యాయుడు పత్తిపాటి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామకృష పరమహంస జయంతి

పాకాల: స్థానిక శ్రీ రామకృష్ణ మందిరంలో గురువారం రామకృష్ణ పరమహంస 191వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుపతి రామకృష్ణ ఆశ్రమ స్వామీజీ సత్వస్తానందాజీ మహారాజ్ మాట్లాడారు. అనంతరం సమితి నిర్వాహకులు రామకృష్ణ, శారదాదేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.

శ్రీనివాసరావుకు డాక్టరేట్

తిరుపతి సిటీ: ఎస్వీయూ పొలిటికల్ సైన్స్ విభాగం పరిశోధక విద్యార్థి కాకర్ల శ్రీనివాసరావుకు వర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆయన పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ బీవీ మురళీధర్ పర్యవేక్షణలో ఉపాధి ఆధారిత అభివృద్ధి వ్యూహం: భారతదేశంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కృషి మూల్యాంకనం–గుంటూరు జిల్లా దృష్టాంత అధ్యయనం' అనే అంశంపై పరిశోధనా పత్రాలు సమర్పించారు.

అమ్మవారి సేవలో తిరునల్వేలి పీఠాధిపతి

చంద్రగిరి: తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని తమిళనాడులోని తిరునల్వేలి పీఠాధిపతి శ్రీరంగం రామానుజ జీయర్ స్వామి తన శిష్యబృందంతో గురువారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఆయనకు ఆలయ సూపరింటెండెంట్ ప్రసాద్ స్వాగతం పలికారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కిన అనంతరం అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

సినీనటులు చరణ్‌రాజ్, శ్రియ, త్రిష, డ్రమ్స్ శివమణి

తిరుమల: తిరుమల శ్రీవారిని గురువారం తెలంగాణ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, సినీ నిర్మాత లోహిత్, డ్రమ్స్ శివమణి, సినీ నటులు చరణ్‌రాజ్, శ్రియ, త్రిష తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు.

అమ్మవారి సేవలో అపోలో చైర్మన్



చంద్రగిరి: అపోలో సంస్థల చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ముగిసిన అంతర్జాతీయ సదస్సు

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత వర్సిటీ అద్వైత వేదాంత విభాగం ఆధ్వర్యంలో గత పదిరోజులుగా శ్రీహర్షుని ''ఖండన ఖండఖాద్య'' గ్రంథంపై జరిగిన అంతర్జాతీయ శాస్త్ర అధ్యయన శిబిరం గురువారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా న్యూఢిల్లీకి కేంద్రీయ సంస్కృత వర్సిటీ వీసీ శ్రీనివాస వరకేది ఆన్‌లైన్‌లో మాట్లాడారు.

ఘనంగా నేషనల్ సైన్స్‌డే

తిరుపతి అర్బన్: జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకుని గురువారం భారతీయ విద్యా భవన్‌లో ప్రముఖ శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు వివిధ సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. భారతీయ విద్యాభవన్ సంచాలకులు సత్యనారాయణ రాజు, ప్రిన్సిపల్ పద్మజ, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్లీజ్

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లోకయ్య

తిరుపతి కల్చరల్: రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంబం లోకయ్య డిమాండ్ చేశారు. కేటీ రోడ్డులోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసినా ఇప్పటి వరకు నిధులు కేటాయించకపోవడం సరికాదన్నారు. బీసీ మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో మార్చి 7న తిరుపతిలో ధర్నా చేయనున్నట్టు చెప్పారు. అనంతరం జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శిగా రెహమాన్, సూళ్లూరుపేట నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా కన్మణి, కార్యదర్శిగా కుమార్‌రెడ్డి, అధ్యక్షుడుగా యువజరాజు, తిరుపతి నియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శిగా వసంత, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నాగేంద్ర, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా జ్యోతి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా షరీఫ్, రాజశేఖర్‌తో పాటు 20 మండలాలకు నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేసి ప్రకటించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మధు మార్గాచార్య, నేతలు డాక్టర్ మస్తానమ్మ, మధు, ఆనంద్, బీసీలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యాబోధనతో మెరుగైన ఫలితాలు

- ఎస్పీడబ్ల్యూ అధ్యాపకులకు టీటీడీ జేఈఓ శరత్ ఉద్బోధ

తరగతి గదులను పరిశీలిస్తున్న జేఈఓ

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా నాణ్యమైన విద్యాబోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని టీటీడీ జేఈవో డాక్టర్ ఏ.శరత్ అధ్యాపకులకు ఆదేశించారు. గురువారం ఆయన కళాశాలలో పర్యటించి తరగతి గదులను, వసతి గృహాలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. టీటీడీ విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ వహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థినులలో విద్యాసామర్థ్యాల ఆధారంగా వారిని గ్రూపులుగా విభజించి బోధన చేయాలన్నారు. పరీక్షల్లో ఫలితాలు తగ్గితే సంబంధిత అధ్యాపకులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ, అధ్యాపకులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

హౌసింగ్ స్కీం మంజూరు పత్రాల పంపిణీ

లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న కమిషనర్

తిరుపతి తుడా: తిరుపతిలో సొంత స్థలం కలిగి ఉండి 2025–26 సంవత్సరానికి గాను గత సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీమ్ కింద మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు గురువారం తమ కార్యాలయంలో నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ఇంటి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ, దరఖాస్తు చేసిన దాదాపు 130 మందికి ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, జిల్లా హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఈఈ శ్రీరాములు రెడ్డి, డీఈ రమణయ్య, హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, ఏఈ సంతోష్, లబ్ధిదారులు పాల్గొన్నారు

అంబటికి చెవిరెడ్డి పరామర్శ

తిరుపతి రూరల్: అక్రమ కేసుల్లో జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన మాజీ మంత్రి అంబటి రాంబాబును వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పరామర్శించారు. గురువారం అంబటి నివాసానికి చెవిరెడ్డి వెళ్లి కలిశారు.

చరణ్ తేజకు నివాళి

నివాళులు అర్పిస్తున్న చెవిరెడ్డి కుటుంబం

తిరుపతి రూరల్: మండలంలోని పుదిపట్ల అరుంధతివాడలో వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు చరణ్ తేజ భౌతికకాయానికి గురువారం చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్విమ్స్‌లో చికిత్స పొందుతూ తేజ మరణించడం విదితమే. తేజ కుటుంబానికి అండగా ఉంటామని, తేజ ఇద్దరు కుమారుల భవిష్యత్తు బాధ్యత తీసుకుంటానని మోహిత్‌రెడ్డి చెప్పారు. రూరల్, చంద్రగిరి మండలాల పలువురు నాయకులు, కార్యకర్తలు సైతం నివాళులు అర్పించారు.

చంద్రగిరిలో లక్ష్మీకాంతమ్మకు ..

చంద్రగిరి: వైఎస్సార్‌సీపీ సానుభూతిపరురాలు పార్లపల్లి లక్ష్మీకాంతమ్మ(71)కు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు అర్పించారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆమె బుధవారం రాత్రి మృతి చెందింది.

ఉద్యోగినుల హక్కులే లక్ష్యంగా పని చేస్తాం

టీటీడీ ఉద్యోగినుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్/తిరుపతి అన్నమయ్యసర్కిల్: టీటీడీ ఉద్యోగినుల హక్కుల సాధనే లక్ష్యంగా పని చేస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది. గురువారం వేమన విజ్ఞాన కేంద్రంలో టీటీడీ ఉద్యోగినుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సంఘం గౌరవాధ్యక్షులుగా కాటా గుణశేఖర్, అధ్యక్షురాలుగా వి.ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీలక్ష్మి, కోశాధికారిగా ఎం.కృష్ణవేణి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వై.ప్రతిభా భారతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.తిరుమలమ్మ, ఉపాధ్యక్షులుగా ఎం.భూదేవి, మనిషా, ఆర్.కుమారి, ఆర్‌జే.సుభాషిణి, టి.కమలమ్మ ఎన్.లావణ్య, పి.బిందు, బి.మాధవి, ఎస్.విజయలక్ష్మి, కె.సునీత, సహాయ కార్యదర్శులుగా కేజే.ప్రియ, షర్మిల, కె.ఉష, జి.హేమలత, కె.కళావతమ్మ ,ప్రియాంక, కృష్ణవేణి, బి.అమృత, బి.గౌరితో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు.

మఠం భూములను పరిరక్షించండి

- సీఎం, మంత్రులకు లేఖలు పోస్టు చేసిన సీపీఎం

మఠం భూములు కాపాడాలని ప్రజాప్రతినిధులకు లేఖలు పంపుతున్న సీపీఎం నేతలు

తిరుపతి కల్చరల్: హథీరాంజీ మఠం భూములను పరిరక్షించాలని కోరుతూ సీపీఎం నేతలు గురువారం సీఎం, డెప్యూటీ సీఎం, హోంమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రులకు పోస్టాఫీసులో లేఖలు పంపారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్.జయచంద్ర, పి.సాయిలక్ష్మి, మహేష్, రమేష్, ఏలుమలై, కుమార్‌రెడ్డి హథీరాంజీ మఠం ఆక్రమణలకు సంబంధించిన ఆధారాలను లేఖలకు జత చేసి పంపి మాట్లాడారు. తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ సర్వే నంబర్ 13లో 9 ఎకరాల భూమిని 32 మంది పేదలు కొనుగోలు చేశారని, అయితే రామసుబ్బారెడ్డి ఆ భూమి తనదంటూ పేదల ఇళ్లను కూల్చివేశారని, దీనిపై ఆందోళన చేసినా అధికారులు స్పందించలేదని నిరసించారు. ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

8న వన్నెకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం

వన్నెకుల క్షత్రియ సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: తనపల్లె క్రాస్‌లో తాజ్ హోటల్ వద్ద మార్చి 8న ఉదయం 10 గంటలకు వన్నెకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనానికి వన్నెకుల క్షత్రియులందరూ హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకురాలు తేజోవతి కోరారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. సమ్మేళనంతో పాటు వధూవరుల వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తామన్నారు. వివాహ పరిచయ వేదిక వేదికలో పాల్గొనదలచిన వారు మూడు ఫొటోలు, మూడు జాతకం జెరాక్స్ కాపీలు, తల్లిదండ్రులతో కలిసి హాజరు కావాలన్నారు. సమావేశంలో వన్నెకుల క్షత్రియ సమాజం ప్రతినిధులు పి.మునిరత్నంరెడ్డి, కొండ రామారావు, మద్దెరి కరుణాకర్‌రెడ్డి ,సూరా బాలాజీరెడ్డి, ఏకాంబర రామురెడ్డి, స్వామిరెడ్డి, రుద్ర కిషోర్, భారత్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 'బ్లూమింగ్ బడ్స్' విద్యార్థులు

రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైన బ్లూమింగ్ బడ్స్ విద్యార్థులు

చంద్రగిరి: స్థానిక బ్లూమింగ్ బడ్స్ స్కూల్ విద్యార్థులు అబాకస్ పోటీలలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీల గ్రేడ్–1 విభాగంలో తోషిణి, హర్షిత, చంద్రహాస్ రాజు, గ్రేడ్–2లో కార్తిక్, హాసిని, చాతుర్య రెడ్డి, గ్రేడ్–3 విభాగంలో కె.మోక్షిత్ రెడ్డి, ఎస్.చాతుర్య యాదవ్, టి.నిత్య వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. గ్రేడ్–4లో పి.రుషాంక్ రెడ్డి, వి. కుషల్, ఎస్. స్వీకృతి రెడ్డి ప్రతిభ చాటారు. గ్రేడ్–5లో పి.తనుశ్రీ,, భువనచంద్రా రెడ్డి, అల్తాజ్ తొలి మూడు స్థానాల్లో నిలిచారు. త్వరలో కడపలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలోనూ తమ విద్యార్థులు రాణించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు పాఠశాల చైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

డిజిటల్ విధానంలోనే ఇంటిపన్ను చెల్లించాలి

రామచంద్రాపురం: ఇంటి పన్నులను నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ లేదా ఫోన్‌పే ద్వారా మాత్రమే చెల్లించాలని జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి జీవీ.నారాయణరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన మండలంలోని సి.రామాపురం, నెన్నూరు గ్రామ పంచాయతీలను సందర్శించి అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు.

దోపిడీ కేసులో నిందితుల అరెస్ట్

తిరుపతి క్రైం :తిరుపతిలో కత్తితో బెదిరిస్తూ దోపిడీకి పాల్పడిన నలుగురిని ఈస్ట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు అరెస్ట్ చేశారు. ఆయన తెలిపిన వివరాలు...ఈ నెల 11న తెల్లవారుజామున టీఎంసీ సర్కిల్ సమీపంలో బాధితుడు వెళ్తుండగా, ఆగంతకులు కారులో వచ్చి కత్తితో బెదిరించి దోపిడీకి పాల్పడ్డారు. బాధితుడి నుంచి సెల్‌ఫోన్, నగదు లాక్కొని, ఫోన్ పే ద్వారా రూ.60 వేల వరకు ఆన్‌లైన్ లావాదేవీలు చేయించి ఉడాయించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ దృశ్యాలు, టెక్నాలజి ఆధారంగా దోషులను గుర్తించారు. లోకం హేమంత్ కుమార్ (27), పెద్ద యోగేష్ అలియాస్ నాని (21), నెల్లూరి ప్రకాష్ (21), దొడ్డు చరణ్ (21)లను అరెస్ట్ చేశారు. వారు దోపిడీకి ఉపయోగించిన కారు (ఏపీ39 యూఎస్ 9451)తోపాటు సెల్‌ఫోన్, నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

బాలికల అపహరణ కేసు ఛేదన

బాలికలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

తిరుమల: తిరుమలలో ఇద్దరు బాలికల అపహరణ కేసును పోలీసులు ఛేదించారు. నిందితురాలిని అరెస్ట్ చేశారు. వివరాలు... ఈ నెల 16న నాద నీరాజనం ప్రాంతంలో నవదుర్గ (5), అశ్విని(3) అదృశ్యమైనట్టు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సీసీ టీవీ ఫుటేజీలు, ప్రత్యక్ష సాక్షుల సమాచారం ఆధారంగా వివిధ కోణాల్లో దర్యాప్తు చేశాయి. అన్నమయ్య జిల్లా కలకడ మండలం గుండ్లూరుకు చెందిన శివమ్మ (42) బాలికలను అపహరించినట్లు తేలింది. ఆమె బాలికలను తిరుమల నుంచి తిరుపతి మీదుగా రైలులో తీసుకెళ్లి 17న కొవ్వూరు రైల్వే స్టేషన్ వద్ద ఉన్న సమయంలో రైల్వే పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. బాలికలను రాజమహేంద్రవరం బాలల సంరక్షణ హోమ్‌కు తరలించి, ఆ తర్వాత పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితురాలు బాలికలతో భిక్షాటన చేయించి డబ్బు సంపాదించేందుకు అపహరించినట్లు తేలింది. దర్యాప్తులో ప్రతిభ కనబరచిన తిరుమల–2టౌన్ సీఐ శ్రీరాముడు, 1టౌన్ ఎస్ఐలు రమేశ్‌బాబు, చలపతి, సీసీఎస్ ఎస్ఐ నరేష్ తదితరులను ఎస్పీ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చంద్రగిరి: కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనచోదకుడికి తీవ్ర గాయాలైన ఘటన బోడెంబాయి వద్ద చోటు చేసుకుంది. వివరాలు..గ్రామాల్లో తిరుగుతూ పాతసామాన్లు కొనుగోలు చేసే చంద్రగిరికి చెందిన మంజునాథ గురువారం తన ద్విచక్ర వాహనంపై చంద్రగిరి నుంచి పాకాలకు వెళ్తుండగా తిరుపతి నుంచి బెంగళూరుకు వెళుతున్న స్కోడా కారు వెనుక నుంచి అతడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో మంజునాథ తలకు తీవ్ర గాయమైంది. పోలీసులు క్షతగాత్రుడిని తిరుపతి రుయాకు తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టాటా ఏస్, ట్రాక్టర్‌ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

పాకాల: తిరుపతి మంగళం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తిరుపతి నుంచి పాకాలకు వస్తుండగా ఇరంగారిపల్లె వద్ద ఆగి ఉన్న టాటా ఏస్, ట్రాక్టర్‌ని ఢీకొంది. ఈ సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ఘటనలో టాటా ఏస్ ముందు భాగం దెబ్బతింది. ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ పాక్షికంగా దెబ్బన్నాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తరుణ్ తెలిపారు.

వీడ్కోలు అంటే విడిపోవడం కాదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ బాబ్జి

పాకాల: వీడ్కోలు సమావేశం అంటే విడిపోవడం కాదని..కొత్త ప్రయాణానికి నాంది అని ఎంఈఓ బాబ్జి అన్నారు. గురువారం మొగరాల జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం సుమలత అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అతిథులుగా ఎంఈఓ బాబ్జి, ఎంఈఓ–2 లింగయ్య హాజరై మాట్లాడారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నారు. టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెండర్ ప్రకటన
యస్.వి. గవర్నమెంట్ పాలిటెక్నిక్, కే.టి.రోడ్, తిరుపతి, నందు "క్యాంటీన్ మరియు "స్టేషనరీ & స్నాక్స్ షాప్" ల నిర్వహణ కొరకు టెండర్ లను ఆహ్వానిస్తున్నాము. టెండర్ దరఖాస్తు మరియు ఇతర వివరాల కొరకు తేది 26.02.2026 లోపు కళాశాల పరిపాలనా అధికారి శ్రీ విశ్వనాథ గుప్త గారిని సంప్రదించగలరు.
Cell: 9849113258

మన్యం విద్యాసంస్థలపై విచారణ చేయాలి

తిరుపతి సిటీ: తిరుపతి జిల్లాలో మన్యం గ్రూప్ పేరుతో నడుస్తున్న పలు కళాశాలలపై తక్షణం సమగ్ర విచారణ చేయాలని విద్యార్థి సంఘాలు గురువారం ఎస్వీయూ వీసీ టాటా నర్సింగ్‌రావు ఫిర్యాదు చేశాయి. అనంతరం విద్యార్థి సంఘ నేతలు మాట్లాడుతూ, మన్యం విద్యాసంస్థల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా నర్సింగ్, బీపీటీ, బీఈడీ, ఎంఈడీ కళాశాలలు నడుస్తున్నాయని తెలిపారు. కళాశాలల్లో మౌలిక వసతుల లేవని, అర్హత గల ఫ్యాకల్టీ లేకపోవడం, అధిక ఫీజుల వసూళ్ల, విద్యార్థులపై వేధింపులతో నరకం చూపుతున్నారని, కళాశాల సైతం ఫేక్ డాక్యుమెంట్లతో గుర్తింపు పొందినట్లు వీసీకి నివేదించామన్నారు. దీనిపై సోమవారం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి అన్ని వివరాలు పరిశీలించి, చర్యలు తీసుకుంటామని వీసీ హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు భాస్కర్ యాదవ్, తిరుమలేష్, గండికోట సుబ్రమణ్యం, నాగేంద్రబాబు, పాలిత్య శంకర్‌నాయక్, విజయ్ ఉత్తరాది, శివబాలాజి పాల్గొన్నారు

మారుతి సుజుకి వితార ఎలక్ట్రిక్ కారు లాంచింగ్

తిరుపతి తుడా: స్థానిక రేణిగుంట రోడ్డులోని భార్గవి నెక్సా షోరూమ్‌లో గురువారం మారుతీ సుజుకి వితార ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారును మార్కెట్‌లోకి లాంఛనంగా విడుదల చేశారు. యూబీఐ బ్యాంక్ జోనల్ హెడ్ పత్రి శ్రీనివాస్ కుమార్, భార్గవి నెక్సా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొండా ఈశ్వర్‌రెడ్డి, షోరూమ్ మేనేజర్ ఎస్ రెడ్డెప్ప ఈ కారును ప్రారంభించారు. నూతన టెక్నాలజీతో సరికొత్త ఎలక్ట్రిక్ కారును సరసమైన ధరలకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని నిర్వాహకులు తెలిపారు.

నాదోపాసన పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఎండీ శివశంకర్

తిరుపతి రూరల్: శ్రీ వాగ్దేవి కళా సమితి ఆధ్వర్యంలో ఈనెల 2న ఒంటిమిట్టలో నిర్వహించనున్న 'నాదోపాసన' కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి తన చాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. శ్రీ వాగ్దేవి కళాసమితి ప్రతినిధులు, ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు రమణాదేవి, రామచంద్రరావు, మురళీకుమార్, కంపెనీ సెక్రటరీ ప్రకాష్, ఎస్ఈ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

గురువులతోనే ఉన్నత లక్ష్యం



విద్యార్థుల నృత్య ప్రదర్శన

తిరుపతి సిటీ: విదార్థులు గురువుల మార్గదర్శకత్వంతో నడిస్తే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ఆర్ఐఓ జి.రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల 54వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా ఆర్ఐఓతోపాటు ప్రత్యేక అతిథిగా ప్రముఖ కవి ఆముదాల మురళి మాట్లాడారు. విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ ప్రకాష్‌బాబు, విశ్రాంత ప్రిన్సిపాల్ కుమారస్వామిరాజు, అధ్యాపకులు ప్రియవర్ధన్ బాబు, డాక్టర్ సీఎల్ చెన్నారెడ్డి, డాక్టర్ మధు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వాసుదేవులు నాయుడు, ప్రసన్నలక్ష్మి, మహేశ్వరయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొనన్నారు.

ఉద్యానవన పంటలు సాగు చేయండి

భాకరాపేట: ఉద్యానవన పంటల సాగుపై రైతులు మొగ్గు చూపాలని జిల్లా ఉద్యాన అధికారి శ్రీ బి. దశరథరామిరెడ్డి కోరారు. ఉద్యానవన పంటల సాగు విస్తరణపై గురువారం చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళెం రైతు సేవా కేంద్రాల వ్యవసాయ–ఉద్యాన సహాయకులు, ఎంపీఈఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు. కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానవన పంటలు, తీగజాతి కూరగాయలు, వివిధ పథకాలను ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి ఎన్.ఆసియా పాల్గొన్నారు.

మృతదేహం గుర్తింపు

చంద్రగిరి: నూకలగుంట కాలువలో ఈ నెల 16వ తేదీన అనుమానాస్పదంగా నీటికుంటలో లభ్యమైన మృతదేహం ఆచూకీని పోలీసులు గుర్తించారు. మృతుడు అసోంకు చెందిన నయన్‌మోని బోరగా విచారణలో తేల్చారు. ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డి గురువారం మరోసారి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి వివరాల కోసం నూకలగుంట కాలువలో కూలీల ద్వారా అన్వేషించారు. మృతుడికి సంబంధించి ఆధార్ కార్డు, ఎన్నికల గుర్తింపు కార్డులు లభ్యమయ్యాయి. అసోంకు చెందిన నయన్‌మోని బోర(46)గా పోలీసులు గుర్తించారు. రెండు వారాల క్రితం బెంగళూరుకు వెళుతున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిపి వచ్చినట్లుగా పోలీసులు విచారణలో తేలింది. అయితే చంద్రగిరికి ఎందుకు వచ్చాడు..కాలువలో మృతి చెందడంపై పోలీసులు అనుమానిస్తున్నారు.

చెక్ బౌన్స్ కేసులో మహిళకు జైలు

తిరుపతి లీగల్: చెక్ బౌన్స్ కేసులో తిరువళ్లూరు జిల్లా కృష్ణమరాజు కుప్పం ప్రాంతానికి చెందిన కే.గీతకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు జూనియర్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు గురువారం తీర్పు చెప్పారు. ఫిర్యాది తరపు న్యాయవాది ఎంఎస్ మణి కథనం మేరకు.. తిరుపతిలోని శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్‌లో గీత రూ.2,01,202 అడ్వాన్స్‌గా అప్పు తీసుకుని ట్రాన్స్‌పోర్ట్ వాహనాన్ని కొన్నారు. రూ.2,70,335 మొత్తాన్ని 2012 మార్చి 5వ తేదీ నుంచి 2014 ఫిబ్రవరి 5వ తేదీ లోపు చెల్లించడానికి ఫైనాన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని అగ్రిమెంట్ రాసుకున్నారు. వాయిదా పద్ధతిలో ఆమె వివిధ తేదీల్లో రూ.52,545 చెల్లించారు. రూ.2,01,202 సొమ్ము చెల్లించడానికి బదులు ఆమె ఫైనాన్స్ కంపెనీకి ఓ చెక్కును ఇచ్చారు. ఆ చెక్కు బౌన్స్ అయ్యింది. దీంతో ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ కోర్టులో ఆమెపై చెక్కు బౌన్స్ కేసు దాఖలు చేశాడు. ఆమెపై నేరం రుజువు కావడంతో గీతకు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

రామచంద్రాపురం: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకుని గురువారం స్థానిక యువత కాషాయ జెండాలు పట్టుకుని జై శివాజీ అని నినాదాలు చేస్తూ దాదాపు 200 బైక్‌లతో అనుపల్లెలో ర్యాలీ నిర్వహించారు.

తిరుపతి గాంధీరోడ్: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను తిరుపతి–తిరుమల బైపాస్ రోడ్ పిల్లర్ నంబర్ 42 వద్ద బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నాయకులు లోకా ప్రభాకర్ నాయుడు, ఎస్ మస్తాన్, మల్లారపు రవిప్రసాద్, పాటూరు మనోజ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, కృష్ణయ్య, రామ్ కుమార్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్
Real Estate
FLAT FOR SALE
తిరుపతి నడిబొడ్డున గేస్ట్‌లైన్ హోటల్‌కెదురు కొని – మాస్టర్‌ప్లాన్ 80 Feet రోడ్డు ప్రక్కన AB AAVAS Phoenix Tower Smart Homes లో 2BHK, 3BHK Flats సేల్స్‌కు కలవు. Rera Approved Project. ✆ 95055 02346.
TOLET
Tirupathi Postal Colony 3BHK New Construction on East Facing 1st Floor, NRR Enclave , Near PR Adepty Residency for Rent. 94408 47355.
Wanted
ALS FAMILY SALON & BEAUTY STUDIO, K.T.Road, Tirupati నందు పనిచేయుటకు ఆఫీస్ బాయ్ & డ్రైవర్ (Male), హౌస్ కీపర్ (Female). Hair Stylist, Beautician కావలెను. Contact Cell: 73978 67759, 95534 12334.
తిరుపతి అర్బన్, రూరల్ హోటల్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్–10, జీతం: 11K, హౌస్ కీపింగ్–15, జీ:10K, డ్రైవర్స్–4, A:25-45, 9 Hrs, రూం, భోజనం ఫ్రీ. 9908281928.
మార్కెటింగ్ Reps/Officers (తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు)కావలెను.Qly : MBA / B.Com /B.Sc.గ్రాడ్స్ అలో డ్రైవర్–1 అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండవలెను. ✆ : 97034 02722.
ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పెద్ద తిరుపతి సిటీలో పని చేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Qual: 10th ఆపైన, జీతం: 16000/-, 4 వీక్లీ ఆఫ్ కలవు, PF & ESI సౌకర్యం. ✆ 94402 29592, 92464 00592
కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట వారు RMP & డాక్టర్స్ కావలెను. జీ. 15వేలు-40 వేలు, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. 8317512135
నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970
గమనిక
సాక్షి

గురువారం ఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు వేదికపై దేశాధినేతలు, ప్రముఖులతో ప్రధాని మోదీ

ఏఐకి మానవ్ విజన్!

విలువలతో కూడిన వాడకమే కీలకం

- నియంత్రణ మన చేతుల్లోనే ఉండాలి
- ఏఐ వాడకంలో కీలక కూడలిలో నిలిచాం
- సరైన దిశగా వెళ్లినప్పుడే ప్రపంచ ప్రగతి
- ఏఐ విప్లవానికి సారథ్య స్థానంలో భారత్
- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోదీ
- హాజరైన దేశాధినేతలు, ప్రముఖులు
- అంతర్జాతీయ టెక్ దిగ్గజాల సీఈఓలు

న్యూఢిల్లీ: ''మానవాళి చరిత్రలో అతి గొప్ప పరివర్తనశీల అధ్యాయానికి ఏఐ నాంది పలికింది. అందులో భారత్ కేవలం ఒక భాగస్వామిగా మిగిలిపోలేదు. ఏఐ విప్లవానికి సారథ్యం వహించి దాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతోంది''అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కృత్రిమ మేధ వినియోగంలో మానవాళి ఇప్పుడు కీలక కూడలి వద్ద నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ''ఏఐ ప్రస్థానాన్ని నేడు మనం ఏ దిశగా తీసుకెళ్తామన్నదే మన రేపటిని, అంటే మానవాళి భవితవ్యాన్ని నిర్దేశిస్తుంది. కృత్రిమ మేధ (ఏఐ) వెల్లువలో అంతిమంగా మనిషి కేవలం మెషీన్ల రక్షకుడిగా మిగిలిపోయే పరిస్థితి తలెత్తరాదు. జీపీఎస్ వంటి నావిగేషన్ టూల్స్ మనం ఏయే దారుల్లో వెళ్లొచ్చో సూచిస్తాయి. కానీ ఏ దారిని ఎంచుకోవాలన్న నిర్ణయం మాత్రం మనమే తీసుకుంటాం. అలాగే ఏఐ వాడకానికి ఆకాశమే హద్దు కావాలి. కానీ దాని నియంత్రణ మాత్రం నిత్యం మన చేతుల్లోనే ఉండాలి. అది జరగాలంటే ఏఐ వాడకాన్ని ప్రజాస్వామీకరించాలి. మనిషే ప్రధాన కేంద్రంగా దాని వినియోగం ఉండేలా సమగ్ర విధానాలు రూపొందించుకోవాలి''అని పిలుపునిచ్చారు. గురువారం ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సును మోదీ లాంఛనంగా ప్రారంభించారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిస్ ఇనాషియో లులా డసిల్వాతో పాటు పలువురు దేశాధినేతలు, పలు దిగ్గజ ఏఐ కంపెనీల సీఈఓలు తదితరులు సదస్సులో పాల్గొన్నారు. వారందరికీ స్వాగతం పలుకుతూ ప్రధాని ప్రారంభోపన్యాసం చేశారు. ఏఐ అపారమైన శక్తి సామర్థ్యాలతో కూడిన పెన్నిధిగా ఆయన అభివర్ణించారు. ''ఏఐ వాడకం ఊహించని దిశగా సాగి కుండా దారి మళ్లితే లక్ష్యసాధనకు బదులు వినాశనానికే దారితీస్తుంది. సహజంగా వాడినప్పుడు మాత్రమే మానవాళి ఎదుర్కొంటున్న పెను సమస్యలకు పరిష్కారాలు చూపి ప్రగతికి బాటలు పరుస్తుంది. అలా జరగాలంటే టెక్నాలజీ మనపై పెత్తనం చేయకూడదు. మనమే టెక్నాలజీని నియంత్రించాలి. అందుకోసం అన్ని రంగాల్లోనూ నానాటికీ కీలకంగా మారుతున్న అత్యాధునిక ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన రీతిలో వాడుకునేందుకు ప్రపంచ దేశాలన్నీ సమగ్ర విధానాలను రూపొందించుకోవడం చాలా ముఖ్యం''అని సూచించారు. ఇందుకోసం 'మానవ్'విజన్‌ను ఆవిష్కరిస్తున్నట్టు ప్రధాని ప్రకటించారు. అంటే 'నైతిక వ్యవస్థలు (మోరల్, ఎథికల్ సిస్టమ్స్-ఎం), జవాబుదారీతనంతో కూడిన పాలన (అకౌంటబుల్ గవర్నెన్స్-ఏ), దేశాల సార్వభౌమత్వం (నేషనల్ సావర్నిటీ-ఎన్), అందుబాటులో, సమ్మిళిత (యాక్సెసిబుల్, ఇంక్లూజివ్-ఏ), ఆమోదయోగ్య, చట్టబద్ధ (వాలిడ్ అండ్ లెజిటిమేట్-వి)'అని వివరించారు. ఈ విలువలు ఏఐ సమగ్ర వాడకానికి దేశాలన్నింటికీ దారి చూపుతాయని ఆశాభావం వెలిబుచ్చారు. సార్వత్రిక సంక్షేమం, అందరికీ ఆనందమే ఏఐ వినియోగం విషయంలో భారత్ నిర్దేశించుకున్న ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్నారు. కనుకే దాన్ని సదస్సు ఇతివృత్తంగా ఎంపిక చేసినట్టు వివరించారు. ''ఏఐ అన్నివిధాలుగా అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. అప్పుడు మాత్రమే అది సర్వ మానవాళికీ మేలు చేస్తుంది. ఇది నా నిశ్చితాభిప్రాయం'' అని స్పష్టం చేశారు.

భారత్ సిద్ధం

ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకునేందుకు భారత్ ఏ మాత్రమూ వెనకాడటం లేదని మోదీ చెప్పారు. పైగా ఈ టెక్నాలజీని ఒక గొప్ప సంపదగా, బంగారు భవిష్యత్తుకు నమూనాగా పరిగణిస్తోందని దేశాధినేతలతో పాటు సభికులందరి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఏఐ రంగంలో సూపర్ పవర్‌గా నిలిచేందుకు అవసరమైన నైపుణ్యం, వనరులు, విధాన స్పష్టత తదితరాలన్నీ భారత్ సొంతమని పేర్కొన్నారు. ''ప్రస్తుత సదస్సులోనే మూడు భారత కంపెనీలు తమ సరికొత్త ఏఐ మోడళ్లను, యాప్‌లను ఆవిష్కరించాయి. భారత యువతలో దాగున్న ప్రతిభకు ఇదే నిదర్శనం''అని వివరించారు. ''ఏఐ మన వ్యవస్థలన్నింటినీ మరింత తెలివైనవిగా, సమర్థంగా, ప్రభావవంతంగా మారుస్తుంది. యువత, వృత్తి నిపుణులు మరింత సృజనాత్మక బాధ్యతలు చేపట్టేందుకు అపారమైన అవకాశాలను అందుబాటులోకి తెస్తుంది. ఇన్నోవేషన్లు, పారిశ్రామికతకు, కొత్త పరిశ్రమల స్థాపనకు ఒక గొప్ప అవకాశంగా ఏఐ నిలుస్తోంది. ఏఐ టూల్స్‌ను అతి గోప్యంగా అభివృద్ధి చేయాలని కొన్ని దేశాలు భావిస్తున్నాయి. కానీ భారత్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నం. ఏఐ సాంకేతికతను అందరితోనూ పూర్తిస్థాయిలో పంచుకోవాలన్నది మా విధానం. అప్పుడే కోట్లాది మంది యువతీ యువకులు మరింతగా ఎదుగుతారు. తద్వారా సార్వత్రిక ప్రగతి, ప్రపంచ శ్రేయస్సు సాధ్యమన్నది మా విశ్వాసం''అని మోదీ వివరించారు. ''మన భావి తరాలకు ఎటువంటి ఏఐ నమూనాను అందిస్తున్నామన్నది చాలా ముఖ్యం. అది సాధికారత, సమ్మిళిత భావనతో కూడుకుని ఉండేలా చూసుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరిపైనా ఉంది''అంటూ పిలుపునిచ్చారు. స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పర్మెలిన్, శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిసనాయకే, భూటాన్ ప్రధాని షెరింగ్ గోబ్గే, మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రాంగులామ్, క్రొయేషియా ప్రధాని ఆంద్రెజ్ ప్లెంకోవిక్, సెర్బియా అధ్యక్షుడు అలెక్జాండర్ వుకిక్, సీషెల్స్ ప్రధాని సెబాస్టియన్ పిళ్లై, ఎస్టోనియా అధ్యక్షుడు అలర్ కరిస్, ఫిన్లండ్ ప్రధాని పెటెరీ ఓర్పో తదితర దేశాధినేతలు ఏఐ సదస్సులో పాల్గొన్నారు.

ఏఐ.. మేలిమలుపు

''మానవ చరిత్రలో పలు కీలక మైలురాళ్లున్నాయి. శతాబ్దాల పాటు అవి మన చరిత్రను తీర్చిదిద్దాయి. మన నాగరికతను, అభివృద్ధి వేగాన్ని నిర్దేశించాయి. ఏఐ కూడా అలాంటి కీలక మార్పే''అని మోదీ అన్నారు. ''ప్రపంచ జనాభాలో ఆరో వంతుకు భారత్ ప్రాతినిధ్యం వహిస్తోంది. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో యువత ఇక్కడే ఉంది. టెక్నాలజీపరంగా అతి పెద్ద టాలెంట్ పూల్‌కు భారత్ నిలయం. కనుక ఏఐ ఇంపాక్ట్ సదస్సు భారత్‌లో జరుగుతుండటం చాలా సముచితంగా ఉంది''అని మోదీ అన్నారు.

సైగల భాషలో ప్రత్యక్ష తర్జుమా!

న్యూఢిల్లీ: ఏఐ ఇండియా ఇంపాక్ట్ సదస్సులో ఆసక్తికరమైన దృశ్యం అందరినీ ఆకర్షించింది. గురువారం సదస్సును ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం ఏఐ ఆధారిత సైన్ లాంగ్వేజ్ ఇంటర్‌ప్రెటేషన్ పరిజ్ఞానం సాయంతో 11 భాషల్లో ప్రత్యక్ష ప్రసారమైంది. అంతేగాక ప్రసంగాన్ని సైగల భాషలోకి కూడా అనువదించి వేదికపై ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డుపై ప్రదర్శించడం విశేషం.

ఏఐ విండోస్

ఒకట్రెండేళ్లలో 'ఏఎస్ఐ': ఆల్ట్‌మన్

''కృత్రిమ మేధ ఫలాలు అందరికీ అందాలంటే దాన్ని పూర్తిగా ప్రజాస్వామీకరించడమే ఏకైక మార్గం. అదే సముచితం కూడా''అని దిగ్గజ ఏఐ కంపెనీ ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ కుండబద్దలు కొట్టారు. గురువారం ఏఐ సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సర్వత్రా చర్చనీయంగా మారిన ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటలిజెన్స్ (ఏఎస్ఐ) తాలూకు తొలి వెర్షన్లు అందుబాటులోకి రావడానికి మరో ఒకట్రెండేళ్లు పట్టవచ్చని అభిప్రాయపడ్డారు. అన్ని విషయాల్లోనూ మానవ మేధను మించిపోయే ఏఎస్ఐని కృత్రిమ మేధ ప్రస్థానంలో కీలకమైన తదుపరి అడుగుగా భావిస్తున్నారు. ''ఏఎస్ఐ ఆగమనానికి ఓపెన్‌ఏఐ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంది. ప్రజాస్వామిక ఏఐ అన్నది ఈ విషయంలో మేం విశ్వసించే మౌలిక సూత్రాల్లో మొట్టమొదటిది. మానవాళి సమగ్ర ప్రగతికి అదే అత్యుత్తమ మార్గం''అని స్పష్టం చేశారు. 2028 చివరికల్లా ప్రపంచ మేధోసామర్థ్యమంతా దాదాపుగా డేటా సెంటర్లలోనే నిక్షిప్తమై ఉంటుందని ఆల్ట్‌మన్ అంచనా వేశారు. ఏఐ సాంకేతికత ముమ్ముందు సాఫ్ట్‌వేర్ పరిశ్రమ తీరుతెన్నులనే సమూలంగా మార్చేయనుందని జోస్యం చెప్పారు.

మా పెట్టుబడుల గమ్యస్థానం భారతే: మైక్రోసాఫ్ట్

మైక్రోసాఫ్ట్‌కు అతి పెద్ద ఏఐ పెట్టుబడుల గమ్యస్థానాల్లో భారత్‌ది అగ్ర స్థానమని సంస్థ వైస్ చైర్మన్, ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ వెల్లడించారు. ఏఐ వినియోగంలో గ్లోబల్ సౌత్ దేశాలు భారత్‌ను చూసి నేర్చుకోవాలన్నారు. ''ఈ విషయంలో గ్లోబల్ సౌత్ చేయాల్సింది ఎంతో ఉంది. డేటా సెంటర్లతో పాటు కనెక్టివిటీ, విద్యుత్... ఇలా మొత్తంగా మౌలిక సదుపాయాలన్నీ ఎంతగానో మెరుగవ్వాలి. ఇందుకు భారీ పెట్టుబడులు కావాలి. ప్రభుత్వాలతో పాటు ప్రైవేటు రంగమూ ముందుకొస్తేనే ఇది సాధ్యం. గ్లోబల్ సౌత్‌లో ఏఐ విస్తరణకు వచ్చే పదేళ్లలో ఏకంగా 50 బిలియన్ డాలర్లు వెచ్చించనున్నట్టు మైక్రోసాఫ్ట్ ప్రకటించడానికి కారణం కూడా అదే''అని వెల్లడించారు. తమ పెట్టుబడి ప్రణాళికల్లో భారత్ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. టెక్నాలజీ అంతరాలను పూడ్చేందుకు పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు ముఖ్యమే అయినా మానవ నైపుణ్యాలే అత్యంత కీలకమని స్మిత్ చెప్పారు.

ఏఐ దుర్వినియోగ కట్టడిలో భారత్‌దే కీలకపాత్ర: దరియో

ఏఐ వాడకం ఎన్నో సవాళ్లను తెరపైకి తెస్తోందని ఆంత్రోపిక్ సీఈఓ దరియో అమొదెయ్ అభిప్రాయపడ్డారు. ఏఐ మోడళ్ల స్వతంత్ర ప్రవర్తన మరిన్ని సమస్యలకు దారితీస్తోందన్నారు. ''వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా ఏఐ దుర్వినియోగం పెరిగిపోతోంది. ముమ్ముందు ఇది పెద్ద సమస్యగా మారనుంది''అంటూ ఆందోళన వెలిబుచ్చారు. దాన్ని కట్టడి చేయడంలో భారత్ కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. చారిత్రకంగా గ్లోబల్ సౌత్ దేశాలకు భారత్ అన్ని విషయాల్లోనూ ఉన్నత ప్రమాణాలు నిర్దేశించిందని ఆయన గుర్తు చేశారు. టెక్నాలజీ ఫలాలు ఆయా దేశాలకు అందడంలో కూడా కీలక పాత్ర పోషిస్తూ వచ్చిందన్నారు. ''తొలి ఏఐ సదస్సు 2023లో జరిగింది. ఈ మూడు నాలుగేళ్లలోనే ఏఐ రంగం అనూహ్య ప్రగతి సాధించింది. వాణిజ్యపరంగానే గాక సామాజికంగా కూడా ఏఐ వాడకాన్ని దేశాలన్నీ పూర్తిస్థాయిలో అందిపుచ్చుకుంటున్నాయి. ఈ క్రమంలో పలు నైతిక సమస్యలు, సందేహాలు తెరపైకి వస్తున్నాయి. వాటికి తక్షణం సమాధానాలు కనిపెట్టాల్సిన అవసరముంది. ఎందుకంటే ఏఐ సాంకేతికత పలు విషయాల్లో మానవ మేధను అధిగమించే రోజు ఎంతో దూరంలో లేదనిపిస్తోంది. ఏఐ మోడళ్లు సూపర్ హ్యూమన్ సామర్థ్యాలతో పనులు చక్కబెట్టనున్నాయి. దేశాల మేధో సామర్థ్యమంతా ఇకపై డేటా సెంటర్లలో నిక్షిప్తం కానుంది. కనీవినీ ఎరగని ఈ పరిణామాలు మానవాళికి అవకాశాలతో పాటు మరెన్నో సవాళ్లను కూడా తేనున్నాయి. ఏఐతో అందివచ్చే అవకాశాల వల్ల కోట్లాది మంది పేదరికం నుంచి బయటపడతారు. దీర్ఘకాలంగా చికిత్స లేని రోగాలకు పరిష్కారం దొరుకుతుంది. అదే సమయంలో ఏఐ వ్యవస్థల స్వతంత్ర పనితీరు విపరిణామాలకు దారి తీయవచ్చు. వ్యక్తులు, వ్యవస్థలు, కొన్నిసార్లు ప్రభుత్వాలు కూడా వాటిని దుర్వినియోగం చేయవచ్చు''అని అమొదెయ్ హెచ్చరించారు.

గ్లోబల్ లీడర్‌గా భారత్: రషీద్ ప్రేమ్‌జీ

ఏఐ వినియోగంలో గ్లోబల్ లీడర్‌గా ఎదిగే సువర్ణావకాశం భారత్ ముందు ఉందని విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రషీద్ ప్రేమ్‌జీ అన్నారు. ఈ విషయమై వచ్చే కొన్నేళ్లలో భారత్ తీసుకోబోయే విధానపరమైన నిర్ణయాలు కీలకమని అభిప్రాయపడ్డారు. దానిపైనే దేశ ఆర్థిక ప్రగతి, 140 కోట్ల ప్రజల సమస్యలకు మెరుగైన పరిష్కారాలు ఆధారపడతాయన్నారు. ''ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఏఐ టాలెంట్ పూల్ భారత్ సొంతం. ఇది తిరుగులేని సానుకూలత. కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా ఏఐకి, టాలెంట్‌కు మన దేశం గమ్యస్థానంగా మారుతోంది. నేడు దేశవ్యాప్తంగా ఏకంగా 6.5 లక్షల మంది నిపుణులు ఏఐ, సంబంధిత రంగాల్లో నిత్యం కృషి చేస్తున్నారు. మరో ఏడాదిలో వారి సంఖ్య రెట్టింపు కానుంది. యూపీఏ పేమెంట్ల విధానం భారత్‌లో ఎంతగా సక్సెస్ అయిందో ప్రపంచమంతా చూస్తోంది. డీప్‌టెక్, ఏఐ స్పేస్‌లో 4,000 పై చిలుకు స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయి. దేశ ప్రజల్లో ప్రతి ఒక్కరూ ఏఐ పటిమను పెంచుకోగలిగితే అద్భుతాలు సాధ్యపడతాయి''అని ప్రేమ్‌జీ చెప్పారు.

ఏఐ ఎడ్యుకేషన్‌లో భారత్ భేష్: యాక్సెంచర్

విద్యా వ్యవస్థలో ఏఐని అంతర్భాగంగా తీర్చిదిద్దడంలో భారత్ చేస్తున్న కృషి అద్భుతమని యాక్సెంచర్ సీఈఓ జూలీ స్వీట్ అన్నారు. ''ప్రాథమిక విద్యలోనే ఏఐని భాగంగా చేయడం నిజంగా అభినందనీయం. దీన్ని అన్ని దేశాలూ అందిపుచ్చుకోవాల్సిన అవసరముంది''అని ఆమె అభిప్రాయపడ్డారు. ఏఐ వర్క్‌ఫోర్స్ విషయంలో కూడా భారత్ అగ్ర స్థానంలో ఉందని గుర్తు చేశారు. ''అభ్యసన నిరంతర ప్రక్రియ అన్నది ఏఐ రాకతో మరింత వాస్తవంగా మారింది. సంస్థలైనా, దేశాలైనా కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకుంటేనే ప్రగతి పథంలో ముందుకు వెళ్తాయి''అని స్పష్టం చేశారు.

భారత ఏఐ మోడల్స్ ప్రపంచానికి ఆదర్శం: ఫిలిప్స్

వైద్య రంగంలో భారత్ తయారు చేస్తున్న ఏఐ మోడళ్లు ప్రపంచానికి ఆదర్శమని రాయల్ ఫిలిప్స్ సీఈఓ రాయ్ జాకబ్స్ అన్నారు. ఈ రంగంలో గ్లోబల్ మోడల్స్‌లో సంస్కరణలకు దారి చూపగల సత్తా వాటి సొంతమని అభిప్రాయపడ్డారు. ''ఏఐ సాంకేతికత అత్యంత ప్రభావం చూపగల రంగాల్లో ఆరోగ్యం కీలకమైనది. ఈ రంగంలో ఏఐ వాడకంలో భారత్ చాలా ముందుంది. దీనికి ప్రభుత్వం అందిస్తున్న చేయూతకు ఆయుష్మాన్ భారత్, డిజిటల్ మిషన్ వంటివి నిదర్శనం. ఆరోగ్య రంగంలో భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ ఇంజన్‌గా ఫిలిప్స్ పరిగణిస్తోంది''అని చెప్పారు.

దూకుడైన వ్యూహాలే మార్గం: మెటా

ఏఐ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో ఒడిసిపట్టాలంటే సరైన విధానాలు, భారీ పెట్టుబడులతో పాటు దూకుడైన వ్యూహాలు కూడా చాలా కీలకమని టెక్నాలజీ దిగ్గజం మెటా చీఫ్ ఏఐ ఆఫీసర్ ఆలెగ్జాండర్ వాంగ్ అన్నారు. దేశాలన్నీ దీనిపై తక్షణం దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. ''ఏఐ టూల్స్ అన్ని అవసరాలనూ తీర్చేందుకు అనువుగా రూపొందాలి. అంతే తప్ప అన్నింటికీ ఒకే టెక్నాలజీ వాడుకోవాల్సిన పరిస్థితి ఉండకూడదు. ప్రాంతం, భాష, సంస్కృతి వంటివాటితో నిమిత్తం లేకుండా ప్రజలంతా ఏఐ టెక్నాలజీని సులువుగా వాడుకోగలగాలి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగం ఒక్కతాటిపైకి వస్తేనే అది సాధ్యం''అన్నారు. ఇందుకోసం 'పర్సనల్ సూపర్ ఇంటలిజెన్స్'దిశగా మెటా కృషి చేస్తోందని గుర్తు చేశారు. మనుషుల బిజీ జీవితాలను చక్కగా ప్లాన్ చేయడం తదితరాలకు ఇది దోహదపడుతుందని చెప్పారు.

ఇన్నొవేషన్‌కు భారత్ సారథ్యం: ష్నీడర్

''దేశాల ప్రగతి ప్రస్థానంలో కృత్రిమ మేధతో పాటు ఇంధన మేధ (ఎనర్జీ ఇంటలిజెన్స్–ఇంధన మేధ) పాత్ర కూడా నానాటికీ కీలకంగా మారుతోంది. ఆ రెండు రంగాలూ పరస్పరం అవిభాజ్యంగా రూపొందుతున్నాయ. అలాంటి ఈ కీలక రంగాల్లో గ్లోబల్ ఇన్నొవేషన్‌కు సారథ్యం వహించే సువర్ణావకాశం భారత్ ముందుంది''అని ష్నీడర్ ఎలక్ట్రిక్ సీఈఓ ఒలివియర్ బ్లుమ్ అభిప్రాయపడ్డారు. ఆ రంగాలకు ప్రభుత్వ, పరిశ్రమపరంగా లభిస్తున్న బలమైన మద్దతే ఇందుకు కారణమని చెప్పారు. ఏ రంగంలోనైనా భారత్‌లో నిలదొక్కుకోగలిగిన సంస్థ ప్రపంచంలో మరెక్కడైనా రాణించవచ్చని చెప్పారు. ''వ్యయ నియంత్రణ, ఇన్నొవేషన్, తిరుగులేని నైపుణ్యం, అపార మానవ వనరులతో ఏఐ విప్లవానికి భారత్ సారథిగా మారుతోంది. ఇంధనం, ఆటోమేషన్, డిజిటల్ టెక్నాలజీ తదితరాల్లో తిరుగులేని సామర్థ్యాలు ఆ దేశానికి ఎంతగానో కలిసొస్తున్నాయి''అని చెప్పారు.

వికటించే రిస్కుతో జాగ్రత్త: నీలేకని

''ఏఐ రంగంలో శరవేగంగా సాధిస్తున్న ప్రగతి అన్ని రంగాలకూ విస్తరించేలా చూడటం చాలా ముఖ్యం. తద్వారా ప్రజల జీవితాలను మెరుగు పరిచేందుకు అది ఉపయోగపడాలి''అని ఇన్ఫోసిస్ చైర్మన్ నందన్ నీలేకని అభిప్రాయపడ్డారు. లేదంటే ఏదో ఒక దశలో ఏఐ టెక్నాలజీ వికటించే ప్రమాదం లేకపోలేదని హెచ్చరించారు. ఏఐ రాకతో సాఫ్ట్‌వేర్ తదితర వృత్తి నిపుణుల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిని ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. ఏఐ ఇండియా సదస్సులో భాగంగా ఏఐ ప్రభావం తదితరాలపై ఆంత్రోపిక్ సీఈఓ దరియో అమొదెయ్‌తో నీలేకని ముచ్చటించారు. డీప్‌ఫేక్ సమస్య వంటి ఏఐ తాలూకు ప్రతికూల పార్శ్వాలను కూడా ఆయన ఉదాహరించారు.

బిల్ గేట్స్ దూరం

ఎప్‌స్టీన్ ఫైళ్ల దుమారమే కారణం!

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు దూరంగా ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఇతర టెక్ కంపెనీల దిగ్గజాలతో పాటు ఆయన కూడా ప్రసంగించాల్సి ఉండగా గైర్హాజరయ్యారు. ఇందుకు ఆయన ఫౌండేషన్ స్పష్టమైన కారణమేదీ వెల్లడించకపోలేదు. అయితే, 'సదస్సు ప్రాథమ్యాల నుంచి అందరి దృష్టీ మళ్లకూడదనే ఉద్దేశంతో'గేట్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు'అని పేర్కొంది. అమెరికా, బ్రిటన్‌తో పాటు పలు దేశాలను కుదిపేస్తున్న ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ టేపుల్లో గేట్స్ పేరు ప్రముఖంగా ప్రస్తావనకు రావడం తెలిసిందే. అంతకుముందే ఆయనకు ఏఐ సదస్సుకు ఆహ్వానం అందింది. అనంతరం సెక్స్ టేపుల రగడ నేపథ్యంలో ఆహ్వానాన్ని నిర్వాహకులు వెనక్కు తీసుకున్నట్టు సమాచారం. గురువారం ఉదయం వెల్లడించిన కీలక వక్తల జాబితా నుంచి కూడా గేట్స్ పేరును తొలగించారు. ఎప్‌స్టీన్ టేప్స్ ఉదంతం నేపథ్యంలో గేట్స్ సదస్సులో పాల్గొనబోరని కేంద్ర ప్రభుత్వ వర్గాలు కూడా ఇటీవలే స్పష్టం చేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సదస్సుకు దూరంగా ఉండాలని గేట్స్ నిర్ణయించుకున్నారు. ఆయనకు బదులుగా గేట్స్ ఫౌండేషన్ ఆఫ్రికా, ఇండియా విభాగం ప్రెసిడెంట్ అంకుర్ వోరా సదస్సులో పాల్గొన్నారు. గేట్స్ సోమవారం భారత్ వచ్చారు. ఆ రోజు గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించడం, చంద్రబాబు ప్రభుత్వం ఆయనకు రెడ్‌కార్పెట్ పరవడంపై దేశవ్యాప్తంగా విమర్శలు రావడం తెలిసిందే.

భళా భారత్!

- ఏఐని అందిపుచ్చుకుంటోంది: మాక్రాన్
- 140 కోట్ల మందికి 'డిజిటల్ గుర్తింపు'
- అనితరసాధ్యమన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు

న్యూఢిల్లీ: ఏఐ సాంకేతికతను భారత్ అద్భుతంగా అందిపుచ్చుకుంటూ ఆ రంగంలో సారథిగా నిలుస్తోందంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ కొనియాడారు. గురువారం ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఆయన ప్రసంగించారు. ''పదేళ్ల కింద ముంబైలో ఓ సగటు వీధి వ్యాపారి బ్యాంకు ఖాతా తెరవాలంటే వీలు కాని పరిస్థితి! ఇప్పుడదే వ్యాపారి నేరుగా తన ఫోన్ ద్వారా కస్టమర్ల నుంచి అప్పటికప్పుడు నేరుగా, ఉచితంగా పేమెంట్లు అందుకుంటున్నాడు. భారత్ ఇప్పుడు నెలకు సగటున ఏకంగా 2 వేల కోట్ల పైచిలుకు డిజిటల్ లావాదేవీలు జరుపుతోంది! 140 కోట్ల పై చిలుకు ప్రజలకు డిజిటల్ గుర్తింపును అందించింది! 50 కోట్ల మందికి డిజిటల్ ఆరోగ్య గుర్తింపు కార్డులు అందించింది. మరే దేశానికీ సాధ్యపడని ఘనతలివి!! ఇది కేవలం టెక్నాలజీకి సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఒక నాగరికత తాలూకు స్ఫూర్తి గాథ'' అంటూ అభినందించారు. టెక్నాలజీ వాడకానికి మానవీయ విలువలను అద్దాలని ఈ సందర్భంగా మాక్రాన్ పిలుపునిచ్చారు. ''ప్రపంచవ్యాప్తంగా నానాటికీ పెచ్చరిల్లుతున్న ఉద్రిక్తతలకు అడ్డుకట్ట వేసేందుకు ఇది చాలా ముఖ్యం. ఈ దిశగా ఏఐ వాడకానికి సంబంధించి దేశాలన్నీ సమగ్రమైన విధివిధానాలు రూపొందించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. ఈ విషయంలో భారత్, ఫ్రాన్స్ సంయుక్తంగా కృషి చేస్తాయి'' అని ప్రకటించారు. మానవాళి మేలుకు, సార్వత్రిక ప్రగతికి 'సార్వభౌమత్వంతో కూడిన ఏఐ' అత్యవసరమన్నది ఇరుదేశాల ఉమ్మడి వైఖరి అని స్పష్టం చేశారు.

టీనేజీని కాపాడుకుందాం

ఏఐ, డిజిటల్ వేధింపుల బారినుంచి బాలలను, టీనేజీ పిల్లలను కాపాడుకోవడం చాలా ముఖ్యమని మాక్రాన్ అభిప్రాయపడ్డారు. ''ఈ విషయంలో జీ7 సారథి హోదాలో ఫ్రాన్స్ తనవంతు పాత్ర పోషిస్తుంది. మాతో పాటు పలు యూరప్ దేశాలు 15 ఏళ్ల లోపు బాలలు సోషల్ నెట్‌వర్క్ వేదికలను వాడకుండా నిషేధించనున్నాయి. భారత్ కూడా ఈ జాబితాలో చేరుతుందని ఆశిస్తున్నా'' అని చెప్పారు.

కలవని చేతులు

- కరచాలనానికి ఆల్ట్‌మన్, అమొదెయ్ దూరం
- వ్యాపార స్పర్ధలు వేదికపైకి
- ఏఐ సదస్సులో ఇబ్బందికర క్షణాలు

న్యూఢిల్లీ: ఓపెన్‌ఏఐ, ఆంత్రోపిక్. ఏఐ రంగంలో ఢీ అంటే ఢీ అంటున్న ప్రత్యర్థులు. వాటి సీఈఓలు శామ్ ఆల్ట్‌మన్, దరియో అమొదెయ్ గురువారం ఒకే వేదికపైకి వచ్చారు. కానీ చేతులు కలిపేందుకు మాత్రం ససేమిరా అన్నారు! ఈ ఇబ్బందికర క్షణాలకు ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు వేదికైంది. ప్రధాని మోదీ సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం టెక్ దిగ్గజాలంతా వేదికపైకి వెళ్లారు. గ్రూప్ ఫొటో సందర్భంగా అందరూ చేతులు కలిపి పైకెత్తారు. యాదృచ్ఛికంగా పక్కపక్కనే నిలబడ్డ ఆల్ట్‌మన్, అమొదెయ్ మాత్రం అందుకు నిరాకరించారు. ఎవరికి వారు విడిగా పిడికిళ్లు బిగించి పైకెత్తి సరిపెట్టారు. పైగా నిలబడ్డంతసేపూ ఇద్దరూ చాలా అసౌకర్యంగా కూడా కన్పించారు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అనంతరం ఈ ఉదంతంపై ఆల్ట్‌మన్ స్పందించారు. ''నేను అయోమయానికి గురయ్యా. ఎందుకంటే ఆ సమయంలో ఏం చేయాలో నాకు తెలియలేదు. మోదీ నా చేతి పట్టుకుని పైకెత్తారు. దాంతో ఏం జరుగుతోందో కాసేపటిదాకా అర్థమే కాలేదు''అని చెప్పుకొచ్చారు.

మాజీ సహోద్యోగులే: ఆల్ట్‌మన్, అమొదెయ్ ఒకప్పుడు సహోద్యోగులే కావడం విశేషం. ఆల్ట్‌మన్‌తో పాటు అమొదెయ్ కూడా ఓపెన్‌ఏఐలోనే పని చేశారు. ఆయనతో విభేదాల నేపథ్యంలో 2020లో కంపెనీని వీడారు.

బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ అరెస్టు

- ఎప్‌స్టీన్‌తో సంబంధాల కేసులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అధికార దుర్వినియోగానికి, దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు ఆండ్రూపై ఆరోపణలు



లండన్: ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ ఉదంతం దుమారం సృష్టిస్తోంది. మైనర్ ఆడపిల్లలను ప్రముఖులకు ఎరవేసి పబ్బం గడుపుకున్నట్లు ఆరోపణలున్న అమెరికా వ్యాపారవేత్త జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సన్నిహిత సంబంధాలున్న బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్–విండ్సర్(ప్రిన్స్ ఆండ్రూ)ను యూకే పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పదవిలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి, దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఒక వ్యక్తిని అరెస్టు చేశామని, ప్రస్తుతం అతడు తమ కస్టడీలోనే ఉన్నాడని థేమ్స్ వ్యాలీ పోలీసులు వెల్లడించారు. ఆ వ్యక్తికి సంబంధించిన బెర్క్‌షైర్, నార్‌ఫోక్ నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టామని, చట్టపరంగా దర్యాప్తు ప్రారంభించామని, ఇతర దర్యాప్తు సంస్థలతో కలిసి పని చేస్తున్నామని వెల్లడించారు. అయితే, ఆండ్రూ పేరును పోలీసులు నేరుగా ప్రస్తావించలేదు. అతడి పేరు ఇప్పుడు చెప్పలేమని పేర్కొన్నారు. ఆండ్రూ 66వ పుట్టిన రోజు గురువారమే. అదే రోజు అరెస్టు కావడం గమనార్హం. ఈ కేసుపై ప్రజల్లో విపరీతమైన ఆసక్తి ఉన్నమాట నిజమేనని, సరైన సమయంలో వివరాలు బహిర్గతం చేస్తామని పోలీసులు స్పష్టంచేశారు. ఆండ్రూ పదేళ్ల క్రితం యూకే ప్రభుత్వ విభాగమైన 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్'లో ట్రేడ్ రాయబారిగా పనిచేశారు. అప్పట్లో జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సన్నిహితంగా మెలిగారు. ప్రభుత్వానికి సంబంధించిన అత్యంత కీలక రహస్య సమాచారాన్ని, కొన్ని ట్రేడ్ నివేదికలు, పత్రాలను ఎప్‌స్టీన్‌కు చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇదే కేసులో ఆండ్రూ అరెస్టయ్యారు. యూకే చట్టం ప్రకారం.. ఒక వ్యక్తిని అరెస్టు చేయాలంటే అతడు నేరం చేసినట్లు కచ్చితమైన ఆధారాలు ఉండాలి. తప్పనిసరి అయితేనే అరెస్టు చేయాలి. ఆండ్రూ అరెస్టయ్యారంటే పోలీసుల వద్ద తగిన ఆధారాలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఆండ్రూ వ్యవహారంపై యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ స్పందించారు. ఎవరూ చట్టానికి అతీతం కాదని తేల్చిచెప్పారు.

చట్టం తన పని తాను చేసుకుపోతుంది: చార్లెస్-3

తన సోదరుడు ఆండ్రూ మౌంట్‌బాటన్–విండ్సర్‌పై దర్యాప్తు విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని బ్రిటన్ రాజు చార్లెస్–3 తేల్చిచెప్పారు. ఇందులో తాను చేయగలిగింది ఏమీ లేదని పరోక్షంగా స్పష్టంచేశారు. ఈ మొత్తం వ్యవహారంపై బకింగ్‌హమ్ ప్యాలెస్ వర్గాలు సైతం స్పందించాయి. రాజు చార్లెస్–3, కెమిల్లా దంపతులు ముమ్మాటికీ బాధితుల పక్షానే ఉంటారని వెల్లడించాయి.

రాణి గారి ముద్దుబిడ్డ

బ్రిటన్‌ను సుదీర్ఘకాలం పరిపాలించిన ఎలిజబెత్–2 రాణి ముద్దుల కుమారుడిగా గుర్తింపు పొందిన ఆండ్రూ కటకటాలపాలు కావడం సంచలనాత్మకంగా మారింది. రాజకుటుంబానికి ఆయనొక తలనొప్పిగా మారారు. ఆధునిక చరిత్రలో బ్రిటిష్ రాజకుటుంబంలో ఒక ప్రముఖుడు అరెస్టు కావడం ఇదే మొదటిసారి. ఆండ్రూ 1960లో జన్మించారు. ఎలిజబెత్–2, ఫిలిప్ దంపతులకు ఆయన రెండో కుమారుడు. విద్యాభ్యాసం తర్వాత సైన్యంలో చేరారు. రాయల్ నేవీలో 22 ఏళ్లపాటు పనిచేశారు. 1982లో ఫాక్‌లాండ్స్ యుద్ధంలో హెలికాప్టర్ పైలట్‌గా సేవలందించారు. ఆండ్రూపై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. ఎప్‌స్టీన్ బాధితురాలైన అమెరికా యువతి వర్జీనియా గిఫ్రీ కూడా ఆరోపణలు చేసింది. తాను మైనర్‌గా ఉన్నప్పుడు ఆండ్రూ పలుమార్లు అత్యాచారం చేశాడని 2021 ఆగస్టులో వెల్లడించింది. గిఫ్రీ గత ఏడాది ఆగస్టులో ఆత్మహత్య చేసుకుంది. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను ఆండ్రూ పలుమార్లు ఖండించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని వివరణ ఇచ్చారు. అన్ని వైపుల నుంచి విమర్శలు చుట్టుముట్టడంతో చేసేదిలేక తన రాజ బిరుదులు, డ్యూక్ ఆఫ్ యార్క్ హోదాను ఆండ్రూ వదులుకున్నారు.

Tenth Class English Model Paper

THIRD LANGUAGE - ENGLISH

Class: X **Max. Marks : 100** **Time: 3 hrs 15 min**

Instructions:

1. The question paper has 34 questions in three sections (A, B & C)
2. Answer all the questions on a separate answer book supplied to you.
3. 15 minutes is allotted exclusively for reading the question paper and 3.00 hours for writing the answers.
4. Answer all the questions of SECTION - B (Grammar & Vocabulary) in the same order at one place in your answer book.

SECTION - A (READING COMPREHENSION)

Questions (1 - 5):

Read the following passage carefully.

The baker made his musical entry on the scene with the 'jhang, jhang' sound of his specially made bamboo staff. One hand supported the basket on his head and the other banged the bamboo on the ground. He would greet the lady of the house with "Good morning" and then place his basket on the vertical bamboo. We kids would be pushed aside with a mild rebuke and the loaves would be delivered to the servant. But we would not give up. We would climb a bench or the parapet and peep into the basket, somehow. I can still recall the typical fragrance of those loaves. Loaves for the elders and the bangles for the children. Then we did not even care to brush our teeth or wash our mouths properly. And why should we? Who would take the trouble of plucking the mango-leaf for the toothbrush? And why was it necessary at all? The tiger never brushed his teeth. Hot tea could wash and clean up everything so nicely, after all!

(A Baker From Goa)

Now, answer the following questions **5×2 = 10M**

1. **How did the baker announce his arrival in the neighbourhood?**
2. **Why did the children try to peep into the baker's basket?**
3. **What sound did the baker's bamboo staff make?**
   a) Tok-tok b) Jhang-jhang c) Ding-dong
4. **Who received the loaves from the baker?**
   a) The children b) The lady of the house
   c) The servant
5. **Why did the children not bother to brush their teeth properly?**
   a) They did not have a toothbrush
   b) They felt hot tea cleaned everything
   c) They woke up late

Questions (6-10):

Read the following stanza carefully.

"I heard an old religious man
But yesternight declare
That he had found a text to prove
That only God, my dear,
Could love you for yourself alone
And not your yellow hair."

(For Anne Gregory)

Now, answer the following questions **5×1 = 5M**

6. **Who did the speaker hear declare that only God could love someone for themselves alone?**
7. **What physical characteristic of the person being addressed is mentioned in the poem?**
8. **What was the old religious man trying to prove with a text?**
   A) That God loves everyone equally
   B) That only God can love someone for their physical appearance
   C) That only God can love someone for themselves alone
9. **What is the speaker implying about human love?**
   A) That it is always selfless and unconditional
   B) That it is often motivated by physical appearance
   C) That it is impossible to love someone for themselves alone
10. **What is the tone of the poem?**
    A) Serious and solemn
    B) Lighthearted and playful
    C) Romantic and sentimental

Questions (11 - 15):

Read the following passage carefully.

He escaped easily enough from the boys who followed his footprints in London. But his adventures were by no means over. He had chosen a bad time of the year to wander about London without clothes. It was mid-winter. The air was bitterly cold and he could not do without clothes. Instead of walking about the streets he decided to slip into a big London store for warmth. Closing time arrived, and as soon as the doors were shut Griffin was able to give himself the pleasure of clothing and feeding himself without regard to expense. He broke open boxes and wrappers and fitted himself out with warm clothes. Soon, with shoes, an overcoat and a wide-brimmed hat, he became a fully dressed and visible person. In the kitchen of the restaurant he found cold meat and coffee, and he followed up the meal with sweets and wine taken from the grocery store. Finally he settled down to sleep on a pile of quilts.

(Footprints without Feet)

Now choose the right answer **5×1 = 5M**

11. **Why did Griffin slip into a big London store?**
    a) To hide from the police
    b) To get warmth during the cold winter
    c) To meet someone inside
12. **What season was it when Griffin wandered about London without clothes?**
    a) Summer b) Mid-winter c) Autumn
13. **How did Griffin manage to get clothes inside the store?**
    a) He bought them b) He borrowed them
    c) He broke open boxes and wrappers
14. **What did Griffin find in the kitchen of the restaurant?**
    a) Hot soup and bread b) Cold meat and coffee
    c) Fruits and juice
15. **Where did Griffin sleep after feeding himself?**
    a) On a sofa b) On a wooden bench
    c) On a pile of quilts
16. **Study the following bar graph carefully.**



Now answer the following **5×1 = 5 M**

i) What is the pie chat about ?
ii) Which food group provides body-building nutrients?
iii) Which food group has the highest percentage in the pie chart?
   A) Fruits B) Dairy C) Vegetables
iv) Which food group has the smallest share in the chart?
   A) Proteins B) Healthy Fats C) Grains
v) Choose the correct statement from the following:
   A. Healthy fats form the largest portion of our diet.
   B. Grains and vegetables together make up half of the diet.
   C. Dairy products are more than vegetables in the chart.

(Question :17)

Read the following passage carefully.

From Failure to Success - The Story of Ram

Ram was once known as the weakest student in his class. He failed in examinations and felt ashamed when others laughed at him. Many people believed he would never achieve anything in life. Even his relatives compared him with brighter students. Ram felt hurt, but he did not lose hope. One day, his teacher advised him, "Failure is not the end. It is the first step to success." Those words changed his life.

Ram began to study with determination. He woke up early, revised his lessons daily, and asked questions whenever he had doubts. Slowly, his marks improved. More importantly, his confidence grew stronger. Years later, Ram completed his higher studies and became a successful engineer. The same people who once doubted him began to praise him.

Ram's journey teaches us a valuable lesson: failure does not define our future. Hard work, patience, and self-belief can turn any failure into great success.

Now, arrange the following jumbled sentences into a meaningful order. **5×1 = 5M**

a. His teacher encouraged him to work hard and not lose hope.
b. In the end, he became a successful engineer and proved everyone wrong.
c. Ram studied with determination and slowly improved his marks.
d. Ram was a weak student and failed in his exams.
e. Many people laughed at him and thought he would not succeed.

Continued on next page..

SECTION - B : GRAMMAR & VOCABULARY

18. Combine the sentences using the relative pronouns in the brackets. 2M
I visited a museum. It was very old. (which)

19. Change the following sentence into 'passive voice' 2M
We are watching a movie now.

20. Change the following into Reported Speech 2M
Giri said, "I didn't go to the party last night."

21. Fill in the blanks with suitable prepositions given in brackets 2×1 = 2M
(i) We have been living here ___ 2015. (since / for / from)
(ii) Geetha apologized ___ being late. (for / to / with)

22. Edit the following passage. 4 ×1 = 4M
Wholesome foods is (a) ………. foods that you (b) ………. body appreciate and help you stay health (c). ……….. A healthy diet is essential for good health and nutrition, and can helped (d) ………..in preventing chronic diseases.

23. Fill in the blanks with suitable articles. 2 × 1 = 2M
(i) She received ...... honor from the university.
(ii) ___ Himalayas attract thousands of tourists every year.

24. Change the following into Reported action in the past using 'would/used to' 2 × 1 =2M
(i) When Padma lived in the City, she took the main road to drive.
(ii) The dog barked loudly whenever strangers passed by.

25. Rewrite the sentences into a single sentence using Noun-modifiers. 2 × 1 =2M
(i) Srinivas planted flower bushes. The flowers were bright and fragrant.
(ii) We watched a movie. The movie was exciting and action-packed.

26. Give a suitable advice her the situation given below. 2 × 1 = 2M
Your brother spends money carelessly and faces problems later. Advise him to save money and spend wisely.

27. Read the following and write the synonyms of the underlined words, choosing the words from the box. 4×1 = 4M

hard, top, lush, shining, transparent screen, creaming

It was a new bus, its outside painted a **gleaming** (a) white with some green stripes along the sides. Inside, the **overhead** (b) bars shone like silver. Directly in front of Valli, above the **windshield**, (c) there was a beautiful clock. The seats were soft and **luxurious.** (d)

28. Read the following paragraph and write the antonyms of the underlined words. 4×1 = 4M
He was near the sea now, flying **straight** (a) over it, facing straight out over the ocean. He saw a **vast** (b) green sea **beneath** (c) him, with little ridges moving over it and he turned his beak sideways and cawed **amusedly**.(d)

29. Fill in the blanks with the right form of words given in the brackets. 2×1= 2M
LOMOV: I shall try to be brief. You must know ,……… (a) (honoured, honour, honourable) Natalya Stepanovna, that I have long, since my childhood, in fact, had the .... (b) (privilege, prevailed, prevailing) of knowing your family

30. Complete the words with correct prefixes and suffixes given in the brackets. 2×1 = 2M
(i) I pledged to obey and .... (up/ dis) hold the Constitution.
(ii) But he kept calling plaintively, and after a minute or so he uttered a joy…….. scream. (ful / full)

31. Find the wrongly spelt word and write the correct spelling 2×1 = 2M
(i) cackle thretening preening plaintively
(ii) Consulate mosquitoes exitablespacious

32. Read the following dictionary entry of the word given below.
Word: reminiscing remɪˈnɪsɪŋ Verb (present participle of reminisce) :To think, talk, or write about pleasant memories from the past : Grandfather sat under the tree, reminiscing about his childhood days.Synremembering,recalling, reflecting?
Answer the following questions **2×1 = 2M**
1. What is the part of speech of the given word , reminiscing?
2. Write two synonyms from the given dictionary entry.

33. Use the following expressions in sentences of your own. 2×1 = 2M
(i) Look up to (ii) Caught my eye:

34. Match the following. 4 × ½ = 2 M

Part - A	Part - B
1. over do	( ) a) escape
2. fly the coop	( ) b) for a long time
3. Calm down	( ) c) to do something too much
4. For ages	( ) d) relax

ANSWERS

1. He announced his arrival with the jhang-jhang sound of his bamboo staff.
2. They wanted to see the loaves and bangles inside the basket.
3. B
4. C
5. B
6. The speaker heard an old religious man declare it.
7. Her yellow hair is mentioned.
8. C) That only God can love someone for themselves alone
9. B) That it is often motivated by physical appearance
10. B) Lighthearted and playful
11. b) To get warmth during the cold winter
12. b) Mid-winter
13. c) He broke open boxes and wrappers
14. b) Cold meat and coffee
15. c) On a pile of quilts
16. (i) Healthy balanced diet and essential food groups (ii) The protein food group provides body-building nutrients. (iii) C (iv) B (v) B.
17.

1	2	3	4	5
d	e	a	c	b

18. I visited a museum which was very old.
19. A movie is being watched by us now.
20. Giri said that he had not gone to the party the previous night.
21. (i) since (ii) for
22. (a) are (b) our (c) healthy (d) help
23. (i) An (ii) the
24. (i) When Padma lived in the City she used to take the main road to drive. (ii) The dog would bark loudly whenever strangers passed by.
25. (i) Srinivas planted bright and fragrant flower bushes. (ii) We watched an exciting and action-packed movie.
26. My dear brother, you should save money and spend wisely.
27. (a) shining (b) top (c) transparent screen (d) lush
28. (a) curved (b) small (c) above (d) seriously
29. (a) honorable (b) privilege
30. (a) up - (b) - ful
31. (i) threatening (ii) excitable
32. 1. Verb; 2. Remembering, recalling, reflecting
33. (i)Many people around the world look up to Nelson Mandela for his courage and dedication to freedom. (ii) The beautiful picture caught my eye.
34. 1. C; 2. A; 3. D; 4. B

B.S.Padmavathy,
SA- English
ZPHS Motakatla,
Annamayya District

Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. Ten years ___ a long time to wait for justice.
A) are B) were
C) is D) have been

2. Choose the correct sentence:
A) Had he studied harder, he would pass the exam.
B) Had he studied harder, he would have passed the exam.
C) Had he studies harder, he would have passed the exam.
D) Had he study harder, he would have passed the exam.

3. By the time the teacher arrived, the students ___ already ___ their homework.
A) have, finished B) had, finished
C) were, finishing
D) did, finish

4. Which sentence is grammatically incorrect?
A) Neither of the answers is correct.
B) Each of the students has submitted the assignment.
C) The news are very encouraging.
D) He, along with his friends, is going to the match.

5. She is very good ___ mathematics and interested ____ science.
A) in, in B) at, in C) at, on D) in, on



ఫైనల్ బెర్త్ లక్ష్యంగా... నేడు శ్రీలంక ‘ఎ’తో భారత్ ‘ఎ’ సెమీఫైనల్ పోరు

ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మహిళల టి20 క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో శుక్రవారం రెండు సెమీఫైనల్స్ ఉన్నాయి. తొలి సెమీఫైనల్లో శ్రీలంక ‘ఎ’ జట్టుతో భారత్ ‘ఎ’ జట్టు... రెండో సెమీఫైనల్లో పాకిస్తాన్ ‘ఎ’ జట్టుతో బంగ్లాదేశ్ ‘ఎ’ జట్టు తలపడతాయి. భారత కాలమానం ప్రకారం టీమిండియా మ్యాచ్ ఉదయం 8 గంటలకు మొదలవుతుంది. రెండో సెమీఫైనల్‌ను మధ్యాహ్నం గం. 12:30 నుంచి నిర్వహిస్తారు. ఈ మ్యాచ్‌లను సోనీ స్పోర్ట్స్ టెన్1, సోనీ స్పోర్ట్స్ టెన్3, సోనీ స్పోర్ట్స్ టెన్4 చానెల్స్‌లో, సోనీ లివ్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ఈ టోర్నీలో రాధా యాదవ్ నాయకత్వంలో బరిలోకి దిగిన భారత ‘ఎ’ జట్టు తొలి లీగ్ మ్యాచ్‌లో యూఏఈ ‘ఎ’ చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ పరాజయం నుంచి వెంటనే తేరుకున్న భారత ‘ఎ’ జట్టు తర్వాతి రెండు లీగ్ మ్యాచ్‌ల్లో పాకిస్తాన్, నేపాల్ జట్లను ఓడించింది. భారత్, పాక్, యూఏఈ జట్లు నాలుగు పాయింట్లతో ఉమ్మడిగా అగ్రస్థానంలో నిలిచాయి. అయితే మెరుగైన రన్‌రేట్‌తో భారత్, పాక్ సెమీఫైనల్ చేరుకున్నాయి. గ్రూప్ ‘బి’లో బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు తొలి రెండు స్థానాల్లో నిలిచి సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి.

శ్రీలంకకు జింబాబ్వే షాక్

6 వికెట్లతో ఘన విజయం • గ్రూప్ ’బి’లో ఓటమి లేకుండా ముగింపు

సికందర్ రజా

కొలంబో: టి20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను సంచలన రీతిలో ఓడించిన జింబాబ్వే ఒక్కసారిగా అందరి దృష్టినీ ఆకర్షించింది. అయితే ఆసీస్‌పై గెలవడం గాలివాటం కాదని నిరూపిస్తూ ఆ జట్టు మరో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియాని చిత్తు చేసి సత్తా చాటిన ఆతిథ్య జట్టు శ్రీలంకను వారి సొంతగడ్డపైనే ఓడించి జింబాబ్వే షాక్ ఇచ్చింది. గ్రూప్ ‘బి’లో ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒకటి రద్దు కాగా, మిగిలిన మూడూ నెగ్గి అజేయంగా, అగ్రస్థానంతో లీగ్ దశను ముగించింది. ‘సూపర్ ఎయిట్స్’లో తమను తక్కువగా అంచనా వేయవద్దంటూ హెచ్చరికను జారీ చేసింది. గురువారం జరిగిన పోరులో జింబాబ్వే 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపొందింది. శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 178 పరుగులు చేయగా...జింబాబ్వే 19.3 ఓవర్లలో 4 వికెట్లకు 182 పరుగులు చేసి నెగ్గింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లంక ఇన్నింగ్స్‌లో నిసాంక (41 బంతుల్లో 62; 8 ఫోర్లు) అర్ధ సెంచరీ సాధించగా, పవన్ రత్నాయకే (25 బంతుల్లో 44; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. నిసాంక, కుశాల్ పెరీరా (22; 4 ఫోర్లు) దూకుడుగా ఆడి తొలి వికెట్‌కు 54 పరుగులు జోడించారు. అయితే ఆ తర్వాత జింబాబ్వే కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని నిలువరించింది. చివర్లో రత్నాయకే, వెలలాగె (15 నాటౌట్) కలిసి ధాటిగా ఆడారు. 19వ ఓవర్లో రత్నాయకే వరుసగా 4, 6, 4 బాదగా...ఆఖరి ఓవర్లలో వెలలాగె మూడు ఫోర్లు కొట్టాడు. ఛేదనలో జింబాబ్వేకు ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్ (48 బంతుల్లో 63 నాటౌట్; 8 ఫోర్లు), మరుమని (26 బంతుల్లో 34; 5 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించి శుభారంభం అందించారు. బెన్నెట్ జాగ్రత్తగా ఆడగా ఇతర సహచరులు దూకుడు ప్రదర్శించడంతో జింబాబ్వే లక్ష్యం దిశగా దూసుకుపోయింది. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ సికందర్ రజా (26 బంతుల్లో 45 నాటౌట్; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), మరుమని, ర్యాన్ బర్ల్ (12 బంతుల్లో 23; 2 ఫోర్లు, 1 సిక్స్) కలిసి 64 బంతుల్లో 102 పరుగులు సాధించడం విశేషం. 10 ఓవర్లలో 101 పరుగులు చేయాల్సి ఉండటంతో జింబాబ్వే విజయంపై సందేహాలు ఉన్నా...చివరకు జింబాబ్వే బ్యాటర్లు దానిని చేసి చూపించారు. ముఖ్యంగా హేమంత ఓవర్లో రజా వరుసగా 6, 6, 4 బాదడంతో పరిస్థితి మారిపోయింది. తీక్షణ వేసిన ఆఖరి ఓవర్లో 8 పరుగులు అవసరం కాగా ...తొలి బంతికి మున్‌యోంగా సిక్స్, మూడో బంతికి బెన్నెట్ ఫోర్ కొట్టి మ్యాచ్‌ను ముగించారు.

బెన్నెట్

శ్రీలంక కెప్టెన్ షనక

> ఇక్కడితో ఆగిపోము. మా దృష్టి రాబోయే మ్యాచ్‌లపై ఉంది. ప్రస్తుతానికి ఒక్కో మ్యాచ్‌లో ప్రదర్శనను విశ్లేషించుకుంటూ ముందుకు పోతున్నాం. అన్ని పరిస్థితులకు తగినట్లుగా సిద్ధమయ్యాం. తమ బాధ్యతలపై జట్టులో అందరికీ స్పష్టత ఉంది. తాజా ప్రదర్శనతో డ్రెస్సింగ్ రూమ్‌లో ఉత్సాహం పెరిగింది. లీగ్ దశలో మా ప్రదర్శనను బట్టి చూస్తే మున్ముందు ఏదైనా సాధ్యమే. అంచనాలకు భిన్నంగా సాగే సంచలన కథనాలు అందరినీ ఆకర్షిస్తాయి కదా.
>
> -సికందర్ రజా, జింబాబ్వే కెప్టెన్

గ్రూప్ ‘బి’ టి20 ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	రద్దు	పా	నె.ర.రే
జింబాబ్వే	4	3	0	1	7	1.506
శ్రీలంక	4	3	1	0	6	1.741
ఐర్లాండ్	4	1	2	1	3	0.150
ఆస్ట్రేలియా	3	1	2	0	2	0.414
ఒమన్	3	0	3	0	0	-4.546

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

జద్రాన్

ఘనంగా ముగించిన అఫ్గానిస్తాన్

82 పరుగులతో కెనడాపై విజయం

చెన్నై: 2024 టి20 వరల్డ్ కప్‌లో సెమీఫైనల్‌కు చేరినా... ఈ సారి లీగ్ దశకే పరిమితమైన అఫ్గానిస్తాన్ భారీ గెలుపుతో టోర్నీని ముగించింది. గ్రూప్ ‘డి’లో బలమైన జట్లు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌ల చేతిలో పరాజయంతో ‘సూపర్ ఎయిట్స్’ అవకాశాలు కోల్పోయిన అఫ్గానిస్తాన్... కెనడాతో గురువారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో 82 పరుగుల తేడాతో గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్తాన్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ ఇబ్రహీమ్ జద్రాన్ (56 బంతుల్లో 95 నాటౌట్; 7 ఫోర్లు, 5 సిక్స్‌లు)... సాదిఖుల్లా (32 బంతుల్లో 44; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), గుర్బాజ్ (20 బంతుల్లో 30; 5 ఫోర్లు) మెరిపించారు. కెనడా బౌలర్లలో జస్కరణ్ సింగ్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం కెనడా 20 ఓవర్లలో 8 వికెట్లకు 118 పరుగులే చేయగలిగింది. హర్ష్ (30; 3 ఫోర్లు, 1 సిక్స్), సాద్ బిన్ (28; 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. నబీ 4 ఓవర్లలో 7 పరుగులే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. రషీద్ ఖాన్‌కు 2 వికెట్లు దక్కాయి. ఈ టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచ్‌లూ ఓడిన రెండో జట్టుగా (నమీబియాతో పాటు) కెనడా నిలిచింది. అంతర్జాతీయ టి20ల్లో కెనడా తరపున అత్యధిక పరుగులు (1305) సాధించిన ఆటగాడిగా గుర్తింపు పొందిన నవనీత్ ధలివాల్ ఈ మ్యాచ్‌తో రిటైర్మెంట్ ప్రకటించాడు. మరోవైపు గత నాలుగేళ్లుగా అఫ్గానిస్తాన్‌ను బలమైన జట్టుగా తీర్చిదిద్ది టీమ్ సంచలన విజయాల్లో కీలక పాత్ర పోషించిన హెడ్ కోచ్ జొనాథన్ ట్రాట్ కూడా ఈ మ్యాచ్ తర్వాత తన పదవి నుంచి తప్పుకుంటున్నాడు.

కేఎల్ రాహుల్

11 ఏళ్ల తర్వాత...

రంజీ ట్రోఫీ ఫైనల్లో కర్ణాటక

లక్నో: పరుగుల వరద పారిన రంజీ ట్రోఫీ రెండో సెమీఫైనల్ మ్యాచ్ ‘డ్రా’గా ముగిసింది. ఉత్తరాఖండ్ జట్టుపై 503 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించిన కారణంగా కర్ణాటక జట్టుకు ఫైనల్ బెర్త్ ఖరారైంది. 11 ఏళ్ల తర్వాత కర్ణాటక జట్టు ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో ఫైనల్ చేరడం విశేషం. ఈనెల 24 నుంచి హుబ్లీలో జరిగే ఫైనల్లో జమ్మూకశ్మీర్ జట్టుతో కర్ణాటక తలపడుతుంది. జమ్మూకశ్మీర్ జట్టు తొలిసారి ఫైనల్ ఆడనుండగా... కర్ణాటక జట్టు ఎనిమిదిసార్లు టైటిల్ సాధించి, నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచింది. ఉత్తరాఖండ్‌తో చివరి రోజు ఓవర్‌నైట్ స్కోరు 299/6తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన కర్ణాటక జట్టు 74.3 ఓవర్లలో 323 పరుగులకు ఆలౌటైంది. కేఎల్ రాహుల్ (123 బంతుల్లో 86 నాటౌట్; 5 ఫోర్లు, 5 సిక్స్‌లు) అజేయంగా నిలిచాడు. అనంతరం 827 పరుగుల విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఉత్తరాఖండ్ జట్టు 62 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 260 పరుగులు సాధించింది. ఫలితం తేలకపోవడంతో నిబంధనల ప్రకారం తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం పొందిన కర్ణాటక జట్టు ఫైనల్‌కు అర్హత సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో కర్ణాటక 736 పరుగులు చేయగా... ఉత్తరాఖండ్ 233 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ చేసిన కర్ణాటక కెప్టెన్ దేవ్‌దత్ పడిక్కల్‌కు ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు లభించింది.

టి20 ప్రపంచకప్‌లో నేడు

ఆస్ట్రేలియా X ఒమన్

వేదిక: పల్లెకెలె; రాత్రి గం. 7 నుంచి

స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

షై హోప్

వెస్టిండీస్ 4-0

- గ్రూప్ ‘సి’లో అజేయంగా మాజీ చాంపియన్
- చివరి లీగ్ మ్యాచ్‌లో ఇటలీపై 42 పరుగులతో విజయం

కోల్‌కతా: మాజీ చాంపియన్ వెస్టిండీస్ తాజా టి20 ప్రపంచకప్‌లో తమ స్థాయికి తగ్గ ప్రదర్శనను కనబర్చింది. ఎక్కడా ఉదాసీనతకు తావు ఇవ్వకుండా చెలరేగిన టీమ్ గ్రూప్ ‘సి’లో ఆడిన నాలుగు మ్యాచ్‌లూ నెగ్గి టాపర్‌గా నిలవడం విశేషం. ఈడెన్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన మ్యాచ్‌లో విండీస్ 42 పరుగుల తేడాతో ఇటలీని ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’, కెప్టెన్ షై హోప్ (46 బంతుల్లో 75; 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ నమోదు చేయగా... రూథర్‌ఫర్డ్ (24 నాటౌట్), రోస్టన్ ఛేజ్ (24) రాణించారు. కలుగమగే, మనెంటి చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం ఇటలీ 18 ఓవర్లలో 123 పరుగులకే ఆలౌటైంది. బెన్ మనెంటి (26), జేజే స్మట్స్ (24) మాత్రమే ఫర్వాలేదనిపించారు. షామర్ జోసెఫ్ (4/30) కీలక వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ తీయగా... మాథ్యూ ఫోర్డ్ మూడు, గుడకేశ్ మోతీ రెండు వికెట్లు తీశారు. 2012, 2016లలో విజేతగా నిలిచిన వెస్టిండీస్...‘సూపర్ ఎయిట్స్’లో భారత్, దక్షిణాఫ్రికా, జింబాబ్వేలతో గ్రూప్ 1లోనే ఉంది. మరోవైపు తొలి సారి ప్రపంచ కప్ ఆడిన ఇటలీ 3 మ్యాచ్‌లు ఓడినా...నేపాల్‌పై సాధించిన విజయంతో సంతృప్తిగా స్వదేశానికి బయలుదేరింది.

షామర్ జోసెఫ్

గ్రూప్ ‘సి’ టి20 ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
వెస్టిండీస్	4	4	0	8	1.874
ఇంగ్లండ్	4	3	1	6	0.201
స్కాట్లాండ్	4	1	3	2	0.184
ఇటలీ	4	1	3	2	-1.020
నేపాల్	4	1	3	2	-1.349

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఛేజింగ్‌లో తడబాటు...

- రెండో టి20లో ఆస్ట్రేలియా చేతిలో భారత జట్టు పరాజయం
- అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రికెటర్‌గా హర్మన్‌ప్రీత్ రికార్డు

హర్మన్‌ప్రీత్

కాన్‌బెర్రా: తొలి టి20లో ఎదురైన ఓటమి నుంచి రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మహిళల జట్టు తేరుకుంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి రెండో టి20లో విజయాన్ని అందుకుంది. ఆసీస్ నిర్దేశించిన 164 పరుగుల విజయలక్ష్యాన్ని ఛేదించడంలో తడబడిన భారత మహిళల జట్టు చివరకు 19 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా... తొలుత బ్యాటింగ్‌కు దిగిన సోఫీ మోలినెక్స్ సారథ్యంలోని ఆస్ట్రేలియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 163 పరుగులు చేసింది. అనంతరం భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు చేజార్చుకొని 144 పరుగులు సాధించింది. సిరీస్‌లోని చివరిదైన మూడో టి20 అడిలైడ్‌లో శనివారం జరుగుతుంది.

సెంచరీ భాగస్వామ్యం

ఆసీస్ జట్టుకు ఓపెనర్లు జార్జియా వోల్ (57 బంతుల్లో 88; 11 ఫోర్లు, 1 సిక్స్), బెత్ మూనీ (39 బంతుల్లో 46; 4 ఫోర్లు) తొలి వికెట్‌కు 128 పరుగులు జోడించి సెంచరీ భాగస్వామ్యాన్ని అందించారు. 15వ ఓవర్లో బెత్ మూనీని హైదరాబాద్ బౌలర్ అరుంధతి అవుట్ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడగొట్టింది. చివరి ఐదు ఓవర్లలో భారత బౌలర్లు ఆసీస్‌ను కట్టడి చేశారు. ఆఖరి ఐదు ఓవర్లలో ఆసీస్ 35 పరుగులు చేసి ఐదు వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో అరుంధతి రెండు వికెట్లు, రేణుక ఒక వికెట్ తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్‌కు ఓపెనర్లు స్మృతి మంధాన (24 బంతుల్లో 31; 4 ఫోర్లు), షఫాలీ వర్మ (23 బంతుల్లో 29; 5 ఫోర్లు) శుభారంభం అందించారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 57 పరుగులు జత చేశారు. అయితే మూడు ఓవర్ల వ్యవధిలో షఫాలీ, జెమీమా, స్మృతి అవుటవ్వడంతో భారత్ ఛేజింగ్‌లో వెనుకబడింది. హర్మన్‌ప్రీత్ (30 బంతుల్లో 36; 5 ఫోర్లు) దూకుడు కనబరిచినా 17వ ఓవర్లో ఆమె అవుటవ్వడంతో భారత్ విజయంపై ఆశలు వదులుకుంది. ఆసీస్ బౌలర్లలో యాష్లీ గార్డ్‌నర్ (3/22), కిమ్ గార్త్ (2/16), అనాబెల్ సదర్లాండ్ (2/18), సోఫీ మోలినెక్స్ (2/37) రాణించారు.

356 అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో (మూడు ఫార్మాట్‌లు కలిపి) అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ గుర్తింపు పొందింది. హర్మన్ ఇప్పటివరకు 189 టి20లు, 161 వన్డేలు, 6 టెస్టులు ఆడింది. న్యూజిలాండ్ ప్లేయర్ సుజీ బేట్స్ (355 మ్యాచ్‌లు) పేరిట ఉన్న రికార్డును హర్మన్ బద్దలు కొట్టింది.

క్లుప్తంగా...

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఏపీ మోడల్ స్కూళ్లల్లో ప్రవేశాలకు పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 164 పాఠశాలల్లో 2026–27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశాలకు అవకాశం కల్పించింది. ఏప్రిల్ 12న రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశ పరీక్ష ఉంటుందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు తెలిపారు. ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లిష్‌లో ఉంటుందని, అభ్యర్థులు ఈనెల 24 నుంచి మార్చి 31వ తేదీ వరకు www.cse.ap.gov.in లేదా www.apms.apcfss.inలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

ఏయూలో మత ఘర్షణలు బాధాకరం

సీఎం చంద్రబాబుకు కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ లేఖ

సాక్షి, విశాఖపట్నం: ఆంధ్రా యూనివర్సిటీ(ఏయూ) ప్రాంగణంలో రాజకీయ, మతపరమైన ఘర్షణలపై ఆందోళన వ్యక్తంచేస్తూ కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ గురువారం సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. వర్సిటీలో బుధవారం జరిగిన సంఘటనలు విద్యార్థుల సంక్షేమానికి, వందేళ్ల చరిత్ర గల విశ్వవిద్యాలయ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో కుల, మత పరమైన ఘర్షణలు జరగడం బాధాకరమని పేర్కొన్నారు. ఉన్నత విద్యావ్యవస్థకు హాని కలిగించేలా యూనివర్సిటీ ప్రాంగణంలో కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు తలెత్తడానికి కారణమెవరని ప్రశ్నించారు. ఈ పరిస్థితులు మరింత విషమించకముందే రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని శర్మ డిమాండ్ చేశారు.

2,430 మంది దరఖాస్తు

సాక్షి, అమరావతి: ఆయుష్ విభాగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో 72 వైద్య పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా 2,430 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోందని, త్వరలో మెరిట్ జాబితా వెలువరిస్తామని తెలిపింది. మరో 286 పారా మెడికల్, ఇతర పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్స్ నోటిఫికేషన్ ఇచ్చినట్టు ఆయుష్ డైరెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడించారు.

కృష్ణానదిలో తేలిన సంగమేశ్వర శిఖరం

కొల్లాపూర్: నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల సమీపంలోని కృష్ణానదిలో మునిగిపోయిన సంగమేశ్వర ఆలయ శిఖరం గురువారం తేలింది. నదిలో నీటిమట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుండడంతో ఆలయ శిఖరం గతేడాది కంటే ముందుగానే తేలింది. సోమవారం సంప్రదాయబద్ధంగా శిఖరపూజ నిర్వహిస్తామని అర్చకులు రఘురామశర్మ వెల్లడించారు.

మద్యం తాగి వేధిస్తున్న భర్తను కడతేర్చిన భార్య

పెండ్లిమర్రి (వైఎస్సార్ కడప): మద్యం తాగి రోజూ వేధిస్తున్న భర్తను భార్య కడతేర్చింది. వైఎస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రి మండలంలోని నల్లయ్యగారిపల్లెలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు... గ్రామానికి చెందిన సిద్ధారెడ్డి(40), సుహాసిని దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. భార్యపై అనుమానంతో భర్త రోజూ మద్యం తాగి వేధించేవాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి సహనం కోల్పోయిన సుహాసిని భర్తను గొడ్డలితో గొంతుపై నరికింది. సిద్ధారెడ్డి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని సీఐ చల్లని దొర, ఎస్‌ఐ తులసి నాగప్రసాద్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పరీక్షల్లో తప్పులు సహజమే...

సాక్షి, అమరావతి: విద్యాశాఖ నిర్వహించే పరీక్షల్లో తప్పులు సహజమేనని ఓ ఉన్నతాధికారి సమాధానమిచ్చారు. తప్పులకు అదనపు మార్కులు ఇస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 24 ఏళ్ల సర్వీసు పూర్తిచేసిన వారికి ప్రధానోపాధ్యాయుల పదోన్నతి, లేదా ఆ స్థాయి ఇంక్రిమెంట్ పొందేందుకు విద్యాశాఖ ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన అకౌంటెంట్ టెస్ట్‌లో వచ్చిన తప్పులపై 'సాక్షి' పత్రికలో బుధవారం 'విద్యాశాఖ వింత పరీక్ష' పేరుతో కథనం ప్రచురితమైంది. పేపర్–1లో ప్రశ్నలు, మార్కుల కేటాయింపు సరిగా లేకపోవడంతో పరీక్ష రాసిన ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఈ కథనంపై స్పందించిన అధికారులు... పరీక్ష రాసిన ఉపాధ్యాయులకు వ్యక్తిగతంగా ఫోన్లు చేసి 10 గ్రేస్ మార్కులు ఇస్తామని సమాచారం అందించినట్టు తెలిసింది. దీనిపై పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ కేవీ శ్రీనివాసులు రెడ్డిని 'సాక్షి' సంప్రదించగా 'తప్పులు జరగడం సహజం. రాని ప్రశ్నలకు అదనపు మార్కులు కలిపి మొత్తం 100 మార్కులకు వేల్యుయేషన్ చేస్తాం. అభ్యర్థులకు నష్టం జరగదు' అని తెలిపారు. వాస్తవానికి రెండేళ్లుగా ఈ పరీక్ష ఒక తీరుగా ఉండడం లేదని, ప్రశ్నలు కూడా ఇష్టారీతిన ఇస్తున్నారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. 2023 ఫిబ్రవరిలో నిర్వహించిన పరీక్ష ప్రశ్నపత్రంలోని ప్రశ్నలనే ఇప్పుడు కూడా ఇచ్చారని, అయితే వాటిని పైకి, కిందకు మార్చారని చెబుతున్నారు. విద్యాశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో భాగంగా సముద్రంలో నౌకలు, హెలికాప్టర్లు, యుద్ధ విమానాలతో విన్యాసాలు

సముద్రంలో బ్లాస్టింగ్

ఫ్లీట్.. ఫిదా

గగనతలంలో హెలికాప్టర్ల లేజర్ షో

సాగర తీరంలో 'ప్రపంచ' విన్యాసం | అట్టహాసంగా ఇంటర్నేషనల్ సిటీ పరేడ్

- యుద్ధ విన్యాసాల ప్రదర్శనతో సత్తా చాటిన నౌకాదళం
- విశాఖ తీరంలో దేశ విదేశాల కళా వైభవ ప్రదర్శన
- సిటీ పరేడ్‌తో పులకించిన విశ్వనగరం
- కవాతులో విదేశీ రక్షణ బృందాలు
- జనసంద్రమైన ఆర్కే బీచ్

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: చేతక్ హెలికాప్టర్లు ఆకాశం నుంచి మువ్వన్నెల పతకాల్ని మోసుకొచ్చాయి. ఆ వెనుకే ఏఎల్‌హెచ్ హెలికాప్టర్లు బాణం ఆకారంలో దూసుకొచ్చాయి. సీకింగ్స్.. కమోవ్ వంటి హెలికాప్టర్ల సందడి నడుమ ఐఎస్‌వీ టాంగోలు సముద్ర జలాల్లోకి దూసుకుపోయాయి. మేఘాల్ని చీల్చుకుంటూ మిగ్–29 యుద్ధ విమానాలు బాంబుల మోత మోగించాయి. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ–2026లో భాగంగా.. విశాఖపట్నంలో గురువారం నిర్వహించిన సైనిక విన్యాసాలు ఔరా అనిపించాయి. ఈ సందర్భంగా బీచ్ రోడ్డులో భారతదేశ సంస్కృతి, సంప్రదాయ కళలకు ప్రాణం పోసేలా నిర్వహించిన సిటీ పరేడ్ కనువిందు చేసింది. వీటిని వీక్షించిన విదేశీ ప్రతినిధులు ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐఎఫ్‌ఆర్‌లో పాల్గొన్న వివిధ దేశాలకు చెందిన నౌకాదళాలు, కోస్ట్ గార్డ్ బృందాలు నిర్వహించిన కవాతు హైలైట్‌గా నిలిచింది. అత్యాధునిక డ్రోన్ విన్యాసాలు, మెరైన్ కమాండోల సాహసాలతో సముద్ర భద్రత విషయంలో కీలక పాత్ర పోషించబోతోందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి భారత్ సుస్పష్టం చేసింది.

అతిథుల నడుమ అంబరమంటిన సంబరం

గురువారం నాటి ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్‌సింగ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. నేవల్ బ్యాండ్ ఆధ్వర్యంలో వందేమాతరం, జనగణమనతో మొదలైన సిటీ పరేడ్ సంబరం అంబరాన్నంటింది.

యుద్ధ విమానాల బాంబుల వర్షం

చేతక్, ఏఎల్‌హెచ్, సీకింగ్స్, కమోవ్–28, కామోవ్–31, రోమియోలుగా పిలిచే ఎంహెచ్–60ఆర్ హెలికాప్టర్లతో భారత వాయుసేన ఒక్కసారిగా వినువీధిలో ఫైరింగ్ నిర్వహించి సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. ఇమ్మీడియట్ సపోర్ట్ వెసల్స్ ఐఎస్‌వీ టాంగోలు సముద్ర జలాల్లో దూసుకుపోతుండగా.. గగన తలంలో మేఘాల్ని చీల్చుకుంటూ మూడు మిగ్–29 యుద్ధ విమానాలు దూసుకొచ్చి బాంబుల మోత మోగించాయి. 16వ బెటాలియన్ ద్వారా ప్లటూన్ కమాండర్లు బీఎంపీ–2 యుద్ధ ట్యాంకర్లతో సముద్ర తీరంలోకి దూసుకొచ్చి అతిథులకు గౌరవ వందనం సమర్పించి యుద్ధ విన్యాసాల్ని ప్రదర్శించారు. ఎయిర్ స్క్వాడ్రన్ ఆధ్వర్యంలో నాలుగు డార్నియర్ ఎయిర్‌క్రాఫ్టలు వజ్రాకృతిలో విన్యాసాలు చేయగా.. మూడు కోస్ట్‌గార్డ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, భారత నౌకాదళానికి చెందిన పీ–8ఐ వచ్చీ రాగానే బాంబుల వర్షం కురిపించాయి.

యుద్ధ విన్యాసం.. రక్షణ సామర్థ్యం

సముద్రపు దొంగల ఆటని ఎలా కట్టిస్తారు.. సముద్రంలో చిక్కుకున్న వారిని ఎలా రక్షిస్తారనే అంశాల్ని ప్రదర్శించారు. సీకింగ్ హెలికాప్టర్లు మెరైన్ కమాండర్లు మార్కోస్‌ని ప్రవేశపెట్టి.. కృత్రిమంగా ఏర్పాటు చేసిన ఆయిల్ రిగ్‌ని నాశనం చేసే ప్రదర్శనని వీక్షకుల ఒళ్లు గగుర్పొడించింది. మిగ్–29 యుద్ధ విమానాలు ఒక్కసారిగా దూసుకొచ్చి తక్కువ ఎత్తులో ఎగురుతూ.. పల్టీలు కొడుతూ బాంబుల వర్షం కురిపిస్తూ సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి. మూడు మిగ్–29, నాలుగు హాక్ జెట్స్ ఫ్లై పాస్ట్ నిర్వహిస్తూ గగనతల యుద్ధ విన్యాసాల ప్రదర్శన ముగించాయి. అనంతరం ఐఎఫ్‌ఆర్ భాగస్వామ్య దేశాలైన ఆస్ట్రేలియా, రష్యా, మలేషియా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, ఇండోనేషియా, ఇరాన్, మయన్మార్, ఫిలిప్పీన్స్, దక్షిణాఫ్రికా, థాయ్‌లాండ్, మాల్దీవులు, సీయాచెల్, వియత్నాం దేశాల నౌకాదళ సిబ్బంది కవాతు నిర్వహించారు. చివరిగా దేశ ఔన్నత్యాన్ని, భారత నౌకాదళం, రక్షణ దళాల వీరోచిత్యాన్ని చాటిచెప్పేలా లేజర్ షో, డ్రోన్ షోతో ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ కార్యక్రమాన్ని ముగించారు.

విన్యాసాలు కాదు.. విశ్వాసానికి ప్రతీకలు

అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలకు విశాఖపట్నం మరోసారి ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉంది. సముద్ర సరిహద్దుల రక్షణలో మన నావికులు ప్రదర్శిస్తున్న సాహసాలు వెలకట్టలేనివి. అంతర్జాతీయ సిటీ పరేడ్ ప్రపంచ దేశాల మధ్య ఉన్న సముద్ర సంబంధాలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఇప్పుడు జరిగినవి కేవలం విన్యాసాలు మాత్రమే కాదు. సముద్ర రక్షణకు, స్నేహపూర్వక వాతావరణానికి ప్రతీకలు. భారత్ నిరంతరం ప్రపంచ శాంతిని కాంక్షిస్తుంది. సముద్ర మార్గాల ద్వారా వాణిజ్యం, స్నేహం మెరుగుపడటం దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేస్తుంది. పరేడ్‌లో పాల్గొన్న విదేశీ ప్రతినిధులకు సాదర స్వాగతం పలుకుతున్నాను. 'సముద్రాల ద్వారా స్నేహం' అనే నినాదం నేడు ప్రపంచానికి అత్యంత ఆవశ్యకంగా మారింది. వివిధ దేశాల నౌకాదళాలు ఒకే వేదికపై కవాతు చేయడం శాంతికి చిహ్నం.

– జస్టిస్ అబ్దుల్ నజీర్, గవర్నర్

బాధ్యతాయుతమైన శక్తిగా భారత్

74 దేశాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం గర్వంగా ఉంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతిని నెలకొల్పడంలో భారత్ ఒక బాధ్యతాయుతమైన శక్తిగా ఎదుగుతోంది. సముద్ర దొంగతనాలు, ఇతర అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి మిత్రదేశాల నావికాదళాల మధ్య సమన్వయం అత్యంత అవసరం. ఇందుకోసం భారత నౌకాదళం ఎల్లప్పుడూ లైట్‌హౌస్‌లా దారి చూపించడంలో ముందుంటుంది.

– అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, భారత నౌకాదళాధిపతి

భారత్ నమ్మకమైన 'విశ్వ మిత్ర'

సముద్ర సవాళ్లపై ప్రపంచ దేశాలు ఏకం కావాలి

- సాగర జలాల్లో తీవ్రవాదం, అక్రమ రవాణా, పైరసీ పెరుగుతున్నాయి
- శాంతి స్థాపన కోసం అన్‌క్లాస్ చట్టాన్ని బలోపేతం చేయాల్సిందే
- అంతర్జాతీయ మారిటైమ్ సెమినార్ ప్రారంభోత్సవంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- విశాఖలో మిలాన్–2026 సదస్సుకు ముఖ్య అతిథిగా రక్షణ మంత్రి
- ఆసియాన్ దేశాలతో ప్రత్యేకంగా భేటీ

మిలాన్ దేశాల ప్రతినిధులతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

సాక్షి, విశాఖపట్నం : మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సముద్ర భద్రత అనేది కేవలం ఒక దేశానికి పరిమితం కాదని.. సముద్ర సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. భారత నౌకాదళం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మిలాన్–2026' విన్యాసాలను రాజ్‌నాథ్‌సింగ్ విశాఖలో గురువారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ మారిటైమ్ సెమినార్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. 74 దేశాల నౌకాదళ అధిపతులు, ప్రతినిధులు భాగస్వాములై చేపట్టిన ఈ విన్యాసాలు భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యానికి అద్దం పడుతున్నాయన్నారు. భారత్ నమ్మకమైన విశ్వ మిత్రగా ఉంటుందని స్పష్టం చేశారు.

పరస్పర విశ్వాసానికి దోహదం

సముద్ర వ్యాపారం, రవాణా విపరీతంగా పెరిగిన క్రమంలో పైరసీ, తీవ్రవాదం, అక్రమ రవాణా వంటి సవాళ్లు పెరిగాయని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. జలసంధులు, సముద్ర వనరుల యాజమాన్యం విషయంలోనూ వివాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని ఏ ఒక్క దేశం కూడా ఒంటరిగా ఎదుర్కోలేదని, అందుకే 'మిలాన్' వంటి వేదికలు పరస్పర విశ్వాసాన్ని పెంచేందుకు తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. సముద్ర జలాల్లో శాంతి స్థాపనకు 'ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టాల ఒప్పందం'(అన్‌క్లాస్) చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోదీ దార్శనికతతో సముద్ర భద్రత కోసం ప్రారంభించిన సాగర్ కార్యక్రమం ఇప్పుడు మహాసాగర్‌గా రూపాంతరం చెందిందన్నారు. భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి మాట్లాడుతూ మిలాన్ విన్యాసాలను మారిటైమ్ మహాకుంభంగా అభివర్ణించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో చైర్మన్ డా.సమీర్ వి.కామత్, తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం ప్రారంభం

ఐఎఫ్‌ఆర్, మిలాన్‌తోపాటు విశాఖలో మూడో అతి పెద్ద కీలక కార్యక్రమం ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం(అయాన్స్) కాంక్లేవ్ శుక్రవారం ప్రారంభం కానుంది. మొత్తం 42 దేశాలకు చెందిన నౌకాదళ అధిపతులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. విశాఖ బీచ్‌రోడ్డులోని నోవాటెల్ హోటల్‌లో జరిగే ఈ సదస్సులో హిందూ మహా సముద్రంలో సవాళ్లు, సహకారంపై ఆయా దేశాల ప్రతినిధులు కీలకంగా చర్చించనున్నారు.

ఆసియన్ దేశాల ప్రతినిధులతో కేంద్ర మంత్రి సమావేశం

రాజ్‌నాథ్‌సింగ్ తొమ్మిది ఆసియన్ సభ్య దేశాల నౌకాదళాధిపతులు, ప్రతినిధి బృందాలతో గురువారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏసియన్ నేషన్స్(ఆసియాన్)లో ఉన్న బ్రూనై, కంబోడియా, ఇండోనేషియా, లావోస్, మలేషియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాలతో భారత్ రక్షణ సహకారం మరింత బలోపేతం కానుందని మంత్రి అన్నారు. 'ఆత్మనిర్భర భారత్'లో భాగంగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చెందిన భారత రక్షణ రంగం నుంచి ఆసియాన్ దేశాలు ప్రయోజనం పొందాలని ఆయన ఆహ్వానించారు. భారత నౌకాదళ తయారీ సామర్థ్యానికి పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్‌ఎస్ విక్రాంత్, విశాఖపట్నం క్లాస్ డిస్ట్రాయర్స్ నిదర్శనమన్నారు. సముద్ర తీర స్థిరత్వం కోసం యువ నౌకాదళ అధికారుల మధ్య పరస్పర అవగాహన పెంచే కార్యక్రమాలు విస్తరించాలని కేంద్రమంత్రి రక్షణ మంత్రి ప్రతిపాదించారు. 'సఖ్యత, సహకారం, సమన్వయం' అనే నినాదంతో, స్వేచ్ఛాయుత ఇండో–పసిఫిక్ ప్రాంతం కోసం అందరూ కలిసి పని చేయాలని రక్షణ మంత్రి సారథ్యంలో ఆసియాన్ దేశాలు సమావేశం తీర్మానించాయి.

న్యాయసూత్రాలకు లోబడే ఉరిశిక్ష ఖరారు చేయాలి

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

పెనమలూరు: న్యాయసూత్రాలకు లోబడే ఉరిశిక్ష ఖరారు చేయాలని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరులోని సిద్ధార్థ లా కాలేజీలో గురువారం జస్టిస్ లావు వెంకటేశ్వరరావు 8వ ఎండోమెంట్ లెక్చర్‌లో భాగంగా 'దేశ న్యాయ వ్యవస్థలో మరణ శిక్ష సంక్లిష్టత – రాజ్యాంగ బద్ధ చర్చ' అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. దేశంలో చాలామంది న్యాయమూర్తులు, మేధావులు ఉరిశిక్ష రద్దు చేయాలని సూచించారని పేర్కొన్నారు. ఉరిశిక్ష అనేది సమన్యాయ సూత్రంపై ఆధారపడి ఉండాలన్నారు. ప్రాథమిక హక్కులు సామాన్య మానవులతో పాటు ఖైదీలకు కూడా ఉంటాయన్నారు. దేశంలో ఉరి శిక్ష అత్యధికంగా పేద, మధ్య తరగతి వర్గాలకే పడుతోందని గణాంకాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. దిగువ కోర్టులు న్యాయసూత్రాలు పాటించకుండా 90 శాతం ఉరిశిక్షలు విధిస్తున్నాయని, దీన్ని అత్యున్నత న్యాయస్థానాల్లో జీవిత ఖైదుగా మార్చుతున్నారని తెలిపారు. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అనూప్ సురేంద్రనాథ్ మాట్లాడుతూ.. దేశంలో ఉరి శిక్ష 150 నేరాలకు విధిస్తారన్నారు. ముద్దాయి జైల్లో ఉన్న కాలంలో అతని ప్రవర్తన, మానసిక స్థితి పరిశీలించి శిక్ష ఖరారు చేయాలని గతంలో సుప్రీంకోర్టు సూచించిందన్నారు. ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అని కోర్టు భావిస్తే ఉరిశిక్ష రద్దు చేయవచ్చని వివరించారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే బాషా, ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్.దివాకర్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలపై వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తొలగింపు

- ఏఎన్‌యూ తాత్కాలిక పాలకుల అత్యుత్సాహం
- టీఎన్‌ఎస్‌ఎఫ్ నేతల వినతితో 24 గంటల్లో తొలగించిన వైనం
- విస్మయం వ్యక్తం చేస్తున్న మేధావులు, విద్యార్థులు



కళాశాలపై ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగిస్తున్న దృశ్యం

ఏఎన్‌యూ (పెదకాకాని): ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తాత్కాలిక పాలకులు అనుసరిస్తున్న విధానాలు విద్యావేత్తలు, మేధావులను విస్మయానికి గురిచేస్తున్నాయి. అధికార పార్టీ నేతల ప్రాపకం కోసం నాడు వర్సిటీలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించిన పాలకులు.. నేడు ఇంజినీరింగ్ కళాశాలపై ఉన్న మహానేత పేరును తొలగించి వివాదాలకు తెరలేపారు. వివరాల్లోకెళ్తే.. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలగా కొనసాగుతున్న పేరును మార్చాలని టీడీపీ విద్యార్థి విభాగమైన టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు బుధవారం వర్సిటీ ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావును కోరారు. వారు కోరిన 24 గంటల్లోనే గురువారం క్రేన్‌ను రప్పించి ఇంజినీరింగ్ కళాశాలపై ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించడం వర్సిటీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కళాశాలకు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తొలిగించడం దుర్మార్గ చర్య అని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర మండిపడ్డారు. వర్సిటీల్లో లోకేశ్ రెడ్‌బుక్ అరాచకం రాజ్యమేలుతోందని విమర్శించారు. ఏఎన్‌యూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షుడు పంతగాని రమేష్, అధ్యక్షుడు ఆసిఫ్, ఉపాధ్యక్షుడు పంతగాని చంద్ తదితరులు ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిగా ఉండి ప్రమాదవశాత్తు మరణించిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలకు ఏర్పాటు చేయాలనే నిర్ణయం 2009లో అప్పటి పాలకమండలి, అకడమిక్ సెనేట్ ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయని, నేటి పాలకులు డాక్టర్ వైఎస్సార్ పేరు తొలగించటం బాధాకరమని వర్సిటీ మాజీ వీసీ ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు.

అనాథలా ముగిసిన మృగాడి కథ

చెత్త బండిలో తీసుకెళ్లి డంపింగ్ యార్డులో పూడ్చేసిన పోలీసులు

చెత్త బండిలో తరలిస్తున్న కులవర్ధన్ మృతదేహం, పూడ్చుతున్న దృశ్యం

మదనపల్లె టౌన్ : చస్తే పాడె మోయడానికి నలుగురిని సంపాదించుకోవాలంటారు పెద్దలు. అయితే ఆ నలుగురిని కూడా సంపాదించుకోలేక ఊరి జనం దగ్గర ఛీకొట్టించుకుని, కుటుంబ సభ్యులూ పట్టించుకోకపోవడంతో మృగాడు కులవర్ధన్ కథ గురువారం రాత్రి అనాథశవం రూపంలో ముగిసింది. రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేకెత్తించిన మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లెలో మూడు రోజుల క్రితం ఏడేళ్ల బాలికపై హత్యాచారం... అనంతరం బుధవారం కురబలకోట మండలంలోని కనసానివారిపల్లె వద్ద చెరువులో శవమై తేలిన మృగాడి మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రి మార్చురీకి ముదివేడు పోలీసులు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని తీసుకెళ్లడానికి కుటుంబసభ్యులు, బంధువులు ముందుకు రాకపోవడంతో గురువారం రాత్రి డీఎస్పీ మహేంద్ర ఆదేశాలతో మున్సిపల్ సిబ్బందికి అప్పగించారు. వారు చెత్త బండిలో శవాన్ని డంపింగ్ యార్డుకు తరలించి ఎస్‌ఐ మధురామచంద్రుని సమక్షంలో పూడ్చేశారు. మరోవైపు బాలిక హత్యాచారం విషయం తెలిసినా కులవర్ధన్ తల్లి చెప్పలేదనే ఆరోపణతో ఆ కేసులో ఆమెను ఏ2గా చేర్చారు. ఈ క్రమంలో ఆమెను ఆయా విధుల నుంచి తొలగించినట్లు వెంకటేశ్వరపురం ప్రభుత్వ స్కూలు హెచ్‌ఎం మీడియాకు తెలిపారు. మరోవైపు బాలిక హత్యాచారం నేపథ్యంలో ఆందోళన చేపట్టిన వారిలో 50 మందికి మదనపల్లె డీఎస్పీ మహేంద్ర గురువారం రాత్రి 41 నోటీసులు జారీ చేశారు.

బీఎన్‌ఆర్‌లో ప్రత్యేక ఆఫర్లు

బీఎన్‌ఆర్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్

లబ్బీపేట (విజయవాడ తూర్పు): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మహాత్మా గాంధీ రోడ్డులోని బీఎన్‌ఆర్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ మూడో వార్షికోత్సవం సందర్భంగా మార్చి 1 వరకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ బాపిరెడ్డి నాగిరెడ్డి, ఎండీ బాపిరెడ్డి రోహిత్ చరణ్‌రెడ్డి తెలిపారు. డైమండ్స్ క్యారెట్ ధర రూ.44,999 నుంచి ప్రారంభమని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై మేకింగ్ చార్జీలు ఉండవని తెలిపారు. పోల్కి డైమండ్స్‌పై తరుగు, మేకింగ్ చార్జీలు లేవన్నారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications LimitedSakshi Press, Survey No 2/4, Kothapalem Village, Renigunta Mandal, Tirupati Revenue Division,Tirupati Dist - 517 520, and Printed at Jagati Publications Limited Survey No 2/4, Kothapalem Village, Renigunta Mandal, Tirupati Revenue Division,Tirupati Dist - 517 520
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of News under the PRB Act)Phone No.0877-2275378 Fax No. 0877-2271213, RNI Regn No. APTEL/2008/23805. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

మీడియా పాయింట్

ఇందాపూర్ కోసం టీటీడీ నిబంధనలు మార్చేశారు..

తిరుమల శ్రీవారి లడ్డూ విషయంపై సభలో చర్చకు టీడీపీ కూటమి ఒప్పుకోవడం లేదు. ఇందాపూర్ డెయిరీ పేరు బయటకొచ్చినప్పటి నుంచీ చర్చకు రావడంలేదు. లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సిట్ చెప్పింది. హెరిటేజ్‌కి సంబంధం ఉంది కాబట్టే ఇందాపూర్‌కి కాంట్రాక్టు ఇచ్చారు. టీడీపీ గత హయాంలో నెయ్యి రూ.315 కి ఇచ్చారంటే అది కల్తీ కాదా? చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు ఇందాపూర్‌కి కాంట్రాక్టు ఇచ్చారు. దీనికోసం టీటీడీ నిబంధనలను మార్చేశారు.

– కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ

చంద్రబాబు క్షమాపణ చెప్పాలి..

ఇందాపూర్ డెయిరీ, హెరిటేజ్ విషయంలో మేం రెండు విషయాలు అడుగుతున్నాం. ఒకటి.. శ్రీవారి లడ్డూ కల్తీ అంటూ చంద్రబాబు చేసిన ప్రకటనలు, మాటలకు ముందుగా క్షమాపణలు చెప్పాలి. రెండోది.. కల్తీ నెయ్యి సరఫరా విషయంలో హెరిటేజ్‌కు, ఇందాపూర్ డెయిరీకి ఉన్న సంబంధంపై సీబీఐ దర్యాప్తు జరగాలి. హెరిటేజ్ ఫుడ్స్‌కు పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ద్వారా దాదాపు రూ.300 కోట్ల రాయితీని రాష్ట్ర కేబినెట్ ప్రకటించింది. కేవలం 35 మందికి ఉపాధి కల్పించే ఆ సంస్థకు ఇచ్చిన రాయితీని వెనక్కి తీసుకోవాలి.

– మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్సీ

డిస్‌క్వాలిఫై అయిన మూడు నెలల్లోనే మళ్లీ అర్హత..

2024లో చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇందాపూర్‌కు 2025 డిసెంబరు 16న టెండరు ఖరారైంది. గతంలో కేజీ నెయ్యి రూ.300 చిల్లరకు అమ్మిన ఇందాపూర్ డెయిరీ ఇప్పుడు రూ.658కి అమ్ముతోంది. ఇందాపూర్ డెయిరీని 2026, ఫిబ్రవరి 10 వరకు హెరిటేజ్‌కు మాన్యు ఫ్యాక్చరింగ్ సంస్థగా దాని వెబ్‌సైట్‌లో చూపించారు. ఈ గుట్టు బయటకు రాగానే కో–మాన్యుఫ్యాక్చరింగ్‌గా మార్చేశారు. నిజానికి.. 2015లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే టీటీడీ నెయ్యి వ్యవహారాల్లోకి ఇందాపూర్ డెయిరీ ప్రవేశించింది. ల్యాబ్ రిపోర్డులు నెగిటివ్‌గా రావడంతో 2016లో ఇందాపూర్ డెయిరీ డిస్‌క్వాలిఫై అయ్యింది. అంటే దానర్థం కల్తీ జరిగిందనేగా? ఆ తర్వాత మూడునెలల్లోనే ఇందాపూర్‌కు మళ్లీ అర్హత కల్పించారు. ఇందులో దాగున్న రహస్యం ఏమిటి?

– రాజగొల్ల రమేష్‌యాదవ్, ఎమ్మెల్సీ

చర్చకు రమ్మంటే పారిపోతున్నారు..

టీడీపీ కూటమి సభ్యులు సభలో చర్చకు అంగీకరించడంలేదు. బయటకొచ్చి మాత్రం చర్చకు సిద్ధం అంటున్నారు. శ్రీవారి సంపదను దోచుకోవడానికే చంద్రబాబు తన హెరిటేజ్ అనుబంధ సంస్థ ఇందాపూర్ డెయిరీకి కేజీ రూ.658 చొప్పున లక్ష కేజీల నెయ్యిని కట్టబెట్టారు. గతంలో ఇదే ఇందాపూర్ రూ.357కి సరఫరా చేసేది. నెలల్లోనే ధర ఎందుకు భారీగా పెరిగిపోయింది? ఈ విషయాలన్నీ బయటకొస్తాయనే చర్చకు రాకుండా పారిపోతున్నారు. ఇన్నాళ్లూ తక్కువ ధరకు నెయ్యి ఎలా వస్తుందని మాట్లాడారు. వారి సంస్థలకు ధరలు పెంచుకోవడం కోసమే ఇదంతా చేశారని ఇప్పుడు అర్థమవుతోంది. పైగా.. వైఎస్ జగన్ హయాంలో కఠినతరం చేసిన నిబంధనలను ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం మార్చేసింది.

– వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ

యథేచ్ఛగా గోవుల అక్రమ రవాణా..

బడ్జెట్ మీద ప్రజల అభిప్రాయాలు చెప్పాలని మండలికి వెళ్తే ఇవాళ కూడా నిరాశే మిగిలింది. ప్రభుత్వం సహకరించపోవడంవల్ల సభ ముందుకు సాగలేదు. ఆవులు, పశువుల అక్రమ రవాణా జరుగుతోందని ప్రశ్నిస్తే.. అవును, కేసులు పెట్టాం, ప్రత్యేక పహారా పెట్టామని హోంమంత్రి చెప్తున్నారు. కానీ, అదంతా అబద్ధం. వీటి అక్రమ రవాణాపై ఎలాంటి నియంత్రణ లేదు. ఒక్క ఆర్టీఓ కూడా వాహనాల్ని అడ్డుకుని కేసు పెట్టడంలేదు. పశ్చిమ గోదావరి జిల్లా తేతలిలో 'లేహం ఫుడ్ ప్రొడక్ట్స్' అనే పరిశ్రమ ఎన్నో అక్రమాలకు పాల్పడుతోంది. దీనిపై ప్రజలు నిరసనకు దిగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోగా బాధితులపైనే ఎదురు కేసులు పెడుతోంది. బీఫ్ ఎగుమతుల్లో ఆవు మాంసం శకలాలు ఉన్నాయని విశాఖలో కేసు నమోదైంది. ఇది తణుకు నుంచి ఎగుమతి అయిన మాంసం అనే అనుమానాలున్నాయి.

– వంకా రవీంద్రనాథ్, ఎమ్మెల్సీ

మంచు దుప్పటి కప్పుకునే లంబసింగి అందాలు పర్యాటకులను మురిపిస్తుంటే, అక్కడి నేలల్లో పండుతున్న విదేశీ పంటలు అన్నదాతలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. మైదాన ప్రాంతం నుంచి వచ్చిన యువ కౌలు రైతులు, ఇక్కడి శీతల వాతావరణాన్ని అవకాశంగా మలుచుకుని వినూత్న రీతిలో వ్యవసాయం చేస్తున్నారు. కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా.. స్ట్రాబెర్రీ, అవకాడో వంటి విదేశీ పండ్లు, రంగురంగుల పూల సాగుతో లంబసింగిని ఒక ఉద్యానవనంగా తీర్చిదిద్దారు. పర్యాటక సీజన్‌లో నేరుగా క్షేత్రం వద్దే విక్రయాలు సాగిస్తూ, మార్కెటింగ్ కష్టాలను అధిగమించి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఆంధ్రా కశ్మీర్‌లో

విదేశీ సిరులు

స్ట్రాబెర్రీలో మిశ్రమ పంటగా చేపట్టిన విదేశీ పూల సాగు

- మిశ్రమ పంటల సాగుతో మంచి ఆదాయం
- శీతల వాతావరణంలో స్ట్రాబెర్రీ, పూలు, కూరగాయల సాగు
- గిరిజనుల నుంచి కౌలుకు తీసుకుని వ్యవసాయం
- పర్యాటకుల రాకతో స్థానికంగా పెరిగిన మార్కెటింగ్
- మంచి ఆదాయం పొందుతున్న రైతులు

స్ట్రాబెర్రీ: 200 గ్రాముల బాక్స్ రూ.100 నుంచి రూ.120
స్ట్రాబెర్రీ: 100 నుంచి 200 గ్రాముల బాక్స్ రూ.150 నుంచి రూ.200
బ్రకోలి, జుకిని: కిలో రూ.60 నుంచి రూ.80
పూలు: రకాన్ని బట్టి కిలో రూ.150 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు.

చింతపల్లి: ఆంధ్రా కశ్మీర్‌గా గుర్తింపుపొందిన అల్లూరి జిల్లా లంబసింగిలో యువ కౌలు రైతులు వినూత్న పద్ధతుల్లో సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మైదాన ప్రాంతానికి చెందిన వీరు, ఇక్కడి గిరిజన రైతులకు చెందిన పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని, కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా విదేశీ రకాల పండ్లు, కూరగాయలు, పూల సాగు చేపట్టి మంచి ఆదాయం పొందుతున్నారు.

జుకినీ కాయలు, పండ్లు

పర్యాటకులను ఆకర్షించేలా..

సముద్ర మట్టానికి 3,600 అడుగుల ఎత్తులో ఉండి, అతిశీతల వాతావరణం కలిగిన లంబసింగికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇక్కడి వాతావరణం విదేశీ పంటలకు అనుకూలంగా ఉండటంతో, రైతులు పూర్తిగా సేంద్రియ పద్ధతిలో పండ్ల జాతికి చెందిన స్ట్రాబెర్రీ, అవకాడో, లీచీ, డ్రాగన్ ఫ్రూట్, కూరగాయల జాతికి చెందిన బ్రకోలి, జుకిని, బఠాణి సాగు చేస్తున్నారు. వీటితోపాటు బంతి, చేమంతి, గులాబి, దాలియా, పొద్దుతిరుగుడు వంటి 15 దేశవాళీ రకాలతో పాటు.. జెర్బరా, ఆంథూరియం తదితర 13 రకాల విదేశీ పూల రకాలను సాగు చేస్తున్నారు.

క్షేత్రం వద్దే మార్కెటింగ్

ఏడాదికేడాది లంబసింగిని సందర్శించే పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. పర్యాటక సీజన్ ప్రారంభం కాగానే రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన తాజా పండ్లు, పూలను కొనుగోలు చేయడానికి వారు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

తప్పిన ఇబ్బందులు

పర్యాటకులు నేరుగా పొలాలకే వచ్చి కొనుగోలు చేస్తుండటంతో, రైతులకు మార్కెటింగ్ ఇబ్బందులు తప్పాయి. స్థానికంగానే అమ్మకాలు జరుగుతుండటంతో రవాణా ఖర్చులు తగ్గి మంచి ధరలు లభిస్తున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు:

ఏడాది పొడవునా ఆదాయం

గిరిజన రైతుల వద్ద కౌలుకు తీసు ని సాగు చేస్తున్నాం. విదేశీ రకాల పూలు, పండ్ల వల్ల ఏడాది పొడవునా ఆదాయం లభిస్తోంది. ఖర్చులు పోను మంచి లాభాలు వస్తున్నాయి. పర్యాటక ప్రాంతం కావడంతో అమ్మకాలకు ఎటువంటి ఇబ్బంది లేదు.

– కసిరెడ్డి కృష్ణ, కౌలు రైతు, లంబసింగి

పర్యాటకుల వల్లే మార్కెటింగ్

దేశవాళీ పంటలతోపాటు విదేశీ పంటలు సాగు చేపడ్డడం వల్ల మంచి ఆదా యం పొందుతున్నాం. ఈ ఏడాది పర్యాటకులు అధిక సంఖ్యలో రావడం వల్ల ఇక్కడ పండిస్తున్న ఉత్పత్తులకు మంచి గిరాకీ ఏర్పడింది. పర్యాటకులే అధికంగా కొనుగోలు చేస్తున్నారు.

– సత్యనారాయణ, కౌలు రైతు, పిఠాపురం

లంబసింగి ప్రాంతంలో బ్రకోలీ, జుకినీ సాగు

బడ్జెట్‌పై సమాధానమిచ్చేటప్పుడూ

చంద్రబాబు భజనే

అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీరిదీ..

సాక్షి, అమరావతి: బడ్జెట్‌పై సమాధానమిచ్చే ప్రసంగంలో కూడా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో చంద్రబాబు భజనే చేశారు. 'రాష్ట్ర బడ్జెట్ పత్రంలో చంద్రబాబును తక్కువ పొగిడినట్లు తనకు అనిపిస్తోందని.. ఇంకా బాగా పొగడాల్సిందని.. ప్రతి చోటా గత ప్రభుత్వం తీరును ఎండగట్టి ఉండాల్సిందని..' అన్నారు. బడ్జెట్‌పై అసెంబ్లీలో గురువారం జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. బడ్జెట్‌పై విమర్శలు వచ్చిన నేపథ్యంలో... తాను ప్రవేశపెట్టింది రాష్ట్రాన్ని పరుగులు పెట్టించే బడ్జెట్ అని వెనకేసుకొచ్చారు. ప్రభుత్వం తీసుకున్న అప్పులపై రూ.2 వేల కోట్ల మేర వడ్డీ రేట్లు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రసంగం ఆసాంతం చంద్రబాబును పొగడ్డానికి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను తిట్టడానికే పయ్యావుల ప్రాధాన్యమిచ్చారు. ఈ నేపథ్యంలో పయ్యావుల ప్రసంగం అయిపోతుండడంతో మరో 5 నిమిషాలు కొనసాగించాలని జీవీ ఆంజనేయులుతో కేశవ్‌కు చంద్రబాబు సూచించడం కొసమెరుపు.

భక్తకోటి నడుమ గిరిప్రదక్షిణ

ఏర్పేడు: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జ్ఞానప్రసూన్నాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు కైలాసగిరి ప్రదక్షిణ మహోత్సవం అశేష భక్తకోటి నడుమ వేడుకగా జరిగింది. యాగశాల వద్ద ప్రత్యేక పూజలు చేసి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దంపతులు ఉభదారులుగా వ్యవహరించి గిరిప్రదక్షిణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవాలను దిగ్విజయంగా జరిగేందుకు కటాక్షించిన సకల దేవతామూర్తులకు వీడ్కోలు పలికేందుకు గిరి ప్రదక్షిణ చేస్తారు. అంజూరు మండపం వద్ద అమ్మవారి తరపు బంధుగణం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.

రెండు వర్సిటీలకు

మెయింటెనెన్స్ గ్రాంట్ పెంపు

సాక్షి, అమరావతి: ప్రతి ఏటా తిరుపతి శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ, కుప్పం ద్రవిడ యూనివర్సిటీకి టీటీడీ ఇచ్చే మెయింటెనెన్స్ గ్రాంట్‌ను పెంచేందుకు ప్రభుత్వం అనుమతి తెలిపింది. శ్రీపద్మావతి మహిళా వర్సిటీకి ఏటా ఇచ్చే రూ.కోటి మొత్తాన్ని రూ.కోటిన్నరకు, ద్రవిడ వర్సిటీకి ఏటా ఇచ్చే రూ.50 వేల మొత్తాన్ని రూ.కోటికి పెంచింది. ఈ మేరకు దేవదాయ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి హరిజవహర్‌లాల్ గురువారం ఉత్తర్వులిచ్చారు.

చేనేత స్టాల్స్ ప్రారంభించిన స్పీకర్

సాక్షి, అమరావతి: బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12 చేనేత స్టాళ్లను స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురువారం ప్రారంభించారు. డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు, మంత్రి ఎస్.సవిత సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చేనేత క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్పీకర్ మాట్లాడుతూ.. చేనేత దుస్తులు ధరిస్తూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ క్యాడర్‌కు రోల్ మోడల్‌గా నిలవాలని, దీంతో వారి అనుచరులు, అభిమానులు కూడా ఆ వస్త్రాల కొనుగోలుకు ఆసక్తి చూపుతారన్నారు. తద్వారా అమ్మకాలు పెరిగి, నేతన్నలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా, సంప్రదాయ చేనేత వృత్తిని కాపాడవచ్చన్నారు.

జనాభా లెక్కల సేకరణపై నేడు రాష్ట్ర స్థాయి సమావేశం

సాక్షి, అమరావతి: జనాభా లెక్కల సేకరణపై శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర సచివాలయంలో సీఎస్ విజయానంద్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. ఇందులో జనాభా లెక్కల సేకరణకు సంబంధించిన సన్నద్ధత ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి కలెక్టర్లు, ప్రతీ జిల్లా నుంచి జేసీ లేదా ఆర్డీవో స్థాయి అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్లు, అదనపు కమిషనర్లు హాజరు కావాల్సిందిగా సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

ఏయూలో విద్యార్థుల హక్కులను కాపాడాలి

ఏఐడీఎస్‌వో విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో విద్యార్థుల ప్రజాస్వామ్య, లౌకిక హక్కులను పరిరక్షించడంలో వైస్‌చాన్సలర్లు (వీసీలు) విఫలమవుతున్నారని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏఐడీఎస్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థులు ప్రశాంతంగా ఉండేలా.. ప్రజాస్వామ్య వాతావరణాన్ని కాపాడాలని ఏఐడీఎస్‌వో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.హరీష్ కుమార్ రెడ్డి, ఈ.మహేష్ కోరారు. విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు అవకాశం లేకుండా చేయాలనుకోవడం ఆందోళనకరమన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లోవిద్యార్థుల హక్కులను రక్షించడం, ఖాళీ పోస్టుల భర్తీ, మౌలిక సదుపాయాలు కల్పించాలనే డిమాండ్ల సాధనకు పోరుబాట పడుతున్నట్టు వారు ప్రకటించారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడే అన్ని విద్యార్థి సంఘాలు ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు.

15వ ఆర్థిక సంఘం నిధుల

వినియోగంపై వెసులుబాటు

సాక్షి, అమరావతి: గ్రామ పంచాయతీలతో పాటు మండల, జిల్లా పరిషత్‌లకు కేంద్రం నేరుగా విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై గత ఏడాది డిసెంబర్‌లో విధించిన ఆంక్షలను సర్పంచుల సంఘాల ఒత్తిడితో ప్రభుత్వం మరికొంత సడలించింది. డిసెంబరు 24న రాష్ట్ర ప్రభుత్వం మెమో జారీ చేస్తూ అందులో పేర్కొన్న పనులకే నిధుల వినియోగం పరిమితం చేయాలని ఆదేశాలు ఇచ్చింది. తాజాగా జారీ చేసిన మరో మెమో ప్రకారం, గతంలో పేర్కొన్న పనులతో పాటు, ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టి, పనులు పూర్తయ్యి ఎం–బుక్‌లో నమోదు చేసిన పనులకు సంబంధించిన చెల్లింపులకు కూడా ఈ నిధులను వినియోగించుకోడానికి అనుమతి ఇచ్చింది. విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన బకాయి బిల్లులతో పాటు 2014–19 మధ్య గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్లకు నిర్ణీత వాయిదాల చెల్లింపులు, గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్వహణ, గ్రామీణ లింకు రోడ్ల మరమత్తులు తదితర కార్యకలాపాలకు మాత్రమే సంబంధిత నిధులు వినియోగించాలని గత ఏడాది డిసెంబర్‌లో జారీ చేసిన మెమో నిర్దేశించింది.

'మధ్యాహ్న భోజనం' పర్యవేక్షణకు ఐఐసీతో ఒప్పందం

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ గురువారం చికాగో యూనివర్సిటీ ట్రస్ట్ (ఇండియా) ఆధ్వర్యంలోని ఇంటర్నేషనల్ ఇన్నోవేషన్ కార్ప్స్ (ఐఐసీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో గురువారం విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం జరిగింది. ఇందులో మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పారిశుధ్య విభాగం డైరెక్టర్, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఐఐసీ ప్రతినిధులు రిషిక మోడీ, శ్రద్ధా శ్రీవాస్తవ తుషార్ మల్హోత్రా పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 42,230 పాఠశాలలు/కళాశాలల్లో ప్రతిరోజూ భోజనం పొందుతున్న 32.3 లక్షల మంది విద్యార్థులకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికత అందించనుంది.

ఉద్యోగాల కల్పనే లక్ష్యం

సాక్షి, అమరావతి: ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలని ఏపీఎస్ఎస్‌డీసీ, ఉన్నత విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ అన్నారు. ఉండవల్లిలోని నివాసంలో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రౌండైన పరిశ్రమల్లో ఈ ఏడాది 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నారు. మరోవైపు విశ్వవిద్యాలయాల్లో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి న్యాయపరమైన చిక్కులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

పీపీపీలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం

- ఆర్నెలల్లో ల్యాండ్ పూలింగ్ పూర్తిచేస్తాం
- పెండింగ్‌లో 46 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులకు వేతనాల పెంపు ప్రతిపాదనలు లేవు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రులు సమాధానం

సాక్షి, అమరావతి: రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని పీపీపీ విధానంలో నిర్మిస్తామని.. ఇందుకు సంబంధించి డీపీఆర్‌లు సిద్ధంచేశామని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. ఈ నిర్మాణాన్ని రెండు దశల్లో 96.2 కి.మీ మేర చేపడతామన్నారు. శాసనసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రులు బదులిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చామని.. ఆర్నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు రాజధాని ట్రంక్ రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రంలో 46 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 581 ఎనర్జీ అసిస్టెంట్, 1,260 జూనియర్ లైన్‌మెన్, 1,084 అసిస్టెంట్ లైన్‌మెన్, 22 లైన్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ.. పెద్ద ఎత్తున పోస్టులు ఖాళీగా ఉండటంతో క్షేత్రస్థాయిలో

విద్యుత్ వినియోగదారుల సేవలపై ప్రభావం పడుతోందని, ఖాళీలను వెంటనే భర్తీచేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలో విద్యార్థులు, ఉపాధ్యాయ నిష్పత్తి చాలా తక్కువగా ఉందన్నారు. సమగ్రశిక్ష అభియాన్ ప్రాజెక్టుల్లో పనిచేసే ఉద్యోగులకు వేతనాల పెంపు ప్రతిపాదనలు లేవని స్పష్టంచేశారు. జాబ్ క్యాలెండర్ కింద త్వరలో డీఎస్సీ ప్రకటిస్తామన్నారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. 26 జిల్లాల్లో సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ల ప్రతిపాదన ఉందన్నారు.

రాజధానికి వెళ్లాలంటే సమస్యే : ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

వర్షాకాలంలో ప్రజలు రాష్ట్ర రాజధానికి చేరుకోవడం అతిపెద్ద సమస్యగా తయారైందని తాడికొండ టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. కొండవీటి వాగు పొంగితే రాజధానికి రాకపోకలు స్తంభించిపోతున్నాయన్నారు. శాసనసభ జీరో అవర్‌లో గురువారం శ్రావణ్ మాట్లాడుతూ.. రాజధానిలో ఆర్ అండ్ బీ రోడ్లు అత్యంత దుర్మార్గంగా ఉన్నాయని.. ప్రభుత్వం సమస్యను అర్థంచేసుకోవాలన్నారు. హైకోర్టు, సచివాలయానికి వెళ్లడానికి ఉద్యోగులు, ప్రజలు ఎంతో ఇబ్బందులుపడుతున్నారని.. టూ వీలర్, ఆటోల్లో ప్రజలు ప్రయాణం చేయలేని దుస్థితి నెలకొందన్నారు. కంతేరు మీదుగా తాడికొండ వెళ్లే రోడ్డు సామాన్య ప్రజలు నడవడానికి కూడా వీల్లేని విధంగా ఉందన్నారు. తాడికొండ నుంచి హైకోర్టు, సచివాలయానికి వచ్చే క్రమంలో చాలామంది ప్రమాదాలకు గురవుతున్నందున రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక అనుమతులు ఇవ్వాలన్నారు. అయితే, శ్రావణ్ రాజధాని సమస్యలు వివరిస్తుండగా ప్రసంగాన్ని ఆపేయాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పదేపదే బెల్ కొట్టారు. దీంతో.. అత్యంత కీలకమైన రాజధాని సమస్యలపై మాట్లాడేటప్పుడు బెల్ కొట్టడం సరికాదని శ్రావణ్ అసహనం వ్యక్తంచేశారు.

పోలీసు అధికారులను వీఆర్‌లో పెట్టడం దారుణం..

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ.. పోలీసుల పదోన్నతులపై చూస్తాం.. చేస్తాం.. అని హోం మంత్రి సమాధానం చెబుతున్నారని మండిపడ్డారు. గతేడాది అసెంబ్లీ సమావేశాల్లోనూ తాను ఈ సమస్యను లేవనెత్తానని గుర్తుచేశారు. ఏడాదిన్నర నుంచి 68 మంది సీఐలు, 50 మంది డీఎస్పీలు, 10 మందికి పైగా ఏఎస్పీలు, ఐదుగురు ఐపీఎస్ స్థాయి అధికారులను వీఆర్‌లో పెట్టి వేతనాలు ఇవ్వకపోవడం అత్యంత దారుణమన్నారు. కనీసం 50 శాతం వేతనాలిచ్చి వారిని ఆదుకోవాలన్నారు.

గోమాత..ఎదురీత

నాగావళిలో నీటి సడి తగ్గింది. దీంతో పశువులు ఇలా ఎదురీదుతూ సేద తీరుతున్నాయి. నదంతా కలిసి ఒక పాయగా మారిపోవడంతో సులభంగా ఒడ్డు దాటుతున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం

సాగుబడి

శతభిష కార్తె: మార్చి 3 వరకు

సేద్యానికి డ్రోన్ల దన్ను!

● మహిళా స్వయం సహాయక సంఘాలకు డ్రోన్ల పంపిణీతో సేద్యానికి టెక్నాలజీ దన్ను

● వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలకు, జీవనోపాధి మెరుగుదలకు దోహదం

గత రెండు దశాబ్దాల్లో డ్రోన్ సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా ఒక శక్తిమంతమైన సాధనంగా ఎదిగింది. మన దేశం కూడా ఈ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తోంది. వ్యవసాయం, పాలన, అభివృద్ధి రంగాల్లో డ్రోన్ల వినియోగాన్ని వేగంగా విస్తరిస్తోంది. తొలుత ప్రయోగాత్మకంగా డ్రోన్ల వాడకం చిన్నగా ప్రారంభమైనా ఇప్పుడు ప్రభుత్వ సేవలు, మౌలిక సదుపాయాల నిర్వహణ, వ్యవసాయం, జాతీయ భద్రత వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే స్థాయికి చేరుకుంది. నమో డ్రోన్ దీదీ కార్యక్రమం కింద 1,094 డ్రోన్‌లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించారు. ఇది వ్యవసాయ ఉత్పాదకతను, జీవనోపాధిని మెరుగుపరుస్తోంది. న్యూఢిల్లీలో ఏఐ సమ్మిట్ జరుగుతున్న సందర్భంగా డ్రోన్ల హవాపై ఫోకస్...

మన దేశంలో ప్రస్తుతం ఆధునిక వ్యవసాయంతో పాటు భూమి, ఆస్తి సర్వేలు, మౌలిక సదుపాయాల తనిఖీ, విపత్తు నిర్వహణ, రైల్వే, హైవేల పర్యవేక్షణ వంటి పనుల కోసం డ్రోన్లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, శిక్షణ సంస్థలు, అంకుర సంస్థలు, పరిశోధన సంస్థలు, ధ్రువీకృత పైలట్‌ల కృషితో డ్రోన్ల వినియోగం ప్రభుత్వ నిబంధనలకు లోబడి నానాటికీ విస్తరిస్తోంది.

కేంద్ర ప్రభుత్వ తాజా గణాంకాల ప్రకారం.. ఫిబ్రవరి 2026 నాటికి దేశంలో 38,500కు పైగా నమోదిత డ్రోన్‌లు(యూఐఎన్) వాడుకలో ఉన్నాయి. 39,890 డీజీసీఏ-ధ్రువీకృత పైలట్లు సేవలందిస్తున్నారు. 244 శిక్షణా సంస్థలు డ్రోన్ సంబంధిత నైపుణ్యాలను అందిస్తున్నాయి. స్వమిత్వ పథకం కింద డ్రోన్‌లను ఉపయోగించి 3.28 లక్షల గ్రామాలను సర్వే చేశారు. 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను రూపొందించారు.

సరళీకృత విధాన నిర్ణయాలు డ్రోన్ వ్యవస్థ విస్తరణకు దోహదపడుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల వల్ల ఈ రంగం ఇంతగా అభివృద్ధి చెందింది. సరళీకృతమైన డ్రోన్ నియమాలు, 'డిజిటల్ స్కై' సింగిల్ విండో ప్లాట్‌ఫారమ్, తయారీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలు, లక్షిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, డ్రోన్ వినియోగాన్ని సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చాయి. ప్రభుత్వ పథకాల్లో డ్రోన్‌లను చేర్చడం వల్ల పనులు మరింత వేగంగా, పారదర్శకగా జరుగుతున్నాయి.

నమో డ్రోన్ దీదీ సేవలు

నవంబర్ 2023లో ప్రారంభించిన 'నమో డ్రోన్ దీదీ' కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు మద్దతుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు(ఎస్‌హెచ్‌జీ) డ్రోన్లను అందించడం ఈ పథకం లక్ష్యం. వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, పంట ఉత్పాదకతను పెంచడం, పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించడం దీని ప్రధాన ఉద్దేశ్యాలు.

● డ్రోన్ దీదీ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ప్రముఖ ఎరువుల కంపెనీల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు 1,094 డ్రోన్లు పంపిణీ అయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో నమో డ్రోన్ దీదీ పథకం కింద అందించినవి 500కు పైగా డ్రోన్లు ఉన్నాయి.

● నమో డ్రోన్ దీదీ పథకం శ్రమతో కూడిన పాత పిచికారీ పద్ధతులకు స్వస్తి చెప్పి.. కచ్చితమైన ఫలితాలు సాధించే కృషి దిశగా వ్యవసాయంలో గణనీయమైన మార్పునకు శ్రీకారం చుట్టింది.

● ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌కు చెందిన ఒక డ్రోన్ దీదీ మాట్లాడుతూ డ్రోన్ శిక్షణ తనను శక్తివంతం చేసిందన్నారు. స్వయం సహాయక సంఘం తరపున నానో ఎరువులు, పురుగు మందుల పిచికారీ సేవలను అందిస్తూ ఆదాయం పొందుతున్నానని వివరించారు.

భూ వివాదాల పరిష్కారానికి డ్రోన్లు

సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రువైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్(స్వమిత్వ) పథకంలో డ్రోన్ సాంకేతికత ప్రధాన భూమిక పోషిస్తోంది. ఈ పథకాన్ని ఏప్రిల్ 2020లో ప్రారంభించారు. దీన్ని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా అమలు చేస్తున్నాయి. భూ వివాదాలను పరిష్కరించడానికి, బ్యాంకు రుణాలు పొందడాన్ని సులభతరం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్ ఆధారిత మ్యాపింగ్ చేపట్టారు. డిసెంబర్ 2025 నాటికి 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తయింది. 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులు సిద్ధమయ్యాయి.నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ) అన్ని హైవే ప్రాజెక్టుల కోసం ప్రతి నెలా డ్రోన్-వీడియో రికార్డింగ్‌లను తప్పనిసరి చేసింది. విపత్తు నిర్వహణ, అత్యవసర సేవలకు కూడా డ్రోన్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు. రైల్వే ట్రాక్‌లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, నిర్వహణ కోసం రైల్వే మంత్రిత్వ శాఖ యూఏవీలు/డ్రోన్లను ఉపయోగిస్తోంది. అదేవిధంగా, దేశ రక్షణలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

డ్రోన్ల నిబంధనలు మీకు తెలుసా?

దేశంలో డ్రోన్ల వినియోగం వేగవంతంగా విస్తరిస్తోంది.

డ్రోన్ల తయారీ, వినియోగాన్ని వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర విధాన పరమైన, ఆర్థిక చట్రాన్ని ఏర్పాటు చేసింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, నిబంధనల అమలును సులభతరం చేయడానికి, స్వదేశీ డ్రోన్ల ఉత్పత్తిని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంది.

● డ్రోన్ రూల్స్ 2021ను 2022, 2023లలో సవరించారు. ఈ సవరణలు మన దేశ డ్రోన్ వ్యవస్థను సరళీకరించాయి.

● నియంత్రణ విధానాలు సులభతరమయ్యాయి. ఫారమ్‌ల సంఖ్యను 25 నుంచి 5కి తగ్గించారు. అనుమతుల అవసరాలను 72 నుంచి కేవలం 4కు తగ్గించారు.

● ఫీజుల హేతుబద్ధీకరణ జరిగింది. డ్రోన్ పరిమాణంతో సంబంధం లేకుండా ఫీజుల నిర్ణయం జరిగింది.

● పౌర డ్రోన్ కార్యకలాపాల్లో 500 కేజీల బరువు వరకు ఉన్న డ్రోన్ల వాడకానికి అనుమతి లభించటంతో వాణిజ్య, పారిశ్రామిక అవసరాల కోసం వినియోగం పెరిగింది.

● గగనతలంలో దాదాపు 90%ను గ్రీన్ జోన్‌గా ప్రకటించారు. 400 అడుగుల ఎత్తు వరకు డ్రోన్లను ప్రభుత్వం అనుమతిస్తున్నది.

● 'సాంప్రదాయ పైలట్ లైసెన్స్'కు బదులుగా డీజీసీఏ జారీ చేసే 'రిమోట్ పైలట్ సర్టిఫికేట్'ను ప్రవేశపెట్టారు.

● పాస్‌పోర్ట్ అవసరం లేదు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఐడీ, అడ్రస్ ప్రూఫ్ ఉంటే డ్రోన్లను నడపడానికి సరిపోతుంది.

● మొత్తంగా ఈ సంస్కరణలు డ్రోన్ రంగంలోకి ప్రవేశించాలనుకునే వారికి గల అడ్డంకులను గణనీయంగా తగ్గించాయి. డ్రోన్ సేవల అందుబాటును గ్రామాల్లో పెంచడానికి దోహదపడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

● డ్రోన్లు, డ్రోన్ విడిభాగాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించటానికి పీఎల్ఐ పథకానికి కేంద్రం రూ.120 కోట్లు కేటాయించింది. అంకుర సంస్థలు, ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, దేశీయ డ్రోన్ తయారీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ పథకం వీలు కల్పిస్తోంది.

● సెప్టెంబర్ 2025లో డ్రోన్లపై జీఎస్టీని ఏకరీతిగా 5 శాతానికి తగ్గించారు. అంతకుముందు 18%, 28% పన్ను రేట్లు ఉండేవి.

● డ్రోన్ రిజిస్ట్రేషన్, రిమోట్ పైలట్ సర్టిఫికేషన్, టైప్ సర్టిఫికేషన్, ఆర్టీపీఓ అధికారాల వంటి నియంత్రణ సేవలు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్ నుంచి ఈజీసీఏకి మార్చారు. విమాన ప్రణాళిక, ఎయిర్‌స్పేస్ మ్యాప్ వంటి కార్యాచరణ సేవలు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్‌తో అనుసంధానితమై కొనసాగుతున్నాయి.

● మన దేశంలో డ్రోన్ వ్యవస్థ పైలట్ ప్రాజెక్టుల స్థాయి నుంచి ఆవిష్కరణ-ఆధారిత ప్రధాన స్రవంతి రంగంగా ఎదిగింది. మహిళా సాధికారత, గ్రామీణ సదుపాయాలు, దేశీయ తయారీకి మద్దతు ఇచ్చే కార్యక్రమాలతో ప్రభుత్వం సాంకేతిక ఆవిష్కరణలను, విస్తృత డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. డ్రోన్లు ఇప్పుడు వ్యవసాయం, భూమి, ఆస్తి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తు అంచనా, పౌర సేవల పంపిణీ వంటి కీలక రంగాలలో భాగమయ్యాయి.

పంట నష్టాల సేకరణ సులువు

దేశంలో అనేక రంగాల్లో డ్రోన్లు వివిధ రంగాలలో సామాజిక-ఆర్థిక అభివృద్ధి ఫలితాలను అందిస్తున్నాయి. వ్యవసాయంలో వీటి వినియోగం మహిళా రైతులకు సాధికారత కల్పించడమే కాకుండా పంట నష్టాల అంచనా పనులను మెరుగుపరిచింది. మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళికలో ఇవి చురుకైన పర్యవేక్షణ, మెరుగైన వనరుల నిర్వహణకు వీలు కల్పించాయి.

– నిర్వహణ:
పంతంగి రాంబాబు
సాక్షి సాగుబడి డెస్క్

4.72 లక్షల మంది రైతులకు 'ప్రకృతి' ధృవీకరణ

● ప్రకృతి సేద్య ఉత్పత్తులకు 'పీజీఎస్-ఇండియా నాచురల్' పేరిట ప్రత్యేక ధృవీకరణ

అగ్రస్థానంలో తెలంగాణ...

రెండో స్థానంలో మహారాష్ట్ర...

బాగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్

సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రెండూ ఒకటే అనుకుంటారు సాధారణంగా. అయితే, ఒకటి కావు. వేర్వేరు. ఈ పద్ధతుల్లో వాడే ఉత్పాదకాలు, అనుసరించే కొన్ని పద్ధతులు వేర్వేరుగా ఉంటాయి. అందువల్ల, ఈ రెండిటికీ ఒకే సర్టిఫికేషన్ వ్యవస్థ సరిపడదు. సేంద్రియ వ్యవసాయం చేసే రైతుల ఆహారోత్పత్తుల నాణ్యతను ధృవీకరించేందుకు ధృవీకరణ వ్యవస్థ అందుబాటులోకి వచ్చి చాలా ఏళ్లయ్యింది. అయితే, దేశవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం వ్యాపిస్తున్న ఈ దశలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల ఉత్పత్తుల ధృవీకరణ కోసం ప్రత్యేక సర్టిఫికేషన్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ధృవీకరణ కోసం 'పార్టిసిపేటరీ గ్యారంటీ సిస్టమ్ (పీజీఎస్)-ఇండియా నాచురల్' పేరుతో సర్టిఫై చెయ్యటం 2025-26వ సంవత్సరం నుంచి ప్రారంభమైంది. దీనికి సంబంధించి ప్రకృతి వ్యవసాయ ధృవీకరణ వ్యవస్థ (ఎన్ఎఫ్‌సీఎస్)ను కేంద్ర వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసింది.

ఈ నెల 4వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా 11,86,382 మంది రైతులు ప్రకృతి వ్యవసాయ ధృవీకరణ కోసం రిజిస్టర్ చేసుకోగా 4,72,646 మంది ధృవీకరణ పొందారు. రాష్ట్రాల వారీగా వివరాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా పార్లమెంటులో ప్రకటించింది. ధృవీకరణ పొందిన రైతుల సంఖ్యలో అగ్రస్థానంలో తెలంగాణ, రెండో స్థానంలో మహారాష్ట్ర నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ బాగా వెనుకబడటం గమనార్హం.

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) కింద మంజూరైన/ విడుదలైన నిధులతో రైతులకు ఈ ధృవీకరణ పత్రాలను అందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ ధృవీకరణ ఖర్చు హెక్టారుకు రెండు సంవత్సరాలకు రూ. 2,100 మాత్రమేనని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ ఇటీవల రాజ్యసభ సభ్యుని ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

దేశవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ ధృవీకరణ పొందిన రైతుల వివరాలు

వరుస నం.	రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం	నమోదు చేసుకున్న రైతులు	విస్తీర్ణం (హెక్టార్లు)	జారీ చేసిన సర్టిఫికెట్లు
1.	అండమాన్ - నికోబార్ దీవులు	0	0	0
2.	ఆంధ్రప్రదేశ్	13,074	18,453	472
3.	అరుణాచల్ ప్రదేశ్	0	0	0
4.	అస్సాం	7,494	5,671	940
5.	బీహార్	57,573	23,482	7,955
6.	ఛత్తీస్‌గఢ్	56,161	23,261	40,083
7.	డీ-ఎన్‌హెచ్-డీడీ	1	0	0
8.	ఢిల్లీ	0	0	0
9.	గోవా	0	0	0
10.	గుజరాత్	41,650	21,610	2,814
11.	హర్యానా	210	138	0
12.	హిమాచల్ ప్రదేశ్	49,357	18,641	7,447
13.	జమ్మూ కాశ్మీర్	19,549	7,055	7,147
14.	జార్ఖండ్	4,609	2,542	180
15.	కర్ణాటక	13,811	12,975	3,884
16.	కేరళ	594	588	157
17.	లడఖ్	0	0	0
18.	మధ్యప్రదేశ్	29,243	18,410	2,563
19.	మహారాష్ట్ర	2,54,971	1,47,012	2,20,353
20.	మణిపూర్	528	260	110
21.	మేఘాలయ	179	50	150
22.	మిజోరం	0	0	0
23.	నాగాలాండ్	0	0	0
24.	ఒడిశా	83,578	36,088	49,638
25.	పుదుచ్చేరి	0	0	0
26.	పంజాబ్	1,319	939	0
27.	రాజస్థాన్	21,340	29,435	510
28.	తమిళనాడు	9,142	4,802	4,246
29.	తెలంగాణ	4,52,276	5,52,962	1,17,503
30.	త్రిపుర	2,760	1,943	237
31.	ఉత్తరాఖండ్	16,294	7,242	4,425
32.	ఉత్తర ప్రదేశ్	50,098	22,554	1,800
33.	పశ్చిమ బెంగాల్	571	366	32
	మొత్తం	11,86,382	9,56,489	4,72,646

గగన్‌యాన్ డ్రోగ్ పారాచూట్ పరీక్ష విజయవంతం

ప్రకటించిన డీఆర్‌డీవో
- వ్యోమగాముల సురక్షిత తిరుగుప్రయాణానికి బాటలువేసే డ్రోగ్

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక మానవసహిత గగన్‌యాన్ ప్రాజెక్టులో ఉపయోగించే కీలక 'డ్రోగ్ పారాచూట్'ను రక్షణపరిశోధనాభివృద్ధి సంస్థ గురువారం విజయవంతంగా పరీక్షించింది. వ్యోమగాములున్న 'క్రూ మాడ్యూల్'వేగంగా ఆకాశం నుంచి భూమి దిశగా స్వేచ్ఛగా పడేటప్పుడు దాని వేగాన్ని నియంత్రించేందుకు ఈ డ్రోగ్ పారాచూట్‌ను ఉపయోగించనున్నారు. మాడ్యూల్ బరువును దిగిపోపోకుండా సమర్థవంతంగా దాని వేగాన్ని నియంత్రించేలా దీనిని డిజైన్‌చేశారు. చండీగఢ్‌లోని డీఆర్‌డీఓకు చెందిన టర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ లేబొరేటరీ(టీబీఆర్‌ఎల్)లోని రైల్ ట్రాక్ రాకెట్ స్లెడ్(ఆర్‌టీఆర్‌ఎస్) కేంద్రంలో ఈ పారాచూట్‌ను పరీక్షించామని రక్షణ శాఖ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇద్దరు సైకిల్‌పై వెళ్తున్నప్పుడు వెనక కూర్చున్న వ్యక్తి సైకిల్ వెళ్తున్న దిశకు వ్యతిరేక దిశలో ఒక భారీ గొడుగును తెరిస్తే అది సైకిల్ వేగాన్ని కాస్తయినా తగ్గిస్తుంది. అదే మాదిరిగా వ్యోమగాములు భూమి దిగిన క్రమంలో తిరిగి మాడ్యూల్‌లో కూర్చుని వచ్చేటప్పుడు అది అతివేగంగా కిందకు రాకుండా ఒక పరిమిత వేగంతో దూసుకొచ్చేలా ఈ డ్రోగ్ పారాచూట్ దోహదపడనుంది. వేగంగా ఒక నియంత్రిత స్థాయిలోకి వచ్చేలా తర్వాత మరో రకం మూడు, నాలుగు చిన్న పారాచూట్‌లు తెరుచుకుని మాడ్యూల్ వేగాన్ని మరింత తగ్గిస్తాయి. దీంతో మాడ్యూల్‌లోని వ్యోమగాముల ప్రాణాలకు ఎలాంటి హాని ఉండదు. ఇందులోభాగంగా సైకిల్‌కు బదులు రైలు పట్టాల మీద డ్రోగ్ పారాచూట్‌ను హఠాత్తుగా తెరచి దాని సామర్థ్యాన్ని విశ్లేషించారు. 'అత్యధికస్థాయి లోడింగ్ టెస్ట్'లో పారాచూట్ విజయం సాధించిందని రక్షణశాఖ వెల్లడించింది. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, ఇస్రో, ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, డీఆర్‌డీఓలు సంయుక్తంగా ఈ పరీక్షను చేపట్టాయి. అత్యధిక వేగంగా వెళ్లే ఏరోడైనమిక్, బాలిస్టిక్ వస్తువుల పనితీరును రైల్ ట్రాక్ రాకెట్ స్లెడ్(ఆర్‌టీఆర్‌ఎస్) కేంద్రంలో పరీక్షిస్తుంటారు. ఆర్‌టీఆర్‌ఎస్ మీద వాస్తవ మాడ్యూల్ కంటే అత్యధిక బరువైన వస్తువుకు పారాచూట్‌ను జతచేసి విజయవంతంగా పరీక్షించారు. అనూహ్య పరిస్థితుల్లో షెడ్యూల్‌చేసిన మాడ్యూల్ కంటే అధిక బరువైనా మాడ్యూల్‌ను సైతం మోయగలిగేలా పారాచూట్‌ను సిద్ధంచేస్తున్నారు. ''గగన్‌యాన్ మిషన్‌ను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లేలా ఈ డీఆర్‌డీఓ పరీక్ష కేంద్రంలోని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇదొక కీలక ముందడుగు''అని రక్షణశాఖ ప్రశంసించింది. పరీక్ష బృందాన్ని డీఆర్‌డీఓ చైర్మన్ సమీర్ వి కామత్ సైతం అభినందించారు.

మణిపూర్ వార్తాసంస్థ ఎడిటర్‌పై కాల్పులు

ఇంఫాల్: మణిపూర్‌లో అనూహ్య ఘటన జరిగింది. ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలోని స్థానిక వార్తాసంస్థకు సంపాదకుడు అయిన ఖోయిరామ్ లోయలక్పాపై సాయుధులు కాల్పులకు తెగబడ్డారు. బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో హట్ట శ్మశానవాటిక సమీపం గుండా కారులో వెళ్తున్న ఆయనపైకి దుండగులు రెండు రౌండ్ల కాల్పులు జరుపగా వెనుక అద్దాలు బద్దలయ్యాయి. తర్వాత కారును అడ్డగించి ఆయనను కిందకు దింపి చితకబాది పారిపోయారు. స్వల్పంగా గాయపడిన ఆయనను స్థానికులు సమీప ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స తర్వాత ఆయనను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్‌చేశారు. అయితే ఈ దాడి చేసింది ఎవరు అనేది తెలియరాలేదు. ఈ అంశంలో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

డ్రగ్స్ దాచినందుకు 20 ఏళ్ల జైలు

థానే: అక్రమంగా భారీ స్థాయిలో మెఫిడ్రోన్, కెటమైన్ వంటి మాదకద్రవ్యాలను దాచి పెట్టిన నేరానికి కళ్యాణ్ ప్రాంతానికి చెందిన 46 ఏళ్ల అష్ఫక్ అబుబ్ జబ్బార్ షేక్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 కోటి జరిమానా విధిస్తూ మహారాష్ట్రలోని థానె జిల్లాలోని ప్రత్యేక న్యాయస్థానం తీర్పుచెప్పింది. నార్కొటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద దోషికి శిక్ష ఖరారు చేశామని ప్రత్యేక జడ్జి డీఆర్ దేశ్‌పాండే తన తీర్పులో పేర్కొన్నారు. ఇదే కేసులో సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ముంబైకి చెందిన సహనిందితుడు షాహిద్ సయ్యద్, హైదరాబాద్‌కు చెందిన బొబ్బ వెంకట రెడ్డిని నిర్దోషులుగా ప్రకటించింది. ఫిబ్రవరి 13నాటి ఈ కేసు తీర్పు వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. 2020 ఆగస్ట్‌లో హైదరాబాద్ నుంచి డ్రగ్స్‌ను ముంబై, కళ్యాణ్ ప్రాంతాలకు సరఫరాచేశారన్న నిఘా సమాచారంతో డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ విభాగం ఈ ముగ్గురినీ గతంలో అరెస్ట్‌చేసింది. నవీ ముంబైలో 45 కేజీల మెఫీడ్రోన్, కళ్యాణ్‌ల 19 కేజీల మెఫీడ్రోన్, 10 కేజీల కేటామైన్, రూ.44 లక్షల విలువైన భారతీయ కరెన్సీ, 1,350 డాలర్లు, 40 యూరో కరెన్సీని అధికారులు స్వాధీనంచేసుకున్నారు.

సింగపూర్‌లో చెంప దెబ్బకు జైలు శిక్ష

సింగపూర్: అకారణంగా వృద్ధ ట్యాక్సీ డ్రైవర్ చెంప చెళ్లుమనిపించినందుకు భారతీయ మూలాలున్న యువతికి సింగపూర్‌లో రెండు వారాల జైలుశిక్ష పడింది. దీంతోపాటు చెంపదెబ్బ కారణంగా గాయపడిన అతను చేయించుకున్న వైద్య ఖర్చులనూ చెల్లించాలని సింగపూర్ కోర్టు ఆదేశించింది. 2025 నవంబర్ 11వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఈ ఘటన జరిగింది. షాలినీ దేవరాజన్ అనే మహిళ తప్పతాగి అటుగా వెళ్తున్న ట్యాక్సీని ఆపి యిషువాన్ హౌసింగ్ ఎస్టేట్‌కు వెళ్లాలని ఆదేశించింది. 73 ఏళ్ల డ్రైవర్ ఆమెను ఎస్టేట్ వద్ద దింపేశాడు. అయితే పర్సులో 50 సింగపూర్ డాలర్ నోటు ఉన్నా మర్చిపోయిన షాలిని తన వద్ద నగదు లేదని, ఇంట్లోకి వెళ్లి తీసుకొస్తానని చెప్పింది. డబ్బు తెచ్చేదాకా ఫోన్ ఇచ్చి పోవాలని డ్రైవర్ సూచించగా కుదరదని చెప్పింది. క్యాష్‌లెస్ ఆన్‌లైన్ పేమెంట్ చేయమంటే కుదరదని తెగేసి చెప్పింది. విషయం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడంతో అక్కడ షాలిని.. డ్రైవర్ చెంప చెళ్లుమనిపించింది. దీంతో అదేరోజు షాలినిని అరెస్ట్‌చేశారు.

ఉచితాలు కాదు.. ఉద్యోగావకాశాలు కల్పించండి

రాష్ట్రాలకు సుప్రీంకోర్టు అక్షింతలు
- ఉచితాల సంస్కృతిని తప్పుబట్టిన అత్యున్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ: వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఉచిత పథకాల సంస్కృతిని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఉచితాలు కాదు.. ఉద్యోగావకాలు కల్పించాలని సూచించింది. దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగించే విధానాలను పునఃసమీక్షించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపింది. కేంద్రం, ఇతరులకు సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత విద్యుత్ అందించాలనే డీఎంకే ప్రతిపాదనపై తమిళనాడు విద్యుత్ పంపిణీ కార్పొరేషన్ లిమిటెడ్ వేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంఛోలిలతో కూడిన సుప్రీంకోరు ధర్మాసనం విచారించింది. అభివృద్ధి ప్రాజెక్టులకు ఖర్చు చేయడానికి బదులుగా ఇలా ఉచితాలు పంపిణీ చేస్తే ఎలా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఉచిత పంపిణీలతో దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, అందరికీ ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్ ఇవ్వడానికి బదులుగా రాష్ట్రాలు ఉపాధి కోసం మార్గాలను తెరవడానికి కృషి చేయాలని ధర్మాసనం పేర్కొంది. 'దేశంలో మనం ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నాం? విద్యుత్ ఛార్జీలు చెల్లించలేని వారికి సంక్షేమ చర్యలో భాగంగా మీరు అందించాలనుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చు. కానీ భరించగల వారికి, భరించలేని వారికి మధ్య తేడాను గుర్తించకుండా, అందరికీ పంపిణీ చేయడం ఎలాంటి విధానం?' అని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. 'రాష్ట్రాలు ఉపాధి కోసం మార్గాలను తెరవడానికి కృషి చేయాలి. ఉచిత ఆహారం, ఆపై ఉచిత సైకిల్, తర్వాత ఉచిత విద్యుత్ ఇస్తూ పోతే, ఆపై ఎవరు పని చేస్తారు. అసలు పని సంస్కృతి ఏమైపోతుంది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

యూన్ సుక్ యోల్‌కు జీవిత ఖైదు

- 'మార్షల్ లా' కేసులో సియోల్ సెంట్రల్ జిల్లా కోర్టు తీర్పు
- మరికొందరు అధికారులు సైతం జైలుశిక్ష


యూన్

సియోల్: దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు సియోల్ సెంట్రల్ జిల్లా కోర్టు జీవిత ఖైదు శిక్షను ఖరారు చేసింది. 2024 డిసెంబర్ 3న అధ్యక్షుడిగా అధికారంలో ఉన్న సమయంలో దేశంలో మార్షల్ లా విధించి, ప్రజల హక్కులు విఘాతం కలిగించిన కేసులో తీర్పు వెలువరించింది. ప్రతిపక్షాలపై ఆధిపత్యం సాధించడానికి గాను జాతీయ అసెంబ్లీ(పార్లమెంట్)ని చుట్టుముట్టడానికి సైన్యాన్ని పంపించడంతోపాటు ప్రత్యర్థులను అరెస్టు చేయడానికి, నియంత్రణలేని అధికారం చలాయించడానికి సైన్యాన్ని, పోలీసులను రంగంలోకి దించి, బల ప్రయోగం చేసినందుకు తిరుగుబాటు చర్య కింద యూన్ సుక్‌ను దోషిగా నిర్ధారించినట్లు సెంట్రల్ జిల్లా కోర్టు న్యాయమూర్తి జీ కూయాన్ వెల్లడించారు. ప్రతిపక్ష నాయకులు దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వాన్ని అస్థిర పర్చడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపిస్తూ యూన్ సుక్ యోల్ మార్షల్ లా విధించారు. దేశంలో రాజకీయ కార్యకలాపాలను రద్దుచేశారు. మీడియా, ప్రచురణ సంస్థలను తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఎలాంటి వారెంట్ లేకుండానే అరెస్టులు చేసేందుకు పోలీసులు అధికారాలు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దక్షిణ కొరియాలో నాలుగు దశాబ్దాల తర్వాత మార్షల్ లా అమల్లోకి వచ్చింది. అయితే, దీన్ని వ్యతిరేకిస్తూ పార్లమెంట్ సభ్యులు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించారు. దాంతో ఆరు గంటల్లోనే మార్షల్ లా ముగిసింది. తర్వాత యూన్ సుక్ యోల్ అభిశంసనకు గురయ్యారు. 2024 డిసెంబర్ 14న పదవి కోల్పోయారు. ఆయనను పదవి నుంచి తప్పిస్తూ 2025 ఏప్రిల్‌లో రాజ్యాంగ కోర్టు అధికారికంగా ఉత్తర్వు జారీ చేసింది. యూన్ సుక్ యోల్‌పై పలు అభియోగాలు నమోదయ్యాయి. గత ఏడాది జూలైలో అరెస్టయ్యారు. విచారణను ఎదుర్కొంటున్నారు. 'దేశంపై తిరుగుబాటు' నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు పడింది. 'మార్షల్ లా' అమలులో భాగమైన మాజీ సైనికులు, పోలీసు అధికారులకు కోర్టు జైలుశిక్ష విధించింది. దక్షిణ కొరియా రక్షణ శాఖ మాజీ మంత్రి కిమ్ యోంగ్ హూన్‌కు 30 ఏళ్ల జైలుశిక్ష ఖరారయ్యింది. అయితే, తనకు విధించిన జీవిత ఖైదు శిక్షను యూన్ సుక్ ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసే అవకాశం ఉంది. దక్షిణ కొరియాలో జీవిత ఖైదు శిక్ష పడిన మొట్టమొదటి మాజీ అధ్యక్షుడిగా యూన్ సుక్ యోల్ రికార్డుకెక్కారు.

5న సుప్రీంలో 'సీఏఏ' పిటిషన్లపై విచారణ

న్యూఢిల్లీ: పౌరసత్వ(సవరణ)చట్టం(సీఏఏ)–2019 చట్టబద్ధతను సవాల్ చేస్తూ ఇండియన్ యూనియన్ ఆఫ్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్)సహా 200కకుపైగా దాఖలైన పిటిషన్లపై తుది విచారణను మే ఐదో తేదీన ప్రారంభిస్తామని సర్వోన్నత న్యాయస్థానం గురువారం ప్రకటించింది. 2014 డిసెంబర్ 31వ తేదీన లేదా అంతకంటే ముందే వలసదారులుగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్‌ల నుంచి భారత్‌కు విచ్చేసిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, క్రైస్తవులు, జైనులు, పార్శీలకు మాత్రమే పౌరసత్వం ఇస్తామంటూ సీఏఏ చట్టనిబంధనలు పేర్కొనడాన్ని ముస్లిం వర్గాలు తప్పుబడుతున్న విషయం విదితమే. 2019–2020 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ కేసులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంఛోలీల ధర్మాసనం ఆలకించనుంది. ఐఎంయూఎల్ నేత తమ వాదనలు వినిపించేందుకు ఒకటిన్నర రోజుల సమయం కేటాయించనున్నారు. తర్వాత కేంద్రప్రభుత్వానికి వాదనలకు ఒక రోజు సమయం కేటాయించనున్నారు. అస్సాం మినహా మిగతా భారతప్రాంతాలకు వలసదారులకు పౌరసత్వ కటాఫ్ తేదీ 2014 డిసెంబర్31కాగా అస్సాంకు కటాఫ్ తేదీని 1971 మార్చి 24వ తేదీగా చట్టం పేర్కొనడంతో సంబంధిత అంశాన్ని తర్వాత విచారించనున్నారు.

'ఘూస్‌ఖోర్ పండత్' పేరు మార్పు

సుప్రీంకోర్టులో అంగీకరించిన చిత్రబృందం

న్యూఢిల్లీ: బ్రాహ్మణ వర్గాన్ని కించపరిచేలా అవినీతి పోలీస్ అధికారి ప్రధాన పాత్రతో నిర్మించిన 'ఘూస్‌ఖోర్ పండత్'సినిమా పేరును మార్చేందుకు చిత్రబృందం సుప్రీంకోర్టులో అంగీకారం తెలిపింది. దీంతో ఈ వివాదం ముగిసినట్లేనని పేర్కొంటూ సంబంధిత పిటిషన్‌ను గురువారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల ధర్మాసనం కొట్టేసింది. అవమానకరంగా పెట్టిన ఈ పేరును మార్చేలా ఆదేశాలు ఇవ్వాలంటూ 'బ్రాహ్మణ్ సమాజ్ ఆఫ్ ఇండియా'జాతీయ కార్యదర్శి(ఆర్గనైజేషన్) అతుల్ మిశ్రా వేసిన పిటిషన్‌ను గురువారం సుప్రీంకోర్టు తొలుత విచారించింది. ''ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఎడిటింగ్ పనులు జరుగుతున్నాయి. పేరుపై వివాదం నెలకొన్న నేపథ్యంతో వెంటనే పాత పేరును తొలగించి కొత్త పేరును అన్వేషిస్తాం. కొత్త పేరు అనేది పాత పేరును అస్సలు స్ఫురింపజేసేలా ఉండదు''అని ఫిల్మ్‌మేకర్ నీరజ్ పాండే కోర్టుకు హామీ ఇవ్వడంతో వివాదం ముగిసినట్లేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. త్వరలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో సిరీస్‌గా వచ్చే ఆస్కారముందని తెలుస్తోంది.

భల్లూకంతో భీకర పోరు

గొడ్డలితో దాడి చేసి భర్తను కాపాడుకున్న ధీర వనిత

బరిపద(ఒడిశా): ఆనాడు భర్త ప్రాణాలు దక్కించుకునేందుకు యమరాజుతో వాగ్వాదానికి దిగి భర్తను సాధించిన సావిత్ర గాథను వినే ఉంటారు. ఆమె తన బుద్ధిబలంతో భర్తను కాపాడుకుంటే ఈనాడు ఒడిశాలో ఒక ధీరవనిత సాహసంతో తన భర్తను కాపాడుకుంది. భర్తను తీవ్రంగా గాయపర్చిన ఎలుగుబంటిపైకి ఈమె గొడ్డలితో ప్రతిదాడి చేసి అది పారిపోయేలా చేసింది. మయూర్‌భంజ్ జిల్లాలో హతిస లబేడా అటవీ ప్రాంతంలో గురువారం ఈ ఘటన జరిగింది. అడవిలో ఆకులు సేకరించేందుకు మాల్దే సోరెన్(48) తన భార్య లిలీ(41)తో కలిసి దట్టమైన అడవిలోకి వెళ్లారు. వీళ్లకు హఠాత్తుగా ఆరు ఎలుగుబంట్ల గుంపు ఎదురొచ్చింది. వాటిలో ఒక్కటి వీళ్లపైకి భీకరంగా దాడిచేసింది. సోరెన్‌ను తీవ్రంగా గాయపర్చింది. ఇదంతా చూసిన భార్య లిలీ పట్టరాని ఆగ్రహంతో ఎలుగుపైకి గొడ్డలితో దుమికింది. గొడ్డలితో దాడిచేయడంతో గాయాలపాలై ఎలుగుబంటి పారిపోయింది. తర్వాత భర్తను ఆస్పత్రిలో చేర్పించింది.

కొత్త రంగుల్లో 'ఎయిర్‌ఫోర్స్‌వన్'

- పై వైపు తెలుపులో
- కిందివైపు చిక్కటి నీలంరంగులో
- మధ్యలో పెద్ద ఎర్రరంగు గీత

వాషింగ్టన్: తన అధికార గణంలో మెచ్చిన వ్యక్తిని కొనసాగిస్తూ, నచ్చని వ్యక్తిని సాగనంపుతూ తనదైన శైలిలో పరిపాలన కొనసాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను ప్రయాణించబోయే అధికారిక విమానం 'ఎయిర్‌ఫోర్స్ వన్'విమానం రంగులనూ మార్చేస్తున్నారు. తన వ్యక్తిగత విమానం ఉండే రంగుల్లోకి ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానాలను మార్చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో జాన్ ఎఫ్.కెన్నడీ హయాం నుంచి ఒకే రంగుల మిశ్రమంగా ఉన్న ఈ అత్యాధునిక శక్తివంతమైన విమానాలు ఇకపై కొత్త రంగుల్లో కన్పించనున్నాయి. విమానం పైభాగానికి తెలుపు రంగు మాత్రమే వేయనున్నారు. కిందివైపు మొత్తం గాఢమైన నీలంరంగును వేయనున్నారు. డార్క్ బ్లూ కలర్‌కు చివరన మందంగా ఒక పొడవాటి ఎరుపు రంగు గీతను గీయనున్నారు. ఇది కాక్‌పిట్ మొదలు వెనక తోకదాకా కొనసాగనుంది. రెక్కలు, ఇంజిన్లకు తెలుపు రంగు వేయనున్నారు. అమెరికా జాతీయజెండాలో కన్పించే ఎరుపు, తెలుపు, నీలం రంగుల్లో మాత్రమే విమానం కన్పించాలని ట్రంప్ ఆదేశించడంతో ఈ కొత్త డిజైన్‌ను ఖరారుచేసినట్లు తెలుస్తోంది. గతేడాది సెప్టెంబర్‌లో పోలండ్ అధ్యక్షుడితో ట్రంప్ శ్వేతసౌధంలో భేటీ సందర్భంగా ఓవెల్ ఆఫీస్ బల్ల మీద కొత్త డిజైన్‌లో చిన్న విమానం ప్రతిమను ఉంచారు. ట్రంప్ వినియోగించబోయే కొత్త విమానాలు అచ్చం అదే రంగులను అద్దుకోనున్నాయని అమెరికా మిలటరీ విభాగం ప్రకటించింది. ఎయిర్‌ఫోర్స్ వన్‌తో పాటు ట్రంప్ ఉపయోగించే చిన్న విమానాలకూ ఇదే కలర్ ప్యాట్రన్‌ను అనుసరించనున్నారు. ప్రస్తుతం ట్రంప్ బోయింగ్747-200 రకం విమానాలను ఎయిర్‌ఫోర్స్ వన్‌గా ఉపయోగిస్తున్నారు. ఇకపై బోయింగ్ 747-800 రకం రెండు విమానాలను ఎయిర్‌ఫోర్స్‌వన్‌గా ఆధునీకరించి వాటికి 'బ్లూ, వైట్, రెడ్'రంగులు వేయనున్నారు.

గత నిర్ణయం రద్దు..!

తన విమానం ఇవే రంగుల్లో ఉండాలని 2018లో తొలిసారిగా అధ్యక్షుడైన కాలంలో ట్రంప్ అధికారులకు సూచించారు. అది అమలయ్యేలోపే ఆయన పదవీకాలం పూర్తయి గద్దె దిగారు. తర్వాత గెలిచిన జో బైడెన్ అధ్యక్షుడయ్యారు. రంగు మార్పులపై కమిటీ వేశారు. రంగు చిక్కగా వేయాలంటే ఖర్చు భారీగా పెరిగిపోతుందని తేల్చారు. దీంతో ట్రంప్ నిర్ణయాన్ని జో బైడెన్ పక్కనపడేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన ట్రంప్.. బైడెన్‌ను తప్పుబట్టారు. ''బేబీ బ్లూ అస్సలు వద్దు. మనకు పవర్ బ్లూనే కావాలి. ప్రతి ఒక్క నిర్ణయానికి తనదైన సమయం వస్తుంది. ఇప్పుడు మేం రంగులు మార్చబోతున్నాం''అని ట్రంప్ అన్నారు. కొత్త 747–8ఐ బోయింగ్ జెట్‌కూ కొత్త రంగులు వేయనున్నారు. ఖతార్ నుంచి కానుకగా అందుకున్న లగ్జరీ బోయింగ్ 747 జెట్‌కు ఎయిర్‌ఫోర్స్ వన్‌కు వాడతామని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ అన్నారు. ఆ విమానాన్ని అధ్యక్షుడి భద్రతకు అనుగుణంగా 'సెక్యూరిటీ మోడిఫికేషన్'కు ఏకంగా రూ.3,600 కోట్లు అవుతుందని ఎయిర్‌ఫోర్స్ సెక్రటరీ ట్రోయ్ మెయింగ్ గత జూన్‌లో ప్రకటించడం గమనార్హం.

టీఎంసీలో చేరిన బీజేపీ ఎమ్మెల్యే

కోల్‌కతా: ప్రత్యేక గూర్ఖాల్యాండ్ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా కేంద్రంలోని తమ పార్టీ అనుకూలంగా లేదన్న ఆగ్రహంతో పశ్చిమబెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యే బిష్ణు ప్రసాద్ శర్మ గురువారం మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కుర్సియాంగ్ శాసనసభ్యుడైన శర్మ కోల్‌కతాలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో టీఎంసీలో చేరారు. మరో రెండు నెలల్లో బెంగాల్‌లో ఎన్నికల వేడి మొదలవుతున్న వేళ బీజేపీ రెబల్ ఎమ్మెల్యే పార్టీని వీడటం గమనార్హం. 'కుర్సియాంగ్ ఓటర్ల మనోభీష్టానికి వ్యతిరేకంగా పనిచేయదల్చుకోలేదు. ఇప్పుడు నేను స్వేచ్ఛాజీవిని. ఎవరేం అనుకున్నా భయపడేదే లేదు''అని పార్టీ మారాక బిష్ణుప్రసాద్ అన్నారు. బెంగాల్ కొండ ప్రాంతాలకు ప్రత్యేక పరిపాలనా విభాగం ఉండాలని గత రెండేళ్లుగా బీజేపీ అధిష్టానంతో బిష్ణు పోరాడుతున్నారు. పశ్చిమబెంగాల్ మాత్రమేకాదు నార్త్ బెంగాల్ కూడా ముఖ్యమే''అని గతంలో వ్యాఖ్యానించారు. పార్టీ వద్దని వారించినాసరే బిష్ణు ప్రసాద్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో డార్జిలింగ్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేశారు.

కరాచీలో గ్యాస్ లీకై భారీ పేలుడు

16 మంది దుర్మరణం

కరాచీ: పాకిస్తాన్‌లోని కరాచీ నగరంలోని ఓల్డ్ సోల్జియర్ బజార్‌లో నివాస గృహం నుంచి అనుమానాస్పద గ్యాస్ లీకేజీ కారణంగా భారీ పేలుడు సంభవించి 16 మంది ప్రాణాలు కోల్పోయారు. రంజాన్ వేళ తెల్లవారుజామున భోజనం (షెహ్రీ) కోసం అప్పటికే జనమంతా లేచిన 4.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వంట గ్యాస్ లీకేజీ కారణంగానే ఈ పేలుడు జరిగి ఉంటుందని పోలీసు అధికారి తెలిపారు. ఘటనలో గాయపడిన 14 మందికి సమీప ఆస్పత్రుల్లో చేర్పించారు. భారీ స్థాయిలో పేలుడు ధాటికి భవనం సైతం పాక్షికంగా ధ్వంసమైంది. భవన శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయారేమో అని తమ సిబ్బంది గాలింపు చేపట్టారని చీఫ్ ఫైర్ ఆఫీసర్ హుమయూన్ ఖాన్ తెలిపారు. మృతుల్లో 2–17 ఏళ్లలోపు వయసు తొమ్మిది మంది పిల్లలు ఉన్నారు. ఇదే కరాచీ నగరంలో గత నెలలో ప్రఖ్యాత గుల్ షాపింగ్ ప్లాజా మాల్ బేస్‌మెంట్‌లో అగ్నికీలలు వేగంగా వ్యాపించడంతో షాపింగ్‌సెంటర్‌లోని 79 మంది ప్రాణాలు కోల్పోవడం తెల్సిందే.

గోరఖ్‌పూర్‌లో ఘోరం

- వికటించిన కంటి వైద్యం
- బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ సోకడంతో 9 మంది కళ్లు తొలగింపు
- కంటిచూపు కోల్పోయిన మరో 9 మంది రోగులు
- ఆస్పత్రిని సీజ్‌చేసిన యూపీ పోలీసులు

గోరఖ్‌పూర్(యూపీ): ఉత్తరప్రదేశ్‌లోని ఓ ఆస్పత్రిలో దారుణ నిర్లక్ష్యం 'వెలుగు'లోకి రాగా చూపు 'చీకట్లో'కి వెళ్లింది. కంటి వైద్య శిబిరంలో నేత్రాలకు కాటరాక్ట్ సర్జరీ చేయించుకున్న పలువురు కళ్లను కోల్పోయిన దారుణోదంతం ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ పట్టణంలో జరిగింది. ఫిబ్రవరి ఒకటో తేదీన 30 మంది రోగులకు కాటరాక్ట్ సర్జరీ చేయగా వారిలో 18 మందికి తీవ్రమైన ఇన్ఫెక్షన్ సోకింది. ఇన్ఫెక్షన్ తీవ్రస్థాయికి చేరుకోవడంతో తప్పని పరిస్థితుల్లో వేర్వేరు ఆస్పత్రుల్లో వైద్యులు తొమ్మిది మంది రోగుల కళ్లను తొలగించాల్సి వచ్చింది. మరో తొమ్మిది మంది రోగులు శాశ్వతంగా చూపు కోల్పోయారు. ఆపరేషన్ థియేటర్‌లో, శస్త్ర చికిత్స విధానంలో పూర్తి నిర్లక్ష్యపూరిత వైఖరికి గోరఖ్‌పూర్‌లోని న్యూ రాజేశ్ హైటెక్ హాస్పిటల్ కేంద్రబిందువుగా మారింది. విషయం తెల్సి యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని బీజేపీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెనువెంటనే ఆస్పత్రిని సీజ్‌చేయించింది. కేసు నమోదుచేసి సమగ్ర దర్యాప్తును పోలీస్, వైద్యవిభాగాలు వేర్వేరుగా ఆరంభించాయి. బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మేజిస్ట్రేట్ దీపక్ మీనా చెప్పారు. ''కేవలం వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన జరిగిందని తేలితే వాళ్ల లైసెన్సులు రద్దుచేస్తాం. ఇది చాలా తీవ్రమైన అంశం. దర్యాప్తు నివేదిక అందిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటాం'' అని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్ ఝా వెల్లడించారు. బాధితులందరి 'కల్చర్'రిపోర్ట్‌లను ప్రభుత్వ వైద్యులు సరిచూశారు. అందరికీ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ సోకినట్లు నిర్ధారించారు. ఆయుష్మాన్ భారత్ పథకం వర్తిస్తుందనే ఆశతోనే దాదాపు 30 మంది ఒకేసారి ఈ కాటరాక్ట్ సర్జరీ చేయించుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

ఆగని రక్తం..

''ఆపరేషన్ అయిన 24 గంటల తర్వాత కంటి నుంచి రక్తం ధారగా కారడం మొదలైంది. వెంటనే మళ్లీ అదే ఆస్పత్రిలో చేర్పించాం. మందులు ఇస్తే నొప్పి తగ్గిందికానీ రక్తం కారడం ఆగలేదు. చివరకు వేరే ఆస్పత్రిలో చేర్పించాం''అని ఒక బాధితుని కుటుంబసభ్యుడు ఆవేదన వ్యక్తంచేశారు. పలువురు బాధితులు విపరీతమైన నొప్పి, బాధతో ఢిల్లీ, లక్నో, వారణాసి ఆస్పత్రుల్లో చేరారు. ఇన్ఫెక్షన్ దారుణంగా సోకడంతో తప్పని పరిస్థితుల్లో కళ్లను తొలగించాల్సి వచ్చిందని ఆయా వేర్వేరు ఆస్పత్రుల వైద్యులు వివరణ ఇచ్చారు. ''వారణాసిలో మా అమ్మకు ఒక కంటిని తొలగించాం. మరో కంటికీ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ సోకిందేమోనని భయంగా ఉంది. రెండో కన్నూ సరిగా కన్పించట్లేదు. ఏదైనా జరిగితే మొదటి ఆస్పత్రిపై కేసు వేస్తా''అని రాథౌరీ ప్రాంతానికి చెందిన శంకరావతి కుమారుడు ఆగ్రహంగా మాట్లాడారు.

రాహుల్ గాంధీని కాల్చి పారేస్తాం

- మరో 25 మంది కాంగ్రెస్ ఎంపీలను హత్య చేస్తాం
- బెదిరింపులకు దిగిన కర్ణీ సేన అధికార ప్రతినిధి అరెస్ట్

జైపూర్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు ఆ పార్టీకి చెందిన మరో 25 మంది ఎంపీలను కాల్చి చంపుతామంటూ బెదిరింపు వీడియో విడుదల చేసిన ఓ వ్యక్తిని రాజస్తాన్‌లోని కోటా పట్టణంలో పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అతడిని రాజ్ సింగ్‌గా గుర్తించారు. రాజ్ సింగ్ కర్ణీ సేనకు అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడు. ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో 25 మంది కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను దూషించడం బీజేపీతోపాటు కర్ణీ సేనను తీవ్ర ఆగ్రహానికి గురిచేసిందన్నాడు. మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం అయితే ఆయా ఎంపీల ఇళ్లల్లోకి చొరబడి ధ్వంసం చేస్తామని హెచ్చరించాడు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే స్పీకర్ ఓం బిర్లాను అసభ్య పదజాలంతో దూషించారని రాజ్ సింగ్ ఆరోపించాడు. ఓం బిర్లా పట్ల మళ్లీ అభ్యంతరకరంగా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, తుపాకీతో కాల్చేస్తామని వీడియోలో తేల్చిచెప్పాడు. 25 మంది ఎంపీలను 24 గంటల్లోగా అరెస్టు చేయాలని డిమాండ్ చేశాడు. లేకపోతే ఒకరి తర్వాత ఒకరిని కాల్చిపారేస్తామని పేర్కొన్నారు. ఈ వీడియోలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రాజ్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

గువాహటిలో హిమంత సర్కార్‌పై చార్జ్‌షీట్‌ను ఆవిష్కరిస్తున్న గొగోయ్, ప్రియాంకా గాంధీ

అస్సాం సర్కారుపై ప్రియాంక చార్జిషీట్

గువాహటి: అస్సాంలో బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ముఖ్యనేత, ఎంపీ ప్రియాంకగాంధీ గురువారం 12 పేజీల చార్జిషీట్ విడుదల చేశారు. ''అస్సాం ప్రజలు వర్సెస్ హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం (2021–2026)'' పేరిట ఈ చార్జిషీట్ రూపొందించారు. ఇందులో 20 అంశాలను పొందుపర్చారు. బీజేపీ ప్రభుత్వం అవినీతిలో మునిగి తేలుతోందని, మైనార్టీలను బెదిరించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని విచ్చలవిడిగా వాడుకుంటున్నారని ఆరోపించారు. అస్సాంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ప్రియాంక అస్సాంలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం ఏర్పాటైన స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. గురువారం రాష్ట్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె వెంట అస్సాం పీసీసీ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు జితేంద్ర సింగ్, డీకే శివకుమార్, భూపేష్ బఘేల్ తదితరులు ఉన్నారు. ప్రియాంక విడుదల చేసిన చార్జిషీట్‌లో బీజేపీపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. ఆరు స్థానిక సామాజిక వర్గాలకు షెడ్యూల్డ్ కులాల(ఎస్టీ) హోదా కల్పిస్తామంటూ హామీ ఇచ్చి ఇప్పటికీ నిలబెట్టుకోలేదని ఆక్షేపించారు. టీ తోటల కార్మికులకు రోజుకూలీ రూ.351 వరకు పెంచుతామంటూ ప్రకటించిన ఇంకా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం బుల్డోజర్ న్యాయం అమలు చేస్తోందని, కొన్ని మైనార్టీ వర్గాలను బలవంతంగా వెళ్లగొడుతోందని మండిపడ్డారు.

అదొక అబద్ధాల పుట్ట: బీజేపీ

కాంగ్రెస్ చార్జిషీట్‌ను బీజేపీ అధికార ప్రతినిధి రూపమ్ గోస్వామి కొట్టిపారేశారు. అదొక అబద్ధాల పుట్ట అంటూ విమర్శించారు. బీజేపీ సర్కారుపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారని అన్నారు.

నైజీరియా గనిలో విష వాయువు

37 మంది కార్మికుల మృత్యువాత

అబూజా: రాకపోకలు సాగించడానికి కనీస ఏర్పాట్లులేని ఒక గనిలో చెమటోడ్చి కష్టపడుతున్న కార్మికులను విష వాయులు బలితీసుకుంది. నైజీరియాలోని ప్లేటియూ ప్రావిన్స్‌లోని వేస్ నగర శివారులోని గనిలో విష వాయువు వ్యాపించడంతో 37 మంది గని కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. లెడ్ ఆక్సైడ్ తర్వాత సల్ఫర్, కార్బన్ మోనాక్సైడ్ వంటి విషవాయువులను పీల్చడం వల్లే వీళ్లంతా చనిపోయి ఉంటారని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. బుధవారం రాత్రి వీళ్లంతా చనిపోగా ఉదయం డ్యూటీలో చేరేందుకు వచ్చిన తదుపరి షిఫ్ట్ కార్మికులు చూసి ఈ ఘోరాన్ని మైనింగ్ కంపెనీ సాలిడ్ యూనిటీ నైజీరియా లిమిటెడ్‌కు తెలియజేశారు. నిరక్షరాస్యులైన కార్మికులకు విష వాయువుల సాధారణ లక్షణాలను గుర్తించే సామర్థ్యం, అవగాహన లేవని, దీంతో వాటిని పీలుస్తూ అలాగే పనిచేసి ఉంటారని నైజీరియా ఘన ఖనిజాల అభివృద్ధి శాఖ మంత్రి డేలే అలాకే వ్యాఖ్యానించారు. అయితే వెనువెంటనే ఘటనాస్థలికి ప్రభుత్వ బలగాలు చేరుకోలేదు. స్థానిక దోపిడీముఠాల ప్రాబల్యం అధికంగా ఉండటంతో అక్కడి దర్యాప్తు అధికారులు చేరుకోవడం చాలా ఆలస్యమైంది. గని సొరంగాల్లో సరైన వెంటిలేషన్ సదుపాయం లేదని కొనఊపిరితో బయటపడిన కొందరు కార్మికులు చెప్పారు. ప్రమాదం నేపథ్యంలో గనిలో కార్యకలాపాలను ప్రభుత్వం స్తంభింపజేసింది.

రెండో పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ

కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

సర్కారియా కమిషన్ సిఫారసులు

అత్యవసర పరిస్థితి (అధికరణం 356)

అత్యవసర అధికారాలు దేశ సమగ్రత, ఐక్యతను కాపాడటానికేగానీ కేంద్రానికి మితిమీరిన అధికారాలు కావని సర్కారియా కమిషన్ పేర్కొంది. కాబట్టి అధికరణం 356ను ఆచితూచి ఉపయోగించాలని, చిట్టచివరి అవకాశంగా మాత్రమే ప్రయోగించాలని సూచించింది. అలాంటి కొన్ని సందర్భాలు..

- రాజకీయ అనిశ్చిత పరిస్థితి
- అంతర్గత విచ్ఛిన్నకర పరిణామాలు
- రాజ్యాంగ నిర్దేశాల అమల్లో నిర్లక్ష్యం
- పరిపాలనా యంత్రాంగం వైఫల్యం

రాష్ట్రపతి పాలన ప్రకటనను పార్లమెంటు ఆమోదించాక రాష్ట్ర విధాన సభను రద్దు చేయొద్దు. అప్పుడే పార్లమెంటుకు రాష్ట్రపతి పాలనకు సంబంధించిన విషయాల మీద తగిన నియంత్రణ అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా ఏ పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చిందో ప్రకటనలో పేర్కొనాలి. అప్పుడే న్యాయ సమీక్ష జరిపే వీలుంటుంది. రాజస్థాన్ రాష్ట్రం– భారత ప్రభుత్వాల వివాదం, మినర్వా మిల్లుల వివాదం సందర్భంగా సుప్రీంకోర్టు ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

రాష్ట్రాలకు ఆదేశాల విషయంలో..

సర్కారియా కమిషన్ 256, 257 అధికరణల ప్రకారం కార్యనిర్వహక విషయాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న ఆధిపత్యంలో ఎలాంటి మార్పులు చేయనవసరం లేదని భావించింది. అయితే 258 అధికరణను ఉదారంగా అన్వయించి వికేంద్రీకరణను ప్రోత్సహించాలని సూచించింది.

కేంద్ర సాయుధ దళాల మోహరింపు

సాయుధ దళాల మోహరింపు నిర్ణయాధికారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే. కానీ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్నీ సంప్రదించాలి. ఇలాంటి చర్య కొన్నిసార్లు చట్టబద్ధంగా సహేతుకమైనప్పటికీ, రాజకీయంగా సరైన నిర్ణయం కాకపోవచ్చని కమిషన్ అభిప్రాయం.

అఖిల భారత సర్వీసులు

అఖిల భారత సర్వీసులను కొనసాగించాలని వాటిని శక్తివంతం చేయాలని సర్కారియా కమిషన్ భావించింది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవాలి. దీని కోసం క్యాబినెట్ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఒక సలహా సంఘాన్ని నియమించాలి. మరిన్ని అఖిల భారత సర్వీసుల ఏర్పాటుకు రాష్ట్రాలు సిద్ధం కావాలి.

అంతర్రాష్ట్ర మండలి (అధికరణం-236)

శాశ్వత అంతర్రాష్ట్ర మండలిని అంతర్ ప్రభుత్వ మండలి పేరుతో అధికరణం-263 కింద ఏర్పరచి సామాజిక, ఆర్థిక, ప్రణాళికేతర విషయాల మీద శ్రద్ధ తీసుకోవాలి. జాతీయ అభివృద్ధి మండలి అలాగే కొనసాగాలి. కానీ జాతీయ అభివృద్ధి మండలి స్థాయిని లాంఛనప్రాయం చేసి అధికరణం-263 కింద పునర్నిర్మించి జాతీయ ఆర్థిక అభివృద్ధి మండలి అనే కొత్త పేరు ఇవ్వాలని కమిషన్ అభిప్రాయపడింది.

అధికార భాష

భాషను రాజకీయం చేయడం దేశ ఐక్యత, సమగ్రతకు మంచిదికాదు. అధికార భాషా విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడానికి సర్కారియా కమిషన్ కొన్ని సిఫారులు చేసింది. త్రి భాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి.

ప్రసార సాధనాలు (మీడియా)

ప్రసార సాధనాలను ఉమ్మడి జాబితా లేదా రాష్ట్ర జాబితాకు బదిలీ చేయడానికి కమిషన్ సుముఖత చూపలేదు. కానీ ఆకాశవాణి, దూరదర్శన్‌ల విషయంలో సహేతుకమైన అధికార వికేంద్రీకరణ చేపట్టాలని సూచించింది. జాతీయ ప్రయోజనాలకు, రాష్ట్రాల అవసరాలకు మధ్య సమతుల్య పూర్వక సయోధ్య ఉండాలని కమిషన్ సూచించింది.

విచారణ చట్టం

విచారణ చట్టాన్ని సవరించాలని, కేంద్ర రాష్ట్ర మంత్రులపై విచారణ సంఘాన్ని వీలైనంత వరకూ నియమించొద్దని కమిషన్ అభిప్రాయపడింది. విచారణ సంఘాన్ని నియమించే ముందు పార్లమెంటు ఉభయ సభలు మెజారిటీ ఓటు ద్వారా తీర్మానం ఆమోదించాలని కమిషన్ సూచించింది. విచారణ సంఘం నియామకానికి ముందు ఈ విషయాన్ని అంతర్ ప్రభుత్వ మండలిలో ఉంచాలని కమిషన్ అభిప్రాయం.

అంతర్రాష్ట్ర వివాదాలు

అంతర్రాష్ట్ర నదీ జలాల ట్రిబ్యునల్‌కు సంబంధించిన చట్టాన్ని సవరించాలని, అయిదేళ్లలోపు నిర్ణయాలు అమలు జరగాలని సూచించింది.

హైకోర్టు జడ్జిల నియామకం

రాజ్యాంగాన్ని సవరించి నిర్ణీత కాలంలో కేంద్ర రాష్ట్రాలు పరస్పరం సంప్రదించుకొని హైకోర్టు జడ్జిలను నియమించేలా చట్టాన్ని రూపొందించాలని సర్కారియా కమిషన్ సూచించింది.

డి.ఆర్. గాడ్గిల్ ఫార్ములా

దేశం అనుసరిస్తున్న సమాఖ్య తరహా వ్యవస్థలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సరైన రీతిలో ఆర్థిక వనరుల పంపిణీ కోసం మార్గదర్శక సూత్రాలు, సహేతుకమైన సూచనలు చేయాల్సిందిగా మాజీ ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ డి.ఆర్. గాడ్గిల్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ కమిటీ కేంద్ర ప్రభుత్వం అందించే ప్రణాళిక సహాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయడానికి ఒక ఫార్ములా (సూత్రాన్ని)రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి 1971లో అందించింది. డి.ఆర్.గాడ్గిల్ నివేదికపై 1981లో ఒకసారి, 1992లో మరోసారి సమీక్ష నిర్వహించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ గాడ్గిల్ ఫార్ములాను అనుసరించి జనాభా ఆధారంగా 60 శాతం నిధులు, తలసరి ఆదాయం ఆధారంగా 25 శాతం నిధులు రెవెన్యూ వ్యయాలను సరిచూసుకొని ఫిస్కల్ డెఫిసిట్‌ను తగ్గించినందుకు 7.5 శాతం, ఎడారి, కొండ ప్రాంతాలు, శిశుమరణాలు, ఆరోగ్యం తదితర సమస్యల ఆధారంగా 7.5 శాతం నిధులను కేటాయించాలని స్పష్టంగా విశదీకరించింది.

నోట్: కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు సహాయాన్ని అందిస్తుంది. కానీ వెనుకబడిన, పేద రాష్ట్రాలకు ఈ ఫార్ములా ప్రకారం నిధుల పంపిణీ అంత ఉపయోగకరంగా లేదు.

విత్త రంగంలో చూపిన క్రమశిక్షణను గాడ్గిల్ ఫార్ములా ప్రోత్సహించేలా లేదని కొందరు నిపుణుల అభిప్రాయం.

జస్టిస్ మదన్‌మోహన్ పూంచీ కమిషన్

కేంద్ర, రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేసి సూచనలు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మదన్‌మోహన్ పూంచీ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం 2007 ఏప్రిల్ 28న ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

కమిషన్ సభ్యులు

1. ధీరేంద్రసింగ్ (హోంశాఖ మాజీ కార్యదర్శి)
2. అమరేశ్ బాంగ్జీ (మాజీ డైరెక్టర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ)
3. వినోద్ కుమార్ దుగ్గల్ (హోంశాఖ మాజీ కార్యదర్శి)
4. డాక్టర్ ఎన్ఆర్ మాధవ మీనన్ (మాజీ డైరెక్టర్, జాతీయ న్యాయ అకాడమీ, భోపాల్)

పూంచీ కమిషన్ తన నివేదికను 7 అధ్యాయాలుగా రూపొందించి 2010 ఏప్రిల్ 20న కేంద్ర ప్రభుత్వానికి అందించింది.

నివేదికలోని ముఖ్య అధ్యాయాలు

1. కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిణామ క్రమాన్ని మొదటి అధ్యాయంలో వివరించింది.
2. పౌరహక్కులు, భావ ప్రకటన స్వేచ్ఛను తెలిపే 19వ అధికరణం, అత్యవసర పరిస్థితిని వివరించే 353 అధికరణం, రాష్ట్రాల సంక్షేమం, సంరక్షణను కేంద్ర ప్రభుత్వ బాధ్యతగా తెలిపే 355అధికరణం, రాష్ట్రపతి పాలనను తెలిపే 356 అధికరణం, అంతర్రాష్ట్ర మండలిని తెలిపే 263 అధికరణం గురించి అధ్యయనం చేసి సమగ్ర వివరాలను 2వ అధ్యాయంలో కమిషన్ వివరించింది.

3. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలు, విత్త సంబంధాలు, ప్రాంతీయ అసమానతలను 3వ అధ్యాయంలో పొందుపరిచింది.
4. 73,74 రాజ్యాంగ సవరణలు, 6వ షెడ్యూల్‌కు సంబంధించిన సూచనలను 4వ అధ్యాయంలో పొందుపరిచింది. తీవ్రవాదం, తిరుగుబాట్లు, నక్సలిజం, హింస, మత కల్లోలాలు, జాతీయ అంతరంగిక భద్రతను 5వ అధ్యాయంలో పొందుపరిచింది. పర్యావరణ సమస్యలు, వనరుల విభజనకు సంబంధించి 6వ అధ్యాయంలో పేర్కొంది. సామాజికాభివృద్ధి, సుపరిపాలన, ఎలక్ట్రానిక్ సేవలను 7వ అధ్యాయంలో పొందుపరిచింది. ఇలా 7 అధ్యాయాలుగా కమిషన్ నివేదికను తయారుచేసింది.

సిఫారసులు

- తీవ్రవాద సమస్యకు గురైన ప్రాంతాలను పరిమిత కాలం పాటు కేంద్ర ప్రభుత్వం పాలనలోకి తెచ్చేందుకు 355, 356వ అధికరణలను సవరించాలి.
- 355, 356 అధికరణల కింద అత్యవసర నిబంధనలను స్థానికీకరణం చేయాలంటే రాష్ట్రం మొత్తం రాష్ట్రపతి పాలన విధించకుండా సమస్యాత్మక, యంత్రాంగం వైఫల్యం చెందిన ప్రాంతాల్లో మాత్రమే రాష్ట్రపతి పాలన విధించాలి. రాష్ట్రపతి పాలనను 3 నెలలకు మించకుండా చూడాలని కమిషన్ సిఫారసు చేసింది.
- రాష్ట్రాల్లో మత కల్లోలాలు, హింస, అంతరంగిక ప్రాంతీయ వైషమ్యాలు సంభవించినప్పుడు కేంద్ర బలగాలు నేరుగా మోహరించాలి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అనుమతి లేకుండా కేంద్ర బలగాలను పంపాలి. ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు వారం పాటు నిరంతర పర్యవేక్షణ, కేంద్ర బలగాలను, కేంద్ర హోంశాఖ సమీక్షించాలి.
- రాష్ట్రాల మంత్రి మండలి సలహాకు వ్యతిరేకంగా ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతించే హక్కు గవర్నర్లకు ఉండాలి. విశ్వవిద్యాలయాలకు చైర్మన్లుగా గవర్నర్లను నియమించొద్దని కమిషన్ అభిప్రాయపడింది.
- సరైన కారణాలు తెలపకుండా గవర్నర్ల తొలగింపు సరికాదని పేర్కొంది. గవర్నర్ పదవీ కాలాన్ని ఐదేళ్లుగా నిర్ణయించాలని తెలిపింది. రాష్ట్రపతి మహాభియోగతీర్మానం ద్వారానే గవర్నర్లను తొలగించాలని అభిప్రాయపడింది.
- అధికరణం 163(2) ద్వారా గవర్నర్లకు సంక్రమించిన విచక్షణాధికారాల పరిధిని రాజ్యాంగ సవరణ చేసి తగ్గించాలి. బిల్లులను తన వద్ద అట్టిపెట్టుకొనే అధికారాన్ని తగ్గించి 4 నెలల్లోగా కచ్చితంగా బిల్లుపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలని సూచించింది.
- జాతీయ సమగ్రతా మండలి ఏడాదికోసారి సమావేశం కావాలని చెప్పింది. జాతీయ పరిశోధనా ఏజెన్సీ వంటి కొత్త సంస్థలను అధ్యయనం చేసి నివేదించింది.

వీరప్ప మొయిలీ అధ్యక్షతన రెండో పరిపాలనా సంస్కరణల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం 2005 ఆగస్టు 31న నియమించింది. దీనిలో సభ్యులు.

1. వి. రామచంద్రన్
2. డాక్టర్ ఏ.పి.ముఖర్జీ
3. డాక్టర్ ఎ.హెచ్. ఖత్రో
4. డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ (రాజీనామా చేశారు)
5. శ్రీమతి వినితా రాయ్ (కార్యదర్శి)

వీరప్పమొయిలీ అధ్యక్షతన నియమించిన రెండో పరిపాలనా సంస్కరణ సంఘం ప్రభుత్వం, పాలనా వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి బాధ్యతాయుత, జవాబుదారీతనం, సమర్థ పాలనకు సంబంధించి మొత్తం 15 అధ్యయన నివేదికలను కేంద్రప్రభుత్వానికి సమర్పించింది.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. కింది వాటిలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలతో సంబంధం లేనిది?
   ఎ) ఇంద్రజిత్ గుప్తా కమిటీ
   బి) పశ్చిమబెంగాల్ ప్రభుత్వ మెమొరాండం
   సి) రాజమన్నార్ కమిటీ
   డి) సర్కారియా కమిషన్
2. రెండో పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు ఎవరు?
   ఎ) సి. రంగరాజన్
   బి) వినోద్ రాయ్
   సి) వీరప్పమొయిలీ
   డి) వినితారాయ్
3. ఎన్నికల అజమాయిషీ, సూచనలు, నియంత్రణ ఎన్నికల సంఘం చేతుల్లో ఉండాలని ఏ రాజ్యాంగ అధికరణ తెలుపుతుంది?
   ఎ) 324 బి) 323
   సి) 325 డి) 326
4. కింది వాటిలో ఏ కేసు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు కేంద్ర, రాష్ట్ర సంబంధాలను పునర్ నిర్వచించింది?
   ఎ) ఇంద్ర సహానీ కేసు
   బి) రాయనరావు కేసు
   సి) ఎస్.ఆర్. బొమ్మయ్ కేసు
   డి) ఐ.ఆర్. కొయల్‌హో కేసు
5. కేంద్ర, రాష్ట్ర సంబంధాలకు సంబంధించి డి.ఆర్.గాడ్గిల్ సూత్రాన్ని ఎందుకు ఉపయోగిస్తారు?
   ఎ) పన్నుల రాబడుల విభజన
   బి) రాష్ట్ర రుణాల మాఫీ
   సి) రాష్ట్రాలు కొత్త అప్పులు చేయకుండా ఉండటానికి
   డి) రాష్ట్రాలకు కేంద్ర సహాయాన్ని సమకూర్చడానికి
6. సర్కారియా కమిషన్ అధ్యయన నివేదికను ఎప్పుడు సమర్పించింది?
   ఎ) 1988 బి) 1989
   సి) 1987 డి) 1986
7. అఖిల భారత సర్వీసులను ముఖ్యంగా ఐఏఎస్, ఐపీఎస్‌లను రద్దు చేయాలని సిఫారసు చేసిన కమిటీ ఏది?
   ఎ) సర్కారియా కమిషన్
   బి) రాజమన్నార్ కమిషన్
   సి) ఖేర్ కమిషన్
   డి) కాకా కలేల్కర్ కమిషన్

సమాధానాలు

1) ఎ; 2) సి; 3) ఎ; 4) సి; 5) డి; 6) సి; 7) బి.

మనదేశంలో వైద్యవృత్తిని జాతీయం చేయాలా?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

మెంటల్ ఎబిలిటీ

ప్రకటనలు - వాదనలు

'ప్రకటనలు – వాదనలు' చాప్టర్‌లోని ప్రశ్నలు ప్రకటనల రూపంలో ఉంటాయి. ప్రకటనల కింద రెండు వాదనలు అవును లేదా కాదు అని ఇస్తారు. ఈ ప్రశ్నలకు జవాబు గుర్తించడానికి సూచనలు..

- ఈ చాప్టర్‌లోని ప్రశ్నలకు జవాబు గుర్తించేటప్పుడు ఆ జవాబు (వాదనలు) ప్రకటనకు సంబంధించి ఉండాలి. కానీ నిజ జీవితానికి సంబంధించి అన్వయించుకోకూడదు.
- బలమైన వాదనే సరైన వాదన అవుతుంది. అవును అని ఉన్నా, లేదా కాదు అని ఉన్నా బలమైన వాదనే సరైంది.
- వాదనల్లో తిరిగి ప్రశ్నించినట్టు ఉంటే ఆ వాదన సరైంది కాదు.
- వాదనలు నిజాలుగా ఉండాలి. కానీ ఊహలుగా ఉండకూడదు.

ఉదాహరణ:

ప్రకటన: భారతదేశంలో రూపాయికే కిలో బియ్యం ఇవ్వొచ్చా?
వాదన -1: అవును, పేదరిక నిర్మూలనకు కేవలం ఇదొక్కటే మార్గం.
వాదన -2: కాదు, ప్రభుత్వంపై ఇప్పటికే అధిక భారం ఉంది.
సమాధానం: 2 మాత్రమే సరైంది
వివరణ: పేదరిక నిర్మూలనకు ఇదొక్కటే మార్గం అని చెప్పడం మిగతా అంశాలను విస్మరించినట్టే అవుతుంది కాబట్టి వాదన 1 సరైంది కాదు. కానీ వాదన 2 మాత్రమే సరైంది, బలంగా ఉంది.

మాదిరి ప్రశ్నలు

కింద ప్రకటనలు, వాటి కింద రెండు వాదనలు ఉన్నాయి. ఆ వాదనలను జాగ్రత్తగా విశ్లేషించి ఏ వాదన బలమైందో, ఏది బలహీనమైందో/ పేలవమైందో గుర్తించాలి. ఆప్షన్‌ను కింది విధంగా ఎంచుకోవాలి.

1. కేవలం వాదన–1 మాత్రమే బలమైంది అయితే
2. కేవలం వాదన–2 మాత్రమే బలమైంది అయితే
3. రెండు వాదనలూ సరైనవి కాకపోతే.
4. రెండు వాదనలూ సరైనవి అయితే.

1. **ప్రకటన:** భారత్‌లో ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వలస వెళ్లడం నిషేధించాలా?
   వాదన -1: కాదు, ప్రతి పౌరుడు రాజ్యాంగం ప్రకారం దేశంలో ఎక్కడైనా నివసించవచ్చు.
   వాదన -2: అవును, దీని ద్వారా వనరులు సద్వినియోగం అవుతాయి.
2. **ప్రకటన:** కళాశాలల్లో/ యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలు అవసరమా?
   వాదన -1: లేదు, దీనివల్ల క్యాంపస్‌లో రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది.
   వాదన -2: అవును. ఇది అవసరం ఎందుకంటే విద్యార్థులే రేపటి రాజకీయ నాయకులు.
3. **ప్రకటన:** ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం అవసరమా?
   వాదన -1: అవును. భారత్ శాంతి సౌభ్రాతృత్వాన్ని కోరుకునే దేశం.
   వాదన -2: కాదు. ఎందుకంటే ముందుగా భారత్‌లో పేదరికాన్ని తొలగించాలి.
4. **ప్రకటన:** పెళ్లికి ముందే కాబోయే జంటకు వైద్య పరీక్షలు అవసరమా?
   వాదన -1: లేదు. అలాంటి ఆలోచన ఊహించలేనిది/ భరించరానిది.
   వాదన -2: అవును. దీనివల్ల జన్యులోపాలతో పుట్టే బిడ్డల సంఖ్య తగ్గుతుంది.
5. **ప్రకటన:** ఎల్పీజీపై సబ్సిడీని విరమించాలా?
   వాదన -1: లేదు. ఇది మామూలు ప్రజలపై భారాన్ని పెంచుతుంది.
   వాదన -2: అవును. దీనివల్ల నిజమైన పేదలు లబ్ధిపొందడం లేదు.
6. **ప్రకటన:** కిరోసిన్‌పై సబ్సిడీ పెంచాలా?
   వాదన -1: అవును. దీనిమూలంగా పేదలకు మేలు జరుగుతుంది.
   వాదన -2: కాదు మన ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా లేదు.
7. **ప్రకటన:** కత్తి కంటే కలం గొప్పదా?
   వాదన -1: అవును. ఎందుకంటే రచయితలు ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేస్తారు.
   వాదన -2: కాదు. ఎందుకంటే కత్తి బలంతో ఒక వ్యక్తి అందరినీ జయించవచ్చు.
8. **ప్రకటన:** ప్రయోగ పరీక్షల కోసం జంతువులను చంపాలా?
   వాదన -1: అవును. అవి చాలా ఎక్కువ సంఖ్యలో ఉంటాయి కాబట్టి.
   వాదన-2: కాదు. మేం అహింసకు సహకరిస్తాం.
9. **ప్రకటన:** సైన్యంలో చేరడానికి 18 ఏళ్ల లోపు వారిని అనుమతించాలా?
   వాదన -1: లేదు. 18 ఏళ్ల లోపు వారికి శారీరక, మానసిక ఎదుగుదల తగినంత ఉండదు. కాబట్టి వారు ఆ భారాన్ని మోయలేరు.

   వాదన-2: అవును. ఎక్కువ కాలం సైన్యంలో సేవ చేయడానికి, దేశంలో ఆర్మీని అభివృద్ధి చేయడానికి ఇది తోడ్పడుతుంది.
10. **ప్రకటన:** ప్రైవేటు రంగంలో కూడా బలహీన వర్గాల వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలా?
   వాదన -1: లేదు. ప్రైవేటు రంగం వారు దీన్ని అంగీకరించరు.
   వాదన -2: అవును. దీనివల్ల ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారికి ఉపయోగకరంగా ఉంటుంది.
11. **ప్రకటన:** అన్ని పొగాకు ఉత్పత్తులను మనదేశంలో నిషేధించాలా?
   వాదన -1: లేదు. దీనివల్ల నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది.
   వాదన -2: కాదు. దీనివల్ల పొగాకు ఉత్పత్తుల నుంచి వచ్చే ఆదాయం ప్రభుత్వానికి సమకూరదు.
12. **ప్రకటన:** మనదేశంలో ఆదాయ పన్ను రద్దు చేయాలా?
   వాదన -1: అవును. ఎందుకంటే రోజు కూలీ చేసుకునేవారికి ఇది అదనపు భారంగా మారుతుంది.
   వాదన-2: లేదు. ఎందుకంటే రెవెన్యూ శాఖకు ఇది మంచి ఆదాయ వనరు అవుతుంది.
13. **ప్రకటన:** రక్షణ రంగంలా విద్యను కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి తీసుకురావాలా?
   వాదన -1: లేదు. విద్య రాష్ట్రానికి సంబంధించింది. దీన్ని రాష్ట్ర పరిధిలోనే ఉంచాలి.
   వాదన -2: అవును. అన్ని రాష్ట్రాల్లో ఒకే విధమైన విద్యాభివృద్ధి సాధ్యపడాలంటే ఇది ఒక్కటే మార్గం.
14. **ప్రకటన:** వ్యవసాయంలో క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించాలా?
   వాదన-1: అవును. భూగర్భ జలాలు కలుషితం అవకుండా పరిరక్షించవచ్చు.
   వాదన -2: కాదు. దీనివల్ల వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతుంది.
15. **ప్రకటన:** ప్రజాస్వామ్యంలో అన్ని వార్తలు ప్రభుత్వ నియంత్రణలో ఉండాలా?
   వాదన -1: అవును. ప్రత్యేకమైన వార్తలు మాత్రమే ప్రజల్ని కలవరపెడతాయి.
   వాదన -2: కాదు. నియంత్రించిన వార్తలు విశ్వాసం కోల్పోతాయి.
16. **ప్రకటన:** ముంబైలో మళ్లీ పెద్ద పరిశ్రమల స్థాపన అవసరమా?
   వాదన -1: అవును. వాటివల్ల కొత్తగా ఉద్యోగావకాశాలు లభ్యమవుతాయి.
   వాదన -2: లేదు. వాటి వల్ల కాలుష్యం స్థాయి మరింత పెరుగుతుంది.
17. **ప్రకటన:** భారత్‌లో అన్ని రంగాల్లో కంప్యూటరీకరణ అవసరమా?
   వాదన -1: అవును. వాటివల్ల పనినాణ్యత, కచ్చితత్వం పెరుగుతుంది.
   వాదన -2: లేదు. దీనివల్ల ఉద్యోగాల్లో అసమానతలు పెరుగుతాయి. మానవ వనరులు నిరుపయోగం అవుతాయి.
18. **ప్రకటన:** విదేశాలతో నదుల అనుసంధానంపై ప్రణాళిక అవసరమా?
   వాదన -1: అవును. ఎందుకంటే అతివృష్టి, అనావృష్టిలను ఎదుర్కొనొచ్చు.
   వాదన -2: కాదు. ఎక్కువ ధనం ఖర్చు అవుతుంది.
19. **ప్రకటన:** మీడియాలో పొగాకు ఉత్పత్తుల ప్రకటనలను నిషేధించాలా?
   వాదన -1: అవును. కేవలం ఇలా మాత్రమే ప్రజలను కేన్సర్ నుంచి రక్షించొచ్చు.
   వాదన -2: లేదు. దీనివల్ల పొగాకు అమ్మకాలు తగ్గుతాయి.
20. **ప్రకటన:** ఎవరైతే డ్రగ్స్‌కు బానిసై ఇతరులను కూడా ఆ దురలవాట్లకు లోను చేస్తారో వారికి కఠిన శిక్షలు అమలు చెయ్యాలా?
   వాదన -1: కాదు. ఎవరూ.. ఎవరి జీవితాన్ని ప్రభావితం చేయరు.
   వాదన -2: అవును. ఎవరైతే వారి జీవితంతోపాటు ఇతరుల జీవితాన్ని కూడా నాశనం చేయాలనుకుంటారో వాళ్లు చాలా ప్రమాదం.
21. **ప్రకటన:** ఐదో తరగతి వరకు ఉండే అన్ని వార్షిక పరీక్షలు రద్దు చేయాలా?
   వాదన -1: అవును. చిన్న వయసులో విద్యార్థులపై అధిక భారం మోపొద్దు. అలాంటి పరీక్షలు వారి శారీరక,మానసిక ఎదుగుదలపై దుష్ప్రభావం చూపుతాయి.
   వాదన -2: కాదు. అలా చేస్తే విద్యార్థులు శ్రద్ధగా చదవలేరు. అయినప్పటికీ పై తరగతులకు వెళతారు. దీనివల్ల భవిష్యత్తులో చదవబోయేది సమస్యగా మారవచ్చు.
22. **ప్రకటన:** భారతదేశంలోని పత్రికలకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఇవ్వాలా?
   వాదన-1: అవును. దీనివల్ల ప్రజలు రాజకీయం గురించి పూర్తిగా తెలుసుకుంటారు.
   వాదన -2: లేదు. దీనివల్ల అనేక సమస్యలు తలెత్తుతాయి.
23. **ప్రకటన:** మనదేశంలో వైద్యవృత్తిని జాతీయం చేయాలా?
   వాదన -1: లేదు. ఏ దేశం ఇలాంటి ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలు చేపట్టదు.
   వాదన -1: అవును. దీనివల్ల అవినీతి వైద్య ప్రాక్టీషనర్‌లను తొలగించవచ్చు.

సమాధానాలు

1) 1; 2) 4; 3) 1; 4) 2; 5) 1; 6) 1; 7) 1; 8) 3; 9) 1; 10) 2; 11) 3; 12) 2; 13) 1; 14) 2; 15) 2; 16) 4; 17) 4; 18) 4; 19) 3; 20) 2; 21) 2; 22) 1; 23) 3.

విద్య, ఉద్యోగ సమాచారం

బెనారస్ హిందూ యూనివర్శిటీ వారణాసిలో వివిధ పోస్టులు

వారణాసిలోని బెనారస్ హిందూ యూనివర్శిటీ(బీహెచ్‌యూ) తాత్కాలిక ప్రాతిపదికన వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్1 (నాన్ మెడికల్)-01, ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్ 3-01.
- **అర్హత:** సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి కనీసం 70 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లు మించకూడదు.
- **వేతనం:** నెలకు ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్–1కు రూ.56,000, ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్–3కు రూ.28,000.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** varanasi.prarambh@gmail.com
- **దరఖాస్తులకు చివరితేది:** 23.02.2026.
- **వెబ్‌సైట్:** www.bhu.ac.in

పీజీఐఎంఈఆర్, చండీగఢ్‌లో ఉద్యోగాలు

చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్) ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్1 (నాన్ మెడికల్)-01, ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్ 3-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఎస్సీ, ఎంఎల్టీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లు ఉండాలి.
- **వేతనం:** నెలకు ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్–1కు రూ.67,200, ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్3 పోస్టుకు రూ.33,600.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 23.02.2026.
- **వెబ్‌సైట్:** https://pgimer.edu.in

తెలుగు సాహిత్యంలో ఆదికవి ‘పాల్కురికి సోమన’

తెలంగాణ ప్రాంతానికి చెందిన పాల్కురికి సోమన తెలుగు సాహిత్యంలో ఆదికవి. ఈయన రాసిన ‘బసవ పురాణం’ తొలి సాంఘిక కావ్యం. తెలుగులో తొలి ద్విపద కావ్యం కూడా ఇదే. ఇది ఏడు అశ్వాసాల ద్విపదం. సి.పి. బ్రౌన్ ప్రకారం ఇందులో 6288 ద్విపదలు ఉన్నాయి. పాల్కురికి తన రచనల్లో నాటి తెలంగాణా సాంఘిక జీవితాన్ని, శూద్రకులాలకు చెందిన వారి ఆచార వ్యవహారాలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించాడు. ఉన్నవ లక్ష్మీ నారాయణ ‘మాలపల్లి’ కంటే ముందే ఈయన తన సాహిత్యంలో దళితుల గురించి వివరించాడు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

తెలంగాణ కవులు - సాహిత్యం

శాతవాహన పూర్వ యుగం

పాతరాతి యుగం నుంచి తెలంగాణ ప్రాంతం నివాసయోగ్యంగా ఉండి క్రమంగా ఇక్కడ గ్రామాలు, పట్టణాలు, జనపదాలు ఏర్పడ్డాయి. క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశంలో 16 మహా జనపదాలు ఉండేవి.

అవి: 1) కాశీ – వారణాసి
2) అంగ – చెంప (బెంగాల్)
3) మగధ – పాటలీపుత్రం (బిహార్)
4) అవంతి – ఉజ్జయిని (మధ్యప్రదేశ్)
5) ఛేది – శుక్తిమతి
6) వత్స – కౌశాంబి
7) పాంచాల – అహిచ్ఛత్ర
8) శూరసేన – మధుర
9) మత్స్య – విరాటనగరం
10) అస్మక – పోతన(నేటి బోధన్)
11) గాంధార – తక్షశిల
12) కాంభోజ – రాజపురం
13) కోసల – శ్రావస్తి
14) మల్ల – పావాపురి
15) వజ్జి – వైశాలి
16) కురు – ఇంద్రప్రస్థ (ఢిల్లీ).

వీటిలో అస్మక (పాళీ భాషలో అశ్మక, అస్సక, అసక అనే పేర్లతో పిలిచేవారు) జనపదం గోదావరి, మంజీరా తీరాల వెంట కొంత మహారాష్ట్ర, కొంత తెలంగాణాలో ఉండేది. ఈ జనపదంలో, ముళక జనపదంలోని నేటి కొన్ని తెలంగాణా ప్రాంతాల్లో, కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాలలో దొరికిన నాణేల ఆధారంగా శాతవాహనుల కంటే ముందే ఇక్కడ రాజ్యం ఏర్పడిందని తెలుస్తోంది.

మరిన్ని ఆధారాలు:

1. అశోకుడి 13వ శిలాశాసనంలో తెలంగాణ ప్రాంతంలోని అటవీ జాతుల గురించి వివరించారు.
2. సంగం (ప్రాచీన తమిళ కవుల సభ) సాహిత్యంలో కూడా తెలంగాణ ప్రాంత ప్రజల ఆహార, సామాజిక విషయాల గురించి ప్రస్తావించారు. శాతవాహనులు మొదట తమ రాజ్యాన్ని తెలంగాణ (కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలు)లో స్థాపించారు.

శాతవాహన యుగానికి చెందిన కవులు – గ్రంథాలు:

గుణాఢ్యుడు: ఇతడు పైశాచీ ప్రాకృత భాషలో ‘బృహత్‌కథ’ రచించాడు. పైశాచీ అంటే వాడుక భాష. ఇతడు తెలంగాణ వాడుక భాషలో ఈ గ్రంథాన్ని రచించాడని చరిత్రకారులు భావిస్తున్నారు. పైశాచీ భాషపై ప్రాకృతం, ప్రాకృతంపై సంస్కృతం ఆధిపత్యం చూపాయి. ప్రాచీన తెలుగు భాషనే దేశీ భాష అని డాక్టర్ దినేశ్ చంద్ర సర్కార్ అనే పండితుడి అభిప్రాయం.

గుణాఢ్యుడిని తెలంగాణ మొదటి లిఖిత కవిగా పేర్కొంటారు. ఇతడు ‘బృహత్‌కథ’ గ్రంథాన్ని మెదక్ జిల్లాలోని కొండాపురంలో రచించాడని చరిత్రకారులు భావిస్తున్నారు. బృహత్‌కథను మూలకథగా తీసుకొని క్షేమేంద్రుడు ‘బృహత్ కథామంజరి’, సోమదేవసూరి ‘కథా సరిత్సాగరం’ రచించారు.

హాలుడు: శాతవాహన వంశానికి చెందిన 17వ రాజైన హాలుడు స్వయంగా కవి. ఇతడు ‘గాథా సప్తశతి’ గ్రంథాన్ని ప్రాకృత భాషలో రాశాడు. ఇందులో సుమారు 700 గ్రామీణ శృంగార కథలను సంకలనం చేశాడు. ఈ గ్రంథాన్ని శివస్తుతితో ప్రారంభించాడు. తెలంగాణలోని 350 కవుల గురించి కూడా వివరించాడు. తెలంగాణ శాసనాల్లో లభించిన తొలి కంద పద్యాలకు, గాథాసప్తశతిలోని పద్యాల చంధస్సుకు దగ్గరి పోలికలు ఉన్నాయి.

ఇక్ష్వాకులు (క్రీ.శ. 225-300)

శాతవాహన సామంత రాజుల్లో ఇక్ష్వాకులు ఒకరు. ఇక్ష్వాక వంశానికి చెందిన వాసిష్టిపుత్ర శాంతామూలుడు మరికొంత మంది సామంత రాజులతో కలిసి శాతవాహన చివరి రాజైన మూడో పులోమావిని ఓడించి స్వతంత్ర రాజ్య స్థాపన చేశాడు. ఈ రాజ్యాన్ని విజయపురి (నాగార్జునసాగర్)లో స్థాపించాడు. వీరి రాజ్యభాగాల విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. గుంటూరు, ప్రకాశం, కడప, కర్నూలు, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, తూర్పు గోదావరి జిల్లాలు వీరి పాలనా కేంద్రాలని డాక్టర్ కృష్ణారావు పేర్కొన్నారు.

ఇక్ష్వాకుల ప్రాధాన్యం

1. దేవాలయాలు నిర్మించిన తొలి రాజులు.
2. సంస్కృతంలో శాసనాలు ముద్రించిన తొలి దక్షిణ భారత రాజులు.
3. వీరు ప్రాకృతాన్ని పోషించినప్పటికీ తెలుగు భాష కూడా వాడుకలో ఉంది. వీరు మహాతలవర, సిరి, ఖండ, చలికి, బాపి, అంక తదితర పదాలను ఉపయోగించినట్లు ఆధారాలున్నాయి.

వాకాటకులు (క్రీ.శ. 250-550)

వాకాటకుల తొలి రాజ్యం బీరార్ (విదర్భ). వీరు ఉత్తర తెలంగాణ జిల్లాలను పాలించారు. ఈ రాజ్యస్థాపకుడు వింధ్యశక్తి. వాకాటక పాలకులు పండిత పోషకులే కాకుండా స్వయంగా గొప్ప కవులు. గుప్తుల్లో ఏకైక రాణి ప్రభావతి గుప్త (రెండో చంద్రగుప్తుడి కుమార్తె) ఈ ప్రాంతాన్ని పాలించారు.

కాళిదాసు: ఇతడు నవరత్నాల్లో ఒకడు. కాళిదాసు మొదట వాకాటక రాజ్యంలో నివసించాడు. ఇతడు మేఘదూతం (మేఘ సందేశం) నాటకాన్ని వాకాటక రాజ్యంలో రాంటెక్ (కరీంనగర్ జిల్లా రామగిరి)లో రచించాడు.

రెండో ప్రవరసేనుడు: ఇతడు ‘సేతుబంధం’ (సంస్కృతం) రచించాడు. ఇది శ్రీరాముడు లంకా నగరంపై చేసిన దాడిని ఇతివృత్తంగా చేసుకొని రచించిన గ్రంథం. గాథాసప్తశతిలో ఉన్న అనేక గాథల్ని ఇందులో రచించాడు.

వాకాటకుల అజంతా, ఎల్లోరా గుహల్లో 16వ, 17వ నంబరు విహార గుహలను, 19వ నంబరు చైత్య గుహను నిర్మించారు. వీరి రాజధాని వత్సగుల్మ గొప్ప సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లింది.

విష్ణుకుండినులు (358-575)

ఈ రాజ్యస్థాపకుడు ఇంద్రవర్మ. ఏలేశ్వరం, మిర్యాలగూడ, నల్లగొండ, భువనగిరి, కీసర, ఇంద్రపాలనగరం ప్రాంతాలను ఆక్రమించి ఇంద్రపాలనగరం రాజధానిగా క్రీ.శ. 358లో రాజ్యం స్థాపించాడు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలోని రామన్నపేట సమీపంలో ఉన్న తుమ్మలగూడెమే నాటి ఇంద్రపాలనగరం.

మాదవ వర్మ: ‘జనాశ్రయ చంధో విచ్ఛిత్తి’ గ్రంథం రచించాడు. ఇందులో ద్విపద, త్రిపద పద్యాలతో పాటు వివిధ జాతుల పద్యాలు ఉన్నాయి.

బాదామి చాళుక్యులు (546-755)

జయసింహవల్లభుడు: ఇతడు బాదామి లేదా వాతాపి చాళుక్య వంశ స్థాపకుడు. చాళుక్యులు కృష్ణా – తుంగభద్ర నదుల అంతర్వేదికి చెందినవారని భావిస్తున్నారు. వీరు మొదట ఇక్ష్వాకుల వద్ద అధికారులుగా, సామంతులుగా ఉన్నారు. తర్వాత వాకాటక రాజ్యంలో ఉండి, ఆ రాజ్యం విష్ణుకుండినుల రాజ్యంలో విలీనమైన తర్వాత విష్ణుకుండినులకు సామంతులుగా వ్యవహరించారు. అనంతరం పశ్చిమ దిశలో బాదామి వైపు పయనించి అక్కడ స్వతంత్ర రాజ్యం స్థాపించారు.

భవభూతి: ఇతడు ‘మాలతీమాధవం’ అనే గ్రంథాన్ని సంస్కృతంలో రచించాడు. భవభూతి నాడు తెలంగాణ ప్రాంతంలో సుప్రసిద్ధ కవి. ఇతడు కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో నివసించాడు. ఇతడు కాళప్రియనాథుడి భక్తుడు. కృష్ణయజుర్వేద తైత్తరీయశాఖకు చెందినవాడు. ఇతడి కీర్తి ప్రతిష్టలను విని యశోవర్మ తన ఆస్థానకవిగా నియమించుకున్నాడు. కాళిదాసు, భారవి లాంటి మహాకవులకు సమానంగా ప్రశంసలు పొందిన గొప్ప వ్యక్తి. ఇతడు ఉత్తర రామ చరిత, మహావీర చరిత్ర అనే నాటకాలు కూడా రచించాడు.

రాష్ట్రకూటులు

ఈ రాజ్యస్థాపకుడు దంతిదుర్గుడు. వీరు బాదామి చాళుక్యులకు సామంతులుగా ఉండి ఆ తర్వాత స్వతంత్ర్య రాజ్య స్థాపన చేశారు. తెలంగాణ ప్రాంతం కూడా రాష్ట్రకూటుల పాలనలోకి వచ్చింది. వీరి రాజధాని మాన్యఖేటం. ఈ వంశంలో చివరి రాజైన రెండో కర్కరాజు (1972–73)ను కల్యాణి చాళుక్య రాజైన రెండో తైలపుడు ఓడించడంతో రాష్ట్రకూట రాజ్యం అంతమైంది.

రాష్ట్రకూటుల సాహిత్యం:

అమోఘవర్షుడు కన్నడ భాషలో ‘కవిరాజమార్గం’ గ్రంథాన్ని రచించాడు. ఇతడు ‘రత్నమాలిక’ అనే చంధోవిచ్ఛిత్తి గ్రంథాన్ని కూడా రచించాడు.

ముదిగొండ చాళుక్యులు

మూడో కుసుమాయుధుడు: ఇతడికి ‘వినేత జనాశ్రయుడు’ అనే బిరుదు ఉంది. కొరివి శాసనం నిర్మాత ఇతడే. ఇది తెలుగులో తొలి గద్య శాసనం. ఇందులో వచన రచన మృదుమధురంగా ఉంది.

వేములవాడ చాళుక్యులు

మొదటి హరికేసరి: ఇతడు వేములవాడ శాసనం నిర్మాత. రాష్ట్రకూట రాజైన ధ్రువుడికి సామంతుడు.

రెండో హరికేసరి: ఇతడు కన్నడ భాషను పోషించిన వేములవాడ చాళుక్యరాజు. ఇతడి ఆస్థానంలో పంప మహాకవి ఉన్నాడు. పంపకవి ‘విక్రమార్జున విజయం’ రచించాడు. ఇతడు ఆదిపురాణం, తెలుగులో జినేంద్రపురాణం కూడా రచించాడు. రెండో హరికేసరి ఇతడికి ‘ధర్మపురం’ గ్రామాన్ని అగ్రహారంగా ఇచ్చి సత్కరించాడు.

సోమదేవసూరి: ఇతడు ‘కథా సరిత్సాగరం’ గ్రంథం రచించాడు. ఇతడు మూడో హరికేసరి ఆస్థానంలో ఉన్నాడు. సోమదేవసూరికి ‘శద్వాదచల సింహ’ అనే బిరుదు ఉంది. ఇతడు మూడు తరాల జైనగురువుగా ఉన్నాడు. ఇతడు ‘యశస్తిలక చంపువు’ అనే సంస్కృత కథా కావ్యం రచించాడు.

బద్దెన: ‘నీతిశాస్త్ర ముక్తావళి’ గ్రంథకర్త.

రేచన: ‘కవిజనాశ్రయం’ గ్రంథ రచయిత.

కల్యాణి చాళుక్యులు

నల్లగొండ జిల్లాలోని కొలనుపాక వీరి సైనిక కేంద్రం. వీరు వీరశైవాన్ని ఆదరించారు. వీరి కాలంలో సంస్కృతం స్థానంలో దేశభాషలు క్రమంగా గౌరవం, రాజాదరణ పొందాయి.

కందూరి చోళులు

వీరి కాలంలో తెలుగు, కన్నడ భాషలకు ఒకే లిపి ఉండేది. వీరి శాసనాలు తెలుగు, కన్నడ లిపుల్లో ఉన్నాయి. వీరు గొప్ప కవి పోషకులు.

ఒకటో గోకర్ణుడు: ‘గోకర్ణ చంధస్సు’ అనే లక్షణ గ్రంథం రచించాడు.

ఉదయాదిత్యుడు: ‘ఉదయాదిత్యాలంకారం’ అనే లక్షణ గ్రంథం రచించాడు.

విరియాల కామసాని: గూడూరి శాసనం వేయించారు. నన్నయకు ముందే వృత్త పద్యాలు వాడిన తొలి శాసనం ఇదే.

నరహరి: ప్రసిద్ధ లాక్షణికుడు మమ్మటుడు రచించిన కావ్య ప్రణాళికకు ఇతడు ‘బాల చిత్తానురంజన’ పేరుతో వ్యాఖ్యానం చేశాడు. ‘స్మృతి దర్పణం’, ‘తర్కరత్నం’ ఇతడి రచనలు.

కాకతీయులు

కాకతీయులు రాష్ట్రకూట వంశానికి చెందినవారు. వీరు మొదట తూర్పు చాళుక్యులకు సామంతులుగా ఉన్నారు. తెలంగాణా ప్రాంతానికి వచ్చి స్వతంత్ర రాజ్య స్థాపన చేశారు. ఆ తర్వాత యావదాంధ్రకు విస్తరించారు.

రెండో ప్రోలరాజు: మాటేడు శాసనం రచించాడు. కాకతీయుల మొదటి తెలుగు గద్య, పద్యాత్మక శాసనం ఇదే.

రుద్రదేవుడు లేదా ప్రతాపరుద్రుడు: ఇతడు తెలుగులో ‘నీతిసారం’ గ్రంథాన్ని రచించాడు. మానవల్లి రామకృష్ణ సంస్కృతంలో ‘నీతిసారం’ రచించాడు. ఇందులోని 111 పద్యాలను మడికి సింగన ‘సకల నీతి సమ్మతం’లో ఉదహరించాడు.

అచింతేంద్రయతి: వేయి స్తంభాల గుడిలోని శాసనం (హన్మకొండ శాసనం) నిర్మాత ఇతడే. 1163లో ప్రతాపరుద్రుడు హన్మకొండలో వేయి స్తంభాల గుడి నిర్మించి, రుద్రేశ్వరాలయంగా పిలిచాడు. ఇందులో త్రికూటశైలి ప్రవేశపెట్టాడు. ఈ గుడి 2013లో 850 ఏళ్లు పూర్తి చేసుకుంది.

పాల్కురికి సోమనాథుడు (1160–1240):

ఈయన ‘పండితారాధ్య చరిత్ర’ రచించాడు. ఏ సంస్కృత పురాణంలో లేని స్వతంత్ర ఇతి వృత్తాన్ని తీసుకొని, పూర్తిగా దేశీయమైన భాషను ఉపయోగించాడు.

పాల్కురికి రాసిన గ్రంథాలు:

1) అనుభవసారం
2) చతుర్వేద సార సూక్తులు
3) సోమనాథభాష్యం
4) రుద్రభాష్యం
5) బసవరగడ
6) గంగోత్పత్తి రగడ
7) శ్రీ బసవాద్య రగడ
8) సద్గురు రగడ
9) చెన్నమల్లు సీసములు
10) మల్లమదేవి పురాణం (అలభ్యం)
11) శీల సంపాదన (కన్నడ)
12) బసవపురాణం
13) బెజ్జమహాదేవికథ

జాయపసేనాని (1199–1259): ఇతడు నృత్త రత్నావళి, గీత రత్నావళి, నాట్య రత్నావళి గ్రంథాలను సంస్కృతంలో రచించాడు. పాకాల చెరువు శాసనం, కలువ కొలను శాసనం రచించాడే. నృత్యానికి సంబంధించిన లక్షణ గ్రంథం రాసిన తెలుగువారిలో మొదటివాడు ఇతడే. కవి పోషకుడైన కాకతి గణపతిదేవుడికి ఇతడు బావమరిది. జాయపసేనాని గజ సైన్యాధ్యక్షుడిగా కూడా పని చేశాడు. గణపతి దేవుడు ఇతడి సోదరిని వివాహం చేసుకొని చిన్నతనంలోనే ఇతడిని తీసుకెళ్లి గుండమాత్యుని దగ్గర చేర్పించాడు. గుండమాత్యుడు ఇతడిని గొప్ప సాహిత్య, సంగీత విద్వాంసుడిగా తీర్చిదిద్దాడు. జాయపసేనాని.. భరతుడి నాట్య శాస్త్రం మొదలుకొని తన కాలం దాకా వచ్చిన అనేక నాట్య, నృత్య, శాస్త్ర గ్రంథాలను కూలంకషంగా పరిశీలించి స్వతంత్ర ప్రతిపత్తితో ప్రామాణిక గ్రంథాన్ని రచించాడు. ఇతడు తన గ్రంథాల్లో పేరిణి నాట్యం గురించి కూడా వివరించాడు. ఇతడు ‘కవి చక్రవర్తి’గా ప్రసిద్ధి చెందాడు.

Number of messages used per person?

BANK EXAMS

GENERAL ENGLISH

MODEL QUESTIONS

Directions (Q. 1-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The number of people (1)/ who fail each year (2)/ is now in (3)/ single figure. (4)/ no error (5)

2. The experiments (1)/ were carried out (2)/ under simulation (3)/ examination conditions. (4)/ no error (5)

3. The game will be (1)/ broad-casted (2)/ simultaneously (3)/ on TV and radio. (4)/ no error (5)

4. He seemed sincere (1)/ enough when (2)/ he said he (3)/ wants to help. (4)/ no error (5)

5. My teaching style (1)/ is similar (2)/ to that of most (3)/ other teacher. (4)/ no error (5)

6. A report showing (1)/ the company's current situation shows (2)/ how people are influenced by (3)/ TV advertisements. (4)/ no error (5)

7. Market research has shown (1)/ us people want quality, (2)/ not just (3)/ low prices. (4)/ no error (5)

8. Candidates which are (1)/ shortlisted for interview (2)/ will be contacted by the end (3)/ of the week. (4)/ no error (5)

9. If I was asked (1)/ to work (2)/ on Sundays, (3)/ I should resign. (4)/ no error (5)

10. Though many companies know the fact (1)/ that it is quality not price that sells their products, (2)/ they also know the facts (3)/ that advertising sells. (4)/ no error (5)

Directions (Q. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. In order that training should be ______ it must be planned ______.
1) affected…thoroughly
2) affective…periodically
3) executed…properly
4) effective…systematically
5) complete…beforehand

12. Terrorist groups ______ responsibility for the shootings and bomb ______.
1) charged…blasts
2) levied…plants
3) claimed…attacks
4) withdraw…pits
5) involved…calls

13. She is very ______ to other people's feelings.
1) sensible 2) sensibility
3) sensation 4) sensitive
5) sensitize

14. Paying children too much ______ when they misbehave can be self ______.
1) pampering…appealing
2) negligence…destruction
3) attention…defeating
4) care…appease
5) love…developing

15. Market researches often segment the population on the ______ of age and ______ class.
1) grade…economy
2) rate…affluent
3) unit…security
4) track…wealthy
5) basis…social

Directions (Q. 16-20): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) If you knew the improved card deal is better than other cards you have, you may want to consider keeping it and cancelling the other card instead. Otherwise, cancel the card that you had decided to give up.

B) The first step in cancelling a card is to contact the card issuer. Some issuers let you cancel an account by phone. You may be transferred to a customer care officer who will try to convince you to keep the card.

C) Be sure to ask your issuer to record that the account was "closed at customer's request."

D) Make a note of the day and time you called and the person you talked to for your records. A written confirmation that an account has been closed should be sent to you from the card issuer.

E) Go ahead and listen. They may be willing to lower your interest rate, waive an annual fee or upgrade your card. Some issues have been known to offer plane tickets or travel vouchers to customers who want to cancel a card.

F) Keep this notice carefully for your records. If anything goes wrong with the account at a later date, you've got proof that you closed it.

16. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

17. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) D 4) F 5) E

18. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) C 3) D 4) E 5) F

19. What is the FIRST sentence after rearrangement?
1) B 2) A 3) C 4) D 5) E

20. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions: (Q. 21 - 25): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. We are concrete seeking new ways of expanding our membership.
1) evidence 2) fastly
3) purposely 4) currently
5) no correction required

22. Rumours that he have flown from the country were promptly scotched by his wife.
1) had to flow 2) had been flew
3) had fled
4) had been flowing
5) no correction required

23. Coal is a natural resource, which constitutes approximately 85% of the total fossil fuel reservation in the world.
1) reserves 2) reserved
3) reserve 4) reserving
5) no correction required

24. Even among the native users of English, plain and direct language is regarded as a virtue in communication.
1) between a native
2) between an native
3) among a native
4) among nativity
5) no correction required

25. Professional person at the work place frequently dealing in material which he must understand and also remember for future use.
1) dealt with material
2) deal in material
3) deals with materials
4) deal among materials
5) no correction required

Directions (Q. 26 - 30): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The first commercial SMS message was sent over the Vodafone GSM network in the United Kingdom on 3 December 1992, from Neil Papworth of Sema Group to Richard Jarvis of Vodafone. The text of the message was "Merry Christmas." The first SMS typed on a GSM phone is claimed to have been sent by Riku Pihkonen, an engineer student at Nokia in 1993.

Initial growth was slow, with customers in 1995 sending on an average only 0.4 messages per GSM customer per month. By the end of 2000, the average number of messages per user reached 35.

Short message services are developing very rapidly throughout the world. In 2000, just 17 billion SMS messages were sent; in 2001 the number was up to 250 billion and 500 billion SMS messages in 2004. At an average cost of USD 0.10 per message, this generates revenues in excess of $50 billion for mobile telephone operators and represents close to 100 text messages for every person in the world.

SMS is particularly popular in Europe, Asia - excluding Japan, Australia and New Zealand. Popularity has grown to a sufficient extent that the term texting has entered the common **lexicon.** In China, SMS is very popular, and has brought service providers significant profit; it is also a very influential and powerful tool in the Philippines, where the average user sends 10-12 text messages a day. The Philippines alone sends on the average 400 million text messages a day, more than the annual average SMS volume of countries in Europe, and even China. SMS is hugely popular in India, where youngsters often exchange lots of text messages, and companies provide alerts, infotainment, news, cricket scores, railway/airline booking, mobile billing and banking services on SMS. In India, metropolitan media outlets often take real-time polls and audience opinion through SMS, via reserved 4-digit numbers that redirect the information to the respective aforementioned outlets based on designated prefix codes.

26. The Asian country where SMS is not very popular is
1) Philippines 2) Japan
3) Australia 4) China 5)Europe

27. The number of messages that an average user sends in the Philippines is
1) more than the annual average SMS volume of countries in Europe, and even China
2) more than the annual average SMS volume of countries in India, and even China
3) more than the annual average SMS volume of countries in Europe, Australia and even China
4) more than or equal to the annual average SMS volume of countries in Europe, and even China
5) less than the annual average SMS volume of countries in Europe, and even China

28. Services provided by SMS to Indian users include
1) emergency services
2) fire services 3) mobile billing
4) 108 services
5) counseling

29. Average number of messages used per person
1) 10-12 messages a day
2) 400 million text messages a day
3) 100 text messages
4) 500 messages
5) 2000 messages per day

30. Lexicon means
1) glossary 2) glossy
3) lustrous 4) inventory
5) catalog

key

1) 4	2) 3	3) 2	4) 4
5) 4	6) 5	7) 2	8) 1
9) 1	10) 3	11) 4	12) 3
13) 4	14) 3	15) 5	16) 5
17) 5	18) 2	19) 1	20) 1
21) 4	22) 3	23) 1	24) 5
25) 3	26) 2	27) 1	28) 3
29) 1	30) 1		